ఆంగ్లేయులు భారతదేశంలో తమ సామ్రాజ్యం విస్తరంచడానికి 18వ శతాబ్ధం మధ్యభాగం నుండి 19వ శతాబ్ధం మధ్యంతరం వరకూ మీద నుండి మీద (పై పైన) చాలా యుద్ధాలు చేపట్టారు. అదే విధంగా 'సైన్య సహకార పద్ధతి' మరియు 'దత్తు పిల్లలకు హక్కులేదు' లాంటి పద్ధతులను అలవరచుకోవడం ద్వారా ఉపాయంగా భారతీయ రాజ్యాలను కబళించారు. ఆ అవధిలో ఆంగ్లేయులు భారతదేశ దక్షిణ, పశ్చిమ మరియు వాయువ్య భాగాలలో జరిగిన యుద్ధాలలో మూడు ఆంగ్లో మరాఠా యుద్ధాలు, నాలుగు ఆంగ్లో–మైసూరు యుద్ధాలు మరియు రెండు ఆంగ్లో–సిఖ్ యుద్ధాలు ఉన్నాయి. ఆంగ్లో మైసూరు యుద్ధాలను నాల్గవ పాఠంలో చర్చించబడటం వలన ఇందులో ఆంగ్లేయులు జరిపిన మరాఠా మరియు సిఖ్ యుద్ధాలను గురించి తెలుసుకుందాం.

©KTBS NOT TO BE REPUBLISHED

## ఆంగ్లో–మరాఠా యుద్ధాలు :

**మొదటి ఆంగ్లో – మరాఠా యుద్ధం (1775–1782):** బక్సార్ యుద్ధంలో ఓడిపోయి ఆంగ్లేయుల ఆశ్రయంలోనున్న మొఘల్ చక్రవర్తి రెండవ షా ఆలంను మరాఠులు పిలుచుకొని వచ్చి తిరిగి డిల్లీ సింహాసనమీద కూర్చోబెట్టారు. చక్రవర్తి మొదట ఆంగ్లేయుల కిచ్చిన కోర మరియు అలహాబాద్‌లను మరాఠులకు ఇచ్చాడు. దానివలన మరాఠులు మరియు ఆంగ్లేయుల మధ్య శత్రుత్వం పెరిగింది. మరాఠులలో బలమైన పేశ్వా మాధవరావ్ అదే సమయంలో మరణించాడు. మరాఠులకు పూడ్చలేని నష్టమైంది పేశ్వా స్థానానికి అతని తమ్ముడు నారాయణ రావ్ వచ్చినప్పటికీ అతన్ని అతని చిన్నాన్న రఘోబ (రఘునాథరావ్) హత్య చేశాడు. దానివలన పేశ్వా స్థానానికి కలహం ఏర్పడింది. నానా ఫడ్నవీస్ నేతృత్వంలో పేశ్వా స్థానాకాంక్షియైన రఘోబకు బదులు నారాయణరావ్ కుమారుడు రెండవ మాధవ్‌రావ్‌కు మరాఠా కూటమి పట్టం కట్టింది. మరాఠా వంశాలనుండి నిరీక్షించిన మద్ధతు లభించని రఘోబ ఆంగ్లేయుల మద్ధతు కోరాడు. ఆంగ్లేయులు ఆ సందర్భాన్ని తమ లాభానికి ఉపయోగించుకోవాలనుకున్నారు. ఆంగ్లేయులు మరియు మరాఠా కూటముల మధ్య 1775–1782 వరకు జరిగిన సుధీర్ఘ యుద్ధంలో మరాఠులు ప్రారంభంలో విజయం సాధించినప్పటికీ, అంతిమంగా అలహాబాద్‌ను పోగొట్టుకున్నారు. మరాఠా కూటమి యుద్ధం కొనసాగించలేక ఆంగ్లేయులతో సాల్‌బాయ్ ఒప్పందం చేసుకుంది. రెండవ మాధవరావ్‌ను పేశ్వాగా నియమించడమైంది.

**లార్డ్‌వెల్లెస్లి (1798-1805) మరియు సైన్య సహకార పద్ధతి:** లార్డ్ వెల్లెస్లి గవర్నర్ జనరల్‌గా వచ్చాక భారతదేశంలో ఆంగ్లేయుల సామ్రాజ్య విస్తరణ పెద్ద మొత్తంలో జరిగింది. అతని ఆగమనం నాటికి బలమైన మరాఠా మరియు మైసూరు రాజ్యాలు బలహీనపడి, విస్తరణా పద్ధతికి అనుకూలంగా ఉండేది. ఈ గురిని సాధించడానికి అతడు మూడు విధానాలు అనుసరించాడు. అవి: సైన్య సహకార పద్ధతి, క్రొత్త రాజ్యాల మీద యుద్ధాలు మరియు అప్పటికీ కంపెని ఆధీనం లోనికిలోనైన రాజ్యాలను ప్రత్యక్ష నియంత్రణకు లోబరుచుకోవడం.

**సైన్య సహకార పద్ధతి:** భారతీయ రాజ్యాలను నియంత్రణకు లోను చేయడానికి సైన్య సహకార పద్ధతి అను పద్ధతిని లార్డ్ వెల్లెస్లి 1798లో అమల్లోకి తెచ్చాడు. సైన్య సహకార పద్ధతి బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెని మరియు భారతీయ రాజ్యాల మధ్య ఒక సైనిక ఒప్పందం జరిగింది.

## సైన్య సహకార పద్ధతి యొక్క నిబంధనలు :

1. భారతీయ రాజు బ్రిటిష్ సైనిక దళాలను తన రాజ్యంలో పెట్టుకోవాలి.
2. సైన్యం వేతనాలు మరియు నిర్వహణా వ్యయాన్ని సంబంధించిన రాజ్యమే భరించాలి లేదంటే నిర్దిష్ట రెవెన్యూ ప్రదేశాన్ని వదిలి ఇవ్వాలి.

©KTBS NOT TO BE REPUBLISHED

3. రాజు ఆస్థానంలో బ్రిటిష్ రెసిడెంట్‌ను నియమించు కోవాలి.
4. ఆంగ్లేయుల అనుమతి లేకుండా ఆస్థానంలో ఎటువంటి యూరోపియన్లను నియమించుకోకూడదు.
5. ఏదైనా భారతీయ రాజ్యాలతో యుద్ధం లేదా సంధి చేసుకోవాలంటే గవర్నర్ జనరల్ సమ్మతికావాలి.
6. దానికి ప్రతిఫలంగా కంపెని ఆ రాజ్యానికి అంతరిక మరియు బాహ్య రక్షణ సమకూర్చుతుంది.

ఈ పద్ధతి వలన ఆంగ్లేయుల సైనిక నిర్వహణ సులభమయింది. భారతీయ రాజ్యాలను నియంత్రణలో ఉంచుకోవడానికి సాధ్యమైంది. భారతీయ రాజ్యాలను ఆర్థికంగా తీవ్ర శోషణకు గురిచేయబడింది. ఈ ఒప్పందానికి సంతకం చేసిన మొదటి రాజ్యం హైదరాబద్ సంస్థానం. ఆ తరువాత మైసూరు, ఔద్, తంజావూరు, మరాఠా, ఆర్కాట్, పూనా, బిరార్, గ్వాలియర్ మొదలగు రాజ్యాలు ఈ ఒప్పందానికి లోనయ్యాయి.

**రెండవ ఆంగ్లో-మరాఠా యుద్ధం (1803-1805):** మరాఠా రాజవంశాల నాయకుల మధ్య ఘర్షణ ఈ యుద్ధానికి కారణమైంది. హోళ్కర్ వంశపు యశవంతరావ్ ఒకవైపు కాగా సింధియా వంశపు దౌలత్ రావ్ మరియు పేశ్వా రెండవ బాజీరావ్ మరోవైపు ఉండేవారు. 1802లో హోళ్కర్ సైన్యం సింధియా మరియు పేశ్వాల సైన్యాన్ని ఓడించింది. పేశ్వా ఆంగ్లేయుల సహాయం కోరాడు. లార్డ్ వెల్లెస్లికి మరాఠుల అంతర్గత విషయాలలో ప్రవేశించడానికి అవకాశం దొరికింది. పేశ్వా బెస్సిన్ ఒప్పందానికి సంతకం చేయడం ద్వారా సైన్య సహకార పద్ధతిని ఒప్పుకొన్నాడు. పేశ్వా సైన్య సహకార పద్ధతికి ఒప్పుకోవడాన్ని వ్యతిరేకించి హోళ్కర్, భోంస్లే, సింధియా మొదలగు మరాఠా వంశాలు ఐక్యమయ్యాయి. 1803-1805 వరకు మరాఠా వంశాల సైన్యాన్ని వెల్లెస్లి అనేక యుద్ధాలలో అణచివేశాడు. అయితే, అతని యుద్ధ ప్రేమ పద్దతి వలన కంపెనీకి అప్పుల భారం పెరిగింది. దానివలన తీవ్ర విమర్శకు లోనైన వెల్లెస్లి తన పదనికి రాజీనామా చేసి, స్వదేశానికి వెళ్ళిపోయాడు. దానివలన ఆ ప్రదేశంలో తాత్కాలిక శాంతి నెలకొంది.

**మూడవ ఆంగ్లో-మరాఠా యుద్ధం (1817-1818) :** మరాఠావంశాలు తమ గౌరవం మరియు స్వాతంత్ర్యాన్ని నిలుపుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేశాయి. పేశ్వా కూడా ఆంగ్లేయుల నియంత్రణ నుండి విముక్తి పొందడానికి ప్రయత్నించాడు. 1817లో పేశ్వా పూనాలో బ్రిటిష్ రెసిడెన్సి మీద దాడి చేసి కాల్చివేశాడు. నాగపూర్‌కు చెందిన అప్పా సాహెబ్ మరియు మల్హారరావ్ హోళ్కర్ కూడా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి ఓడిపోయారు. అంతిమంగా పేశ్వా రెండవ బాజీరావ్ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా 1818లో కోరేగావ్ మరియు అష్టి యుద్ధాలలో ఓడిపోయి శరణాగతుడయ్యాడు ఆంగ్లేయులు పేశ్వా పదవిని రద్దు చేసి, బాజీరావ్‌కు విశ్రాంత వేతనం (పింఛణి) ఇచ్చారు. దానికి బదులుగా శివాజి వంశస్థుడు ప్రతాప సింహను చిన్న రాజ్యం సతారాలో ప్రతిష్ఠాపించి, మరాఠుల సాంప్రదాయక ప్రముఖుడుగా చేయడం ద్వారా మరాఠుల వ్యతిరేకతను అణచివేశారు.

**బ్రిటిష్ అధికార క్రోఢీకరణం (ఏకీకరణం) (1818-1857):** ఆంగ్లేయులు 1818 నుండి 1857వరకు అఖండ భారతదేశాన్ని జయించే కార్యాన్ని పూర్తిచేశారు. ఆ అవధిలో పంజాబ్, సింధ్, ఔధ్ మొదలగు ముఖ్యమైన రాజ్యాలేకాకుండా చాలా చిన్న చిన్న రాజ్యాలను కూడా ఆక్రమించారు.

**ఆంగ్లో-సిఖ్ యుద్ధాలు:** 1839లో రణజిత్ సింగ్ మరణించాక పంజాబ్‌లో రాజకీయ అస్థిరత తలెత్తింది. 1809 నాటి 'నిరంతర మైత్రి ఒప్పందాన్ని' ఉల్లంఘించి పంజాబ్‌ను ఆక్రమించడానికి ఆంగ్లేయులు కుట్ర పన్నారు. 1845 డిశంబర్‌లో ఆంగ్లేయులకు పంజాబ్ సైన్యానికి మధ్య యుద్ధం ప్రారంభమైంది. విదేశీయులనుండి వచ్చే ప్రమాదాలను గ్రహించిన హిందువులు, సిఖ్‌లు మరియు ముస్లిం అందరూ ఆంగ్లేయులను అణచివేయడానికి ఒకటయ్యారు. అంతిమంగా కొంతమంది దేశద్రోహ నాయకుల వలన ఓటమి అంగీకరించాల్సి వచ్చింది. అవమానకర లాహోర్ ఒప్పందానికి 1846లో సంతకం చేయాల్సివచ్చింది. అప్పటినుండి బ్రిటిష్ రెసిడెంట్ పంజాబ్‌కు నిజమైన పరిపాలనాకారుడయ్యాడు. ఆవిధంగా పంజాబ్ బ్రిటిష్ ఆశ్రిత రాజ్యమయింది.

1848లో పంజాబ్ మీద ప్రత్యక్షంగా బ్రిటిష్ పాలనను పాలించడానికి బయలు దేరినప్పుడు సిఖ్‌లు నిరసన తెలిపారు, నేతృత్వాన్ని 'చట్టర్ సింగ్ అట్టారివాలా' మరియు 'మూలరాజ్' గార్లు వరుసగాలాహోర్ మరియు ముల్తాన్‌లలో వహించారు. తిరిగి సిఖ్ఖులు ఓటమి పాలయ్యారు. అంతిమంగా లార్డ్ డల్‌హౌసి పంజాబ్‌ను బ్రిటిష్ సామ్రాజ్యంలో విలీనం చేసుకున్నాడు.

## లార్డ్ డాల్‌హౌసి మరియు దత్తు పిల్లలకు హక్కులేదు పద్ధతి :

1848లో భారతదేశానికి గవర్నర్ జనరల్‌గా వచ్చిన లార్డ్ డాల్‌హౌసి భారతదేశంలోని దేశీయ సంస్థానాలన్నింటిని బ్రిటిష్ సామ్రాజ్యంలో విలీనం చేసెడి అంతిమ ప్రయత్నం చేశాడు. లార్డ్ డాల్‌హౌసి తన విస్తరణా పద్ధతిని 'దత్తు పిల్లలకు హక్కులేదు' అను పద్ధతి ద్వారా సాధించాడు. ఆపద్ధతి ప్రకారం 'ఏదైనా ఒక భారతీయ రాజు పిల్లలు లేకుండా మృతిచెందినచో, అతను దత్తుతీసుకొన్న పుత్రునికి ఉత్తరాధికార హక్కుఉండేదికాదు. అలాంటి రాజ్యాలను బ్రిటిష్ సామ్రాజ్యంలో విలీనం చేసుకోబడేవి. ఈపద్ధతికిలోనైన రాజ్యాలలో సతార, జైట్పూర్ (Jaitpur), సంబల్‌పూర్, ఉదయపూర్, ఝాన్సి, నాగపూర్ మొదలగునవి ముఖ్యమైనవి. ఆ రాజ్యాల రాజులకు పిల్లలు లేకుండుటను ముందుగానే గ్రహించిన బ్రిటిష్ గవర్నర్ జనరల్ ఈ పద్ధతిని రాజకీయ అస్త్రంగా అమలు చేశాడు.

లార్డ్ డాల్‌హౌసి అంతరాయం లేకుండా రాజ్యాక్రమణ చేయడం వలన భారతీయ రాజులు మాత్రమేకాదు. వారిగురించి సహానుభూతిగల సామాన్య ప్రజావర్గంకూడా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా నిలబడింది. తీవ్రమైన ఆక్రోశం మరియు రాజాభిమానపు ఉత్సాహం బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసింది. దాని పరిణామంగానే 1857 నాటి భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం నాందిపలికింది.

NOT TO BE REPUBLISHED @KTBS

**మీకిది తెలిసుండనీ:**

***రణజిత్ సింగ్ :*** *1780లో జన్మించిన రణజిత్ సింగ్ సిఖ్ఖుల 12 మిస్ల్ (కూటమి)లలో ఒకటైన సుఖర్ చాకియా మిస్ల్ నాయకుడు మహా సింగ్ కుమారుడు అందు తన పదవ ఏటనే తండ్రిని పోగొట్టుకున్నాడు. అతడు చిన్న ప్రదేశపు కూటమికి నాయకుడయ్యాడు. కాబూల్‌కు చెందిన జమాన్ షా భారతదేశం మీద దండయాత్ర చేసినప్పుడు రణజిత్ సింగ్ అతనికి చేసిన సేవకుమెచ్చి 'రాజా' అను పదవితో లాహోర్‌కు గవర్నర్‌గా నియమించబడ్డాడు. అప్పుడు అతనికి పంతొమ్మిది సంవత్సరాలు. తరువాత ఆశ్చర్యకరమైన రీతిలో బలాఢ్యుడుగా పెరిగాడు. సిఖ్ సముదాయం మీద పూర్తి పరమాధికారం పొందడమే అతని పరమ ధ్యేయంగా ఉండేది. సట్లెజ్ నదికి పశ్చిమ భాగాల సిఖ్ ప్రముఖులందరినీ తన నియంత్రణలోనికి తీసుకుని, పంజాబ్‌లో తనదే అయిన స్వంత రాజ్యం స్థాపించాడు. 1809లో అమృతసర్‌లో ఆంగ్లేయులతో 'నిరంతర మైత్రి' ఒప్పందానికి సంతకం చేశాడు. యూరోపియన్ మాదిరిలో సైన్యాన్ని నిర్వహించి శిక్షణ నిచ్చాడు. అతని సైనం కేవలం సిఖ్ఖులకు పరిమితం కాకుండా గూర్ఖాలు, బిహారీలు, పఠానులు, ముస్లింలతో కూడియుండేది. లాహోర్‌లో ఫిరంగులు తయారు చేయడానికి ఫౌండ్రీ (work shop) కర్మాగారం ప్రారంభించాడు అప్పటి కాలంలోనున్న భారతీయ రాజుల సైన్యంలోనే సింగ్ సైన్యం అత్యుత్తమంగా ఉండేది. లౌకిక మనోభావం ఉదార హృదయుడూ అయిన రణజిత్ సింగ్ సిఖ్ గురువులనేకాకుండా హిందూ మరియు ముస్లిం గురువులను కూడా ప్రకటించేవారు. అన్ని మతాలవారు అతని పరిపాలనలో ఉన్నత హోదాలలో ఉండేవారు. ఆంగ్లేయులను ఎదుర్కోకుండానే సిఖ్ రాజ్యాన్ని రక్షించడంలో విజయవంతుడయ్యాడు. అదేవిధంగా ఆంగ్లేయుల వాయువ్య భాగంనుండి జరుగదగు సంభావ్య దాడులను అరికట్టడానికి రణజిత్ సింగ్ రాష్ట్రం లాంటి రక్షణా రాజ్యమొకటి (బఫర్ స్టేట్) అవసరం ఉండేది. మొత్తానికి ఒక స్వతంత్ర రాజ్యాన్ని నిర్మాణం చేసి చివరివరకు స్వతంత్రంగానే పాలించి, 1839లో రణజిత్ సింగ్ మరణించాడు.*

NOT TO BE REPUBLISHED ©KTBS

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. మొదటి ఆంగ్లో – మరాఠా యుద్ధపు చివరిలో మరాఠులు మరియు ఆంగ్లేయుల మధ్య ____________ ఒప్పందం జరిగింది.
2. సైన్య సహకార పద్ధతిని అమల్లోకి తెచ్చినవారు ____________ .
3. పంజాబ్‌ను బ్రిటిష్ సామ్రాజ్యంలో విలీనం చేసుకున్న గవర్నర్ జనరల్ __________ .
4. దత్తు పిల్లలకు హక్కు లేదు అను పద్ధతిని అమల్లోకి తెచ్చినవారు ____________ .

**II.** **కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

5. మొదటి ఆంగ్లో–మరాఠా యుద్ధానికి కారణాలు వివరించండి.

6. సైన్య సహకార పద్ధతి యొక్క నిబంధనలేవి? వివరించండి

7. మూడవ ఆంగ్లో–మరాఠా యుద్ధాన్ని వివరించండి.

8. ఆంగ్లేయుల అధికార విస్తరణకు దత్తు పిల్లలకు హక్కులేదు అను పద్ధతి ఎలా సహాయపడింది?

9. దత్తు పిల్లలకు హక్కు లేదు పద్ధతికి లోనైన రాజ్యాలేవి?

**III.** **కార్యాచరణం.**

1. ఆంగ్లేయులు సామ్రాజ్యం విస్తరించడంలో అనుసరించిన వ్యూహం (Strategy) గురించి విశ్లేషించి, వ్యాసం రాయండి.

@KTBS
NOT TO BE REPUBLISHED

అధ్యాయం–3

# భారతదేశంలో బ్రిటిష్ పరిపాలనా పరిణామాలు

L9K2P8

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- పరిపాలన మరియు న్యాయ వ్యవస్థ–పౌర సేవలు, న్యాయ వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ, సైన్య వ్యవస్థ.
- భూశిస్తు పద్ధతులు–శాశ్వత జమీన్దారి పద్ధతి, మహల్‌వారి పద్ధతి, రైతువారి పద్ధతి.
- ఆధునిక విద్య – లార్డ్ మెకాలె, వుడ్స్ కమిషన్ *(1854)*
- బ్రిటిష్ పాలనా కాలపు చట్టాలు–రెగ్యులేటింగ్ చట్టం, పిట్స్ ఇండియా చట్టం, చార్టర్ చట్టాలు.

NOT TO BE REPUBLISHED ©KTBS

బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెని ప్రారంభంలో కేవలం వ్యాపార కెంపెనీగా తన వాణిజ్య హితాసక్తులను మాత్రమే పూరించుకొనే పని చేసింది. వందలాది రాజవంశాలలో పంచబడిన భారతదేశ పరిస్థితిని అవలోకించిన ఆంగ్లేయులు ఆ పరిస్థితిని తమ రాజకీయ ఎదుగుదలకు ఉపయోగించుకొన్నారు. పరస్పరం పోట్లాడుకుంటున్న రాజుల మధ్య విభజించి పాలించెడి పద్ధతిని ఉపయోగించుకొని వారందరినీ క్రమేణా తమ ఆధీనంలోనికి తీసుకున్నారు. ఆధీనంలోనికి తీసుకునే ప్రక్రియలో 'సంధి' (చర్చలు) మరియు 'యుద్ధాల' మార్గాలను సమర్థవంతంగా ఉపయోగించుకున్నారు.

వివిధ ఉపాయాలు ఉపయోగించి, భారతదేశాన్ని రాజకీయంగా తమ ఆధీనంలోనికి తీసుకున్న తర్వాత. దానిని శాశ్వతంగా తమలో ఎలా రక్షించుకోవాలో అనే సామూహిక కల్పనలేని ఆ సందర్భంలో అది వివిధ రాజ్యాల పరిపాలనలో ప్రమోంచి చెదరగొట్ట బడింది. అనేక రాజ్యాలను వివిధ కారణాల వలన కలిపి ఆంగ్లేయులు ఏకరూప రాజకీయ వ్యవస్థకు మరియు ఏకరూప పరిపాలనా వ్యవస్థకు లోను చేశారు. విద్య, న్యాయ వ్యవస్థ, భూశిస్తు, వ్యాపారం, వ్యవసాయం మొదలగు రంగాలలో నూతన పరిపాలనాత్మక వ్యవస్థను అమలు చేయడం ద్వారా వారు నిర్మించిన రాజ్య వ్యవస్థకు ఏకరూపాన్నివ్వడంలో సఫలులైనారు. దీని గురించిన పాలనను రూపించినప్పుడు తవ ం ఆర్థిక హితాసక్తిని సంరక్షించుకోవడాన్ని మరచిపోలేదు. ఈ దిశలో కంపెని పాలనా రంగంలో వివిధ ప్రయోగాలను అమలుచేసింది.

### పరిపాలన మరియు న్యాయ వ్యవస్థ :

**పౌర సేవలు:** లార్డ్ కార్న్ వాలీస్ పౌర సేవా వ్యవస్థను పరిపాలనలో అమల్లోకి తెచ్చాడు. ఈస్ట్ ఇండియా కంపెని వ్యాపారం చేయడానికి ఉద్యోగులను నియమించుకొనెడి పద్ధతిని మొదటి నుండి కూడా పాటిస్తూ వచ్చింది. కంపెని ఈ ఉద్యోగులకు ప్రైవేట్‌గా వ్యాపారం

చేసుకోవడానికి అనుమతి ఇచ్చింది. ఈ అవకాశాన్ని వినియోగించుకున్న ఉద్యోగులు అనైతికి మార్గాలలో డబ్బు సంపాదించి అవినీతి పరులైనారు. దానిని అరికట్టడానికి 1773లో ఇంగ్లాండు ప్రభుత్వం రెగ్యులేటింగ్ చట్టాన్ని భారతదేశంలో అమలు చేసింది. చట్టం పేరే సూచించునట్లు దాని ఉద్దేశం నియంత్రణ విధించడం.

1800లో పౌరసేవలో చేరాలనుకునేవారికి విద్యనివ్వడానికి కార్న్ వాలిస్ కలకత్తాలో ఫోర్ట్ విలియం కళాశాలను స్థాపించాడు. అయితే, ఈస్ట్ ఇండియా కంపెని నిర్దేశకుడు దానికి మద్ధతివ్వలేదు. దాని పరిణామంగా, 1853 వరకు పౌర సేవలోని నియామకాలన్నింటిని ఈస్ట్ ఇండియా కంపెని నిర్దేశకుడే చేశారు. 1853 తరువాత పౌరసేవలు చేసే నియామకాలన్నీ పోటీ పరీక్షల ద్వారానే కావాలని నిర్ణయించబడింది. దానివలన భారతీయులకు ఎక్కువ ప్రయోజనం కలుగలేదు. దానికితోడు ఆంగ్లేయులు భారతీయుల సామర్థ్యాన్ని అనుమానించారు. కార్న్ వాలిస్ "హిందు స్థాన్‌లోగల ప్రతి మూల నివాసి కూడా అవినీతిపరుడు" అని ప్రతిపాదించాడు. దానివలన కిందిస్థాయి ఉద్యోగాలు మాత్రమే భారతీయులకు ఇవ్వడమైంది.

**న్యాయ వ్యవస్థ:** మొఘలుల నుండి ఆంగ్లేయులకు దశదశలుగా అధికార హస్తాంతర (మార్పిడి) సంక్రమణ కాలంలో నూతన న్యాయ వ్యవస్థ భారతదేశంలో మూలాన్ని విడిచి పెట్టడం ప్రారంభించింది. 1764 నాటి బక్సార్ యుద్ధం తరువాత మొఘల్ చక్రవర్తి రెండవ షా ఆలం దివాని హక్కు అను శిస్తు వసూలు హక్కును ఆంగ్లేయులకిచ్చాడు. బెంగాల్ ప్రాంతంలో ద్వంద్వ ప్రభుత్వ వ్యవస్థ అమల్లోకి వచ్చింది. దానిని ద్వంద్వ ప్రభుత్వం అని కూడా పిలుస్తారు. దాని ప్రకారం శిస్తు వసూలు, పౌర మరియు నేరాల న్యాయ నిర్వహణా వ్యవస్థను భారతీయ అధికారులకు ఇవ్వడమైంది. వసూలైన శిస్తు నిర్వహణా పాలనను ఆంగ్లేయులు తమ వద్దే ఉంచుకున్నారు. క్రమేణ ఆంగ్లేయులు అధిక కేంద్రీకృత న్యాయ పద్ధతిని అమల్లోకి తేవాలని నిర్ణయించారు. ఈ అడుగునుండి ఆంగ్లేయులు మొఘలుల అధికారాన్ని వెనక్కునెట్టి తామే సార్వభౌములయ్యారు. దానిని నూతన న్యాయ వ్యవస్థను అమల్లోకి తేవడం ద్వారా సాధించారు.

NOT TO BE REPUBLISHED @KTRS

1772లో గవర్నర్‌గా అధికారం వహించుకున్న వారన్ హేస్టింగ్స్ అమల్లోకి తెచ్చిన నూతన ప్రణాళిక ప్రకారం ప్రతిజిల్లా రెండు రకాల న్యాయాలయాలు కలిగియుండాల్సి వచ్చింది. అవి ఏవ నగా 'దివాని అదాలత్' అను పౌర న్యాయాలయాలు మరియు ఫౌజదారి అదాలత్' అను నేరాల న్యాయాలయాలు. ఇందులో పౌర న్యాయదానం సందర్భంలో హిందువులకు హిందూ శాస్త్ర గ్రంథాల ప్రకారం మరియు ముస్లింలకు పరియత్ చట్టాల ప్రకారం న్యాయదానం ఇవ్వబడేది నేరాల ప్రకరణలకు వచ్చినప్పుడు అందరికీ ముస్లిం (ఇస్లాం) చట్టాల అనుసారం విచారణ జరుపబడేది. క్రమేణ బ్రిటిష్ చట్టాలను అమలు చేయడం ద్వారా నేరాల చట్టాలలో మార్పు తేవడమైంది. పౌర (సివిల్) న్యాయాలయాలు యూరప్ అధికారుల అధ్యక్షతలో కార్యం నిర్వహించేవి. నేరాల (క్రిమి) న్యాయాలయాలు 'కాజి'ల ఆధీనంలో ఉన్నప్పటికీ యూరోపియన్ల పర్యవేక్షణలోనే పనిచేయాల్సి ఉండేది.

**పోలీస్ వ్యవస్థ :** ఆంతరిక శాంతి సువ్యవస్థను కాపాడే బాధ్యత కల్గిన వర్గమే పోలీసులు. లార్డ్ కార్న్ వాలిస్ మొదటగా క్రమబద్ధమైన పోలీస్ విభాగాన్ని ఉనికిలోనికి తెచ్చాడు. అతడు ''సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్'' అను క్రొత్త పదవిని సృష్టించాడు. 1793లో ప్రతి జిల్లాను చాలా 'స్టేషన్లు' గా విభజించి, ప్రతి స్టేషన్‌ను 'కొత్వాల్'ల ఆధీనంలో గ్రామాలు, 'చౌకిదారుల' ఆధీనంలో ఉండునట్లు చేశాడు. కొత్వాల్‌లు గ్రామాల స్థాయిలో దొంగతనం, నేరాలు, చట్ట ఉల్లంఘనల నియంత్రణా భాధ్యతను కొనసాగించారు.

1770 నాటి దశాబ్దంలో భీకరమైన కరువు భయంతో చట్ట సువ్యవస్థ సమస్య ఆందోళన మొదలైంది. దాని పరిణామంగా మొత్తం పోలీస్ వ్యవస్థను బ్రిటిష్ అధికారుల ఆధీనం లోనికిలోబరచడమైంది. 1781లో బ్రిటిష్ మ్యాజిస్ట్రేట్‌లను నియమించు పద్ధతి అమలయింది. పోలీస్ అధికారులు మ్యాజిస్ట్రేట్‌ల ఆధీనంలోనికిలోనైనారు. పోలీస్ వ్యవస్థ నిరంతర మార్పులకు లోనైంది. 1861లో పోలీస్ చట్టం'ను అమలుచేయడమైంది. చట్టమే చట్టం మరియు సువ్యవస్థ పరిపాలనకు ముఖ్య పునాది అయింది. అయితే, అధికారుల నియామకంలో భారతీయులకు అవకాశం లేదు. 1902 నాటి పోలీస్ కమిషన్ చట్టం విద్యార్హత పొందినవారిని అధికారి పదవికి నియమించు అవకాశం కల్పించింది. ఇంత జరిగినప్పటికీ భారతీయుల గురించి ఉన్న తారతమ్యం తగ్గలేదు.

**సైన్య వ్యవస్థ:** ఆంగ్లేయుల కాలపు పాలనా వ్యవస్థలో సైన్యం ఆధారస్తంభంగా ఉండేది. భారతీయులను సైన్యంలో చేర్చుకొని వారి సహాయంతోనే ఆంగ్లేయులు భారతదేశాన్ని తమ ఆధీనంలోనికి తీసుకున్నారు. సైన్య శక్తిని ఉపయోగించుకుని భారతదేశం లోపలి తమ విరోధ శక్తులనుండి మరియు విదేశీ శక్తులనుండి తమ సామ్రాజ్యాన్ని రక్షించుకున్నారు. అధికారులు ఆంగ్లేయులే అయ్యారు. భారతీయులకు లభిస్తున్న అత్యున్నత పదవి అనగా సుబేదార్ స్థానం. చాలామంది భారతీయ సైనికులు కూలి సైనికులయ్యారు. 1857 నాటి ఘటన తరువాత పీల్ అనునతని నేతృత్వంలో ఒక సమితిని నిర్మాణం చేసి, శిఫారస్సులను బ్రిటిష్ప్రభుత్వం పొందింది. ఈ శిఫారస్సుల ఆధారంగా సైనిక వ్యవస్థను పునర్ విన్యాసం చేయడమైంది.

NOT TO BE REPUBLISHED ©KTBS

**భూశిస్తు పద్ధతులు :**

ఆంగ్లేయుల బెంగాల్ ప్రాంతాన్ని తమ కేంద్రంగా ఉంచుకున్నారు. ఈస్ట్ ఇండియా కంపెని బ్రిటిష్ప్రభుత్వానికి ఏడాదికి నాలుగు లక్షల పౌండ్లను చెల్లించాల్సి ఉండేది. ఈ నేపథ్యంలో కంపెని తన ఆర్థిక హితాసక్తులను సుస్థిరం చేసుకోవాల్సి వచ్చింది దానివలన క్రొత్తతరహా శిస్తు పద్ధతులను అమలుచేశారు.

**శాశ్వత జమీన్దారి పద్ధతి :** ఏడాదికి నిర్దిష్ట శిస్తు డబ్బును పొందడానికి లార్డ్ కార్న్ వాలీస్ 1793లో బెంగాల్ మరియు బిహార్ ప్రాంతాలలో నూతన శిస్తు పద్ధతిని అమలుపరచారు.

దానిని శాశ్వత జమీన్దారి పద్ధతి అని పిలువబడింది. ఈ పద్ధతిలో జమీన్దార్‌లు భూయజమానులయ్యారు. ఈ నూతన ప్రణాళిక ప్రకారం జమీన్దార్ ప్రతి సంవత్సరం నిర్దిష్ట రోజుకు ముందుగానే వారు ఒప్పుకొన్న శిస్తు మొత్తాన్ని రోజుకు ముందుగానే వారు ఒప్పుకొన్న శిస్తు మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించాల్సి వచ్చింది. భూయజమానికి ఈ పద్ధతివలన అధిక లాభమయింది. ఎందుకనగా ప్రభుత్వానికి చెల్లించాల్సిన డబ్బు మొత్తం కంటే అధికంగా వసూలు చేసిన డబ్బును అతనే ఉంచుకోవాల్సి ఉండేది. కరువు (అనావృష్టి) లేదా విపరీతమైన వర్షం (అతివృష్టి) కారణంగా శిస్తు వసూలు చేయడానికి సాధ్యంకాకపోతే ప్రభుత్వానికి చెల్లించాల్సిన డబ్బు మొత్తాన్ని చెల్లించనిచో బ్రిటిష్ ప్రభుత్వం భూయాజమాన్యాన్ని అతని నుండి లాక్కొనేది. ఈ పద్ధతి వలన ఆంగ్లేయులకు మరియు జమీన్దారులకు లాభమయిందే తప్ప రైతులకు కాలేదు. ఆంగ్లేయులు తమకు సహాయపడు నూతన సామాజిక వర్గమైన జమీన్దారులను సృష్టించారు. రైతులు, రైతు కూలీలు జమీన్దారుల భూమిలో పనిచేయడానికి నిరంతర అవకాశాలు దొరకక బహుముఖ శోషణకులోనైనారు. అనారోగ్యకర స్థితిలోనే బ్రతుకును లాక్కెళ్ళారు. ఈ పద్ధతి క్రమేణ ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ మరియు వారణాసి ప్రాంతాలకు విస్తరించింది. చార్లెస్ మెటకాఫ్ చెప్పినట్లు బ్రిటిష్ చూశిస్తు పద్ధతుల వలన ''భారతీయ రైతులు అప్పుల్లోనేపుట్టి, అప్పుల్లోనే జీవించి, అప్పుల్లోనే మరణించారు.

**మహల్వారి పద్ధతి :** ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లోని చాలా భాగాలలో పంజాబ్ మరియు ఢిల్లీ ప్రాంతాలలో 'మహల్స్' సామూహిక ఒప్పందాలు చేసుకొని, ప్రభుత్వానికి పన్నులు చెల్లించెడి పద్ధతిని అమల్లోకి తేవడమైంది ఈ పద్ధతిని ఆర్. యం. బర్డ్ మరియు జేమ్స్ థామ్సన్ ప్రయోగించాడు. 'మహల్' అనగా తాలూకా అని అర్థం. ప్రాంతం నుండి ప్రాంతానికి ఈ పద్ధతి అమలులో వ్యత్యాసాలుండేవి. పెద్ద మరియు చిన్న పాటి జమీన్దారులు ఈ పద్ధతిలో భాగస్వాములయ్యారు. (బ్రిటిష్ ఈస్ట్ ఇండియా) కంపెని ప్రభుత్వ అధికారులు భూమిలో కలిగే ఉత్పత్తికంటే అధిక మొత్తంలో వార్షిక చెల్లింపులను నిర్ణయించడం వలన చాలామంది జమీన్దారులు తమ భూయాజమాన్యాన్ని పోగొట్టుకున్నారు. వారినే నమ్ముకొని జీవిస్తున్న సన్నకారు రైతులు–వ్యవసాయ కూలీలు నిరాశ్రయులయ్యారు.

**రైతువారి పద్ధతి:** రైతువారి పద్ధతిని మొదట ఒక ప్రయోగంగా బారమహల్ ప్రాంతంలో 1792లో అలెగ్జాండర్ రిండ్ అమలు చేశాడు. ఈ పద్ధతిని థామస్ మన్రో మద్రాసు మరియు మైసూరు ప్రాంతాలలో 1801 తరువాత అమలు చేశాడు. ఆ కాలంలోనే ఈ ప్రాంతాల చాలాభాగాలు కంపెనీ పాలనకు లోనుకావడం ముఖ్యకారణం. భూమి దున్నేవాడు దాని యజమాని అని ప్రభుత్వం గుర్తింపునిచ్చింది. అతనే నేరుగా తాను వ్యవసాయ భూమిలో పొందిన ఉత్పత్తిలో 50 శాతం భాగాన్ని శిస్తు రూపంలో ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉండేది. శిస్తును 30 సంవత్సరాల కాలంగా నిర్ణయించబడింది. తరువాత దానిని సవరించడానికి లోబడి ఉండవచ్చు.

©KTBS NOT TO BE REPUBLISHED

సన్నకారు రైతుల తమ ఆధీనంలో ఉన్న భూమి మీద హక్కు ఇచ్చినప్పటికీ, భూశిస్తును ఈ పద్ధతి అధిక వార్షిక మొత్తానికి నిర్దిష్ట పరచినందున రైతులు కష్టాలకులోనైనారు. శిస్తు వసూలు చేయు అధికారుల నిర్దాక్షణ్యంగా చర్య తీసుకునేవారు. పంటలు సరిగ్గా పండని సందర్భాలలో రైతులు డబ్బు లావాదేవిగారుల (Money Lenders) నుండి అప్పులు తీసుకుని, తిరిగి కట్టలేక వారికున్న కొంత భూమిని అమ్మేసేటట్లయింది రైతుల ఉన్నతికొరకు రైతువారి పద్ధతి అమలు చేయడమైందని బ్రిటిష్ ప్రభుత్వం చెప్పినప్పటికీ, రైతులు ఈ పద్ధతివలన అప్పుల సుడిగుండంలో ఇరుక్కుపోయారనేది వ్యంగ్యమైన మాట.

**ఆంగ్లేయుల శిస్తు పద్ధతియొక్క పరిణామాలు:**

1. నిజమైన రైతులను శోషించెడి క్రొత్త సామాజిక వర్గమైన జమీన్దారి సముదాయం సృష్టించబడింది.
2. జమీన్దారుల శోషణకు లోనైన రైతులు వివిధ రకాల కష్టాలకు లోనైనారు. క్రమేణ నిరాశ్రయులయ్యారు.
3. భూమి అమ్మకపు వస్తువు అయింది. దానిని తాకట్టు (Mortgage) పెట్టి డబ్బును అప్పుగా పొందాల్సి ఉండేది.
4. చాలామంది జమీన్దారులు కూడా శిస్తు చెల్లించడానికి తమ భూమిని తాకట్టు పెట్టారు.
5. వ్యవసాయ రంగం వాణిజ్యీకరణం చెంది, ఇంగ్లాండులో జరిగిన పారిశ్రామికీకరణం అక్కడి పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలనే పండాల్సి ఉండేది.
6. డబ్బు లావాదేవీగారులు బలవంతులయ్యారు.

**ఆధునిక విద్య ప్రారంభం**

@KTBS NOT TO BE REPUBLISHED

భారతీయుల సాంప్రదాయక విద్య నిరంతరంగా ప్రబలంగా ఉండేది. మధ్యకాలీన సందర్భంలో ముస్లిం రాజ్యవ్యవస్థ నెలకొన్న తరువాత విద్యనివ్వడంలో వారసత్వ విధానం తోపాటు కొన్ని మార్పులు ఏర్పడ్డాయి. తరువాత ఈ క్రమంలో 18వ శతాబ్దపు బ్రిటిష్ పాలనా కాలంలో మార్పులు జరిగాయి. భారత దేశంలోని యూరప్ మరియు ఆంగ్లో-ఇండియన్ సమాజాల పిల్లలకు నూతన పాఠశాలలు ప్రారంభమయ్యాయి. అయితే, ఈ విద్యా విధానం విస్తరించబడనందున స్థానిక పిల్లలకు ఎటువంటి ప్రయోజనం కలుగలేదు. ఆధునిక విద్యా ప్రసారానికి మొదటి బ్రిటిష్ అధికారి వారన్ హేస్టింగ్స్ ఉత్తేజనమిచ్చాడు. 1781లో అతడు 'కల్కత్తా మదరసా'ను ప్రారంభించాడు జోనాథన్ డంకన్ అను మరొక బ్రిటిష్ వ్యక్తి 1792లో బనారస్‌లో సంస్కృత కళాశాలను ప్రారంభించాడు. అయితే, బ్రిటష్ విద్య విస్తృతమైన విస్తరణకు మొదట పట్టు బట్టినవాడు చార్లెస్ గ్రాంట్.

1828లో విలియం బెంటింక్ గవర్నర్ జనరల్‌గా నియమించబడిన తరువాత బ్రిటిష్ విద్యా విస్తరణకు మరింత విశేష ప్రోత్సాహం లభించింది. గవర్నర్ జనరల్ కార్యాంగ సభకు మెకాలెని చట్ట సభ్యునిగా బెంటింక్ నియమించాడు. సార్వత్రిక విద్యకు సంబంధించి నియమించ బడిన సమితికి కూడా అధ్యక్షునిగా నియమించడమైంది. 1835లో ఆంగ్ల విద్యకు సంబంధించి మెకాలె ఇచ్చిననివేదికే ఆధునిక భారతీయ విద్యా వ్యవస్థకు పునాది అయింది అతని ప్రణాళిక ప్రముఖ అంశం అనగా, ''రక్త మాంసంలో భారతీయులకు కూడా అభిరుచి, అభిప్రాయం, విధానం మరియు జ్ఞానంలో ఇంగ్లీషువారయ్యే'' నూతన భారతీయ విద్యావంత వర్గాన్ని సృష్టించడం. భారతీయ విద్యాభ్యాస విధానంలో ఆంగ్లవిద్య మాధ్యమంగా వినియోగం కావడానికి 1830 దశకం తరువాత ప్రారంభమైంది.

ఆ తరువాత ప్రముఖ అభివృద్ధి అనగా సర్ చార్లెస్‌వుడ్స్ (1854) కమిషన్ శిఫారస్సుల ఆధారంగా అప్పటి గవర్నర్ జనరల్ అయిన లార్డ్ డల్‌హౌసి కల్కత్తా, బాంబే మరియు మద్రాసులలో 1857 లో నూతన విశ్వవిద్యాలయాలు స్థాపించాడు. అక్కడి నుండి విద్య సార్వత్రీకరణం చెందింది.

**బ్రిటిష్ విద్య పరిణామాలు :**

1. భారతీయులు ఆధునికత, లౌకిక, ప్రజాప్రభుత్వం, వైజ్ఞానిక ఆలోచనా విధానాలతోపాటు జాతీయవాద దృష్టి కోనాలను పెంచుకోవడానికి సాధ్యమైంది.
2. స్థానిక భాషలు మరియు సాహిత్య రచనలకు ప్రోత్సాహం లభించింది. దానివలన విద్యావంత వర్గపు ఆలోచనా విధానంలో ఐక్యతా స్వరూపాన్ని చూడవచ్చు.
3. వార్తా పత్రికలు పుట్టి వృద్ధి చెందాయి. విశేషంగా 19వ శతాబ్దపు ఉత్తరార్థంలో పత్రికలలో ప్రభుత్వ విధానాలను విమర్శనాత్మక అభిప్రాయం పెరగడానికి సాధ్యపడింది.
4. నూతన సామాజిక మరియు ధార్మిక సంస్కరణోద్యమాలు పుట్టుకొచ్చాయి.
5. జె.ఎస్. మిల్, రూసో, మాంటెస్క్యూమొదలగువారి ఆలోచనలు భారతీయ విద్యావంతుల ఆలోచనా విధానంలో నావీన్యతను తెచ్చాయి.
6. ప్రపంచమంతటా జరుగుతున్న స్వాతంత్ర్యోద్యమాల ప్రభావం భారతీయుల మీద కూడా పడింది.
7. భారతీయులు తమ సమృద్ధ సాంస్కృతిక పరంపరలను పరిచయం చేసుకోవడానికి సాధ్యమయింది.

ఈ విధంగా భారతదేశంలో అమలైన పాశ్చాత్య విద్యాభ్యాస విధానం అభిరుచి మరియు ఆలోచనలలో క్రొత్త క్రొత్త తరాలను సృష్టిస్తూ వెళ్ళింది.

NOT TO BE REPUBLISHED
©KTBS

భారతదేశంలో బ్రిటిష్ పాలన అభివృద్ధి చెందేకొద్దీ సమస్యలు కూడా పెరిగాయి. సమస్యల నివారణకొరకు పాలనా రంగంలో సంస్కరణలు భారతీయుల అవసరాలకు స్పందించునట్లు ఉండాల్సి వచ్చింది. అప్పుడు ఆంగ్లేయులు కాలకాలానికి వివిధ నియమాలను చట్టాల రూపంలో తెచ్చేడి ప్రయత్నం చేశారు. ఈ విధమైన చట్టాలు భారతీయ రాజ్యాంగపరమైన అభివృద్ధికి సహాయపడ్డాయి. ఈ చట్టాలలో కొన్నింటిని తెలుసుకుందాం.

## ఈస్ట్ ఇండియా కంపెని పరిపాలనా కాలంలో అమలైన చట్టాలు (1773–1858):

### 1773 నాటి రెగ్యులేటింగ్ చట్టం:

1765లో అమలైన దివాని హక్కు తరువాత కంపెని అధికారులు అపరిమిత దురాశకులోనై అధికారాన్ని తమ వ్యక్తిగత సంపదను పెంచుకోవడానికి ఉపయోగించున్నారు. అవినీతి పెరిగి పోయింది. ఇంగ్లాండు శాసన సభ సభ్యుడైన ఎడ్మండ్ బర్క్ ఏడాదికి ఈస్ట్ ఇండియా కంపెని నుండి బ్రిటిష్ ప్రభుత్వం పొందుతున్న పన్నుల డబ్బును "క్రిమినల్ (నేరల)పన్ను" అని తీవ్రంగా విమర్శించాడు. కంపెని అధికారులు భారతదేశంలో జరుగుతున్న అనైతిక లావాదేవీలు తెలిసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఊరకే ఉండటమే అతడు ఈవిధంగా చెప్పడానికి కారణం. వారు సంపాదించిన డబ్బు ప్రమాణం ఎంతనగా ఇంగ్లాండు రాజకీయ వ్యవస్థను మందలింపు చేయవచ్చు అనెడి ఆందోళన ఇంగ్లాండులో చాలామందికి ఉండేది. ఈ నేపథ్యంలో రెగ్యులేటింగ్ చట్టం 1773లో అమలు చేయబడింది.

### చట్టం యొక్క ప్రముఖ లక్షణాలు:

1. ఈ చట్టం అమల్లోకి రావడానికి ముందు ఆంగ్లేయుల ఆధీనంలోనున్న ప్రాంతాలను మూడు ప్రెసిడెన్సీలుగా విభజించబడింది. అవి బెంగాల్, బాంబె, మద్రాసు మరియు బాంబె ప్రెసిడెన్సీలు. అవి ప్రత్యేకంగా మరియు స్వతంత్రంగా పని చేస్తుండేవి. ఈ చట్టం ప్రకారం బెంగాల్ ప్రెసిడెన్సి మిగిలిన రెండు ప్రెసిడెన్సీల మీద అధికారం పొందింది.

2. బెంగాల్ గవర్నర్ మూడు ప్రెసిడెన్సీలకు గవర్నర్ జనరల్ అయ్యాడు.

3. గవర్నర్ జనరల్‌కు బాంబె మరియు మద్రాసు ప్రెసిడెన్సీలకు నిర్దేశించు, నియంత్రించు మరియు పర్యవేక్షించెడి అధికారం ఈ చట్టం ఇచ్చింది.

4. బెంగాల్ ప్రభుత్వ మరియు ఇంగ్లాండు నిర్ధేశనా మండళి (Board of Directors) ముందస్తు అనుమతి లేకుండా బాంబె మరియు మద్రాసు ప్రభుత్వాలు ఎవరిమీద యుద్ధం ప్రకటించరాదు లేదా శాంతి సంధానాన్ని జరపకూడదు. చాలా అత్యవసర పరిస్థితులలో మాత్రమే ఇలాంటి నిబంధనల నుండి మినహాయింపు ఉండేది.

©KTBS NOT TO BE REPUBLISHED

5. కల్కత్తాలో ఈ చట్టం మేరకు ''సుప్రీం కోర్ట్'' స్థాపించబడింది. ఈ కేంద్ర న్యాయాలయం లో ఒకరు ప్రధాన న్యాయమూర్తి మరియు ముగ్గురు సామాన్య న్యాయమూర్తులు పని చేసేవారు.

ఆ విధంగా రెగ్యులేటింగ్ చట్టం, తన పేరు సూచించునట్లు కంపెనీని కలుపుకొని మొత్తానికి భారతదేశంలోని బ్రిటీష్ పరిపాలనా వ్యవస్థను ఇంగ్లాండు ప్రభుత్వ ఆధీనానికి తెచ్చెడి. చాలా పెద్ద నిర్ణయంగా ఉండేది.

**1784 నాటి పిట్స్ ఇండియా చట్టం:**

1773నాటి రెగ్యులేటింగ్ చట్టంలో చాలా అసమానతలు ఉండేవి. వాటిని నివారించడంతో పాటు బ్రిటిష్ ప్రభుత్వ అధికారాలు మరియు కంపెని ప్రభుత్వానికున్న అధికార పరిమితులను స్పష్టం చేయడమే ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం. ఇంగ్లాండు ప్రభుత్వం ఈ చట్టంలో క్రొత్త నిబంధనలు విధించడం ద్వారా భారతదేశంలో కంపెని ప్రభుత్వాన్ని కీలకంగా నియంత్రించింది.

మరొక ముఖ్య అంశం 'నియంత్రణా మండళి' (Board of Control) అను ఆరుమంది కమిషనర్లతో కూడిన నూతన సంస్థను పుట్టించడమైనది. ఇందులో ప్రముఖంగా గమనించాల్సిన అంశం ఏమిటనగా గతంలోనున్న 'నిర్దేశనా మండళి' (Board of Directors) స్థానంలో నియంత్రణా మండళి (Board of Control) పుట్టింది.

ఆ మండళి పౌర, సైన్య, శిస్తు విషయాలలో నిర్దేశించెడి, నియంత్రించెడి మరియు పర్యవేక్షించెడి అధికారం పొందింది. ఇంగ్లాండులో నిర్దేశనా మండళి (Board of Directors) మరియు నియంత్రణా మండళి (Board of Control) రెండూ అమల్లో ఉండేవి.

''భారతీయులు తమ సార్వభౌమాధికారాన్ని బ్రిటిష్ హక్కు రుసుము (రాయల్టీ) పేరుతో పొందారే తప్ప వాళ్ళదే అయిన స్వంత హక్కుకాదు'' అని ఈ చట్టంలో చెప్పడంద్వారా భారతీయుల రాజకీయ హక్కులకు కీలకమైనది కత్తరించబడింది. ఈ చట్టం భారతదేశంలోనున్న కంపెని ఆధీన ప్రదేశాలకు (The British Possessions) ఇంగ్లాండు ప్రభుత్వమే అంతిమ సర్వాధికారమని ప్రకటించింది.

## చార్టర్ చట్టాలు

చార్టర్ చట్టాల ముఖ్య ఉద్దేశం భారతదేశంలోనున్న ఈస్ట్ ఇండియా కంపెని అనుమతి (permit) విస్తరించడం. 1793, 1813, 1833 మరియు 1853లో చార్టర్ చట్టాలను అమల్లోకి తేవడమైంది. ప్రతి 20 సంవత్సరాల కొకసారి కంపెనీకి అనుమతిని పునరుద్ధరణ సమయంలో ఇంగ్లాండు ప్రభుత్వం తీసుకున్న క్రొత్త పద్ధతులను ఈ చట్టాలలో చేర్చడమైంది. ఈ నాలుగు చట్టాలలో 1813 మరియు 1833 నాటి చట్టాలు వివిధ కారణాల వలన ముఖ్యమైనాయి.

NOT TO BE REPUBLISHED @KTRC

**1813 నాటి చార్టర్ చట్టం :**

1. ఈ చట్టం ఈస్ట్ ఇండియా కంపెనీకి తరువాతి 20 సవత్సరాలు భారతదేశంలోని అధికారాలిచ్చింది. ఈ చట్టం అమలుకు ముందు భారతదేశంలో వ్యాపారం చేసెడి అధికారం కంపెనీకి మాత్రమేకాక ఆసక్తిగల అందరికీ ఇవ్వాలని పెద్ద ఉద్యమం జరిగింది. ఈ నేపథ్యం లో ఆసక్తిగల వారందరికీ ఈ చట్టం అవకాశాన్ని విముక్తి కల్గించింది.

2. అనుమతి మరియు పర్మిట్‌కు నూతన కాలం ప్రారంభమయింది.

3. ఇకముందు గవర్నర్ జనరల్ మరియు సైన్యపు ప్రధాన ముఖ్యస్తున్ని (Commander-in-chief) నిర్దేశనా మండళి నియమించు అధికారం కలిగియుండేది.

4. చర్చులకు భారతదేశానికి ప్రవేశించు అధికారిక అవకాశం ఇవ్వబడింది. భారతీయులలో నూతన జ్ఞానాన్ని ప్రసరింప చేసెడి. వారి నైతిక మరియు ధార్మిక బ్రతుకును ఉత్తేజపరచెడి బాధ్యతను మిషనరి సంస్థలు వహించుకోవాలనే నిర్దేశనం ఇవ్వడమైంది. దీనివలన పెద్ద మొత్తంలో క్రైస్తవ మిషనరీలు భారతదేశానికి రావడం మొదలు పెట్టారు. క్రైస్తవ మత ప్రచారం మరియు ఆంగ్ల విద్యాబ్యాస విస్తరణ ఎక్కువయింది.

పైకారణాల వలన 1813 నాటి చార్టర్ చట్టం చరిత్ర కెక్కింది.

**1833 నాటి చార్టర్ చట్టం:**

ఈ చట్టం అమల్లోకిరాకముందు భారతదేశ మొత్తం వ్యవస్థను మరింత సంస్కరించెడి ఉద్దేశ్యం కూడా ఈ చట్టం యొక్క అమలుకు నేపథ్యంగా ఉండేది. ఈస్ట్ ఇండియా కంపెనీకి తరువాతి 20 సంవత్సరాల అనుమతి ఇవ్వడమైంది.

**ఈ చట్టం లోని ప్రముఖ అంశాలు :**

1. బెంగాల్ గవర్నర్ జనరల్‌ను భారతదేశ గవర్నర్ జనరల్‌గా నామకరణం చేయడమైంది.

2. భారతదేశ వ్యాపార సరుకులన్నింటిని "నిర్దేశించెడి, నియంత్రించెడి మరియు పర్యవేక్షించెడి, అధికారం గవర్నర్ జనరల్ పొందాడు.

3. దేశీయ సంస్థానాల జతలో యుద్ధం, శాంతి మరియు రాజ తాంత్రిక సంబంధపు విషయాలన్నింటినీ బెంగాల్‌కు చెందిన కేంద్ర ప్రభుత్వమే నిర్ణయించెడి హక్కు కల్గియుండేది.

4. గవర్నర్ జనరల్ కార్యాంగ సభలో మిగిలిన సభ్యుల జతలో గవర్నర్ జనరల్‌కు ఏదైనా విషయం మీద ఏకాభిప్రాయం కలగనప్పుడు అతడు మెజారిటి నిర్ణయాన్ని తిరస్కరించడానికి గల కారణాలను లిఖిత రూపంలో సమర్పించవలసి వచ్చింది.

@KTBS NOT TO BE REPUBLISHED

5. మతం, చర్మ రంగు మరియు పుట్టుక ఆధారంగా ఎటువంటి తారతమ్యం చేయకూడదని ఈ చట్టం నిర్దేశించింది.

6. గవర్నర్ జనరల్ కార్యాంగ సభకు ఒక న్యాయాంగ నిపుణులను సభ్యులుగా నియమించుకోవలసి వచ్చింది.

7. బ్రిటిష్ వ్యాపార కంపెనీలన్నింటికి భారతదేశానికి రావడానికి స్వతంత్ర అనుమతి (లైసెన్స్) ఇవ్వడమైనది.

ఈ చట్టం 1830 నాటి దశాబ్ధపు భారతదేశ ఆంతరిక మరియు ఇంగ్లాండులోగల వివిధ రాజకీయ దృగ్విషయాలమీద వెలుగును చల్లింది.

**బ్రిటిష్ ప్రభుత్వ చట్టాలు (1858–1947):**

ఈస్ట్ ఇండియా కంపెని యొక్క దుష్టపరిపాలన మరియు భారతదేశ వ్యతిరేక చట్టాలవలన 1857లో సిపాయిల తిరుగుబాటు సంభవించింది. దానివలన కంపెని పరిపాలన బ్రిటన్ రాణికి హస్తాంతరం చేయడమైంది. ఈ కాలంలో అమల్లోకి వచ్చిన ప్రముఖ చట్టాలనగా, భారత ప్రభుత్వ చట్టం 1858, 1861, 1892, 1909, 1919 మరియు 1935 నాటి చట్టాలు. భారతదేశంలో వివిధ కాలఘట్టాలలో రూపుగొన్న రాజకీయ అభివృద్ధుల నేపథ్యంలో పైన తెలిపిన ప్రతి చట్టం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలి.

©KTBS NOT TO BE REPUBLISHED

**భారత ప్రభుత్వ చట్టం – 1858:**

ఈ చట్టాన్ని 1857 నాటి సైనిక మరియు పౌర విప్లవ నేపథ్యంలో అర్థం చేసుకోవాలి. భారతదేశం బ్రిటిష్ ప్రభుత్వపు ప్రత్యక్ష పాలనకు లోబడినట్లయింది. నవంబర్ 1, 1858న బ్రిటిష్ రాణి విక్టోరియా ఒక ప్రకటన విడుదల చేసి తమ పరిపాలనా కాలంలో భారతదేశంలోని అన్ని రంగాలను అభివృద్ధి పరుస్తామని ప్రకటించింది.

**ఈ చట్టం లోని ప్రముఖ అంశాలు :**

1. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ యొక్క గుర్తింపు రద్దుచేసి, భారతదేశాన్ని బ్రిటిష్ రాణి పాలనకు బదిలీ చేయబడింది.

2. గవర్నర్ జనరల్ పదవి యొక్క పద నామాన్ని మార్చి 'వైస్‌రాయ్' అను పదనామాన్ని ఇచ్చారు. మొదటి వైస్‌రాయ్‌గా "లార్డ్ క్యానింగ్" నియమించబడ్డాడు.

3. "సెక్రెటరి ఆఫ్ స్టేట్ ఫర్ ఇండియా" స్థానాన్ని బ్రిటిష్ ప్రభుత్వం సృష్టించింది. బ్రిటిష్ మంత్రి మండళిలో సభ్యుడైన వీరు భారతదేశ పరిపాలనను చూసుకొనెడి బాధ్యత కలిగియుండేవారు.

4. వీరికి సహాయపడటానికి 15మంది సభ్యులతో కూడిన భారతీయ మండళి (కౌన్సిల్ ఆఫ్ ఇండియా) ఉనికిలోనికి వచ్చింది.

**1861 నాటి భారతీయ పరిషత్ చట్టం:**

ఈ చట్టం 1857 ఘటన తరువాత అమలైన ప్రముఖ చట్టం. ఈ చట్టం ద్వారా భారతీయులకు శాసనం తయారు చేసెడి ప్రక్రియలో హోదా కల్పించబడింది. భారతీయులకు ఆంగ్లేయుల గురించి తెలిసిన అభిప్రాయాలను తెలుసుకోవడానికి పాతినిధ్యం ఇవ్వడమైనది' దానిని ఇంగ్లీష్‌లో ""Policy of Assertion" అని అంటారు.

**ఈ చట్టంలోని ముఖ్య అంశాలు:**

1. వైస్‌రాయ్ కౌన్సిల్‌కు భారతీయులను అధికారేతర సభ్యుడిగా నామకరణం చేయడమైంది.
2. అత్యవసర పరిస్థితుల్లో సుగ్రీవాజ్ఞ (శాసనం) విడుదల చేయడానికి అధికారాలను గవర్నర్ జనరల్‌కు ఇవ్వడమైంది.

**1892 నాటి భారతీయ పరిషత్ చట్టం :**

ఈ చట్టం 1861 నాటి చట్టం కొనసాగిన చట్టం 1892 నాటి చట్టం భారతీయులకున్న శాసన సభల ప్రాతినిధ్యాన్ని మరింత విస్తరించింది. కాంగ్రెస్ సంస్థ ఆంగ్లేయుల పరిపాలన గురించి తీసుకున్న విమర్శనాత్మక వైఖరి నేపథ్యంలో భారతీయుల ప్రాతినిధ్యాన్ని పెంచడమైంది.

**ఈ చట్టంలోని ప్రముఖ అంశాలు:**

1. కేంద్ర మరియు ప్రాంతీయ శాసన సభలలో అదనపు సభ్యుల సంఖ్యను పెంచడమైనది.
2. శాసన పరిషత్ (లెజిస్లేటివ్ కౌన్సిల్) అధికారాలను పెంచి, వాటిలో బడ్జెట్ గురించి చర్చించు అధికారమివ్వడమైంది.
3. ఆరు రోజుల ముందుగా మున్సూచన ఇచ్చి సర్వజన ఆసక్తి విషయాల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించు హక్కు ఇవ్వడమైంది.

**1909 భారతీయ పరిషత్ చట్టం:**

ఈ చట్టాన్ని 'మింటో మార్లె సంస్కరణా చట్టం' అని కూడా అంటారు. ఎందుకనగా, లార్డ్‌మింటో భారతదేశ వైశ్రాయ్ అయ్యారు. లార్డ్ మార్లె భారతదేశ సెక్రెటరి ఆఫ్ స్టేట్ అయి కార్యం నిర్వహించేవారు. ఆంగ్లేయులు భారతీయులను విభజించి పాలించడానికి ఈ చట్టాన్ని ఉపయోగించుకున్నారు.

©KTBS NOT TO BE REPUBLISHED

**ఈ చట్టంలోని ప్రముఖ అంశాలు:**

1. కేంద్ర శాసన సభలోని సభ్యుల సంఖ్యను 16 నుండి 60 కి పెంచడమైనది.
2. ప్రాంతాలలో (ప్రావిన్సులు) శాసన సభల సభ్యుల హోదాలు పెంచడమైంది.
3. మొదటి సారి ఎన్నికల ద్వారా శాసన సభకు ఎన్నుకోవటానికి అవకాశం ఇవ్వడమైంది.
4. ముస్లింలకు ప్రత్యేక రాజకీయ ప్రాతినిధ్యం ఇచ్చేడి ''ప్రత్యేక ఎన్నికల బూత్'' వ్యవస్థ అమల్లోకి తేవడమైనది.

**భారత ప్రభుత్వ చట్టం (1919) :**

ఈ చట్టాన్ని మాంటెగ్యూ –చెమ్స్‌ఫర్డ్ సంస్కరణా చట్టం అని కూడా పిలుస్తారు. మొదటి ప్రపంచ యుద్ధం (1914–1918) సమయంలో భారతీయులను యుద్ధంలో ఆంగ్లేయుల పరంగా పాల్గొనడానికి ప్రేరేపించిన నేపథ్యంలో ఈ చట్టాన్ని అమల్లోకి తేవడమైంది. సెక్రెటరి ఆఫ్ స్టేట్ అయిన మాంటెగ్యూ బ్రిటన్ పార్లమెంటులో 20–08–1917న చేసిన ప్రకటన నేపథ్యం లో ఈ చట్టం రూపుగొంది. మాంటెగ్యూ 'భారతీయులకు దశదశలుగా బాధ్యత ప్రభుత్వానికి ఇవ్వడమే బ్రిటిష్ ప్రభుత్వ లక్ష్యం' అని ప్రకటించింది. భారతదేశ వైస్రాయ్ అయిన చెమ్స్‌ఫర్డ్ కూడా రాజకీయ సంస్కరణలకు చేయి (ధ్వని) కలిపారు పరిణామంగా 1919లో భారతీయ పరిషత్ చట్టం అమల్లోకి వచ్చింది.

**ఈ చట్టంలోని ప్రముఖ అంశాలు:**

1. కేంద్రంలో ద్విసభ శాసనాంగ (Bi-Cameral) నిర్మాణానికి అవకాశం ఇవ్వబడింది. అవి ఏవనగా శాసన సభ (దిగువ సభ) మరియు రాష్ట్రాల పరిషత్ (ఎగువ సభ) నిర్మాణం చేయడమైనది.
2. ప్రాంత్యాలలో ''ద్విసభ'' (Dyarchy) పద్ధతికి అవకాశమివ్వడమైనది.
3. భారతదేశానికి ఒక హైకమిషనర్‌ను నియమించడమైనది.
4. స్వయం పరిపాలనగల స్థానిక సంస్థల అభివృద్ధికి భరోసా ఇవ్వడమైనది.
5. కేంద్ర బడ్జెట్ నుండి ప్రాంత్యాల బడ్జెట్‌ను వేరుచేయబడింది.
6. ''ప్రత్యేక ఎన్నికల కేంద్రం'' వ్యవస్థను ముస్లిం, సిఖ్, ఆంగ్లో భారతీయులు మరియు యూరోపిన్లకు విస్తరించడమైనది.

@KTRS NOT TO BE REPUBLISHED

**భారత ప్రభుత్వ చట్టం 1935 :**

భారత రాజ్యాంగ నిర్మాణానికి ఈ చట్టం పునాది అయింది. ఈ చట్టం రూపు చెందడానికి మోతిలాల్ నెహ్రూగారి అధ్యక్షన తయారైన 1928 నాటి నివేదిక ముఖ్యమైనది. రాజ్యాంగం లోని చాలా అంశాలు ఈ చట్టం ఆధారంగా రాయడమైనది. ఈ చట్టం భారతదేశానికి సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వ నిర్మాణం చేయడానికి అవకాశమిచ్చింది. అది బ్రిటిష్ భారత దేశ ప్రాంతాలకు మాత్రమే అన్వయించబడే అంశాలు కూడియుండేది.

**ఈ చట్టంలోని ప్రముఖ అంశాలు :**

1. బ్రిటిష్ ప్రాంతాలు, దేశీయ సంస్థానాలు మరియు ఆశ్రిత రాజులతో కూడిన అఖిల భారత కూటమిని నిర్మాణం చేయడానికి అవకాశమిచ్చింది.
2. కేంద్రంలో ''ద్వి ప్రభుత్వాన్ని'' (Dyarchy) రాజ్యాధికారం స్థాపించ బడింది.
3. భారతీయ రిజర్వ్ బ్యాంక్ స్థాపనకు అవకాశమిచ్చింది.
4. ప్రాంతాలలో (ప్రాంతీయ) 'ద్విసభ ప్రభుత్వ' పద్ధతిని రద్దు చేసి, ప్రాంతాలకు స్వయం ప్రతిప్రత్తి ఇవ్వడమైంది.
5. భారతదేశంలో ''ఫెడరల్ కోర్ట్'' స్థాపనకు అవకాశమివ్వడమైంది.

భారతదేశ రాజ్యాంగ అభివృద్ధి యొక్క చరిత్రను గుర్తించేటప్పుడు వివిధ కాలాలలో జరిగిన రాజకీయ అభివృద్ధులు చట్టాల రూపాలలో ప్రకటించబడిన దానిని మనం గ్రహించాలి. బ్రిటిష్ వలస స్థావరం భారతదేశంలో పాలిస్తున్న సమయంలోనే ఈ చట్టాలు అమల్లోకి వచ్చినందున, ఆంగ్లేయుల హితాసక్తులు ఈ చట్టాలలో చేరుకోగానే భారతీయులు ఆంగ్లేయులకు వ్యతిరేకం గా జరిగిన పోరాట ఆశోత్తరాల ఘర్షణ ఫలితాలు వీటిలో ఉన్నాయని మనం గమనించాల్సిన విషయం అవుతుంది.

©KTBS
NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. దివాని అదాలత్ అను పౌర న్యాయాలయాన్ని స్థాపించినవారు __________ .
2. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పదవిని సృష్టించినవారు __________ .
3. శాశ్వత జమీన్దారి పద్ధతిని బెంగాల్ మరియు బిహార్ ప్రాంతాలలో __________లో అమల్లోకి తేవడమైంది.

4. అలెగ్జాండర్ రీడ్ అమల్లోకి తెచ్చిన రెవెన్యూ పద్ధతి __________.

5. ఆధునిక విద్యా ప్రసారానికి ఉత్తేజనమిచ్చిన మొదటి బ్రిటిష్ అధికారి __________.

6. రెగ్యులేటింగ్ చట్టం __________లో అమల్లోకి వచ్చింది.

## II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.

7. ఈస్ట్ ఇండియా కంపెని ద్వారా దేశంలో ఆంగ్లేయులు రూపొందించిన న్యాయ వ్యవస్థను విశ్లేషించండి.

8. ఆంగ్లేయుల కాలంలో పోలీస్ వ్యవస్థలో తెచ్చినటువంటి సంస్కరణలేవి?

9. శాశ్వత జమీన్దారి పద్ధతి రైతులను 'అప్పులలోనే పుట్టి, అప్పులలోనే జీవించి, అప్పులలోనే మరణించునట్లు' చేసింది ఎలా? విమర్శించండి.

10. రైతువారి పద్ధతి కూడియున్న ప్రముఖ అంశాలు ఏవి?

11. ఆంగ్లేయుల శిస్తు పద్ధతుల వలన ఏర్పడిన పరిణామాలేవి?

12. భారతదేశంలో బ్రిటిష్ (ఆంగ్ల) విద్యవలన ఏర్పడిన పరిణామాలను పట్టీ చేయండి.

13. రెగ్యులేటింగ్ చట్టం కల్గియున్న నిబంధనలేవి?

14. 1858 నాటి భారత ప్రభుత్వ చట్టాల ప్రముఖ అంశాలు ఏవి?

15. 1935 నాటి భారత ప్రభుత్వ చట్టం ''భారత రాజ్యాంగ పునాది'' ఎలా?

16. 1919నాటి చట్టంలోని ప్రముఖ అంశాలు ఏవి?

## III. కార్యాచరణాలు :

1. ఆంగ్లేయులు పరిపాలనలో సంస్కరణలు తేవడం ద్వారా తమకు పూరకమైన వాతావరణం సృష్టించుకొన్నారు. ఈ విషయం గురించి చర్చాపోటీ జరపండి.

2. ఉపాధ్యాయుల సహాయంతో ఈ పాఠంలో ప్రస్తావించిన చట్టాలేకాకుండా ఇంకా ఆంగ్లేయులు అమల్లోకి తెచ్చిన చట్టాలు కలిగిన సమాచారాలు సేకరించండి.

NOT TO BE REPUBLISHED ©KTRS

అధ్యాయం-4

# మైసూరు ఒడెయార్లు మరియు కర్నాటకలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకత

P8Q9V7

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- మైసూరు ఒడెయార్లు
- హైదర్ ఆలి మరియు టిప్పుసుల్తాన్ – ఆంగ్లో–మైసూరు యుద్ధాలు.
- దోండియా వాఘ్
- కిత్తూరు తిరుగుబాటు – రాణి చెన్నమ్మ మరియు సంగొళ్ళి రాయణ్ణ.
- అమర సుళ్య తిరుగుబాటు.
- సురపురం తిరుగుబాటు.
- హలగలి బేడల తిరుగుబాటు.

@KTBS NOT TO BE REPUBLISHED

ఇప్పటి కర్నాటక ఏకీకరణకు ముందు వివిధ రాజకీయ అధికార పరధిలో పంచబడింది. 18వ శతాబ్దం ఉత్తరార్థంలో ఆంగ్లేయులు రాజకీయ ఆధిపత్యాన్ని సాధించడానికి జతజతలో వ్యాపారం మరియు వ్యవసాయ రంగాలలో ప్రజలను తమ హితాసక్తుల కొరకు పీడించారు. ఈ శోషణలు కర్నాటకతోపాటు వివిధ భాగాలలో అస్థిరతను సృష్ఠించాయి. దేశీయ రాజులు రాజకీయ అస్థిరతను అనుభవించారు. దానివలన కర్నాటకలోని చాలా భాగాలు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా తిరుగుబాటు ప్రారంభించాయి. అందువలన ప్రారంభంలో జమీన్దారులు, సంస్థానాల రాజులు మొదలగువారు తమలోని ఏదైనా ఐక్యతను సాధించడానికి ప్రయత్నించకుండా ఒక్కొక్కరే, విడిపోయి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా తిరుగుబాటు ప్రయత్నం చేశారు.

## మైసూరు ఒడెయార్లు (1399 – 1947)

విజయనగర సామ్రాజ్య పతనానంతరం తలెత్తి దాని సంప్రదాయాలను కొనసాగించి, పోగొట్టుకున్న కర్నాటక కీర్తిని స్థాపించిన రాజ్యమే మైసూరు. మైసూరు నగరానికి సమీపం లోని హదినాడు అను పాళెయపట్టులో శ్రీరంగపట్టణం మాండలికకు ఆధీనంగా చామరాజ అన వనతడు పాలిస్తుండేవాడు. మగపిల్లలు లేని ఇతని కాలానంతరం అతని దళవాయి కారుగళ్ళి మారనాయక రాజ్యపాలన చేస్తూ, రాజకుమారిని తనకు వివాహం చేయాలని ఒత్తిడి చేశాడు. అయితే, దానిని ఎవరూ ఒప్పుకోలేదు.

అదేసమయంలో గుజరాత్‌లోని ద్వారక నుండి యదురాయలు తన తమ్ముడు కృష్ణరాయతోపాటు మైసూరుకు వచ్చాడు. దానితో సంతోషపడిన రాణి తన కూతురిని యదురాయలకు వివాహంచేసి, రాజ్యాన్నిచ్చినప్పుడు ఒడెయార్ వంశం స్థాపించబడింది., దానిని యదురాయలనుండి జయ చామరాజ ఒడెయార్ వరకు 25 మంది రాజులు పాలించారు వారిలో కొంతమంది ముఖ్యమైనవారిని తెలుసుకుందాం.

**రాజా ఒడెయార్ (1578 – 1617) :** చిన్న పాళెయపట్టు అయిన మైసూరును తగినంత పెద్ద రాజ్యంగా చేసిన కీర్తి వీరికి చెందుతుంది. శ్రీరంగపట్టణాన్ని విజయనగర రాజు ప్రతినిధినుండి వశపరచుకొని రాజధానిగా చేశారు. చుట్టు ప్రక్కలగల అనేక ప్రదేశాలను వశపరచుకొని తన రాజ్యాన్ని విస్తరించారు.

శ్రీరంగపట్టణం, మైసూరు, మేలుకోటెల దేవాలయాల జీర్ణోద్ధరణకు సరైన ఏర్పాటు చేశారు. రాజముడి అను కిరీటాన్ని మేలుకోటె చెలువనారాయణ స్వామికి సమర్పించారు. మైసూరు సంస్థానపు నవరాత్రి (దసరా) ఉత్సవం శ్రీరంగపట్టణంలో ప్రారంభించారు.

**చిక్కదేవరాజ ఒడెయార్ (1673 – 1704) :** వీరు సమర్థవంతమైన యోధుడూ మరియు పరిపాలనా కారుడూ అయ్యాడు. శివాజి సైన్యాన్ని మధురై, ఇక్కేరి మరియు బీజాపూర్‌లలో వెనక్కు నెట్టారు. మాగడి, మధుగిరి, కొరటగెరె ఇంకా ఇతర ప్రాంతాలను వశపరచుకొన్నారు. బెంగళూరును మొఘలుల సేనాని నుండి కొనుక్కొన్నారు. వీరికి కర్నాటక కవి చక్రవర్తి, అప్రతిమ వీర, తెంకణ రాజ, నవకోటి నారాయణ అను బిరుదులుండేవి. పరిపాలనలో సహాయపడటానికి ఒక మంత్రి మండళి (అఠారా కఛేరి)ని నియమించాడు తపాలా వ్యవస్థ వీరి కాలంలో జారీ అయింది. కావేరినదికి ఆనకట్ట కట్టి చిక్కదేవరాజ కాలువ మరియు దొడ్డ దేవరాజ కాలువ అను రెండు కాలువలను నిర్మాణం చేసి, అధిక ప్రదేశాలకు నీటి పారుదల సౌకర్యం లభించునట్లు చేశారు. తిరుమలార్య, సంచి హొన్నమ్మ మొదలగు చాలా మంది కవులు మరియు పండితులకు ఆశ్రయం ఇచ్చాడు.

**కమిషనర్ల పరిపాలన (1831 – 1881)**

1799 టిప్పు సుల్తాన్ మరణానంతరం ముమ్మడి కృష్ణరాజ ఒడెయార్ ఆంగ్లోయుల ఆమోదంతో మైసూరు మహారాజుగా అధికారం స్వీకరించారు. 1830 నాటి సందర్భంలో జరిగిన నగర తిరుగుబాటతో (శివమొగ్గ జిల్లా) మైసూరు రాజ్యాన్ని ఆంగ్లేయులు తమ ప్రత్యక్ష పాలనకు తీసుకున్నారు. 1831 నుండి 1881 వరకుగల కాలాన్ని 'కమిషనర్ల పరిపాలన' అని పిలువబడింది. అదే కాలంలో ముమ్మడి కృష్ణరాజ ఒడెయార్ మైసూరు రాజ్యాన్ని పునః పొందడానికి నిరంతర ప్రయత్నం చేశారు. చివరకు ఇంగ్లాండు ప్రభుత్వం 1867లో మైసూరున ఒడెయార్ కుటుంబానికి మళ్ళించే నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంలో ఒక షరతు

@KTBS NOT TO BE REPUBLISHED

చేర్చబడింది. పునః రాజ్యాన్ని ముమ్మడిగారి ఉత్తరాధికారికి మాత్రమే తిరిగి ఇవ్వకూడదు తప్ప ముమ్మడిగారిని పరిగణించకూడదు అనేదే ఆ షరతు. ఈ వార్తవచ్చిన మరుసటి సంవత్సరం 1868లో ముమ్మడిగారు మరణించారు. వారి ఉత్తరాధికారి 10వ చామరాజేంద్ర ఒడెయార్ 1881లో యుక్త (ప్రాప్త) వయస్కుడైనప్పుడు వారికి పట్టాభిషేకం చేశారు.

సా.శ. 1831–1881 నాటి కమిషనర్ల కాలంలో ఏడు మంది కమిషనర్లు రాజ్యపాలన చేశారు. వారిలో ప్రముఖులెవరనగా, సుమారు 27 సంవత్సరాలు పాలించిన మార్క్ కబ్బన్ మరియు ఎనిమిది సంవత్సరాలు పాలించిన ఎల్.బి. బౌరింగ్. విశేషంగా కబ్బన్‌గారి పరిపాలనాకాలంలో ఆంగ్ల విద్య, న్యాయ వ్యవస్థతో కలిపి వివిధ రంగాలను ఆధునీకరించబడింది. వారి ఇద్దరి కాలం నాటి సంస్కరణలు మైసూరు రాజ్య వ్యవస్థ మీద దీర్ఘావధి పరిణామాలు ఏర్పరచాయి. చివరి కమిషనర్ అయిన జేమ్స్ గోర్డన్‌గారి కాలంలో మైసూరు పరిపాలనను 10వ చామరాజేంద్ర ఒడెయార్‌కు 1881లో అప్పగించబడింది.

©KTBS NOT TO BE REPUBLISHED

### పదవ చామరాజేంద్ర ఒడెయార్ (1881–1894)

బ్రిటిష్ ప్రభుత్వం తన ఆశ్వాసన ప్రకారం 1881లో మైసూరు సింహాసనాన్ని పదవ చామరాజేంద్ర ఒడెయార్‌కు వహించింది. కమిషనర్ పాలన అంతమొందింది. రెసిడెంట్ అను బ్రిటిష్ ప్రతినిధిని నియమించడమైంది. వారి జతలో దివాన్‌గా సి. రంగాచార్లు నియమిచ బడ్డాడు. వీరు మంచి పాలకుడూ, ఉదార మనోభావం కల్గినవారు అయివుండిరి. వారు మైసూరు ప్రజాప్రతినిధి సభను ప్రారంభించారు. 1881లో కోలార్ బంగారు గని, 1882లో బెంగళూరు–మైసూరు రైలుమార్గాన్ని ప్రారంభించారు.

1883లో రంగాచార్లు మరణించిన తరువాత కె. శేషాద్రి అయ్యర్ దివాన్ అయ్యాడు. రాజ్యంలోని వివిధ అధికార స్థానాల్లో పనిచేసిన వీరు చాలా నూతన రైలు మార్గాల నిర్మాణానికి కారణకర్త అయ్యారు. రాజ్య పాలనా సేవకొరకు ప్రతిభావంత యువకులను ఎన్నుకోవడానికి మైసూరు సివిల్ సర్వీస్ పరీక్ష ప్రారంభించాడు. శేషాద్రి అయ్యర్‌గారి ప్రయత్న ఫలితంగా 1894లో శిశువివాహం నిషేధ చట్టాన్ని అమలు చేయబడింది. (Infant Marriage Prevention Regulation, 1894) శింషా జలవిద్యుత్ పథకం వీరి కాలంలో ప్రారంభించబడింది.

పదవ చామరాజేంద్ర ఒడెయర్ కాలంలో నీటిపారుదల వ్యవసాయానికి అధికంగా దృష్టిపెట్టారు. ఆడపిల్లల విద్యాభ్యాసానికి విశేష గమనమివ్వడానికి 1881లో మైసూరులో మహారాణి బాలికల ఉన్నత పాఠశాల స్థాపించాడు. చామరాజేంద్ర ఒడెయార్ మైసూరుకు వచ్చిన వివేకానందుడికి ఆశ్రమమిచ్చి, వారు చికాగో సర్వమత సమ్మేళనానికి వెళ్ళడానికి సహాయం చేశారు. వీరు సంస్కృతం మరియు కన్నడ ప్రేమికులై

చాలామంది విద్వాంసులకు ఆశ్రయమిచ్చారు. వారిలో బసప్ప శాస్త్రి ముఖ్యమైనవారు. వారు అనేక గ్రంథాలు రాసి ''అభినవ కాళిదాస'' అనిపించుకొని, వారే మైసూరు రాజ్యగీతం ''కాయోశ్రీ గౌరి'' రాశారు.

**నాల్వడి కృష్ణరాజు ఒడెయార్ (1894-1940) :** వారికి యుక్త వయస్సు వచ్చేవరకు వారి తల్లి మహారాణి వాణి విలాస సన్నిదాన కెంప నంజమ్మణ్ణి రాజుగారి ప్రతినిధిగా 1902 వరకు పాలన చేశారు. వారికి పాలనలో దివాన్‌లు మరియు వారి సలహా సమతి సభ్యులు సహాయపడ్డారు. దానివలన అభివృద్ధి కార్యం పెరిగింది. బంగారు గనుల సంస్కరణ, కళాశాలల స్థాపన, మారికణివె జలాశయ నిర్మాణం, రైలుమార్గాలు, ఆసుపత్రుల నిర్మాణం, మరియు కావేరి జలపాతాన్ని ఉపయోగించుకొని సముద్రంలో జలవిద్యుత్ కేంద్రం స్థాపించు కార్యాలు ప్రారంభమయ్యాయి. ఈ విద్యుత్ కేంద్రంనుండి కోలార్ బంగారు గనులకు తరువాత బెంగళూరుకు విద్యుత్ సరఫరా చేయడానికి అనుకూలమైంది. భారతదేశంలో విద్యుత్ పొందిన నగరాలలో బెంగళూర్ మొదటిది.


నాల్వడి కృష్ణరాజు ఒడెయార్

1902లో కృష్ణరాజ ఒడెయార్ చట్టపరంగా అధికారం చేపట్టారు. వీరు పి.ఎన్. కృష్ణమూర్తి, వి.పి. మాధవరావ్ సర్.యం. విశ్వేశ్వరయ్య, కాంతరాజు అరస్, సర్, ఆల్బియన్ బెనర్జీ, సర్ మిర్జా ఇస్మాయిల్ మొదలగు ప్రఖ్యాత దివాన్‌లు వీరి కాలంలో విశేష సేవ చేశారు. మైసూరు రాజ్యం దేశంలోనే అభివృద్ధి చెందిన దేశీయ సంస్థానాలలో ఒకటి కావడానికి నాల్వడిగారి ప్రగతిపర దూరదృష్టి మరియు దివానుల సమర్థవంతమైన పరిపాలనే కారణమైంది.

కృష్ణరాజ ఒడెయార్ ప్రజలలో విద్యాభ్యాసం విస్తారంగా వ్యాపించాలనే విషయంలో చాలా ఆసక్తి కలిగియుండేవారు. ప్రాథమిక విద్యాభివృద్ధి కొరకు ప్రాథమిక శాలలన్నింటిలోనూ విద్యా శుల్కం రద్దు చేయబడింది. ఆడపిల్లల విద్యాభ్యాస ఉన్నతికి సహాయం లభించింది. మైసూరు విశ్వవిద్యాలయం స్థాపించబడింది. విదేశీ విద్యాభ్యాసానికి వెళ్ళేవారికి విద్యార్థి వేతనం ఇచ్చెడి పద్ధతిని అమల్లోకి తెచ్చాడు. బెంగుళూరులో భారతీయ విజ్ఞాన సంస్థను 1909లో టాటా గారి సహాయంలో స్థాపించడమైనది. నీటిపారుదల సౌకర్యాలు సమకూర్చడానికి విశేష దృష్టి పెట్టడమైంది. బెళగొళ దగ్గర కావేరి నదికి ఆనకట్ట కట్టడమైంది. నూతన రైలు మార్గాలు నిర్మించడమైనది' అనేక భారీ మరియు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించడమైనది. వాటిలో భద్రావతిలో ఇనుము మరియు ఉక్కు కర్మాగారం, సిమెంట్ కర్మాగారం, కాగిత పరిశ్రమం మండ్యలో చక్కెర కర్మాగారం, మైసూరులో గంధపు నూనె కర్మాగారం, బెంగళూరులో సబ్బుల

NOT TO BE REPUBLISHED @KTBS

కర్మాగారం బెళగొళలో రసాయన వస్తువులు మరియు ఎరువుల కర్మాగారం మొదలగునవి. న్యాయ విధాయక సభను నిర్మాణం చేయడమైంది. రాజ్యాంగ మార్పులో ఇదొక పెద్ద అడుగు.

కృష్ణరాజ ఒడెయార్ సరళమైన, సాత్విక స్వభావం, సమర్థవంతమైన పాలకుడు మరియు విద్యా పక్షపాతి. వారికి లలిత కళలలో చాలా అభిరుచి సంగీత విద్యాంసులకు ప్రోత్సాహమిచ్చాడు. ప్రసిద్ధ విద్వాంసులైన యం.హిరియణ్ణ, వీణ శేషణ్ణ, సాంబయ్య, బిడారం కృష్ణప్ప, ముత్తయ్య భాగవతార్ వాసుదేవాచార్య, టి. చౌడయ్య మొదలగువారు నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ ప్రోత్సాహం పొందారు, వారి పాలనవలన మైసూరు 'మాదరి రాజ్యం' అను పేరు పొందింది. మహాత్మా గాంధీగారు వీరిని 'రాజర్షి' అని పిలిచారు.

**జయచామరాజు ఒడియార్ (1940-1950) :** కృష్ణరాజ ఒడెయార్ తరువాత సింహాసనాన్ని అదిరోహించిన జయచామరాజు ఒడెయర్ సామాన్య మరియు విశేష కళాశాలలో విద్య అభ్యసించి, విశ్వపర్యటన చేసి, లోకానుభవం పొందాడు, మిర్జా ఇస్మాయిల్, న్యాపతి మాధవరావ్ మరియు ఆర్కాట్ రామస్వామి మొదలియార్ లాంటి దివాన్‌ల సేవ లభించింది.

జయచామరాజ ఒడెయార్ గొప్ప విద్వాంసుడు, సంగీతకారుడు, వక్త, సాహిత్య, కళల పోషకుడు. అనేక గ్రంథాలు రాశాడు. అంతేగాక భక్తిగీతాలు రాశాడు. భారత స్వాతంత్ర్యానంతరం మైసూరు రాజ్యం యొక్క రాజ ప్రముఖుడుగా ఉండేవారు.

## కర్నాటకలో బ్రిటిష్ పాలనకు ప్రతిఘటనలు

భారతదేశ చరిత్రలో 18వ శతాబ్దం 'రాజకీయ సమస్యల శతాబ్దం'గా చిత్రించబడింది. దానికి అనేక కారణాలున్నాయి. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు 1707లో మరణించడం. దానికి ముఖ్య కారాణం అతని మరణం మొఘలుల రాజకీయ పట్టు తప్పింది. కర్నాటిక్ ప్రదేశంలో అధికారం కొరకు వివాదాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆంగ్లోయులు భారతదేశం మీద తమ రాజకీయ పట్టు బిగించారు. భారతదేశం రాజకీయ పరివర్తనకు లోనైందె దేశ-స్వదేశీ రాజులు ఆంగ్లీయులకు వ్యతిరేకంగా వివధరకాల ప్రతిఘటనలు చేశారు.


హైదరాలి

## హైదర్ అలి మరియు టిప్పు సుల్తాన్

1704లో సంభవించిన చిక్కదేవరాజ ఒడెయర్ మరణం మైసూరు రాజ్యంయొక్క రాజకీయ పెరుగుదల మీద దుష్పరిణామాలు పడ్డాయి. అతని మరణం వలన ఉత్తరాధికారత్వం సమస్య కనబడటంతోపాటు పాలనకూడా కుసించింది. ఈ పెరుగుదలలు ఆ కాలపు మైసూరు రాజకీయాన్ని

మసకబారితనం చేశాయి. ఆవిధమైన అనిశ్చిత సన్నివేశాల నేపథ్యంగల మైసూరు మరియు కార్నాటిక్ ప్రాంతాల భూప్రదేశంలో హైదర్అలి రాజకీయ ప్రాముఖ్యతను పొందాడు. హైదర్ అలి చాలా త్వరగా ఆయుధాల ఉపయోగం మరియు ప్రయోగాలలో కీర్తిపొంది, చురుకైన సైనిక కార్యాచరణాల ద్వారా దళవాయిల బలం తగ్గి రాజైన రెండవ కృష్ణరాజ ఒడెయార్‌ను గృహం లో బంధించి అధికారాన్ని తని చేతిలోనికి తీసుకున్నాడు. మరాఠులు, హైదరాబాద్ నిజామ్ మరియు ఆర్కాట్ నవాబు తమ రాజకీయ ఉనికి మరియు ఉపరితల సాధన కొరకు పోరాటాలలో నిమగ్నమైనారు. ఈ పరివర్తన సందర్భాన్ని తమ రాజకీయ ప్రాబల్యం కొరకు ఆంగ్లేయులు మరియు ఫ్రెంచివారు ఉపయోగించుకున్నారు.

**ఆంగ్లో-మైసూరు యుద్ధాలు (1767 – 1799)**

**మొదటి ఆంగ్లో-మైసూరు యుద్ధం :** 1767లో ప్రారంభమైన ఇది 1769లో అంతమైంది. దక్షిణ భారతదేశంలో హైదరాలి పొందుతున్న రాజకీయ ప్రాబల్యం ఆంగ్లేయులు హైదరాబాద్ నిజామ్ మరియు మరాఠులలో రాజకీయ అసహనం కలిగింది. దానివలన ఆంగ్లేయులు తమ సామ్రాజ్యాధికార ధోరణికి ముల్లుగా పరిణమించిన హైదరాలిని రాజకీయంగా అణచి వేయడానికి కుతంత్ర విధానాలు చేయడం ప్రారంభించారు. మరాఠుల దాడినుండి రాజకీయ మరియు ఆర్థిక నష్టాన్ని అనుభవించిన హైదరాలి మరాఠులు మరియు నిజామ్‌ను తమవైపు ఆకర్షించుకోవడానికి ప్రయత్నించినవాడైనప్పటికీ ఆ ప్రయత్నంలో కొంతమేరకు విజయం సాధించారు.

@KTBS NOT TO BE REPUBLISHED

హైదరాలికి వ్యతిరేకంగా ఆంగ్లేయులు మరాఠులు మరియు నిజామ్‌తో ఒప్పందం చేసుకున్నారు. దాని ప్రకారం త్రిపక్ష కూటమి నిర్మాణం చేయబడింది. అయితే, హైదరాలి తన చురుకైన రాజకీయ తంత్రాలను ప్రయోగించడం ద్వారా తనకు వ్యతిరేకంగా నిర్మాణమైన మిత్ర కూటమిని విభజించి మరాఠులు మరియు నిజామ్‌ను ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పెంచడంలో విజయం సాధించాడు.

ఆ మధ్యలో ఆర్కాట్‌లో రాజకీయ సమస్యలు కనబడ్డాయి. 1767లో హైదరాలి మరియు నిజామ్, ఆంగ్లేయుల ఆశ్రయ దేశీయరాజ్యమైన ఆర్కాట్‌ను ముట్టడించారు. దానివలన యుద్ధం ప్రారంభమయింది. తిరుచనాపల్లి, తిరువణ్ణామలై, అంబూరు మొదలగు స్థళాలలో యుద్ధాలు జరిగాయి. ఆ సమయంలో హైదరాలి మెరుపు సైనిక కార్యాచరణాలు జరిపాడు. బాంబేలోని బ్రిటిష్‌సైన్యం రంగంలోనికి ప్రవేశించింది. హైదరాలి ఈ యుద్ధాన్ని తన ప్రతిష్టకు సంకేతంగా భావించి కార్యాచరణ కొనసాగించాడు. 1769 నాటికి అతని సైన్యం మద్రాసు ప్రాంతాన్ని చేరి ఆంగ్లేయులలో ప్రకంపనలు పుట్టించింది. అనివార్యంగా ఆంగ్లేయులు హైదరాలితో చర్చలు మరియు రాయబారాల ద్వారా 'మద్రాస్ ఒప్పందం' చేసుకున్నారు. మొదటి ఆంగ్లో-మైసూరు యుద్ధం 1769లో సంతకం చేయబడిన 'మద్రాస్ ఒప్పందం' తో అంతమైంది.

**రెండవ ఆంగ్లో-మైసూరు యుద్ధం (1780-1784):** మద్రాస్ ఒప్పందం దక్షిణ భారతదేశంలో తాత్కాలికంగా రాజకీయ అభివృద్ధులను అరికట్టింది. అయితే, ఆంగ్లేయులు మద్రాస్ ఒప్పందపు షరతులను ఉల్లంఘించడానికి ప్రయత్నించారు. మరాఠులు మాధవరావ్ నేతృత్వంలో సైన్యాన్ని ముందుకు పంపి, శ్రీరంగపట్టణం వైపు దూసు కెళ్ళినప్పుడు హైదరాలి ఆంగ్లేయుల సహాయం అపేక్షించాడు. అయితే, ఆంగ్లేయులు దానిని తిరస్కరించి మద్రాసు ఒప్పందానికి వ్యతిరేకంగా నడుచుకున్నారు. మాహె ఫ్రెంచివారి వలస స్థావరమైయుండి, హైదరాలి నియంత్రణకులోబడియుండేది. ఆంగ్లేయులు మాహెను వశపరచుకోవడం రెండవ ఆంగ్లో-మైసూరు యుద్ధానికి కారణమైంది.

1780లో రెండవ ఆంగ్లో- మైసూరు యుద్ధం ప్రారంభమయింది. యుద్ధం ప్రారంభంలో హైదరాలి పైచేయి సాధించాడు. కర్నాటక ప్రాంతంలోని అనేక కోటలను వశపరచుకున్నాడు. కాంచీపురం అతని వశమైంది. కోరమండలం తీరం వరకూ తన సైన్యాన్ని దూసుకుపోయేటట్లు నడిపించాడు. అది మద్రాసులోని బ్రిటిష్ సైన్యాధికారులలో ప్రకంపనలు తెచ్చింది. హైదరాలి ఆర్కాట్‌ను ముట్టడించి దానిని వశపరచుకున్నాడు. సర్ ఐర్ క్యూట్ నేతృత్వంలో ఆంగ్లేయుల సైన్యం చుట్టు ముట్టింది. హైదరాలి ఆసమయంలో వెల్లూరు మరియు వాండి వాశ్‌లను ముట్టడిస్తానని చెదిరించాడు. హైదరాలి సైన్యాన్ని సర్ ఐర్ క్యూట్ పాండిచ్చేరి వరకు తరమి కొట్టాడు. ఫ్రెంచివారు హైదరాలికి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా సహకరించడానికి నిరాకరించారు. హైదరాలి యుద్ధగతులను మార్చాడు, హైదరాలి ఆంగ్లేయుల ఆధీనంలోనున్న ప్రదేశాలను ముట్టడించి దోపిడీచేసి, అపారమైన సంపద మరియు శస్త్రాస్త్రాలను సేకరించాడు.

1781లో పోర్టోనోవా అనేచోట జరిగిన యుద్ధంలో హైదరాలి పరాభవంచెందాడు. అది యుద్ధగతిని మార్చింది. అలాగే ఆంగ్లేయులలో స్థైర్యాన్ని పెంచింది. తరువాత పులికాట్ మరియు సోలింగూర్‌ల యుద్ధంలో కూడా ఆర్థిక నష్టం అనుభవించాడు. ఆ సమయానికి ఆంగ్లేయులు సాల్బాయ్ ఒప్పందానికి సంతకం చేయడం ద్వారా హైదరాలి కూటమినుండి మరాఠులు మరియు నిజామ్‌ను ఆకర్షించడంలో సఫలులైరి. యుద్ధం మధ్యలో హైదరాలి 1782 లో అనారోగ్యంతో మృతిచెందాడు. అతని కుమారుడు టిప్పు యుద్ధాన్ని కొనసాగించాడు.

హైదరాలి మరణ సమయంలో మలబార్ ప్రాంతంలో జరిగిన యుద్ధంలో టిప్పు పాల్గొన్నాడు. టిప్పు గైర్హాజరు యొక్క లాభం పొందిన ఆంగ్లేయులు బిదనూరు మరియు మంగళూరులను వశపరచుకోవడానికి దురాలోచన చేశారు. తిరువాంకూరు, కల్లికోట మరియు మలబార్‌లోని చాలామంది రాజులను టిప్పుకు వ్యతిరేకంగా ఎత్తికట్టే ప్రయత్నాలు ఆంగ్లేయులు చేశారు. అందువలన టిప్పు మంగళూరు మరియు కరావళి తీర ప్రదేశం మీద పట్టు సాధించడం మంచిదని ఆలోచించి. మంగళూరువైపు ముందుకెళ్ళి ఆంగ్లేయుల సైన్యాన్ని ఓడించాడు. చివరకు 1784 నాటి 'మంగళూరు ఒప్పందం' ద్వారా రెండవ ఆంగ్లో-మైసూరు యుద్ధం అంతమైంది.

© KTBS NOT TO BE REPUBLISHED

## టిప్పు సుల్తాన్

ఆంగ్లేయులను తన రాజ్య విస్తరణా పద్ధతిని అడ్డుపడుతున్న శత్రువులుగా భావించి, వారిని ఓడించెడి గట్టి ప్రయత్నాలు చేశాడు. తమ కుటిల నీతి వలన భారతీయ రాజ్యాలను కబళిస్తున్న ఆంగ్లేయులను పరమ శత్రువులుగా తెలుసుకున్న అతడు వారిని భారతదేశం నుండి తరిమి వేయడం తన ప్రధాన కర్తవ్యమని తెలుసుకున్నాడు. తన 17 సంవత్సరాల పాలనలో నిరంతరం ఆంగ్లేయులతో పోరాడినాడు. అతడు ఆంగ్లేయుల సామర్థ్యం, తంత్రాలు, కుతంత్రాలు మరియు చాణక్య నీతులను స్పష్టంగా అర్థం చేసుకున్నాడు. ఆంగ్లేయులకు వ్యాపారంలో నష్టమైనచో అది వారి రాజకీయ ప్రాబల్యం క్రుంగుతుందని అవగాహన చేసుకున్న, అతడు ఆంగ్లేయులను వ్యతిరే కించేవారిని కలపడం మరియు వారిసహాయం అపేక్షించడం ప్రారంభించాడు. వారికి వ్యాపారంలో లాభాలు కలగకుండా చూసుకోవడం ద్వారా వ్యాపారం మీదవారు సాధించిన ఏక చత్రాధిపత్యాన్ని తగ్గించే ప్రయత్నాలను చేశాడు. అవి ఆంగ్లేయులలో అతనికి వ్యతిరేకంగా మరింత ద్వేష భావనలు కలిగాయి.


టిప్పు సుల్తాన్

**మీకిది తెలిసుండనీ :**

18వ శతాబ్దంలో బ్రిటిష్ పాలన విస్తరణను అరికట్టడానికి చేసిన ప్రయత్నాల వలన హైదరాలి మరియు టిప్పు సుల్తాన్‌లు విభిన్నంగా కనబడుతారు. వారికి యూరోపియన్లను సంప్రదాయ శస్త్రాస్త్రాలతో అణచివేయవచ్చుననే అవగాహన ఉండేది. ఫ్రెంచివారి సహాయంతో హైదరాలి సైన్యాన్ని ఆధునీకరించడానికి ప్రయత్నించాడు. యూరప్ సైన్యంలాగా క్రమ శిక్షణగా కవాయితు చేసెడి మరియు తుపాకీలు ఉపయోగించెడి దళాలు మైసూరు సైన్యంలో ఉండేవి. హైదరాలి మరియు టిప్పు సుల్తాన్‌లు భారతదేశంలో మొదటిసారి యుద్ధంలో రాకెట్‌ను ఉపయోగించారు. సైన్యపు ఆధునీకరణతోపాటు నిండిన రాజ్య ఖజానా కూడా ఆంగ్లేయుల ఆక్రమణను అరికట్టాల్సిన అవసరమున్నదని హైదరాలి మరియు టిప్పు గ్రహించారు. హైదరాలి కంటేముందే కర్నాటక ప్రదేశంలోనున్న నవాబులు దివాలా తీశారు. హైదరాలి మరియు టిప్పు ఆర్థిక వ్యవస్థను పుష్టి చేయడానికి అనేక నీతి-నియమాలను చేపట్టారు. శ్రీగంధం మరియు పొగాకు ఇంకా ఇతర పదార్థాలను రాజ్య గుత్తాధిపత్యానికి తెచ్చారు. ఫ్రెంచ్ సాంకేతిక నిపుణులను పిలిపించి మైసూరు యొక్క సంప్రదాయ హస్తకళల వస్తువుల నాణ్యతను పెంచి, అంతర్జాతీయ మార్కెట్లలో వ్యాపార కార్యాచరణాలు వృద్ధి చేయు కార్యాచరణంలో ఉండేవారు.

@KTBS NOT TO BE REPUBLISHED

**మూడవ ఆంగ్లో – మైసూరు యుద్ధం :** ఈ యుద్ధానికి ప్రత్యక్ష కారణమేది అనగా తిరువాం కూరు రాజ కారణానికి సంబంధించిన ప్రశ్న. ఆ రాజ్యపు రాజు సరిహద్దులోని కొచ్చిన్ సంస్థానం లో ఆంగ్లేయుల మద్ధతుతో కోట నిర్మించాడు మరియు అతడు డచ్చివారి నుండి ఆయకోటా మరియు కాంగనూరు కోటలు పొందాడు. అది మంగళూరు ఒప్పందపు షరతుల ఉల్లంఘున అయింది.

ఆంగ్లేయులు జనరల్ మెడోస్ నాయకత్వంలో కార్వార్, కోయంబత్తూరు, దిండిగల్ మొదలగు వాటిని వశపరచుకున్నారు. దానికి వ్యతిరేకంగా టిప్పు సుల్తాన్ బారామహల్ ప్రాంతాన్ని ముట్టడించి సత్యమంగలాన్ని వశపరచుకొన్నాడు. తిరుచినాపల్లిని ముట్టడించి, దానిని వశపరచుకొనే దిశలో అతను సైనిక కార్యాచరణలను జరిపినప్పటికీ అది ఫలితాలివ్వలేదు. ఆ సమయంలో లార్డ్ కార్న్‌వాలిస్ బ్రిటిష్ సైన్యానికి నాయకత్వం వహించాడు. అది యుద్ధగతిని మార్చేసింది.

బ్రిటిష్ సైన్యం కార్న్ వాలిస్ నేతృత్వంలో కోలార్ మరియు హొసకోటెలను వశపరచుకొని బెంగళూరు వైపు దూసుకొచ్చింది. బెంగళూరును వశపరచుకొని కోటను ధ్వంసం చేశారు. బెంగళూరును వశపరచుకొన్న కార్న్ వాలిస్ టిప్పుసుల్తాన్‌ను అంతమొందించడానికి నిజామ్ మరియు మరాఠుల సహాయం కోరాడు. నిజామ్ మరియు మరాఠులు సంయుక్తం సైన్యం ఆంగ్లేయులతో కలవడంతోపాటు యుద్ధం వక్రీకృతను పొందింది. మరాఠులు సవణూరు, గజేం ద్రగడ, లక్ష్మేశ్వర, హుబ్బళ్ళి మొదలగువాటిని వశపరచుకున్నారు.

1792లో సంయుక్తసైన్యం ఒక్కొక్కటిగా కోటలను వశపరచుకొని శ్రీరంగపట్టణం వైపు సాగింది. రాత్రి సమయంలో కోటను నాశనం చేయడమైంది. దాని వలన తప్పనిసరి పరిస్థితిలో టిప్పు సుల్తాన్ ఆంగ్లేయులతో ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించాడు. అది అతనికి అనివార్యం కూడా అయింది. 1792లో అసమాన షరతులు కల్గియున్న 'శ్రీరంగపట్టణం ఒప్పందానికి' టిప్పుసుల్తాన్ సంతకం చేయడం ద్వారా యుద్ధానికి తెరపడింది. ఈ ఒప్పందం ప్రకారం మూడవ ఆంగ్లో–మైసూరు యుద్ధం అంతమైంది.

టిప్పు సుల్తాన్‌ను అణచివేయడానికి ఆంగ్లేయులు శ్రీరంగపట్టణం ఒప్పందంలో అసమాన షరతులు ఉండునట్లు చూసుకున్నారు. ఆ షరత్తులు ఏవరగా టిప్పుసుల్తాన్ తన సగం రాజ్యాన్ని వదిలిపెట్టడం, యుద్ధం నష్టపరిహారంగా మూడు కోట్ల రూపాయలు ఇవ్వడం, యుద్ధం నష్టభర్తీకి గ్యారంటీగా తన ఇద్దరు కుమారులను తాకట్టుగా ఇవ్వడం మరియు యుద్ధ సమయంలో బంధిం

NOT TO BE REPUBLISHED ©KTBS

చిన సైనికులను విడుదల చేయడం. దాని ప్రకారం శ్రీరంగపట్టణం నుండి ఆంగ్లేయుల సంయుక్త సైన్యం యుద్ధాన్ని ఉపసంహరించుకుంది.

**నాల్గవ ఆంగ్లో–మైసూరు యుద్ధం:** టిప్పు మూడవ ఆంగ్లో–మైసూరు యుద్ధ ఓటమిని వ్యక్తికతంగా స్వీకరించి, దానిని. ఒక ముఖ్య సవాలుగా పరిగణించాడు. ఒప్పందం ప్రకారం ఆంగ్లేయుల నేతృత్వంలోని మిత్ర కూటమికి ఇవ్వాల్సిన భూప్రదేశాలు మరియు డబ్బును తూచా తప్పకుండా చెల్లించి, తాకట్టుగా పంపిన తన ఇద్దరు కుమారులను వాపసు పిలుచు కున్నాడు. టిప్పు సుల్తాన్ ఆంగ్లేయుల ఆధీనంలోనున్న మలయాళం (మలబార్) మాట్లాడు భూప్రదేశాలు న్యాయంగా తనకే చేరాలని వాదించాడు. అయితే, ఆంగ్లేయులు దానిని తిరస్కరించారు.

లార్డ్ వెల్లెస్లి 1798లో భారతదేశ గవర్నర్ జనరల్‌గా నియమించబడ్డాడు. ఇతని కాలంలో టిప్పుసుల్తాన్‌కు వ్యతిరేక రాజకీయ కార్యాచరణాలు చురుకుగొన్నాయి. టిప్పుసుల్తాన్ భారతీయ రాజుల కూటమిని తనవైపు ఆకర్షించడానికి చేస్తున్న ప్రయత్నాలు మరియు తమ బద్ధ శత్రువులైన ఫ్రెంచివారితో టిప్పు సుల్తాన్ కలిగియున్న సంబంధాలు వెల్లెస్లిలో టిప్పు సుల్తాన్ విషయంలో మరింత ద్వేష భావనలు పెరిగాయి. టిప్పు సుల్తాన్ ఆంగ్లేయులకు వ్యతిరేకంగానున్న ఫ్రెంచివారి సహకారం పొందడానికి ప్రయత్నించి, రాయభారిని పంపాడు. అది ఆంగ్లేయులకు అసమాధానం తెచ్చింది. టిప్పుసుల్తాన్ మరియు ఫ్రెంచివారి మధ్య స్నేహం ముందుకు తమ ఆధిపత్యం తగ్గిపోతుందనే భావన ఆంగ్లేయులలో పెరిగిపోయింది.

క్రొత్త షరతులతో కూడిన సైన్య సహకార పద్ధతిని టిప్పు సుల్తన్ మీద ప్రయోగించడమైన ది. అయితే, టిప్పుసుల్తాన్ అమానుష సైన్య సహకార పద్ధతి మరియు అసమాన షరతులు కలిగిన దీనిని ఒప్పకోవడానికి నిరాకరంచాడు. దానివలన నాల్గవ ఆంగ్లో–మైసూరు యుద్ధం ప్రారంభమయింది.

1799లో యుద్ధం ప్రారంభమైంది. అభేద్యమైన శ్రీరంగపట్టణ కోటను ఆంగ్లేయులు నాశనం చేశారు. రెండు సైన్యాలు వీరావేశంతో పోరాడాయి. టిప్పుసుల్తాన్ తన సైన్యాన్ని ఉత్సాహపరుస్తూ పోరాడి 1799 హతుడైనాడు. అతని మరణం ఆంగ్లేయులకు మొత్తం భారతదేశమే తమ కైవసం అయిన సంతోషం తెచ్చి పెట్టింది. తరువాత ఆంగ్లేయులు అతన ఆధీనంలోనున్న భౌగోళిక ప్రదేశాలను మరాఠులు మరియు నిజామ్‌తో పంచుకున్నారు. ఒక చిన్న భౌగోళిక ప్రదేశం మైసూరు ఒడెయర్ రాజవంశపు ప్రతినిధికి బదిలీ చేయబడింది. ఆ ప్రదేశమే తరువాత మైసూరు సంస్థానంగా పేరుకెక్కింది.

NOT TO BE REPUBLISHED




## దోండియా వాఘ్ (1800)

ఆధునిక కర్నాటక చరిత్రలో టిప్పు సుల్తాన్ అందులోనూ ముఖ్యంగా 19వ శతాబ్దం పూర్వార్ధంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా కనబడ్డ ప్రతిఘటనలు మరియు తిరుగుబాట్లు ప్రముఖ స్థానం పొందాయి. అవి సశస్త్ర తిరుగుబాట్లు. ఈ సశస్త్ర తిరుగుబాట్లలో దోండియా వాఘ్ నాయకత్వంలో కనబడ్డ (లభించిన) సశస్త్ర పోరాటం ముఖ్యమైనది.

దోండియా చన్నగిరికి చెందిన మరాఠా కుటుంబంలో జన్మించాడు. అతని శౌర్య పరాక్రమాల వలన ప్రజలు అతనిని వాఘ్ అని పిలిచారు. మారాఠీలో వాఘ్ అనగా పులి. సా.శ.1779 నాటికి సుమారుగా మైసూరు హైదరాలి సైన్యంలో ఒక ఆశ్వారోహి సైనికుడా పని చేసి కాలానంతరం సేనానాయకుడయ్యాడు. ప్రైవేట్‌గా ఒక సైన్యాన్ని చేసిన అతడు జైలుపాలయ్యాడు నాల్గవ ఆంగ్లో–మైసూరు యుద్ధ సమయంలో శ్రీరంగపట్టణం పతనానంతరం ఆంగ్లేయులు ఇతనిని జైలు నుండి విడుదల చేశారు. తరువాత అతడు ఒక సైన్యాన్ని నిర్వహించి సైనిక కార్యాచరణలు ప్రారంభించాడు.

అతని సైన్యం పెద్దదిగా లేదు. అతడు టిప్పుసుల్తాన్ సైన్యంలోని అసంతృప్త సైనికులు, అధికారం నుండి దించేయ బడిన పాళేగార్లు మొదలగు వారిని కలిపి ఒక సైన్యాన్ని తయారుచేసి

తయారుచేసి తిరుగుబాటు జెండా ఎగురవేశాడు. శివమొగ్గ మరియు బిదనూరు కోటలు వశపరచు కొన్నాడు. చిత్రదుర్గ కోటను వశపరచుకోవడానికి విఫలయత్నం చేశాడు. గవర్నర్ జనరల్ లార్డ్ వెల్లెస్లి తిరుగుబాటును అణిచివేత ప్రారంభించాడు.

దోండియా నియంత్రణలోనున్న శివమొగ్గ, హొన్నాళి, హరిహర మొదలగు వాటిమీద ఆక్రమణ జరిగింది . డోండియా తన స్థావరాన్ని పోగొట్టుకున్నాడు. ఆంగ్లేయులు శికారిపురను వశపరచుకున్న తరువాత దోండియా నిజామ్ ఆధీనంలోని గుత్తివైపు పలాయానం చెందాడు అప్పుడు నిజామ్ గుత్తిని ముట్టడించినప్పుడు దోండియా మరాఠాల ప్రదేశానికి పారిపోయాడు' అతనిని మరాఠా సైన్యం ఓడించి అతని శాస్త్రాస్త్రాలు, ఒంటెలు మరియు ఏనుగులను వశపరచుకొన్నప్పటికీ స్థైర్యం కోల్పోని దోండియా తన పోరాటాన్ని కొనసాగించాడు.

చాలామంది అసంతృప్త పాళేగార్లు దోండియాను ప్రోత్సహించారు. మలబార్‌కు చెందిన మాహెలోనున్న ఫ్రెంచివారు అతనికి సహాయ హస్తమిచ్చారు. హరిహర, చిత్రదుర్గ శికారిపుర, సవణూరు, రాణిబెన్నూరు, కిత్తూరు మరియు లోండా ఇలా విశాలమైన భౌగోళిక ప్రదేశంలో ఆంగ్ల సైన్యం అతనిని వెంబడించింది. శిరహట్టిని తన పర్యవేక్షణ లోనికి తీసుకున్న బ్రిటిష్ సైన్యం దోండియా సైన్యంలోని చాలామంది సైనికులను హతమార్చింది.

**దోండియా వాఘ్ అంతం:** లార్డ్ వెల్లెస్లి అతనిని అంతం చేయాలని నిర్ణయించుకున్నాడు. దేశీయ సంస్థానాల రాజులగుహాయాన్ని ఆంగ్లేయులు కోరారు. శికారిపుర కోటను పునః గెలుచుకున్న దోండియా సైన్యాన్ని బ్రిటిష్ సైన్యం చెల్లాచెదరు చేసింది. తుంగ భద్రా మరియు మలప్రభా నదుల మధ్యగల ప్రదేశపు- విశాల భూప్రదేశంలో నిర్భీతిలో సంచరిస్తున్న దోండియా సైన్యాన్ని ఓడించడానికి ఆంగ్లేయులు ప్రయత్నించారు. అన్ని దిక్కులలోను అతనిని బ్రిటిష్ సైన్యం చుట్టుముటింది. రాయచూరు నుండి బయలుదేరిన అతన్ని వెంబడించింది. నిజామ్ మరియు మరాఠుల సైన్యం మధ్య దొరుక్కున్న దోండియా నేతృత్వంలోని సైన్యం మీద ఆంగ్లేయులు యాపల పెరవి అను స్థలంలో కార్యాచరణ జరిపి కోన్‌గల్ అను స్థలంలో అతన్ని హత్యచేశారు. తమ నాయకుని హత్య తరువాత అంతరించి పోయిన సైనికులు చెల్లాచెదురు అయిపోయారు. ఆంగ్లేయులు తిరుగుబాటుదారుల నుండి పెద్ద మొత్తంలో మందుగుండ్లు మరియు శస్త్రాస్త్రాలను వశపరచుకున్నారు.

NOT TO BE REPUBLISHED ©KTBS

## కిత్తూరు తిరుగుబాటు – వీరరాణి చెన్నమ్మ (1824)



చెన్నమ్మ

ఆంగ్లేయులు తమ పాలనకు వ్యతిరేకంగానున్న హైదరాలి, టిప్పు సుల్తాన్ మరియు మరాఠుల బలమైన ప్రతిరోధకాలను అణచివేసిన తరువాత తమ అధికార క్రోఢీకరణ కొరకు కొన్ని చట్టాలు అమల్లోకి తెచ్చారు, వీటిలో దత్తు పిల్లలకు హక్కులేదు అనేది ఒకటి. ఈ చట్టానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న సశస్త్ర తిరుగుబాట్లలో కిత్తూరు రాణి చెన్నమ్మ పోరాటం కీర్తి పొందింది.

కిత్తూరు బెళగాం మరియు ధారవాడ్ జిల్లాల మధ్యగల ఊరు కిత్తూరు సంస్థానపు మల్లసర్జన మరణానంతరం చెన్నమ్మ కిత్తూరు పాలనా వ్యవహారాలలో ఎక్కువ ఆసక్తి వహించింది. అతని మరణానంతరం పెద్ద కుమారుడు శివలింగ రుద్ర సర్జ కిత్తూరు పాలన నిర్వహించడం ప్రారంభించారు అయితే, అతని శారీరక పరిస్థితులవలన చెన్నమ్మ నిజమైన పాలనా గార్తెగా బాధ్యత నిర్వహించింది. శివలింగ రుద్ర సర్జ మరాఠుల యుద్ధం లో ఆంగ్లేయులకు సహాయపడ్డాడు. దానివలన ఆంగ్లేయులు ఆ సంస్థానాన్ని వంశపారంపర్యంగా ఇవ్వడం ప్రతిఫలంగా ఏడాదికి కానుకలు పొందినట్లయింది. ఈ ఒప్పందం థామస్ మన్రో కాలం లో అమలు చేయబడింది.

శివలింగ రుద్ర సర్జ మరణానంతరం శివలింగప్ప అను బాలున్ని దత్తుపొంది చెన్నమ్మ పాలన నిర్వహించడం ప్రారంభించింది. థ్యాకరె అప్పటి ధారవాడ కలెక్టర్ మరియు పొలిటికల్ ఏజెంగా ఉండేవాడు. అతడు బాంబె గవర్నర్‌కు దత్తు గురించి నివేదిక అందించి, దత్తు పిల్లలకు హక్కు ఇవ్వడాన్ని నిరాకరించి, కిత్తూరు పాలనను వశపరచుకోవడానికి ప్రయత్నించాడు' కిత్తూరు ఖజానా, కోట, కొత్తలల ఆధిపత్యాన్ని తన వశంలోనికి తీసుకున్నాడు. చెన్నమ్మ థ్యాకరేగారి ఈ ప్రయత్నాలను విఫలం చేయడానికి యుద్ధాన్ని అనివార్యంగా భావించింది. ఆంగ్లేయులు కూడా తమ సైన్యాన్ని సిద్ధంచేయడం ప్రారంభించారు. కిత్తూరు సైన్యం బ్రిటిష్ సైన్యం మీద దాడి చేసింది. ఆ దాడిలో థ్యాకరె తుపాకి దెబ్బకు బలైపోయాడు. చాలామంది బ్రిటిష్ సైనికులను జైలుపాలు చేశారు.

కిత్తూరును వశపరచుకోవాలనే దృఢమైన సంకల్పంతో ఆంగ్లేయులు మరింత సన్నర్ధులైనారు, కర్నల్ డీక్ నేతృత్వంలో బ్రిటిష్ సైన్యం కిత్తూరును ముట్టడించింది. సైనికులు వీరావేశంతో పోరాడినారు. ఆంగ్లేయుల సైన్యం నుండి తప్పించుకొన్న చెన్నమ్మను జైలుపాలు చేయడమైంది. కిత్తూరు ఆంగ్లేయుల వశమయింది. చెన్నమ్మ మరియు ఇతరులను బైలహొంగల కోటలోని జైల్లో పెట్టారు. చెన్నమ్మ మరణించింది. ఇప్పటికీ నాడుకు ఆమె ఆదర్శవంతురాలయింది.

NOT TO BE REPUBLISHED © KTBS

## సంగొళ్ళి రాయణ్ణ (1829– 30)



సంగొళ్ళి రాయణ్ణ

కిత్తూరు చిన్నమ్మతోపాటు సంగొళి రాయణ్ణ పేరు చిరస్మరణీయం మరియు ఆదర్శప్రాయం అనిపించింది. రాయణ్ణ వీర యోధుడు కిత్తూరు స్వాతంత్ర్యం కొరకు పోరాడటం తన ప్రధాన కర్తవ్యమని భావించారు. ఇతని కుటుంబీకులు వంశపారం పర్యంగా సైనికులుగా సేవ చేశారు. రాయణ్ణ కిత్తూరు యుద్ధంలో చెన్నమ్మ జతలో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడినాడు, యుద్ధంలో బంధించబడి జైలుపాలై తరువాత విడుదల అయ్యాడు.

ఇతని గురించి మౌఖిక మూలాలు లభ్యమయ్యాయి. అతడు సైనికులను నిర్వహిస్తూ స్వాతంత్ర్యం గురించి అభిమానం పెంచుకున్నాడు. బేగోళికంగా ఆయకట్టు స్థలాలలో గుప్త సభలు జరపడం ద్వారా తన తరువాత ప్రణాళికలను తయారు రూపు చేసుకున్నాడు. అతని తక్షణ ఉద్దేశాలు ఏవనగా ఆంగ్లేయుల పాలనా యంత్రపు ప్రముఖ అంగాలైన తాలూకా కార్యాలయాలు మరియు ఖజానాలు లూటి చేయడం. ముందుగా నందగడ మరియు ఖానాపుర తరువాత సంపగావి అతని కార్యాచరణ స్థలాలు, అతని సైన్యం ఐదువందలంత ఉండేది. ఆంగ్లేయుల సైన్యానికి ఆంగ్లేయుల రాయణ్ణను రాణి చెన్నమ్మగారి కుమ్మక్కు వలన సైనిక కార్యాచరణలు జరిపారని భావించారు. అందువలన చెన్నమ్మను బైలహొంగల నుండి కుసుగల్ జైలుకు మార్చారు.

©KTBS NOT TO BE REPUBLISHED

రాయణ్ణను బంధించడానికి ఆంగ్లేయులు ఒక జిత్తులమారి వ్యూహంరూపించారు. కిత్తూరు చెన్నమ్మను వ్యతిరేకిస్తున్న దేసాయిలను ప్రేరేపించారు. అమల్దార్ అయిన కృష్ణరాయ అనునతడు ఈ  గుంపుతో చేయి కలిపాడు. దీనికి బలైన రాయణ్ణను ఆంగ్లసైన్యం బంధించి ధారవాడకు తెచ్చింది. అతని బంధనానంతరం అతని సైనికులు శరణాగతులైరి. ముఖ్య నేరస్తుడిగా ప్రకటించి 1831 లో నందగడలో అతన్ని ఉరిశిక్షతీశారు. అతని చాలామంది అనుచరులను జీవితకాల శిక్షకు గురిచేయడమైంది సంగొళ్ళిరాయణ్ణ జీవితం మరియు దేశ ప్రేమను ఆ ప్రదేశాపు జ్ఞాపకాలు ఇప్పటికీ సజీవంగా ఉన్నాయి.

### అమరసుళ్య తిరుగుబాటు

ఇది మూలతః రైతు తిరుగుబాటు దీని నేపథ్యాన్ని 1835–37 అవధిలో కరావళి (కోస్తా) మరియు కొడగు ప్రాంతాలలో జరిగిన పోరాటాలలో గుర్తించవచ్చు, కొడగులో పాలన

సాగిస్తున్న హాలేరి రాజు వంశపు చిక్క వీర రాజేంద్రను ఆంగ్లేయులు 1834లో పదవీచ్యుతున్ని చేసి, బెంగళూరు ద్వారా వేలూరుకు ఆ తరువాత కాశీకి సాగించారు. అతని పదవీచ్యుతి కొడగులో రాజకీయ అసమాధానాన్ని సృష్టించింది. దీనికి వ్యతిరేకంగా స్వామి అపరంపార, కల్యాణస్వామి మరియు పుట్టబసప్ప సశస్త్ర తిరుగుబాటు నిర్వహించారు. వీరు ముగ్గురు తాము కొడగు పదవీచ్యుత రాజు వంశస్తులమని చెప్పుకున్నారు. స్వామి అపరంపార తిరుగుబాటు ప్రముఖుడైనాడు. 1835లో అతన్ని ఆంగ్లేయులు బంధించి బెంగళూరుకు తీసుకెళ్ళారు. కల్యాణ స్వామి 1837లో బంధించబడ్డాడు. అతన్ని మైసూరు జైల్లో పెట్టడమైంది.

**పుట్టబసప్ప :**

దిగువ కొడగు ప్రజల కల్యాణ స్వామి మరణానంతరం తిరుగుబాటు కొనసాగించారు. కెనరా ప్రాంతపు సుళ్య, బెళ్ళారె మరియు పుత్తూరు మొదలైన స్థలాలు 'అమర సుళ్య' తిరుగుబాటు కేంద్ర స్థానాలయ్యాయి. సుళ్యకు చెందిన ఒక రైతు కల్యాణ స్వామిగా పేరు మార్చుకున్నాడు. అతడు తనను స్వామి అపరంపార అని పిలుచుకొన్నది ఆసక్తికరమైనది మాత్రమే కాదు. తిరుగుబాటు క్రియ చలన శీలతను సంపన్నం చేస్తున్నది. అతడు తిరుగుబాటుకు నాయకత్వం వహించుకున్నాడు.

కొండల ప్రదేశంలో ఈ తిరుగుబాటు ప్రారంభమైంది పుట్ట బసప్ప తిరుగుబాటుదారులను ఐక్యపరచి ప్రజలను సంతోషపరచాడు తిరుగుబాటుదారుల ప్రభుత్వ స్థాపనానంతరం పొగాకు మరియు ఉప్పు మీద పన్నులు రద్దు చేయబడుతాయని ప్రకటించారు. సంపన్న రైతులు, భూయజమానులు మరియు స్థానిక అధిపతులను ఆశ్వాసన ఇచ్చాడు. బెళ్ళారెలోగల ప్రభుత్వ కార్యాలయాన్ని వశపరచుకొన్ని ప్రభుత్వ అధికారులను బంధించడం తిరుగుబాటుకు మొదటి అడుగు అయింది. సుళ్య మరియు చుట్టు ప్రక్కలి ప్రజలను పీడిస్తున్న ఒక అమల్దార్ హత్య పుట్ట బసప్పకు ప్రజలలో అభిమానం పెరిగింది. దానివలన తిరుగుబాటు విస్తారమైన ప్రచారం మరియు మద్ధతు పొందింది.

పోరాటకారులు పుత్తూరులో బ్రిటిష్ సైన్యాన్ని ఎదుర్కొన్నారు. వారి ఉద్దేశం మంగళూరును వశపరచుకోవడం అందువలన ఆంగ్లేయులు మంగళూరును రక్షించుకొనే ప్రయత్నంలో తమను కలుపుకున్నారు. పుత్తూరు నుండి మంగళూరువైపు మరళిన వారు పాణె మంగళూరు మరియు బంట్వాళలో కార్యాచరణలు జరిపారు. బంట్వాళ జైలు మరియు ఖజాన లూటీ చేయబడ్డాయి.

దానిని అధిగమించడానికి ఆంగ్లేయులు కణ్ణనూరు, తలచేరి మరియు బాంబె సైన్యాన్ని అపేక్షించారు. దానిని గ్రహించిన పుట్టబసప్ప మరియు అతని అనుచరులు సుళ్యకు పారిపోయారు.

©KTBS NOT TO BE REPUBLISHED

బ్రిటిష్ సైన్యం కొడగులో స్థానికుల సహాయంతో అతన్ని మరియు అతని సహచరులను బంధించారు. బంధీలైన పుట్టబసప్ప, లక్ష్మప్ప, బంగరస, కెదంబాడి, రామయ్యగౌడ మరియు గుడ్డెమనె అప్పయ్యలను ఉరి తీశారు. తిరుగుబాటు విఫలమైనప్పటికీ, సమకాలీనంగా ప్రాముఖ్యత పొందింది. అది బ్రిటిష్ విరోధి అయిందని చెప్పవచ్చు.

**సురపుర మరియు కొప్పళ తిరుగుబాటు**

**సురపుర**

సురపుర ఇప్పటి యాదగిరి జిల్లాలో ఉంది. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు కాలం నుండి కూడా ఆది ప్రాముఖ్యత పొందింది. నిజామ్ మరియు మరాఠుల పేశ్వాల కాలంలో అది ఒక సామంత రాజ్యంగా పరిణమించింది. కాలానంతరం భౌగోళిక ప్రదేశాల మీదగల పట్టు సడిలి కేవలం పరిమిత భౌగోళిక ప్రదేశం మీద తన రాజకీయ ఆధిపత్యాన్ని ఇది పొందింది. వెంకటప్ప నాయకుని కాలంలో సురపుర బ్రిటిష్ తిరుగుబాటు పెంపు పొందింది.

**వెంకటప్ప నాయక :**

తన తండ్రి కృష్ణప్ప నాయకుని మరణానంతరం అతడు సింహాసనం అధిరోహించాడు. 1834లో జన్మించిన ఇతడు తన పిన్న వయస్సులోనే సింహాసన అధిరోహించాడు. అయితే దీనిని కృష్ణప్పనాయకుని సోదరుడైన పెద్దనాయక అనునతడు వ్యతిరేకించినందున సురపుర యొక్క ఆంతరిక రాజకీయ కార్యాచరణాలు క్షోభకుగురయ్యాయి. ఆంగ్లేయులు దానికి సంబంధించి ఆసక్తి వహించారు. 1842లో ఆంగ్లేయులు మెడోస్ టేలర్ అనునతన్ని పొలిటికల్ ఏజెంటుగా నియమించి సంస్థానం మీద తమ పరోక్ష పట్టును సాధించారు.

టేలర్ సంస్కరణావాది కూడా సురపుర సంస్థానాన్ని అభివృద్ధి చేశాడు. పెద్ద నాయకను సంస్థానం దివాన్‌గా నియమించాడు. సంస్థానమంతటా భూసమీక్ష చేయించాడు సంస్థానపు ఆదాయం పెంచడానికి ఇతడు అనుసరించిన విధానాలే కారణాలయ్యాయి. వెంకటప్ప నాయకునికి సరైన విద్య ఇప్పించే వ్యవస్థలు కల్పించాడు. 1853లో వెంకటప్ప నాయక అధికారంలోనికి వచ్చాడు.

**సురపురం తిరుగుబాటు :** బ్రిటిష్ ప్రభుత్వం సురపుర అభివృద్ధులను సూక్ష్మంగా అవలోకనం చేస్తుండేది. 1857లో ప్రారంభ పోరాటంలోని నానాసాహెబ్ ప్రతినిధులు సురపురలో

@KTBS NOT TO BE REPUBLISHED

ఉన్నారనే పుకారు పుట్టింది. దానివలన ఆంగ్లేయులు రాజును అనుమానించారు. రాజు అవధిలోని పాలన గురించి నివేదిక ఇవ్వమని బ్రిటిష్ ప్రభుత్వం క్యాంప్‌బెల్ అను అధికారిని నియమించింది. అతడు రాజును పాలనా దుర్వ్యవహారాలలో నిమగ్నుడయ్యాడనే అంశాన్ని నివేదికలో చూపించి, హైదరాబాద్ రెసిడెంట్‌కు సమర్పించాడు.

వెంకటప్ప నాయకున్ని సామాన్యంగా కర్నాటక చరిత్రలో 1857 నాటి విప్లవ నాయకుడని చరిత్రకారులు వర్ణించారు. 1858లో బ్రిటిష్ సైన్యం సురపురను ఆక్రమించింది. యుద్ధం కొనసాగింది. ఆంగ్లేయులు సురపుర కోటను వశపరచుకున్నారు. వెంకటప్ప నాయకుని అంతానికి సంబంధించిన అనేక గందరగోళాలున్నాయి.

**కొప్పల వీరప్ప :** బ్రిటిష్ వ్యతిరేకోద్యమం, సశస్త్ర తిరుగుబాటు మరియు తిరుగుబాట్లలో కొప్పళలోని తిరుగుబాటు కూడా ముఖ్యమైంది. కొప్పళ మరియు దీనికి సమీప భౌగోళిక ప్రదేశాలు హైదరాబాద్ నిజామ్ పాలన నియంత్రణలో ఉన్నప్పటికీ దౌర్జన్యం కనబడేది. అందువలన కొప్పళకు చెందిన కొంతమంది జమీన్దారులు తప్పనిసరి పరిస్థితుల్లో తిరుగుబాటు చేశారు. అలా తిరగబడ్డ వారిలో వీరప్ప ముఖ్యమైనవాడు.

వీరప్ప జమీన్దారుడై తిరుగుబాటుచేసి కొప్పళ మరియు దానికి సమీప కోటలను తన ఆధీనంలో ఉంచుకున్నారు. వీరప్ప యొక్క ఈ ఉద్దేశపు మర్మం గ్రహించిన అనేకమంది రైతులు మరియు జమీన్దారులు అతనితో చేయి కలిపారు. నిజామ్‌తో సంపర్కం సాధించిన ఆంగ్లేయులు వీరప్ప నేతృత్వంలోని తిరుగుబాటును అణచివేయడానికి సైన్యాన్ని నియమించారు. తక్కువ సైనికుల మద్దతు కల్గిన వీరప్ప వరుసగా పోరాటం చేసి మరణించారు. తరువాత ఆంగ్లేయులు కొప్పళ కోటను వశపరచుకున్నారు. ఈ తిరుగుబాటు ప్రభావం అల్పావధి అయినప్పటికీ దానికి నాయకత్వం వహించిన వీరప్ప ఒక సమర్థవంతమైన సశస్త్ర పోరాటగారుడు అయ్యాడు.

**హలగలి బేడల తిరుగుబాటు :**

బాగాల కోటె జిల్లా ముధోళ తాలూకాలోని హలగలి అనునది ఒక చిన్న గ్రామం గతంలో ఇది ముదోళ సంస్థానపు పాలనకు లోబడిఉండేది. 1857 నాటి తిరుగుబాటు సమయంలో ఆంగ్లేయులు తమ పాలనా ప్రదేశంలో శాస్త్రాస్త్రాల వినియోగాన్ని నిర్బంధించి ఒక చట్టాన్ని అమల్లోకి తెచ్చారు.

> **మీకిది తెలిసుండనీ :**
> **ఆయుధ (శస్త్రాస్త్ర) నిషేధ చట్టం :** ప్రభుత్వ అనుమతి లేకుండా భారతీయులు ఆయుధాలు ఉండకూడదు.

©KTBS NOT TO BE REPUBLISHED

దానిని హలగలికి కూడా అన్వయింప చేశారు. హలగలి బేడలు తరతరాలనుండి వేటాడు ఉద్దేశానికి స్వేచ్ఛగా ఉపయోగిస్తున్న తుపాకులను ఆంగ్లేయులకు ఒప్పించడానికి సిద్ధంగా లేరు. బేడలు తమ వంశపారంపర్య హక్కును రక్షించుకోవడానికి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉద్యమించాడు. ఈ పోరాటంలో హలగలికి చుట్టుప్రక్కలి ప్రదేశాలైన మంటూరు, బోదాని, ఆల గుండిబేడలు, హలగలి బేడలతో చేరుకున్నారు. వీరి తిరుగుబాటును. అణచివేయడానికి నవంబర్‌లో ఆంగ్ల సైన్యం హలగలి గ్రామానికి చేరింది. తిరుగుబాటు చేసిన బేడలను నిష్కారణంగా అత్యంత దుర్మార్గంగా ఆంగ్లేయులు అణచివేశారు. తిరుగుబాటుదారులను ఉరితీయడం ద్వారా ఈ తిరుగుబాటు అంతమైంది.

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. మొదటి ఆంగ్లో–మైసూరు యుద్ధం ________ మరియు ________ ల మధ్య జరిగింది.
2. రెండవ ఆంగ్లో–మైసూరు యుద్ధం ________ ఒప్పందంతో అంతమైంది.
3. రాజా ఒడెయార్ ________ ను రాజధానిగా చేసుకొన్నాడు.
4. కిత్తూరు చెన్నమ్మ ________ అను బాలుణ్ణి దత్తు పొందింది.
5. కిత్తూరు చెన్నమ్మ సంస్థానంలోని రాయణ్ణ ఊరు ________.
6. సురపుర ప్రస్తుతం ________ జిల్లాలో ఉంది.
7. ఇప్పటి బాగలకోట జిల్లా ________ బేడలు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు.
8. అమర సుళ్య తిరుగుబాటు మూలతః ________ తిరుగుబాటు.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

9. చిక్కదేవరాజు' ఒడెయార్ గారి సాధనలేవి?
10. హైదరాలి అధికారానికి ఎలా వచ్చాడు?

NOT TO BE REPUBLISHED @KTBS

11. రెండవ ఆంగ్లో- మైసూరు యుద్ధంవలన ఏర్పడిన పరిణామాలేవి?

12. శ్రీరంగ పట్టణం యొక్క ఒప్పందపు షరతులు ఏవి?

13. నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ కాలపు సాధనలను తెల్పండి.

14. నాల్గవ్ ఆంగ్లో- మైసూరు యుద్ధం ఆంగ్లేయులను మైసూరు ప్రాంతంలో భద్రం చేసింది. చర్చించండి.

15. దోండియా వాఘ్ ఆంగ్లేయులకు వ్యతిరేక పోరాటంలో పోరాడిన విధానాన్ని విశ్లేషించండి.

16. సంగొళ్ళి రాయణ్ణ స్వాతంత్ర్య పోరాటంలో పోరాడిన విధానాన్ని వివరించండి.

17. స్వాతంత్ర్య పోరాటంలో కొడగు ప్రాంతం నుండి పుట్టబసప్పగారి పాత్రను వివరించండి.

18. సురపుర తిరుగుబాటును సంక్షిప్తంగా వివరించండి.

## III. కార్యాచరణాలు.

1. సంగొళ్ళి రాయణ్ణ గురించిన పుస్తకాలను చదవండి.
2. కిత్తూరు చెన్నమ్మ గురించిన ఎక్కువ విషయాలను సేకరించండి.

## IV. కార్యయోజనాలు.

1. విద్యా విహార యాత్ర చేపట్టి సురపురలో గల కోటను సందర్శించి, అక్కడ ఉన్న ఆంగ్లేయుల కాలంనాటి అతిథి గృహ ప్రత్యేకతను గమనించండి.
2. మైసూరు ప్యాలెస్ (రాజభవనం) గురించి వివరాలు సేకరించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 5

# సామాజిక మరియు మత సంస్కరణ ఉద్యమాలు

J3W9B1

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- బ్రహ్మ సహమాజపు స్థాపన మరియు సంస్కరణలు
- ఆర్య సమాజపు స్థాపన మరియు సంస్కరణలు
- సత్యశోధక సమాజపు ప్రతిపాదనలు
- రామకృష్ణ మిషన్ బోధన
- నారాయణ గురు : ధర్మ పరిపాలనా యోగం
- యువ బెంగాల్ ఉద్యమం
- ప్రార్థనా సమాజపు సంస్కరణలు
- ఆలీఘర్ ఉద్యమం
- థియోసాఫికల్ సొసైటి
- పెరియార్

**మీకిది తెలిసుండనీ :**
పాశ్చాత్య విద్వాంసుల ప్రభావానికిలోనైన ఇంగ్లీష్ మరియు భారతీయ విద్వాంసులు 19వ శతాబ్ద కాలాన్ని నవోదయ కాలం అని పిలుచారు.

భారతదేశ చరిత్రలో 19వ శతాబ్దాన్ని 'భారతీయ నవోదయ కాలం'గా పిలువబడింది. ఈ కాలావధిలో పాశ్చార్య నాగరికత సంపర్కం భారతీయులకు లభించింది. ఈ అవకాశం వలన ఇంగ్లీష్ విద్యాభ్యాస సౌకర్యం లభించింది. ప్రజాప్రభుత్వం, జాతీయత మొదలగు పాశ్చాత్య పరికల్పనలు పరిచయం కావడం ప్రారంభమయ్యాయి. భారతీయులలో వైచారికతా మనోభావం పెరిగింది. భారతీయ సమాజపు విశ్లేషణ మరియు సంస్కరణా ఆసక్తి పెరిగింది. తమ ఆర్థిక మరియు రాజకీయ హితాసక్తులను కాపాడుకోవడానికి బ్రిటిష్‌పాలకులు కూడా సంస్కరణావాద ఉద్యమాలకు మద్ధతునిచ్చారు. దానితోపాటు సమాజానికి హానికరమైన పద్ధతులను చట్టం ద్వారా నిషేధించడానికి ప్రయత్నించారు. సంస్కరణా ఉద్యమం రూపకల్పన చేసిన రాజారామ్ మోహన్ రాయ్, స్వామి దయానంద సరస్వతి, మహదేవ గోవింద రానడె, జ్యోతిబా ఫులె, స్వామి వివేకానందుడు, పెరియార్ మొదలగువారు ప్రముఖులు.

## బ్రహ్మ సమాజం

బ్రహ్మ సమాజ సంస్థాపకులలో రామ్ మోహన్ రాయ్ ప్రముఖుడు. వారిని 'భారతీయ నవోదయ పితామహుడుగా' పిలువడమైంది. సంస్కృతం, అరబిక్, పర్షియన్ ఇంగ్లీష్, ఫ్రెంచ్, గ్రీక్, ల్యాటిన్ మొదలగు భాషలలో పాండిత్యం కల్గియుండేవారు. హిందూ, ముస్లిం, సూఫి, క్రైస్తవ మరియు బౌద్ధమతాల సంస్కృతి మరియు తత్వాలను అధ్యయనం చేశారు. విగ్రహ పూజను ప్రశ్నించిన మోహన్ రాయ్ తమ సిద్ధాంతాల ప్రతిపాదనకొరకు

© KTBS NOT TO BE REPUBLISHED

ఉపనిషత్తులను ముందుగా అధ్యయనం చేశారు. ఆధునిక విజ్ఞానం మరియు ఆంగ్ల విద్య భారతదేశ నవీకరణకు అత్యవసరమని ప్రతిపాదించారు. వారు స్త్రీ శోషణను వ్యతిరేకించారు. సతీసహగమన పద్ధతి, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నిర్వహణాత్మకమైన పోరాటం చేశారు. దానివలన వీరిని సంప్రదాయ హిందువులు ఖండించారు. లార్డ్ విలియం బెంటింక్ అమల్లోకి తెచ్చిన సతీసహమన పద్ధతికి వ్యతిరేక చట్టానికి మద్దనితుచ్చారు. వీరు పత్రికోద్యమం ద్వారా ప్రజలలో వైచారికత పెంచడానికి ప్రయత్నించారు. బెంగాలి భాషలో 'సంవాదకౌముది' అను పత్రికను ప్రారంభించారు.



రాజారామ్ మోహన్‌రాయ్

బ్రహ్మ సమాజం 19వ శతాబ్ధంలో సాంఘిక, మత సంస్కరణల ముందువరుసలోనున్న సంస్థ అయింది. బ్రహ్మ సమాజం హిందూ మతంలోనున్న ఆచార ఆలోచనల సంస్కరణ కొరకు ప్రయత్నించింది. విగ్రహారాధన మరియు బహు దేవతారాధనను వ్యతిరేకించి, ఏకదేవతారాధనను ప్రోత్సహించింది. అది యజ్ఞ యాగాదులన ు ఖండించింది.

**కార్యాచరణం :**
బాల్య వివాహ నిర్మూలనకు ప్రభుత్వ విధానాలు పట్టీ చేయండి.

NOT TO BE REPUBLISHED @KTBS

ఆంగ్ల విద్య ద్వారా భారతీయులు పాశ్చాత్య రాజకీయ ఆలోచనలు తెలుసుకోవడానికి సాధ్యపడి, అది భారతీయులలో దేశప్రేమను మేల్కొల్పడానికి సహాయపడింది.

### యువ బెంగాల్ ఉద్యమం :

ఉత్తర భారతదేశంలో ఆధునికత గాలి వీచడం ప్రారంభమై పంతొమ్మిదవ శతాబ్ధంలో కల్కత్తా నగరం నూతన ఆలోచనలకు కేంద్ర బిందువు అయింది. 1820 మరియు 1830 దశాబ్ధంలో నూతన ఉద్యమాలు పుట్టుకొచ్చాయి ఇదివరకే బ్రహ్మసమాజం గమనించబడింది. అదే కాలంలో 'యువ బెంగాల్ ఉద్యమం' అనే మరొక ఉద్యమం ప్రారంభించారు. హెన్రి వివియన్ డిరేజియో (1809–1831) అతని తండ్రి పోర్చుగీసు, తల్లి భారతీయురాలు అందువలన డిరేజియో గారిని ఆంగ్లో–ఇండియన్ అని అంటారు.

కల్కత్తాలోని హిందూ కళాశాలలో అధ్యాపకునిగా సేవ చేసిన వీరి బోధనా మాంత్రిక శక్తికి లోనైన చాలామంది విద్యార్థులు వారి నిష్ఠావంత అనుచరులైనారు. యూరప్ యొక్క పునరుజ్జీవన ఉద్యమ ఆశయాలకు ప్రభావితంచెందిన వీరు తమ విద్యార్థులు మరియు సహపాఠకులలో వైజ్ఞానిక ఆలోచనా విధానాన్ని అమలు చేయడానికి కావలసిన

పాఠ్యపుస్తకాలను రూపకల్పన చేయడంలో దృష్టికోణాన్ని మననం చేసుకోవడానికి కావలసిన ప్రేరణను ఒదిగించెడి పాఠాలను తెచ్చారు. దానివలన అప్పటి సంప్రదాయవాదుల ఆక్రోశానికి గురి అయ్యారు. 'అకాడెమిక అసోషియేషన్' (1828) అనెడి చర్చావేదికను నిర్వహించడం ద్వారా నూతన సంచలనాలు సృష్టించాడు.

యువబెంగాల్ ఉద్యమం ప్రకృతి, మానవీయత దేవుడు మొదలగు విషయాల గురించి చర్చలు మరియు సంవాదాలు జరిగాయి. మూఢనమ్మకాలతో నిండిన సామాజిక మూర్ఖత్వం లో మునిగిన సమాజానికి పరిష్కారం అన్నింటినీ అందరూ వైజ్ఞానికంగా చూసెడి దృష్టికోణాన్ని పెంచుకున్నప్పుడు మాత్రమేనని డిరేజియో ప్రచారం చేసే ప్రయత్నం చేశారు. మహిళా హక్కుల ప్రతిపాదకుడై కులప్రేరిత శోషణకు వ్యతిరేకి అయ్యారు. అదొక క్రొత్త ఉద్యమంగా పెరిగింది అయితే, దాని ప్రభావం కల్కత్తా మరియు బెంగాల్‌లోని కొన్ని ప్రదేశాలకు మాత్రమే పరిమితమైంది.

## ఆర్య సమాజం


స్వామి దయానంద సరస్వతి

ఆర్య సమాజాన్ని స్వామి దయానంద సరస్వతి స్థాపించారు. వీరు దేశమంతటా ఉపన్యాసాలిస్తూ వేదాలు సత్యం మరియు జ్ఞానపు మూల మన్నారు. ఈ నేపథ్యంలో వేదాలకు వెను తిరగండి''. అను నినాదం చేశారు. విగ్రహారాధన, కుల పద్ధతిని ఖండించారు. కులం యోగ్యత మినహా పుట్టుకతో కాదని ప్రతిపాదించారు. అనేక అర్థహీన పద్ధతులను తిరస్కరించారు. వితంతు వివాహాలను ప్రోత్సహించారు. స్వదేశీ వస్తువుల వినియోగానికి పిలుపు నిచ్చారు. 'సత్యార్థ ప్రకాశ' అనుగ్రంథంలో తమ ఆలోచనలను ప్రతిపాదించారు.' శుద్ధి ఉద్యమం ఆర్యసమాజపు ప్రముఖ కార్యాచరణంగా ఉండేది. తరువాత ఆర్యసమాజం అనేక సంస్థలలో పాఠశాలలు, కళాశాలలు స్థాపించింది. దయానంద సరస్వతి గారి స్వరాజ్యం మరియు స్వధర్మ బోధనలు భారతీయుల స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడానికి ప్రేరణ నిచ్చాయి. గొప్ప దేశ భక్తుడైన దయానంద సరస్వతి భారతదేశం మరియు భారతీయ సంస్కృతికి అభిమానులైనారు. ఆత్మాభిమానం మరియు స్వావలంబనను ప్రజలలో కల్గించడానికి ప్రయత్నించారు మరియు 'భారతీయులకు భారత దేశం' అను ప్రకటననిచ్చారు.

©KTRS
NOT TO BE REPUBLISHED

**మీకిది తెలిసుండనీ :**

**శుద్ధి ఉద్యమం :**

హిందూ మతంలోనున్న కుల వ్యవస్థ మరియు మూఢనమ్మకాలు ప్రజలను అన్యమతాలవైపు నూకబడ్డాయి. ఇలాంటి సందిగ్ధ సందర్భంలో హిందూ సమాజాన్ని కలిపే దృష్టితో వేదాలను పునర్ వ్యాఖ్యానించి లింగ మరియు కుల సమానత్వాలను ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో మతాంతరం చెందిన ప్రజలను మళ్ళీ హిందూ మతం వైపు తేవడానికి దయానంద సరస్వతి శుద్ధి ఉద్యమాన్ని ప్రారంభించారు. మతాంతరం చెందిన వారిని తిరిగి హిందూ మతంలోనికి తేవడం ద్వారా హిందూ మతాన్ని బలపరచారు.

## ప్రార్థనా సమాజం

ప్రార్థనా సమాజాన్ని ఆత్మారాం పాండురంగ ముంబైలో స్థాపించారు. మానవ సేవే మాధవ సేవ అనునది దీని ముఖ్య ఉద్దేశం. ఈ సమాజం విద్య ప్రసారానికి అధిక ప్రాధాన్యత నిచ్చింది. డెక్కన్ విద్యా సంస్థ ద్వారా విద్యారంగ ప్రగతికి ప్రయత్నించింది. వితంతు వివాహం, స్త్రీవిద్య, కులాంతర వివాహం, సహభోజన కార్యక్రమాలను ప్రోత్సహించి బాల్య వివాహాలు, కుల పద్ధతి, విగ్రహారాధన, పరధాపద్ధతిని వ్యతిరేకించింది. అన్ని మతాలు సత్య ప్రతీకమైనవి. వాటిని గౌరవించాలన్నారు. భారతదేశ పునరుజ్జీవన (నవోదయ కాలం) ఉద్యమం కాలంలో అనాథాశ్రమాలు, జాతీయ పాఠశాలలు మరియు వితంతు ఆశ్రమాలు స్థాపించడమైంది.

యం.జి. రానడె ప్రార్థనా సమాజాన్ని ప్రజాదరణ చేశారు. సమాజాన్ని సంస్కరించకుండా రాజకీయ మరియు ఆర్థిక రంగాలలో ప్రగతిని సాధించడం అసాధ్యమన్నారు. హిందూ, ముస్లిం, ఐక్యతకు ప్రతిపాదకులయ్యారు. రానడె జాతీయ కాంగ్రెస్‌లో క్రియాశీలుడయ్యాడు. వారు ఆడపిల్లల విద్యకొరకు ఉన్నత పాఠశాల ప్రారంభించారు.

@KTBS NOT TO BE REPUBLISHED

## సత్యశోధక సమాజం


మహాత్మ జ్యోతిభా ఫులె

సత్య శోధక సమాజపు స్థాపకులు జ్యోతిభా ఫులె స్వాతంత్ర్యం ప్రతి మానవుని ప్రథమ అవసరం. స్వాతంత్ర్యం లేనట్లయితే ఆలోచనలను వ్యక్తపరచడానికి సాధ్యంకాదని ప్రతిపాదించారు. సత్యశోధక సమాజం మధ్యపాన నిషేధనానికి ఒత్తిడి చేసింది. స్త్రీ–పురుషుల అసమానత్వం, మానవ హక్కుల నిరాకరణ, ప్రజలను పీడించడం, అంటరాని తనం ఆచరణలను విస్తారంగా వ్యతిరేకించింది. సామాజిక న్యాయం కొరకు ఉద్యమం నడిపింది.

**కార్యాచరణం :**
స్త్రీ విద్య కొరకు కర్నాటక ప్రభుత్వం తయారు చేసిన ప్రణాళికలను ఉపాధ్యాయుల నుండి తెలుసుకోండి.

విద్యార్థినుల విద్యకొరకు పాఠశాల తెరిచారు. శూద్రులు అనుభవిస్తున్న బానిసత్వం (గులామగిరి) మరియు దానికి కారణమైన వారిని తీవ్రంగా ఖండించింది. సమాజ వ్యవస్థ సంస్కరణ కొరకు ఉచిత మరియు నిర్బంధ విద్యను ప్రతిపాదించింది. సత్య శోధక సమాజానికి ప్రభావితులైన అధికార మహారాజులు చాలా శాఖలు తెరిచి కార్యకలాపాలు జరిపారు. సమాజం రైతుపరమైన పోరాటాలు చేసింది. ఫులెగారు శోషణగురించి 'గులామగిరి' పుస్తకంలో తెలిపారు ఫులె పత్నిగారైన సావిత్రి బాయిఫులె కూడా మహిళా విద్యకొరకు సత్యశోధక సమాజం ద్వారా ప్రయత్నం చేశారు. అనంతర కాలఘట్టంలో డా. బి. ఆర్. అంబేడ్కర్ ఫులెగారి తత్వాలకు ప్రభావితులైనారు.

## ఆలీఘర్ ఉద్యమం

ముస్లింలు తమ రాజకీయ, సామాజిక, విద్య, ధార్మిక, తాత్విక ఆలోచనలు మార్చుకొని తూర్పు-పడమరల విచారాల సంగమానికి మద్ధతు నివ్వడం ఆలీఘర్ ఉద్యమపు ఉద్దేశం. ఈ ఉద్యమానికి సర్. సయ్యద్ అహ్మద్ ఖాన్ నాయకత్వం వహించారు. ముస్లిం సముదాయనికి ఆధునిక విద్యనిచ్చే ఉద్దేశం కొరకు ఆంగ్లో-ఓరియంటల్ కళాశాలను ప్రారంభించాడు. అది తరువాత ఆలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం అను పేరు పొందింది. పాశ్చాత్య విద్యనుండి నవీకృత సమాజ నిర్మాణం సాధ్యమని వారు నమ్మారు సర్ సయ్యద్ అహ్మద్ జాతీయ కాంగ్రెస్‌కు దూరమై ముస్లిం సముదాయాన్ని ఐక్యపరచారు. స్త్రీ విద్యకు మద్ధతునిచ్చి, బహు భార్యత్వాన్ని మరియు వితంతు వివాహాలకు వ్యతిరేక విషయాలను ఖండించారు.


సర్. సయ్యద్ అహ్మద్ ఖాన్

© KTBS NOT TO BE REPUBLISHED

## రామకృష్ణ మిషన్

రామకృష్ణ పరమహంస బెంగాల్‌కు చెందిన దక్షిణేశ్వరం లోని కాళిదేవాలయ అర్చకులు వారి ఆలోచనలు భారతీయ సంస్కృతికి ఆధారంగా ఉండేది. వారి ప్రకారం అని పంథాలు (వర్గాలు) సమానం, ఏదేవుడు, వర్గం, ముఖ్యం అనడంకంటే ఆధ్యాత్మిక సాక్షాత్కారం ముఖ్యమైనదని వారు నమ్మారు. వారు విగ్రహారాధనలో సమ్మకం కలిగియుండేవారు. వారు నిస్వార్థ దేశభక్తి కలిగియుండిరి. స్వామి వివేకానందుడు రామకృష్ణ పరమ హంసకు ప్రియ శిష్యుడు.


రామకృష్ణ పరమహంస

స్వామి వివేకానందుడు తమ గురువైన రామకృష్ణ పరమహంస ధ్యేయాదర్శకాలను ప్రచారం చేయడానికి రామకృష్ణ మిషన్‌ను స్థాపించాడు. సర్వమత సమానత్వ తత్వాలను ప్రచారం చేయడం అమలు చేయడందాని ఉద్దేశం. రామకృష్ణాశ్రమం ప్రపంచమంతటా శాఖలు కలిగియుంది. వాటిలో ప్రాచీన, ఆధునిక మరియు పాశ్చాత్య తత్వజ్ఞానుల సమ్మిళతాన్ని గమనించవచ్చు.


స్వామి వివేకానందుడు

స్వామి వివేకానందుడు జీవన ప్రేమలోగల గొప్పతనాన్ని తెరచిఉంచి భారతీయులను మేల్కొలిపిన విప్లవాత్మక సన్యాసి, వ్యక్తి మరియు వ్యక్తి ఉనికికి అలాగే సామర్థ్యానికి ప్రాముఖ్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. మోక్షం కొరకు శ్రమించడం, ప్రార్థన, యోగా సాధనలే సమాజసేవ కూడా ముఖ్యమన్నారు. రామకృష్ణాశ్రమం విద్యా మరియు సమాజ సేవద్వారా సంస్కృతుల అభివృద్ధిని కొనసాగిస్తున్నది. వివేకానందుడి ఆలోచనల వలన గాంధీజీతోపాటు అనేకమంది. జాతీయనాయకులు ప్రేరణ చెందారు.

1893లో స్వామి వివేకానందుడు చికాగో విశ్వ మత సమ్మేళనంలో సర్వమత సహనం, మతాలన్నియు సత్యమని ప్రతిపాదించి భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. అణచివేత మతాలకు అపవాదు అన్నట్లుగా హిందూమతం ఎలా విశ్వభాతృత్వాన్ని చాటిందో వివరించి భారతీయ సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేశారు. వీరు యువకులకు ప్రేరణశక్తి అయ్యారు.

### థియోసాఫికల్ సొసైటి (బ్రహ్మ విద్యా సమాజం)


అనిబెసెంట్

థియోసాఫికల్ సొసైటి మూల స్థాపకులు మేడమ్ బ్లావటిస్కి మరియు కర్నల్ హెచ్.ఎస్.అల్కాట్. ఈ సమాజం ఎటువంటి బేధ-భావాలు లేకుండా విశ్వ భాతృత్వ నిర్మాణం, వైచారికత యొక్క తులనాత్మక అధ్యయనం చేయడం ప్రకృతి నియమాలు మరియు మానవ గుప్త శక్తులను గుర్తించెడి ముఖ్య ఉద్దేశాలతో స్థాపించబడింది. ఐర్లాండ్ దేశ మహిళ అనిబెసెంట్ థియోసాఫికల్ సొసైటి కార్యకలాపాలను భారతదేశంలో ప్రారంభించి, దానికి నవచైతన్యాన్నిచ్చారు. ఉపన్యాసాల ద్వారా భారతీయ సంస్కృతుల గురించి అభిమానం చాటారు. సమాజంలో సమానత్వం మరియు విశ్వ సోదరత్వాన్ని వృద్ధి చేయడం మరియు సామరస్యం సాధించడానికి ప్రయత్నించారు. అనిబెసెంట్ స్వాతంత్ర్యోద్యమానికి విపులంగా మద్ధతిచ్చారు. 'న్యూ ఇండియా' అను పత్రికను

© KTBS NOT TO BE REPUBLISHED

ప్రారంభించారు. 1916లో హోంరూల్ ఉద్యమాన్ని ప్రారంభించారు. 1917 కాంగ్రెస్ సమావేశం లో అధ్యక్షులైరి. వీరు భారతీయ తాత్వికత మరియు స్వాతంత్ర్యోద్యమానికి అపారమైన సేవ చేశారు.

> **మీకిది తెలిసుండనీ :**
> ***హోం రూల్ :*** బ్రిటన్ ఆధీనంలోనున్న ఐర్లాండ్ మరియు అక్కడి ప్రజలు తమ పాలనను తామే జరుపుకొను హక్కు సాధించడానికి హోంరూల్ ఉద్యమం చేశారు. దాని వలన ప్రభావితులైన అనిబెసెంట్ భారతదేశంలో కూడా హోంరూల్ ఉద్యమాన్ని ప్రారంభించారు. 1916లో రెండు హోం రూల్ లీగ్‌లు ఉనికిలోనికి వచ్చాయి. ఒకడి తిలక్ నేతృత్వంలో పూనా కేంద్రంగా పని చేసింది. అది మహారాష్ట్ర, ఉత్తర కర్నాటక, కేంద్రీయ ప్రాంతాలు మరియు బేరర్ ప్రదేశాలలో తన శాఖలు కల్గియుండేది. మరొకటి హోంరూల్ లీగ్ అనిబెసెంట్ నేతృత్వంలో మద్రాస్ కేంద్రంగా పని చేసింది. తిలక్ 'మరాఠా' మరియు 'కేసరి' పత్రికలను నడిపించగా అనిబెసెంట్ 'న్యూ ఇండియా మరియు 'కామన్ వీల్' పత్రికల ద్వారా ప్రచారం చేశారు.

## శ్రీ నారాయణ గురు


శ్రీ నారాయణ గురు

శ్రీ నారాయణగురు 1903లో ధర్మ పరిపాలనా యోగం ప్రారంభించారు. వారు కేరళలోని చెంబళాంతి/చెంబళండి అనుచోట జన్మించారు. ఈ సంస్థ యొక్క ప్రముఖ ఉద్దేశం ఏమనగా వెనుకబడిన మరియు శోషణకులోనైన వర్గాల సబలీకరణం. నారాయణగురు (1854-1928) మరియు వారి అనుచరులైన డా॥ పల్పు మరియు కుమారన్ ఆసన్ ఈ ఉద్యమాన్ని కొనసాగించారు.

కేరల సమాజంలో కూడా కులాల అంతరం సమస్యలు చాలా విస్తారంగావుండి, చాలామంది వెనుబడిన మరియు దళిత సముదాయాలకు సామాజిక నిర్బంధాలకు విధించబడేవి. ఆ సమయంలో ఈ సముదాయాలందరూ వినియోగించడానికి ఉన్న చెరువులు బావులలో నీడిని తీసుకో కూడదు. రోడ్ల మీద నడవకూడదు. పాదరక్షలు వేసుకో కూడదు. దేవాలయాలలోనికి ప్రవేశించరాదు. మహిళల దుస్తుల మీద కూడా నిర్బంధాలు విధించబడేవి. అంతేగాక వారు పాఠశాలల్లోకు కూడా ప్రవేశించకూడదు. కనీస ప్రమాణంలో మానవ హక్కులను కూడా పొందని ఈ సముదాయాలు శ్వాసతోనే జీవించాల్సిన పరిస్థితి ఉండేది. ఈ విషయాలను తీసుకుని శ్రీ నారాయణ గురు తమ ధర్మ పరిపాలనా యోగం

© KTBS NOT TO BE REPUBLISHED

ద్వారా సామాజిక ప్రతిఘటన ఉద్యమాలను ప్రారంభించారు. మానవుడు పరువుతో జీవించెడి సమాజ నిర్మాణమే ఆ సంస్థ ఉద్దేశం. (One Caste, One Religion and One God for Man) మానవ జాతికి ఒకే కులం, ఒకే మతం మరియు ఒకే దేవుడు. శ్రీ నారాయణ గురు గారి ప్రముఖ ఆశయం దానిని సాధించడానికి విధ్యేమార్గమని చాటారు. కొన్ని సముదాయలకు ప్రవేశం నిరాకరిస్తున్న దేవాలయాలకు పర్యాయ దేవాలయాలను నిర్మించారు.

శ్రీ నారాయణగురు మరియు వారి అనుచరులు 1924లో వైకం సత్యాగ్రహం అను శివాలయం ప్రవేశ ఉద్యమం నడిపారు. అందులో గాంధీజీగారు మరియు ఆత్మగౌరవ ఉద్యమ నాయకుడైన పెరియార్ పాల్గొన్నారు. గురువాయూరు దేవాలయం ప్రవేశం ఉద్యమం మరొక గొప్ప ఘటన.

## పెరియార్


పెరియార్

20వ శతాబ్ద ప్రారంభంలో బ్రాహ్మణేతర ఉద్యమం అను క్రొత్త రకం ఉద్యమం దక్షిణ భారతదేశంలో ప్రారంభమయింది బహు సంఖ్యాతులైన బ్రాహ్మణేతరులు ప్రభుత్వ రంగంలోగల అవకాశాలలో తమ జనాభాకు అనుగుణంగా తమకు ప్రాతినిధ్యం లభించాలని పోరాటం ప్రారంభించారు. కర్నాటకతో కలిపి వివిధ రాష్ట్రాలలో అదొక ప్రముఖ ఉద్యమం అయింది. బ్రాహ్మణేతర సముదాయాలు తమ మీద విధించబడిన సామాజిక నిర్బంధాలను వ్యతిరేకించారు. ఆంగ్ల విద్యాభ్యాస విస్తరణతో పాటు ఆంగ్లీయులు సా.శ. 1870 తరువాత తెచ్చిన జనాభా లెక్కల నివేదికలు దీనికి ముఖ్య కారణం అన్ని వర్గాలవారికి తమ జనాభా అవగాహనను తెచ్చి పెట్టయి. తమిలనాడులో 1916లో ప్రారంభమైన 'జస్టీస్ పార్టి' ఈ ఉద్యమాన్ని ముందికు తీసుకెళ్ళింది.

జస్టిస్ పార్టి ద్వారా సామాజిక ఉద్యమం నూతన రూపం పొందింది. అది ఎక్కువ విప్లవాత్మక అడుగు అయింది. ఆ క్రొత్తరూపమే ఇ.వి. రామస్వామి నాయ్కర్ గారి నేతృత్వంలో 'ఆత్మగౌరవ ఉద్యమం (Self Respect Movement) 1925లో కాంగ్రెస్ పక్షం నుండి బయటకొచ్చిన రామస్వామి 1926లో సెల్ఫ్ రెస్పెక్ట్ లోగ్ ను ప్రారంభించారు. వారిని ప్రజలు ప్రేమంగా పెరియార్ (పెద్దలు) అని పిలిచారు'. పెరియార్ తమిళునాడులోని ఈరోడ్‌లో ఒక సంపన్న కుటుంబం లో జన్మించారు వర్ణాశ్రమ మతం పరంగా కాంగ్రెస్ ఉందని దానికి పర్యాయమైన ద్రావిడ

© KTBS NOT TO BE REPUBLISHED

ఉద్యమం అను కులాల పరికల్పన (జాతి భావన) కేంద్రిత ఉద్యమాన్ని రూపకల్పన చేశారు. తమిల భాషను ద్రావిడ భాష అన్నారు. కులం మరియు లింగ తారతమ్యాలనువ్యతిరేకించి సమానత్వ ఆశయాలను సమర్ధించారు. 1924లో కేరళలోని వైకంలో అస్పృశ్యులకు దేవాలయ ప్రవేశపు హక్కు పోరాటంలో పాల్గొన్నారు. 1939లో జస్టిస్ పక్షానికి అధ్యక్షులైయారు. 'ద్రావిడ కళగం' అను సంస్థనం స్థాపించారు. 'రివోల్ట్' పత్రికను స్థాపించారు.

ఇప్పటికీ తమిళనాడు రాజకీయ రంగంలో పెరియార్ సైద్ధాంతిక సంకేతంగా మిగిలారు. అక్కడి రాజకీయ పక్షాలు 'ద్రావిడం' అను పేరును తమ పక్షాల పేరులో ఉంచుకోవడం దీనికి పెద్ద సాక్ష్యం సి. అయోథిదాస్ పండిత్, టి.యం. నాయర్ మొదలగువారు ప్రారంభించి సిద్ధాంతపరం గా రూపకల్పన చేసిన బ్రాహ్మణేతర ఉద్యమాన్ని పెరియార్ సాంస్కృతిక ఉద్యమంగా మార్చారు. అన్ని రకాల శోషణలకు స్వేచ్ఛగా, కులం, లింగ అసమానతల నుండి బయటికొచ్చి 'సర్వమత సహనశీలి' సమాజం రూపకల్పన కావాలనేదే వారి జీవిత ధ్యేయంగా ఉండేది.

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. 19వ శతాబ్దాన్ని ___________ కాలమని పిలువబడింది.
2. రాజా రామ్ మోహన్ రాయ్ ___________ పత్రికను ప్రారంభించారు.
3. ప్రార్థనా సమాజ స్థాపకులు ___________.
4. స్వాతంత్ర్యం ప్రతి మానవుని ప్రథమ అవసరమని ప్రతిపాదించినవారు ___________ .
5. స్వామి వివేకానందుడి గురువు ___________ .
6. యువ బెంగాల్ ఉద్యమాన్ని ప్రారంభించినవారు ___________ .

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

7. బ్రహ్మ సమాజ బోధన లేవి?
8. దయానంద సరస్వతిగారి 'వేదాలకు వెను తిరగండి' అను నినాదాన్ని విశ్లేషించండి.
9. సత్య శోధక సమాజం ప్రతిపాదించిన సంస్కరణలను వివరించండి.
10. ఆలిఘర్ ఉద్యమ ఉద్దేశాలను విశ్లేషించండి.

© KTBS NOT TO BE REPUBLISHED

11. రామ కృష్ణ మిషన్ దృష్టికోనాన్ని వివరించండి.

12. అనిబెసెంట్ సంస్కరణా విధానలేవి ?

13. శ్రీ నారాయణగురు ధర్మ పరిపాలనా యోగం సంస్థయొక్క సేవలు తెల్పండి.

14. పెరియార్ ఉద్యమంలోని ముఖ్యాంశాలను పట్టీ చేయండి.

15. డిరేజియో ప్రతిపాదించిన తత్వా (సూత్రాలు) లేవి?

16. స్వామి వివేకానందుడు సమాజానికి చేసిన సేవలేవి?

**III. కార్యాచరణం :**

1. సమీపంలోగల రామకృష్ణాశ్రమాన్ని సందర్శించి. స్వామి వివేకానందుడి దృష్టి కోనం గురించి వివరాలు సేకరించండి.

**IV. కార్య యోజనాలు :**

1. గ్రంథాలయాలను సందర్శించి. సంఘ సంస్కరణలు పుస్తకాలను చదవండి. ఉపాధ్యాయుల సహాయంతో అంతర్జాలం నుండి వివరాలు సేకరించండి.

2. ప్రస్తుతం సంఘ సంస్కరణల కొరకు శ్రమిస్తున్న సంస్థల గురించి ఉపాధ్యాయులతో చర్చించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 6

# సర్వజన పరిపాలన – ఒక పరిచయం

B6G4S2

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- సర్వజన పరిపాలన అర్థం, వ్యాప్తి (పరిధి) మరియు ప్రాముఖ్యత
- నియామకం అర్థం మరియు విధానాలు
- కేంద్ర లోకసేవా కమిషన్ మరియు రాష్ట్ర లోకసేవా కమిషన్‌లు
- కర్నాటక లోకసేవా కమిషన్
- చట్టం మరియు సువ్యవస్థ

NOT TO BE REPUBLISHED © KTBS

## సర్వజన పరిపాలన – అర్థం మరియు నిర్వచనం

ఆధునిక సమాజం సంకీర్ణ మరియు త్వరితగత మార్పులకు లోనుకావడం వలన సర్వజన పరిపాలన ముఖ్య స్థానం పొందింది. సర్వజన పరిపాలన వలన సమాజానికి కలిగే ప్రయోజనాల అవగాహన మరియు మహత్వం రోజు రోజుకు పెరుగుతోంది. పరిపాలనా పరమైన ప్రయోగాలు మానవ సమాజం అంత పురాతనమైనవి. అయితే, సర్వజన పరిపాలనా అధ్యయనం అభివృద్ధికి విశేషంగా అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ప్రారంభమయింది. అమెరికా మాజీ అధ్యక్షుడైన వుడ్రో విల్సన్ గారిని 'సర్వజన పరిపాలనా పితామహుడు' అని పిలువడమైనది ప్రస్తుతం సర్వజన పరిపాలన అన్ని దేశాలలో ఒక ప్రముఖ అధ్యయన విషయంగా ఉద్భవిస్తున్నది.

**అర్థం మరియు నిర్వచనం :**

కన్నడంలోగల ఆడళిత (పరిపాలన) అను పదం ఆంగ్లభాషలోని 'అడ్మినిస్ట్రేషన్' (Administration) అను పదం యొక్క అనువాద పదం. 'అడ్మినిస్ట్రేషన్' అను పదం ల్యాటిన్ భాషలోని Ad మరియు Ministraire అను రెండు పదాల కలియిక. సేవచేయి (To serve) జాగ్రత్త వహించండి. (To care) చూసుకోండి. (To look after) సర్వజన వ్యవహారాలు నిర్వహించండి, (To manage the affairs) అను అర్థాలను సూచిస్తుంది. అందువలన ఆడళిత (పరిపాలన) అనగా ప్రజలకు సేవ చేసెడి, ప్రజల గురించి సంరక్షణ (శ్రద్ధ వహించడం) మరియు ప్రజలకు సంబంధించిన వ్యవహారాలను నిర్వహించెడె ప్రక్రియ.

'సర్వజన పరిపాలన' అనునది పరిపాలన (ఆడళిత) అను విస్తారమైన రంగం యొక్క ఒక నిర్దిష్ట భాగం అయింది. సర్వజన అనెడి పదం ప్రభుత్వం (Government) అనెడి

అర్థాన్ని కూడా సూచిస్తుంది. సర్వజన పరిపాలన అను పదాన్ని 1812లో మొట్టమొదటి సారి అలెగ్జాండర్ హ్యామిల్టన్ ఉపయోగించాడు. అనంతరం చాలామంది ఆలోచనాకారులు సర్వజన పరిపాలనను తమదైన పద్ధతిలో వ్యాఖ్యానించారు.

1. వుడ్రో విల్సన్ ప్రకారం 'చట్టం యొక్క సమగ్రమైన మరియు క్రమబద్ధంగా అమలు చేయడమే సర్వజన పరిపాలన'.
2. ఫి ఫ్నర్ ప్రకారం 'సర్వజన విధానాన్ని అమలు పరచెడి సామూహిక ప్రయత్నం యొక్క కలయికే సర్వజన పరిపాలన'.
3. లూథర్ గులిక్ ప్రకారం 'సర్వజన పరిపాలన ప్రభుత్వ కార్యాలను నిర్వహించెడి కార్యనిర్వాహక శాఖకు సంబంధించినది'.
4. ఎఫ్. యం మార్క్స్ ప్రకారం 'వ్యక్తి, వస్తువు మరియు విధానాల క్రమబద్ధమైన సం యోజనమే (కలియిక) సర్వజన పరిపాలన.

మొత్తానికి సర్వజన పరిపాన అనగా సమగ్ర ప్రభుత్వ వ్యవస్థ యొక్క సమస్త కార్యాచరణాలకు సంబంధించినది. రాజ్యం (రాష్ట్రం) యొక్క నిత్య వ్యవహారాలను నడుపుకొని వెళ్ళెడి ప్రభుత్వ భాగమే సర్వజన పరిపాలన అవుతుంది.

NOT TO BE REPUBLISHED @KTBS

**సర్వజన పరిపాలన యొక్క ప్రాముఖ్యత :**

పోలీస్ రాజ్యం నుండి సుఖీ రాజ్యమై మార్పు చెందుతున్న రాజ్య (రాష్ట్ర) ఏ రూపానికి అనుగుణంగా సర్వజన పరిపాలన యొక్క ప్రాముఖ్యత పెరుగుతోంది. మానవుల సర్వతోవ ుఖ అభివృద్ధి మరియు మానవ సమాజం అంతరించిపోవడం మరియు మనుగడ సర్వజన పరిపాలన మీద ఆధారపడింది.

వ్యక్తులందరూ పుట్టుక నుండి మరణించే వరకు సర్వజన పరిపాలనా వ్యవస్థకు లోబడియుంటారు. అది రాజ్య వ్యవస్థలోని హృదయం అవుతుంది. సర్వజన పరిపాలన లేని రాజ్య కల్పనే అసాధ్యం. అందువలన ఆధునిక రాష్ట్రాలను పరిపాలనాత్మక రాష్ట్రాలుగా (Administrative State) పరిగణించబడింది.

**ఈ కింది అంశాలు సర్వజన పరిపాలనా ప్రాముఖ్యతను తెలుపుతున్నాయి.**

1. **సర్వజన పరిపాలన ప్రభుత్వం యొక్క ఆధార స్తంభం :** రాష్ట్రంలో శాసనసభ న్యాయ వ్యవస్థలేని ప్రభుత్వాన్ని ఊహించవచ్చు. అయితే పరిపాలనా వ్యవస్థలోని ప్రభుత్వం లేదా రాష్ట్రాన్ని ఊహించడం కూడా అసాధ్యం. సర్వజన పద్ధతులను కార్యరూపం

చేయడానికి పరిపాలనాత్మక యంత్రం అన్ని దేశాలలో చాలా అవసరం. అందువలన పాల్ హెచ్ ఆపల్బి గారు 'పరిపాలన లేని ప్రభుత్వం' కేవలం పొడి కబుర్ల సమాహారం గా ఉండాలని అభిప్రాయపడ్డాడు.

2. **సర్వజన ఆసక్తిని (మంచిని) కాపాడటానికి సేవ చేస్తుంది :** సర్వజన పరిపాలనా వ్యవస్థ వ్యక్తి జననం నుండి మరణించేవరకు అవసరమైన సేవలను ఒదిగిస్తుంది. శాంతి మరియు సంరక్షణను కాపాడి ప్రజల ప్రాణం, ఆస్తుల రక్షణ, న్యాయం సమకూర్చడం, విద్యనివ్వడం, ఉద్యోగావకాశాలు కల్పించడం, అవసరమైన వస్తువులను సరఫరా చేయడం, దేశ రక్షణ, ఆర్థిక సమానత్వాన్ని కల్పించడం మొదలగు చాలా రకాల సేవలను ఒదిగిస్తుంది.

3. **చట్టం మరియు విధానాల (పద్ధతులు) అమలు :** సర్వజన పరిపాలన చట్టం మరియు విధానాలను అమలు చేసి సమాజంలో ప్రజల కార్యాచరణాలను నియంత్రించి చట్టం మరియు సంరక్షణను (సువ్యవస్థ) కాపాడుతుంది. సర్వజన పరిపాలన విధేయత మరియు సమర్థతతో పనిచేయనిచో ఉత్తమ విధానాల లక్ష్యాలు కేవలం కాగితాల మీద ప్రకటనలుగా మిగిలిపోతాయి.

4. **సామాజిక భద్రతను బలపరుస్తుంది :** సమాజం వివిధ సామాజిక మరియు ఆర్థిక వర్గాలకు చెందిన ప్రజలతో కూడియుంటుంది. సమాజంలోగల పేదలు మరియు బలహీనవర్గాల వారి సంక్షేమం కూడా రాష్ట్రం మరియు ప్రభుత్వాల్లాంటి రాష్ట్రపరిపాలనా సంస్థల బాధ్యత, పేదలు, మహిళలు, పిల్లలు, గిరిజనులు (ఆదివాసులు), దివ్యాంగులు, పెద్దలు, అనాథలు మరియు నిరుపేదలు లాంటి అనేకమందికి ప్రభుత్వం యొక్క సామాజిక మరియు ఆర్థిక మద్దతు చాలా అవసరం. వారి ఉన్నతికొరక్క ప్రభుత్వం అమలు చేసెడి. విధానాలే సామాజిక భద్రతా విధానాలు. ఉదా : వితంతువులు, పెద్దలు (వృద్ధులు), దివ్యాంగులకు ఇచ్చెడి మసాజ్‌లు (మాసాశనాలు), నిరుద్యోగ సమస్యన ు నివారించడానికి అమలుచేయు యువనిధి మరియు దారిద్ర్య రేఖ కంటే దిగువ నగల ప్రజలకు ఆహార భద్రతను సమకూర్చడానికి అమలు చేసిన జాతీయ ఆహార భద్రతా మిషన్ (NFSM)మొదలగునవి. సామాజిక భద్రతా విధానానికి అత్యుత్తమ ఉదాహరణలు. సర్వజన పరిపాలన ఇలాంటి విధానాలను ఒప్పందంకోసం అమలుచేసి సమాజంలోని బాధిత బంధువులకు సామాజిక భద్రతను ఇస్తున్నది.

©KTBS NOT TO BE REPUBLISHED

5. **శాసన సభ మరియు కార్య నిర్వాహకానికి (కార్యాంగం) కూడా సహాయపడుతుంది :** సర్వజన పరిపాలన శాసనసభ రూపకల్పన చేసే శాసనాలు మరియు కార్య నిర్వాహకం రూపించే సర్వజన విధానం పథకాలనూ చాచూ తప్పకుండా కార్యరూపంచేస్తుంది. వాటి నిరూపణకు కూడా సర్వజన పరిపాలనె అవసరమైన లెక్కాచారాలు మరియు సమాచారాలు ఒదిగిస్తుంది.

ఇలా పరిపాలనా సర్వజన విధానపు అమలుతోపాటు సర్వజన విధానం నిరూపణా కార్యంలో కూడా ప్రముఖ పాత్ర వహిస్తుంది. కేటాయించిన శాసనాల నిర్మాణంలో పరిపాలన శాసనాలకు అవరమైన వివరాలు నింపి సహాయపడుతుంది.

**సర్వజన పరిపాలనా వ్యాప్తి (పరిధి) :** సర్వజన పరిపాలనా వ్యాప్తి గురించి ఆలోచనాపరులలో భిన్నాభిప్రాయాలున్నాయి. వుడ్రోవిల్సన్, ఎల్.డి. వైట్ మొదలగువారు సర్వజన పరిపాలన యొక్క సమగ్ర దృష్టికోణాన్ని ప్రతిపాదించారు. వారి ప్రాకారం ప్రభుత్వంలో మూడు భాగాలైన శాసనసభ, కార్యనిర్వాహక వ్యవస్థ మరియు న్యాయవ్యవస్థల కార్యాచరణాలన్నియు సర్వజన పరిపాలనా అధ్యయనం కూడియుంటుంది.

లూథర్ గులిక్, హర్బర్ట్ ఎ సైమన్ మొదలగువారు పరిపాలనలోని సంకుచిత దృష్టికోణాన్ని ప్రతిపాదించారు. వీరి ప్రకారం సర్వజన పరిపాలనా వ్యాప్తి కేవలం ప్రభుత్వంలో భాగమైన కార్య నిర్వాహక భాగం (కార్యాంగం) వెలుక్క కార్యాచరణాలకు మాత్రమే పరిమితమైయుంటుంది.

**పోస్డ్‌కార్బ్ దృష్టికోణం (POSD CoRB) :**

లూథర్ గులిక్ సర్వజన పరిపాలనా వ్యాప్తిని 'పోస్డ్‌కార్బ్' (POSD CoRB) అను ఆంగ్ల పదంతో సూచించారు. ఆంగ్ల పదంలోని ప్రతి అక్షరం కూడా సర్వజన పరిపాలనలోని ఒక్కొక్క కార్యాన్ని సూచిస్తుంది.

1) **P – ప్రణాళిక (Planning) :** ప్రభుత్వ యంత్రాంగం చేపట్టవలసిన కార్యసూచిక, నిర్వహించాల్సిన కార్యాలు మరియు వాటిని అమల్లోకి తెచ్చెడి విధివిధానాల గురించి ప్రణాళిక సిద్ధం చేయడం.

2) **O – నిర్వహించడం (Organising) :** ఉద్దేశించిన లక్ష్యసాధనకొరకు శాఖ, మండళి, విభాగం, ఉపవిభాగం మొదలగు పాలనా వ్యవస్థలను రూపకల్పన చేయడం మరియు నిర్వహించాల్సిన కార్యాలను నిర్వహించి వివిధ శాఖలకు పంచడం.

NOT TO BE REPUBLISHED ©KTBS

3) **S – సిబ్బంది సరఫరా (Staffing) :** పరిపాలనా కార్యాలు నిర్వహించడానికి అవసరమైన సిబ్బంది నియామకాలు, శిక్షణ మరియు సేవానియమాలను నిర్ధారించడం.

4) **D – నిర్దేశించడం (Directing) :** ప్రభుత్వంలోని వివిధ శాఖలకు కాల–కాలానికి ఆదేశాలు మరియు నిర్దేశనాలివ్వడం మరియు నిర్ణయాలు చేపట్టడం.

5) **Co – సమన్వయపంచడం (Co-ordinating) :** ప్రభుత్వంలోని వివిధ శాఖలలో ఘర్షణ, భిన్నాభిప్రాయాలను నివారించి, వాటి కార్యాలను సమన్వయ పరచడం.

6) **R – నివేదిక ఇవ్వడం (Reporting) :** ఉన్నతాధికారులకు అధీనాధికారులు తమ శాఖల కార్య కలాపాల గురించి నివేదించడం మరియు నమోదు, పరిశోధన మరియు తనిఖీల ద్వారా శాసన సభకు నివేదిక ఇవ్వడం.

7) **B – బడ్జెట్ (ఆదాయవ్యయాలు) సిద్ధపరచడం (Budgeting) :** ఆర్థిక ప్రణాళిక, ఆదాయవ్యయాలు, లెక్కాచారాలు, లెక్కపరిశోధన మొదలగు వాటి నిర్వహణ.

పై కార్యాలన్నియు సర్వజన పరిపాలనా వ్యాప్తిని తెలుపుతాయి.

**నియామకం (Recruitment) :**

సర్వజన పరిపాలన విజయానికి సమర్థవంతమైన సిబ్బంది అవసరముంటుంది. ఈ సిబ్బందిని క్రమబద్ధమైన విధానంలో ఎంపిక చేయవలసి ఉంటుంది. అందువలన "**సరైన పదవికి సరైన వ్యక్తులను ఎన్నుకోవాల్సిన ప్రక్రియమే నియామకం**".

ఉత్తమ మరియు సమర్థత కలిగిన సర్వజన పరిపాలన నియామకం మరియు నియామక విధానాల మీద ఆధారపడియుంటుంది. జ్ఞానం మరియు సరైన పద్ధతిలో సర్వజన పరిపాలన నిర్వహించి అభివృద్ధికి ప్రయత్నిస్తారు.

నియామకం సిబ్బంది పరిపాలనలో అత్యంత ప్రముఖ స్థానాన్ని పొందింది. ఓ గ్లెన్‌స్టాల్ (O Glenn Stahl) గారు 'నియామకం పరిపాలనా నిర్మాణపు పునాది రాయి అవుతుంది' అని వ్యాఖ్యానించారు.

**నియామక విధాలు (రకాలు) :**

**విధాలు :** ఎ) ప్రత్యక్ష నియామకం బి) పరోక్ష పద్ధతి (పదోన్నతి / ప్రమోషన్ ద్వారా నియామకం).

**ప్రత్యక్ష నియామకం :** ప్రత్యక్ష నియామకాన్ని నేరు నియామకం అని కూడా అంటారు. నేరు నియామకం ప్రజాదరణ పొందిన మరియు వైజ్ఞానిక విధానం. అర్హులైన అభ్యర్థులను పోటీ

© KTBS NOT TO BE REPUBLISHED

పరీక్షల ద్వారా నిశ్చిత రీతిలో ఎంపిక చేయడమే ప్రత్యక్ష నియామకం ద్వారా సేవకు చేరాల్సిన అభ్యర్థులు కొన్ని సాధారణ మరియు విశేష అర్హతలు కలిగియుండాలి. ఉదాహరణకు పౌర సేవలకు జరిగే నియామకం.

**పరోక్ష నియామకం :** పరోక్ష నియామకాన్ని ఆంతరిక నియామకం అని కూడా అంటారు. ఇదివరకే ప్రభుత్వ సేవలోని పదవిలో ఉన్నవారిని వారి విద్యార్హత మరియు సేవా సీనియారిటీ ఆధారంగా ఉన్నత పదవులకు ఎంపిక చేయడమే పరోక్ష నియామకం. అదే పదోన్నతి మరియు ప్రమోషన్ విధానం కూడా అవుతుంది. ఇలాంటి పద్ధతిని సామాన్యంగా అన్ని దేశాలలో అలవరచుకోవడమైనది. ఈ పద్ధతి భారతదేశంలో కూడా అమల్లో ఉంది.

**కేంద్ర లోక సేవా కమిషన్ (UPSC - Union Public Service Commission) :**

కేంద్ర లోకసేవా కమిషన్ రాజ్యాంగంలోని 315 విధి ప్రకారం స్థాపించబడిన రాజ్యాంగ బద్ధమైన సంస్థ. ఈ కమిషన్‌లో ఒకరు అధ్యక్షుడు మరియు 10 మంది సభ్యులు ఉంటారు. వారిని రాష్ట్రపతి నియమిస్తాడు. సభ్యుల అధికారావధి నియమించిన తేది నుండి ఆరు సంవత్సరాల అవధికి లేదా వారికి 65 సంవత్సరాల వయస్సు. వీటిలో పది ముందుగా అవుతుందో దానిని పరిగణించి, సభ్యత్వ అవధిని ముగించాల్సి ఉంటుంది. రాష్ట్రపతి కేంద్ర లోకసేవా కమిషన్ అధ్యక్షుడు మరియు సభ్యులను నిరూపించబడిన దుష్ప్రవర్తన లేదా అసమర్థత ఆధారంగా తొలగించు అధికారం కలిగియుంటారు. కమిషన్ శాసనసభ (శాసకాంగం) మరియు కార్య నిర్వాహక వ్యవస్థల జోక్యం లేకుండా స్వతంత్రంగా పనిచేస్తుంది. కమిషన్‌లో కార్యదర్శి ఉంటాడు. కేంద్ర లోకసేవా కమిషన్ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది.

©KTBS NOT TO BE REPUBLISHED

**కార్యాలు :**

రాజ్యాంగంలోని 320వ విధి ప్రకారం కమిషన్ కార్యాలు కింది విధంగా ఉన్నాయి.

1. కేంద్ర ప్రభుత్వంలోని గ్రూపు 'ఎ' మరియు 'బి' పదవులకు ఎంపిక చేయడానికి పోటీ పరీక్షలు జరపడం.
2. ప్రత్యక్ష నియామకాలకు వ్యక్తిత్వ పరీక్షలు జరపడం.
3. వివిధ పదవులకు ప్రమోషన్ మరియు బదిలీలకు అనుసరించాల్సిన చర్యల గురించి ప్రభుత్వానికి సలహాలివ్వడం.
4. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పదవులలోగల అధికారుల దుష్ప్రవర్తన మేరకు క్రమశిక్షణ తీసుకోవడం గురించి ప్రభుత్వానికి సలహాలివ్వడం.
5. రాష్ట్రపతి సూచన మేరకు ఏ విషయాలకైనా ప్రభుత్వానికి సలహాలివ్వడం.

కమిషన్ జాతీయ స్థాయిలో పౌర సేవలు, సాంకేతిక సేవలు, వైద్యసేవలు మరియు రక్షణా సేవలకు సంబంధించిన నియమకాలకు పోటీ పరీక్షలు మరియు వ్యక్తిత్వ పరీక్షలు జరుపుతుంది. వాటిలో పౌర సేవల కొరకు జరిపెడి పరీక్ష (సివిల్ సర్వీస్) మహత్తరమైనది ఐ.ఎ.ఎస్. (భారతీయ పాలనా సేవ, Indian administrative Service), ఐ.పి.ఎస్. (భారతీయ పోలీస్ సేవ, Indian Police Service) ఐ.ఎఫ్.ఓ.ఎస్. (భారతీయ అరణ్య సేవ, Indian Forest Service), ఐ.ఎఫ్.ఎస్. (భారతీయ విదేశా సేవ, Indian Foreign Service) (భారతీయ రెవెన్యూ సేవ, Indian Revenue Service), ఐ.ఎ.ఎ.ఎస్. (భారతీయ ఆడిట్ మరియు ఖాతాల సేవ, Indian Audit and Accounts Service) మొదలగు పౌర సేవలు ప ముఖ్యమైనవి. పై సేవల నియామకాల కొరకు జరిపెడి పరీక్షలు మూడు దశలతో కూడియుం టాయి. అవి ఎవనగా

1) పూర్వబావి (ప్రాథమిక) పరీక్ష

2) ప్రధాన పరీక్ష

3) వ్యక్తిత్వ పరీక్ష (సందర్శనం)

**రాష్ట్ర లోకసేవా కమిషన్ (SPSC - State Public Service Commission) :** రాజ్యాంగంలోని 315వ విధి ప్రకారం కేంద్రంలో కేంద్ర లోకసేవా కమిషన్ ఉండునట్లు రాష్ట్రాలలో రాష్ట్ర లోకసేవా కమిషన్‌లు ఉనికిలో ఉన్నాయి. అవి రాజ్యాంగపరమైన సంస్థలు. అలాగే రెండు మరియు రెండు కంటే ఎక్కువ రాష్ట్రాలకు సంయుక్త లోకసేవా కమిషన్‌ల నిర్మాణానికి కూడా అవకాశం ఉంది అయితే, సంయుక్త లోకసేవా కమిషన్‌లు రాజ్యాంగ పరమైన సంస్థలు కావు, అవి శాసనబద్ధ సంస్థలు.

**కర్నాటక లోకసేవా కమిషన్ (KPSC - Karnataka Public Service Commission):** రాజ్యాంగంలోని 315వ విధి ప్రకారం కర్నాటక లోకసేవా కమిషన్ 18.05.1951న స్థాపించబడింది. ఈ కమిషన్ ప్రస్తుతం ఒకరు అధ్యక్షుడు మరియు 15 మంది సభ్యులతో కూడియుంది. వారిని గవర్నర్ నియమిస్తాడు. వారి అధికారావధి నియామక తేది నుండి ఆరు సంవత్సరాలు తేదా 62 సంవత్సరాల వయస్సు వరకు ఉండి, వాటిలో ఏది ముందుగా ముగుస్తుందో దానిని పరిగణించి, సభ్యత్వ అవధిని ముగించబడుతుంది. ఈ కమిషన్ యొక్క ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. మైసూరు, బెళగావి, కలబురగి మరియు శివమొగ్గలలో దాని ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి.

©KTBS NOT TO BE REPUBLISHED

ఈ కమిషన్ యొక్క పాలనాత్మక కార్యాల నిర్వహణ, పర్యవేక్షణ కార్యదర్శిది. పరీక్షా కార్యాల నిర్వహణ కొరకు పరీక్షా నియంత్రకుడు (కంట్రోలర్) ఉన్నాడు.

**కార్యాలు :**

1. రాష్ట్ర ప్రభుత్వ సేవకు సంబంధిత (పత్రాంకిత) అధికారులను పోటీ పరీక్ష మరియు వ్యక్తిత్వ పరీక్షల ద్వారా మరియు అసంబంధిత (అపత్రాంకిత) సిబ్బందిని పోటీ పరీక్షల ద్వారా నియమానుసారం ఎంపిక చేస్తారు. ఉదా : ఉప విభాగాధికారి (సబ్ డివిజినల్ అధికారి) ఆరక్షక ఉపాధీక్షకులు (డిప్యూటి సూపరింటెండ్ ఆఫ్ పోలీస్), తహశీల్దారు, మొదటిశ్రేణి గుమస్తాలు, ఎక్సైజ్ డిప్యూటి డైరెక్టర్ మొదలగు పదవులు.
2. కొన్ని పదవులకు నియమించబడు అభ్యర్థు వ్యక్తిత్వ పరీక్ష జరపడం.
3. ప్రభుత్వోద్యోగులకు ఏడాదికి రెండుసార్లు శాఖాపరమైన పరీక్షలు జరపడం.
4. క్రమశిక్షణ మరియు పూర్వాన్వయ ప్రమోషన్ కేసుల (ప్రకరణాలు) గురించి ప్రభుత్వానికి సలహాలివ్వడం.
5. కేంద్ర లోకసేవా కమిషన్ నుండి రాష్ట్రంలోని వివిధ పరీక్షా కేంద్రాలలో జరిగెడి వివిధ పోటీ పరీక్షల సమన్వయ కార్యాలను నిర్వహించడం.

©KTBS NOT TO BE REPUBLISHED

**చట్టం మరియు సువ్యవస్థ**

దేశ సుఖ శాంతికి, ఐక్యతకు మరియు అభివృద్ధికి చట్టం సువ్యవస్థ చాలా అవసరం. త్వరితగతిన పెరుగుతున్న సమాజపు ఇప్పటి రోజులలో చట్టం సువ్యవస్థ చాలా ప్రముఖ స్థానం పొంధింది.

'చట్టం' మరియు 'సువ్యవస్థ' ఇవి రెండూ ఒకే నాణెంలోని రెండు ముఖాలున్నట్లు. అందరి సంరక్షణకు చట్టం యొక్క పాలన చాలా అవసరం. రాజ్యాంగంలోని 7వ అపెండిక్స్ (అనుసూచి) ప్రకారం చట్టం సువ్యవస్థను రాష్ట్ర జాబితాలో సూచించ బడింది. అందువలన చట్టం సువ్యవ స్థ కాపాడటం రాష్ట్ర ముఖ్య కర్తవ్యాలలో ఒకటి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు చట్టం సువ్యవస్థ కాపాడటంలో నిర్దేశమిచ్చెడి రాజ్యాంగపరమైన అధికారం కలిగియుంది.

**కేంద్ర ప్రభుత్వ పాత్ర**

చట్టం మరియు సువ్యవస్థను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వ బాధ్యతలకు సంబంధించిన రాజ్యాంగంలోని చాలా విధులలో తెల్పబడింది. ఉదా : రాజ్యాంగంలోని 355వ విధి ప్రకారం

బాహ్య ఆక్రమణల నుండి రాష్ట్రాలను రక్షించడం, రాజ్యాంగంలోని 356వ విధి ప్రకారం రాష్ట్రంలో రాజ్యాంగ పరమైన పరిపాలన విఫలమైనప్పుడు రాష్ట్ర అత్యవసర పరిస్థితి లేదా రాష్ట్రపతి పాలనను అమలు చేయడం.

సర్వజన భద్రత ఒదిగించడానికి కేంద్ర హోం శాఖ సాయుధ సైనిక దళాలను కలిగియుండి, వాటి ద్వారా చట్టం మరియు సువ్యవస్థ యొక్క బాధ్యతను నిర్వహిస్తుంది.

1. **కేంద్ర రిజర్వ్ పోలీస్ దళం (CRPF-Central Reserve Police Force) :** ఈ దళం చట్టం సువ్యవస్థను కాపాటానికి, తిరుగుబాట్లు అణచివేయడానికి రాష్ట్ర పోలీస్ దళాలకు సహాయపడుతుంది మరియు దేశంలోని ఏదైనా భాగం ప్రకృతి విపత్తులకు లోనైనప్పుడు పరిష్కార కార్యాలు చేపడుతుంది.

2. **సరిహద్దు భద్రతా దళం (BSF-Border Security Force) :** భారతదేశం బాంగ్లాదేశ్ మరియు పాకిస్తాన్ దేశాలతో కలిగియున్న సరిహద్దును రక్షించడంతోపాటు ఈ సరిహద్దు భాగాలలో సంభవించెడి నేర కృత్యాలను అరికట్టడానికి ఈ సరిహద్దు భద్రతా దళం నిర్మాణం చేయబడింది.

3. **రైల్వే రక్షణా దళం (RPF-Railway Protection Force) :** రైల్వే నేరాలను అరికట్టడం, వాటిని తనిఖీ చేయడం, రైల్వే ప్రయాణికుల రక్షణ మరియు రైల్వే ట్రాక్ మొదలగు రైల్వేకు సంబంధించిన ఆస్తులను రక్షిస్తుంది.

4. **కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (CISF-Central Industrial Security Force) :** కేంద్ర ప్రభుత్వ సర్వజన రంగాలలోని బృహత్ పారిశ్రామిక సంస్థలు, విమానాశ్రయాలు, ఓడరేవులు, నోట్లు మరియు నాణెముల ముద్రణాలయాలు లాంటి సంస్థలకు కేంద్ర ప్రభుత్వ సంయోజనా కార్యం మరియు విశేష బాధ్యత ద్వారా భద్రతను ఒదగిస్తుంది.

దేశంలో చట్టం మరియు సువ్యవస్థ నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం కలయిక కార్యం మరియు విశేష బాధ్యతలను నిర్వహించడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. కేంద్ర ప్రభుత్వం కలిగియున్న అధికారం, బాధ్యత, నిపుణ సేవ మొదలగునవి చట్టం మరియు సువ్యవస్థను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వాలకు సమాచారం మరియు మార్గదర్శనాలను సంబంధిత శాఖల ద్వారా నిరంతరంగా ఇవ్వబడుతుంది.

### రాష్ట్ర పాత్ర – రాష్ట్ర పోలీస్ వ్యవస్థ

శాంతి మరియు సువ్యవస్థను కాపాడటం రాష్ట్ర ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత. తమ బాధ్యత నిర్వహణకొరకు రాష్ట్రాలు కార్యనిర్వహణా వర్గం మరియు సలహా వర్గాలతో కూడిన పోలీస్ పాలన కలిగియున్నాయి.

@KTBS NOT TO BE REPUBLISHED

రాష్ట్రాలలో పోలీస్ శాఖ రాష్ట్ర హోంమంత్రి పోలీస్ పాలనకు సంబంధించిన బాధ్యత కలిగియుంటారు. హోంశాఖ కార్యదర్శిగా భారతీయ పాలనా సేవ (IAS) అధికారి ఉంటాడు. వీరు హోంశాఖ పరిపాలనాత్మక ముఖ్యస్థులుగా వీరు హోంమంత్రికి తమ కర్తవ్య నిర్వహణతో సలహాలు మరియు సహాయం చేస్తారు. హోంశాఖ పోలీస్ పాలన యొక్క పర్యవేక్షణ మరియు కూర్పు కార్యాలు నిర్వహిస్తుంది.

**రాష్ట్ర పోలీస్ పాలనా వ్యవస్థ నిర్మాణం కింది విధంగా ఉంటుంది.**

హోంమంత్రి

↓

హోం శాఖ ముఖ్య కార్యదర్శి

↓

ప్రధాన పోలీస్ నిర్దేశకుడు (DG & IGP)

(రాష్ట్ర పోలీస్ శాఖ ముఖ్యస్తులు)

↓

డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (DGP)

↓

అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ADGP)

↓

ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (IGP)

↓

డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (DIG)

(ఉప-వలయ కార్యాలయ ముఖ్యస్తులు)

↓

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (SP)

(జిల్లా పోలీస్ అధికారి)

↓

NOT TO BE REPUBLISHED @KTRS

అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ASP)

(అడిషనల్ జిల్లా పోలీస్ అధికారి)

↓

డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (DySP)

(ఉప విభాగ కార్యాలయ ముఖ్యస్తులు)

↓

ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ (CPI)

(సర్కిల్ కార్యాలయ ముఖ్యస్తులు)

↓

సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ (PSI)

(పోలీస్ స్టేషన్ ముఖ్యస్తులు)

↓

అసిస్టెంట్ సబ్‌ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ (ASI)

↓

హెడ్ కానిస్టేబల్ (HC)

↓

పోలీస్ కానిస్టేబల్ (PC)

పోలీస్ వ్యవస్థ చట్టం మరియు సువ్యవస్థయొక్క నిర్వహణ మరియు రక్షణలో ప్రముఖ పాత్ర వహిస్తుంది.

**మీకిది తెలిసుండనీ :** ఏవైన్ అసహ్యాకరమైన (అహితకర) సంఘటనలు సంభవించినప్పుడు సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. అక్కడ ఫిర్యాదు చేసిన తరువాత ప్రథమ సమాచారం నివేదిక (ఎఫ్.ఐ.ఆర్) నమోదు చేయబడుతుంది. (FIR - First Information Report)

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. సర్వజన పరిపాలనా పితామహుడు ________ .
2. సర్వజన పరిపాలన పదాన్ని మొట్టమొదటు సారి ఉపయోగించినవారు ________ .
3. కేంద్ర లోకసేవా కమిషన్ సభ్యులను ________ నియమిస్తాడు.
4. రాజ్యాంగంలోని ________ విధి రాష్ట్ర లోకసేవా కమిషన్ గురించి తెలుపుతుంది.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి జవాబులివ్వండి :**

5. సర్వజన పరిపాలన ప్రస్తుతం చాలా అవసరం చర్చించండి.
6. సర్వజన పరిపాలన వ్యక్తి జననం నుండి మరణం వరకు అవసరమైన సేవలను ఒదిగిస్తుంది, నిర్వహిస్తుంది. సమర్థించండి.
7. నియామక రకాల గురించి వివరించండి
8. 'చట్టం సువ్యవస్థ నిర్వహణలో రాష్ట్రం పాత్ర ఏమిటి? వివరించండి.

**III. కార్యాచరణాలు :**

1. చట్టం మరియు సువ్యవస్థలో పోలీస్ శాఖ పాత్ర గురించి మీ సమీంపంలోని పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, పోలీస్ అధికారితో చర్చించండి, సమాచారం సేకరించి, ఒక నివేదిక తయారు చేయండి.
2. సంచార పోలీసుల నుండి సంచార నియమాల గురించి వివరాలు సేకరించి ఒక నివేదిక తయారు చేయండి.

**IV. కార్యయోజనాలు :**

1. కేంద్ర లోకసేవా కమిషన్ ఏఏ సేవల నియామకం కొరకు పరీక్షలు జరుపుతుంది. ఆ సేవలను పట్టీ చేయండి.
2. రాష్ట్ర పోలీస్ పాలనా వ్యవస్థ యొక్క నిచ్చెన శ్రేణిని గీయండి.

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 7

# భారతదేశానికి గల సవాళ్లు మరియు వాటికి పరిష్కార మార్గాలు

X3X3M9

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- మతతత్వం
- ప్రాంతీయవాదం
- నిరక్షరాస్యత
- అవినీతి
- లింగ తారతమ్యం (మహిళల హోదా)
- లింగత్వ అల్పసంఖ్యాతులు
- ఆర్థిక అసమానతలు
- జనాభా విస్ఫోటనం
- పేదరిక్షం
- లాభదాయకత
- అక్రమ (దొంగ) రవాణా

©KTBS NOT TO BE REPUBLISHED

మనం 1947 నుండి చాలారకాల అంతర్గత మరియు బాహ్య సమస్యలు ఎదుర్కొంటున్నాం. ఆ సమస్యలను సరైన ప్రణాళిక ఉత్తమ పరిపాలన ద్వారా పరిష్కరించాల్సి ఉంటుంది. మన ప్రజాతంత్ర వ్యవస్థలో కేంద్ర, రాష్ట్రం మరియు స్థానిక సంస్థల ప్రభుత్వాలకు ఈ సమస్యలను పరిష్కరించు దిశలో ప్రజల సహకారం చాలా అవసరం.

మన దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళు ఏవి? అని తెలుసుకుని, నివారణలు కనుగొన వలసినది మన ముఖ్య కర్తవ్యం. వాటిలో చాలామటుకు మానవ నిర్మిత సమస్యలు, జాతీయ విపత్తులు. అందువలన మనం వాటికి ఆమోదయోగ్యమనిపించుకొనెడి మానవీయ పరిష్కారాలు కనుగొనాలి. ఉత్తమ శాసనాత్మక, సంఘ సంస్కరణలు, సమర్థవంతమైన పరిపాలన, త్వరిత మరియు పక్షపాత రహిత న్యాయ వ్యవస్థ. అలాగే ప్రజల సహకారంతో సమస్యలను నిగ్రహించు ప్రయత్నంజరగాల్సి ఉంది. అలాంటి సమస్యలు మరియు సవాళ్ళ గురించి తెలుసుకుందాం.

**1. మతతత్వం:** మతతత్వం లేదా మతవాదం మన భారతీయ సమాజపు ప్రముఖ సమస్య. **మతం ఆధారంగా సమాజ విభజన మరియు ఆ కోణంలో గుర్తించుకొని పరస్పరం వ్యతిరేక హితాసత్తులను పెంచుకోవడాన్ని మతతత్వం. లేదా మతవాదం అని అంటారు.** అది సామాజికాంగా భిన్నత్వం, పరస్పర అపనమ్మకాలు మరియు భయపు వాతావరణాన్ని సృష్టిస్తుంది. మతతత్వం సమాజంలో గుంపులు కట్టడం, ఆర్థిక వైషమ్యాలు మరియు రాజకీయ పైపోటీలో ప్రకటించబడుతుంది. భారతదేశానికి సంబంధించి మతతత్వం జాతీయ సమైక్యత

మరియు సమగ్రతకు భంగం వాటిల్లేడి, ప్రమాదాలు తెచ్చి పెట్టేది. శక్తి అవుతుంది. అది సమాజ శాంతిని చెడగొట్టడమేగాక వ్యక్తుల జీవం (ప్రాణం) మరియు ఆస్తుల నాశనానికి కూడా కారణమవుతుంది. ఈ మతతత్వం గుంపుల మధ్య పరస్పరం దోషారోపణలు శారీరక దాడులు మొదలగు అనవసర సమస్యలకు కారణమవుతుంది. భారతదేశంలో మతత్వం జాతీయ ఐక్యత మరియు సమగ్రతకు ప్రమాదాన్ని తెచ్చేడి సవాలు అయింది. అవి ధార్మిక గుంపుల మధ్య ద్వేష భావనలు కల్గిస్తుంది, సామాజిక అశాంతికి కారణమవుతుంది.

స్వాతంత్ర్యానికి పూర్వం ఆంగ్లేయులు విభజించి పాలించు విధానంవలన మతతత్వం మతగుంపుల హితాసక్తిని జాతీయ హితాసక్తి కంటే పెద్దదిగా పరిగణించబడింది. దేశంలో మతతత్వానికి పూరకంగా తమతమ హితాసక్తులను ప్రచారం చేసెడి, ఇతర మతాలను వేరే విధానంతో చూసెడి సందర్భాలు ఏర్పడుతాయి. దానివలన దేశంలోని ఐక్యతకు ఐక్యత మరియు బలం తగ్గిపోతాయి. అది ద్వేష భావము వలన సామాజిక సామరస్యాన్ని కలుషితం చేస్తుంది. దేశం అంతర్గతమైన ఈ సమస్యను నివారించడానికి ఎక్కువ శ్రమ పడవలసి ఉంటుంది.

**మతతత్వాన్ని నియంత్రించడానికి చేపట్టదగు చర్యలు :** అన్ని రంగాల్లోనూ లౌకిక తత్వాన్ని బలపరచడం, సర్వమత సమాన భావాలను ప్రేరేపించెడి లౌకిక జాతీయ వాదాన్ని పెంచడం. పౌరులందరినీ సమాన దృష్టితో చూడటం ఏకరూప పౌరసత్వాన్ని అమలుచేయడం. విద్యలో లౌకిక తత్వాన్ని అలవరచడం. క్రమబద్ధమైన చట్ట వ్యవస్థ అమలు, మత సౌహార్దత యొక్క చైతన్యం కల్గించడం. సర్వజనులలో ఆలోచనలకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వడం. పై చర్యల వలన సమాజంలో మతవాదాన్ని నియంత్రించి, సౌహార్దయుతమైన వాతావరణాన్ని నిర్మించవచ్చు.

**2. ప్రాంతీయవాదం: ఒక నిర్దిష్ట ప్రజాసముదాయం తాము నివసించు ప్రదేశాన్ని చాలా గాఢంగా ప్రేమించి, కేవలం ఆ భాగం గురించే చాలా ఎక్కువగా అభిమానం పెంచుకున్నచో, దానిని ప్రాంతీయవారం అంటారు.** భారతదేశంలాంటి విశాలమైన దేశం సహజంగా చాలా రకాల ప్రాంతీయ భిన్నత్వాలు కల్గిన దేశం. ఒక నిర్దిష్ట దశవరకు ఈ ప్రాంతీయవాదం సహనానికి యోగ్యమనిపిస్తుంది. తమ ప్రదేశ సర్వతోముఖాభివృద్ధికి ప్రయత్నించడానికి ఈ భావన ప్రేరణనిస్తుంది. అయితే, ఈ ప్రాంతీయ మనోభావం చాలా ఎక్కువ అయితే, అది దేశ సమైక్యత, హితాసక్తులకు భంగం కల్గిస్తుంది. అందువలన విస్తారమైన ప్రదేశాల ప్రజా సముదాయం తమ్మదే ప్రాంతీయ మనోభావం కలిగెడి జతలో వేరే ప్రదేశాలను గౌరవించడం ద్వారా సమగ్ర దేశ ప్రగతి కూడా ఆలోచన సారించడం చాలా అవసరం.

NOT TO BE REPUBLISHED © KTBS

## ప్రాంతీయవాదాన్ని నియంత్రించెడి విధానాలు

అతియైన ప్రాంతీయవాదం వలన సమస్యలను అవగాహనం చేసుకున్న భారత ప్రభుత్వం దానిని నియంత్రించడానికి చాలారకాల చర్యలు చేపట్టింది అవి : రాజ్యాంగ పీఠికలోగల 'భారతదేశ ప్రజలైన మనం.......' అను స్పష్టమైన నూర్పిడి భారతదేశ జాతీయతను నేరుగా ప్రతిబింబిస్తున్నది. ఒకే పౌరసత్వాన్ని భారతదేశంలో నెలకొల్పడం ద్వారా మన రాజ్యాంగం దేశ సమైక్సత మరియు సమగ్రతను చాటింది. సంకీర్ణ రాజ్య పద్ధతియొక్క అంశాలను అలవరచి, ప్రాంతీయత పెరుగుదలకు తగిన అవకాశం కల్పించింది. మన రాజ్యాంగ రచయితలు సెమీ సమ్మేళన వ్యవస్థను సిద్ధపరచడం. అది రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తినిచ్చింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల కార్యాచరణాలను దేశ సమగ్రత దృష్టిలో సమన్వయపరుస్తుంది. భారతదేశ ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కొరకు 'ఈశాన్య ప్రదేశాభివృద్ధి సచివాలయం' స్థాపించబడింది.

**ఉపప్రాంతీయవాదం :**

రాష్ట్రంలోపలి వివిధ ప్రదేశాలలోగల ప్రాంతీయవాదాన్ని ఉపప్రాంతీయవాదం అని పిలువచ్చు. ఈ ఉపప్రాంతీయ వాదం పెరగడానికి ప్రముఖ కారణం ప్రాంతీయ అసమతోలనం కర్నాటకలో కూడా ప్రాంతీయ అసమతోలనం మొక్క సమస్యను చూడవచ్చు. మన రాష్ట్రంలో ప్రాంతీయ అసమతోలనపు నివారణకొరకు విశేష ప్రాధాన్యత ఇవ్వబడినది. దానికొరకు డా.డి.యం. నంజుండప్ప సమితి, మలెనాడు అభివృద్ధి మండళి, కల్యాణ కర్నాటక అభివృద్ధి మండళి. మైదానాల (బయలుసీమె) ప్రదేశాభివృద్ధి మండళి మరియు తీరప్రాంత (కరావళి) అభివృద్ధి ప్రాధికార కర్నాటక సరిహద్దు ప్రదేశ అభివృద్ధి ప్రాధికారాలను నిర్మాణం చేయడమైనది. కల్యాణ కర్నాటక భాగంలోని 7 జిల్లాలకు రాజ్యాంగంలోని 317 J విధిలో ప్రత్యేక హోదా ఇవ్వడం ద్వారా ప్రాంతీయ అసమతోలన నివారణకొరకు ప్రయత్నించబడింది.

**3. నిరక్షరాస్యత:** భారతదేశంలో నిరక్షరాస్యత ఒక ముఖ్య సమస్యగా మారింది దేశంలో ఇంకనూ పూర్తి ప్రమాణంలో అక్షరాస్యత సాధించాల్సి ఉంది. మనలోగల నిరక్షరాస్యతకు పేదరికం వలసలు వెళ్ళడం, బాల కార్మికుల బాల్య వివాహాలు, చిన్నపిల్లల ఆలన పాలనకు పెద్ద పిల్లలను ఉపయోగించుకోవడం. చదివిం చాలనే ఆసక్తి కొరత మొదలగు కారణాలను

> **మీకిది తెలిసుండనీ :**
> పిల్లల ప్రజాస్వామ్యం అనేది అన్ని వ్యక్తులలో నైపుణ్యాల సమాన అభివృద్ధి అనుమతించే ఏకైక ఆసక్తి. డా. ఎస్. రాధాకృష్ణన్.
> విశ్వసంస్థ యొక్క 4వ సుస్థిర అభివృద్ధి లక్ష్యం *2015* యొక్క *17* సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్, నాణ్యమైన విద్యను సూచిస్తుంది.

©KTBS NOT TO BE REPUBLISHED

గుర్తించవచ్చు. దేశంలోని అభివృద్ధికి విద్య ముఖ్యమైన అంశం. ప్రజాప్రభుత్వ వ్యవస్థలో వారివారి బాధ్యత మరియు పాత్రను ప్రతియొక్కరూ తెలుసుకోవాలి. అందువలన నిరక్షరాస్యతలాంటి సమస్యను నిర్మూలించాల్సివుంది.

స్వాతంత్ర్యం పొందిన సమయంలో అక్షరాస్యుల ప్రమాణం కేవలం 12 శాతం ఉండేది. అది 2001లో 66 శాతానికి పెరిగింది 2011లో అక్షరాస్యతా ప్రమాణం 74.04 శాతం అయింది. అయినసూ ఇంకా 25.96 శాతం మంది నిరక్షరాస్యులున్నారు. అందువలన నిరక్షరాస్యతా సమస్యను నిర్మూలించడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది.

**కార్యాచరణం:**
మీరు గ్రామ పంచాయతి అధ్యక్షుడిగా భావించుకొని అ పంచాయతి వ్యాప్తిలో నిరక్ష రాస్యత నిర్మూలన కొరకు మీ ప్రణాలికను తయారుచేసి మిత్రులతో చర్చించండి.

**నిరక్షరాస్యతను నిర్మూలించడానికి చేపట్టిన చర్యలు :** 1988లో 'జాతీయ అక్షరాస్యతా మిషన్' (NLM - National Literacy Mission)ను ప్రారంభించింది. 2001లో సర్వశిక్షా అభియాన్ (SSA - Sarva Shiksha Abhiyan) కార్యక్రమాన్ని అమల్లోకి తెచ్చింది. రాజ్యాంగం లోని 21A విధ ప్రకారం 6–14 సంవత్సరాల వయస్సులోపలి పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్య పిల్లల ప్రాథమిక హక్కు. 2009లో దేశమంతటా విద్యా హక్కు చట్టం (RTE-The Right of Children to Free and Compulsory Education Act-2009) ను అమలు చేయబడింది. 2009లో సాక్షర భారత (అక్షర భారతదేశం) కార్యక్రమాన్ని అమల్లోకి తేవడమైనది. 2018లో సమగ్ర శిక్ష కార్యక్రమాన్ని తేవడమైనది. నవభారత సాక్షరతా కార్యక్రమం (2022–23 నుండి 2026–27)ను అమల్లోకి తేవడమైనది. ఈ కార్యక్రమాలన్నీ అక్షరాస్యతా పెరుగుదలకు అనుబంధమైనాయి.

**4. అవినీతి :** భారతీయ సర్వజన జీవితంలో అవినీతి ఒక ముఖ్య పిడుగులాంటింది అవినీతి **అనగా లంచం లేదా ఇంకేదైనా విధానంలో చట్టవ్యతిరేక విధానానికి ప్రేరణనివ్వడం** అని **అర్థం.** అది సరైన మరియు న్యాయబద్ధమైన కార్యాచరణ వలన స్పష్టంగా దూరం చేయడాన్ని సూచిస్తుంది.

**మీకిది తెలిసుండనీ :**
**లోకాయుక్త సంస్థ :**
*1986*లో కర్నాటకలో కాయుక్తఅధినియమాన్ని అమలు చేయబడింది. దాని ప్రకారం లోకాయుక్తులు మరియు ఉపలోకాయుక్తులు ముఖ్యస్థులై ఉంటారు. ప్రభుత్వ పనులలో సర్వజనులకు అవినీతి, అనవసర ఆలస్యం, వేధింపులు పెడితే ఫిర్యాదు చేయవచ్చు. న్యాయమూర్తి A.D కోశల్ కర్నాటక లోకాయుక్త సంస్థకు ప్రథమ లోకాయుక్త అయ్యారు.

NOT TO BE REPUBLISHED © KTBS

సర్వజన జీవనం అధికారం, వర్చస్సును స్వార్థం, తప్పుడు విధానంతో దురుపయోగం అనికూడా దీనిని వ్యాఖ్యానించవచ్చు. విధి విధానాలన్నింటిని ప్రక్కకునెట్టి స్వార్థ దృష్టితో స్వలాభం కొరకు అధికారం దురుపయోగించడం. అది అంటువ్యాధిలాగా జీవితంలో సర్వవ్యాప్తిగా విస్తరిస్తోంది.

**అవినీతికి కారణాలు :** సర్వజన జీవనాన్ని వేధిస్తున్న అవినీతికి ప్రముఖ కారణాలు కింది విధంగా ఉన్నాయి. జాతీయత, స్వజన పక్షపాతం, జవాబుదారీతనం కొరత, కఠిణ చట్టాల కొరత, మానవ సహజమైన స్వార్థం, ప్రమాదాల నివారణల లెక్కింపు, కట్టుదిట్టమైన పర్యవేక్షణ లేకుండుట, అవినీతి నిరోధక సంస్థల అసమర్థత, రాజకీయ జోక్యం మొదలగునవి.

**అవినీతి జాలలో చేరుకున్న విషయాలు :** పన్నుల ఎగవేత, అక్రమ నిల్వలు మరియు వస్తువుల కృత్రిమ కొరత సృష్టి, దొంగ రవాణా, ఆర్థిక దురుపయోగం ఆర్థిక వంచన, మోసగారితనం, విదేశీ వినిమయ చట్టాల ఉల్లంఘన, వృత్తిపరమైన వంచన ఇవన్నియూ అవినీతి జాలలో చేరుకున్నాయి.

**కార్యాచరణం:**
భారతీయ ప్రజలుగా అవినీతి లాంటి పీడుగలను నిర్మూలించడానికి మీ సలహాలను ఉపాధ్యాయులతో చర్చించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

**అవినీతి ఏర్పరచు దుష్పరిణామాలు :** అవినీతి అనేక ఋణాత్మక పరిణామాలను కల్గిసుంది. అవి : అవినీతి అన్నింటికన్నాముందు చట్ట విరుద్ధమైనది, సంఘ వ్యతిరేక మరియు అనైతికమైనది ఉత్తమ పరిపాలనకు పరమ శత్రువు, పాలనలో పారదర్శకత మరియు జవాబుదారీతనానికి భంగం కల్గిస్తుంది. రాజకీయ అవినీతి క్రమబద్ధమైన నేరాలకు దారి కల్పిస్తుంది. అది సర్వజన సేవా రంగాలలో అధికారమదంలో ఒదిగెడి లోపదోషాలకు, వంచనలకు దారికల్పిస్తుంది. అది దేశ సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ వ్యవస్థను బలహీనపరుస్తుంది.

**అవినీతికి నియంత్రించడానికి చేపట్టిన చర్యలు :** అవినీతిని కేవలం విమర్శించి, దానితో రాజీ చేసుకుని బ్రతకడం వ లన దాని నిర్మూలనం సాధ్యంకాదు. అందువలన పరిపాలనలో విస్తారంగా పేరుకుపోయిన అవినీతిని నియంత్రించడానికి భారత ప్రభుత్వం చేపట్టిన చర్యలు కింది విధంగా ఉన్నాయి. దేశస్థాయిలో లోక్‌పాల్ సంస్థ స్థాపించబడింది రాష్ట్రాలలో లోకాయుక్త సంస్థ ఉనికిలోనికి తీవడమైనది కేంద్రీయ జాగృతదళాన్ని (CVC-Central Vigilance Commission) స్థాపించడమైనది. అవినీతి నిరోధక చట్టాన్ని 1988 అమల్లోకి తేవడమైనది సమాచార హక్కు చట్టం – 2005 (RTI Act - Right to

**చర్చించండి:**
"మహిళల హోదాను పరిశీలించి అదేశ వ్యవస్థనే తెలుసుకోవచ్చు.
పండిట్ జవహార్ లాల్ నెహ్రూ

Information Act) అమలు చేయబడింది. ప్రభుత్వ కార్యాలయాల్లో సి.సి. కెమెరాలు అమర్చడమైనది. ఫైళ్ళు త్వరితగతిన విసర్జన (క్లియర్ చేయడం) కొరకు ఆఫీస్ వ్యవస్థ అమలు చేయబడింది. సకాల, జనస్పందన, జనసేవక మొదలగు యోజనలు అమలు చేయబడ్డాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఫిర్యాదు పెట్టెలు పెట్టడమైనది.

**అవినితి నిర్మూలనకొరకు ఇంకేమి చేయవచ్చు?**

వ్యక్తిగత మరియు సామాజిక బలమైన నైతిక పునాది ద్వారా మాత్రమే విస్తారంగా వ్యాపించి నిలబడిన అవినీతిని నిర్మూలించవచ్చు. అవినీతి నిర్మూలనకు బలమైన రాజకీయ మరియు పరిపాలనాపరమైన కోరిక మరియు సర్వజనుల సహకారం అవసరం. మరొక విధానం లో చెప్పాలంటే యోగ్యమైన రాజకీయ నాయకత్వం. జవాబుదారీతనం కల్గిన అధికారులు మరియు చట్ట మరియు పౌర ప్రజ్ఞగల ప్రజల వలన అవినీతికి వ్యతిరేక పోరాటాన్ని తీవ్రపరచవచ్చు. అవినీతిని నియంత్రించడానికి చేపట్టిన చర్యలను పరిణామక్రమంగా అమలు చేయవచ్చు. లోక్‌పాల్ మరియు లోకాయుక్త సంస్థలకు అదనపు బలం చేకూర్చాలి. అత్యంత కఠిణ శిక్షా విధానం అవినీతిని నిర్మూలించడానికి పొరలలో (దశలలో) చాలా అవసరం.

©KTBS NOT TO BE REPUBLISHED

**కార్యాచరణం:**
మీ స్థానిక సంస్థల మహిళ సభ్యులతో మహిళల హోదా గురించి సందర్శన జరపండి.

**5. లింగతారతమ్యం (మహిళలహోదా):** ఊయల తూగుతున్న చేయి ప్రపంచాన్నే శాసించగలదు అన్నట్లుగా అన్నిరంగాలలో కూడా మహిళలు అత్యున్నత సాధన చేసియుండుటను చూడవచ్చు. స్వాతంత్ర్యానికి పూర్వం కూడా మహిళల సాధలను గుర్తించవచ్చు. ఝాన్సీరాణి లక్ష్మీబాయి, కిత్తూరు రాణి చెన్నమ్మ అనిబెసెంట్, కస్తూర్బా గాంధి మొదలుగు వారిని స్మరించుకోవచ్చు, ప్రస్తుతం మహిళలు వైద్య, అధ్యాపక, ఇంజనీర్ పైలట్, గగన యాత్రి పోలీస్, రాజకీయ, రక్షణా దళం ఈ విధంగా అన్ని రంగాలలో పనిచేస్తున్నారు.

అయినప్పటికీ మహిళల హోదా ఇంకా మెరుగుపడాల్సి ఉండి. సామాజిక పద్ధతులు, పేదరికం మరియు నిరక్షరాస్యతలాంటి కారణాల వలన స్త్రీల హోదా ప్రగతి పథంలో వెనుక బడింది. అది దేశాభివృద్ధికి సమస్యయై పీడిస్తోంది.

**భారతదేశంలో లింగ తారతమ్యాన్ని నిర్మూలించడానికి చేపట్టిన చర్యలు :**

మహిళల హోదా సంస్కరించడానికి. బాలా చర్యలు చేపట్టబడ్డాయి. మహిళల విద్య మరియు అభివృద్ధిని మెరుగుపరచడానికి మహిళా మరియు పిల్లల (శిశు) అభివృద్ధి సచివాలయాలు కేంద్రం మరియు రాష్ట్రాలలో ప్రారంభించడమైనది. కేంద్రం

మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో మహిళలకు రిజర్వేషన్ ఇవ్వడమైనది. జాతీయ మరియు రాష్ట్ర మహిళా కమిషన్‌లు స్థాపించడమైనది. రాష్ట్రలలో మహిళాభివృద్ధి మండళ్ళు స్థాపించబడ్డాయి. సఖి ఒన్ స్టాప్ కేంద్రాలు ప్రారంభించబడ్డాయి. కుటుంబ దౌర్జన్యాల నుండి మహిళల రక్షణా చట్టం (2005) అమల్లోకి తేవడమైనది. పనిచేసే స్థళాలలో మహిళలకు లైంగిక వేధింపుల నిషేధ చట్టాన్ని (2013) అమలు చేయబడింది. కర్నాటకలోని స్థానిక సంస్థలలో మహిళలకు 50 శాతం స్థానాలు రిజర్వుచేయబడ్డాయి. మహిళా సహాయవాణి 1091 సౌకర్యం కల్పించబడింది. లోకసభ మరియు విధాన సభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సమకూర్చడానికి నారీశక్తి వందనా ఆర్టికల్‌ను (106వ రాజ్యాంగ సవరణ చట్టం) పార్లమెంటు అంగీకరించింది.

భారతదేశంలో ఇందిరాగాంధి దేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా, ప్రతిభాసింగ్ పాటిల్ దేశపు మొట్టమొదటి మహిళా రాష్ట్రపతిగా పనిచేశారు. న్యాయమూర్తి ఫాతిమా బీవిగారు భారతదేశ సర్వోన్నత న్యాయాలయం యొక్క మొట్టమొదటి మహిళా న్యాయమూర్తిగా శ్రీమతి వి.యస్. రమాదేవిగారు భారతీయ ఎన్నికల సంఘం యొక్క మొట్టమొదటి మహిళా ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా పనిచేశారు. చాలామంది మహిళలు గవర్నర్‌లుగా, ముఖ్యమంత్రులుగా, విదేశీ రాయభారులుగా మరియు ఇంకా ఇతర ఉన్నత పదవులు చేపట్టి పరిణామక్రమంగా తమ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.


ఇందిరా గాంధి
ప్రథమ మహిళా ప్రధాని


ప్రతిభా సింగ్ పాటిల్
ప్రథమ మహిళా రాష్ట్రపతి


సరోజినీ నాయుడు
ప్రథమ మహిళా గవర్నర్


సుచేతా కృపలాని ప్రథమ
మహిళా ముఖ్యమంత్రి


మీరాకుమార్
లోకసభ తొలి
మహిళా స్పీకర్

© KTBS NOT TO BE REPUBLISHED

**6. లింగత్వ అల్పసంఖ్యాకులు (Gender Minorities) :** శారీరికంగా, మానసికంగా తమ జననేంద్రియాలకు వ్యతిరేక భావాలు మరియు ప్రవర్తన గల సముదాయ వ్యక్తులను లింగత్వ అల్పసంఖ్యాకులు అంటారు. లింగ తారతమ్యంలో లింగత్వ అల్పసంఖ్యాకులకు కలిగే తారతమ్యం కూడా ఒకటి. సామాన్యంగా తాము జన్మించేటప్పుడు ఉన్న లింగం కంటే భిన్నమైన శారీరిక మరియు సామాజిక వర్తనలు కల్గియున్నవారే లింగత్వ అల్పసంఖ్యాకులు. ఇది స్త్రీలు మరియు పురుషుల మనో దైహిక (శారీరిక) లక్షణాలుగల వ్యక్తులతో కూడిన సముదాయం.

పితృ ప్రధాన వ్యవస్థ సామాజిక కట్టుబాట్లలో నిర్మాణమైన సమాజాల మధ్యగల వీరు సాధారణ స్త్రీలు లేదా పురుషులులాగా నిర్ధిష్టమైన అనన్యతతో బ్రతకడానికి సాధ్యకావడంలేదు.

వీరు స్త్రీలలాగా బ్రతకాలా? లేదా పురుషులులాగా బ్రతకాలా? అను గందరగోళంతో ఉంటారు. వీరిని అర్ధనారీశ్వరులు మరియు తృతీయ లింగంవారు అను వివిధ విశేషణాలతో సంబోధిస్తారు. ఇలాంటి వ్యక్తుల వ్యక్తిగత మరియు సముదాయపరమైన గౌరవాన్ని చూపెడి దృష్టితో వీరిని లింగత్వ అల్పసంఖ్యాతులు అని సంబోధించడం చాలా మంచిది అని ఈ సముదాయాల ధ్వనియైన పోరాట యోధురాలు అక్కై పద్మశాలిగారి అభిప్రాయం.

లింగత్వ అల్పసంఖ్యాతులు ఎదుర్కొంటున్న సామాజిక బహిష్కారం, తారతమ్యాలు అణచివేతకులోనైన సముదాయాలు ఎదుర్కొంటున్న తారతమ్యాల కంటే ఘోరమూ, భిన్నమూ అయ్యాయి. కుటుంబం, విద్య, ఇరుగుపొరుగు, ఆరోగ్యం, ఉద్యోగాల నుండి సర్వజనులవరకూ వారు కూడా మానవులే అని స్వీకరించెడి మనోభావపు కొరత స్పష్టంగా కనబడుతోంది.

**లింగత్వ అల్ప సంఖ్యాకుల సబలీకరణం కొరకు చేపట్టిన చర్యలు :** లింగత్వ అల్పసంఖ్యాకుల సముదాయానికి కలుగుతున్న తారతమ్యాలను నిర్మూలించడానికి భారతదేశంలో చాలారకాల చర్యలు చేపట్టడమైనది. 2014లో సర్వోన్నత న్యాయాలయల లింగత్వ అల్ప సంఖ్యాతులను సంబంధించిన గొప్ప తీర్పు ఇచ్చింది. దాని ఆధారంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చాలారకాల చొరవలు చేపట్టాయి. అవి కిందివిధంగా ఉన్నాయి.

భారత ప్రభుత్వం లింగత్వ అల్పసంఖ్యాత వ్యక్తుల సంరక్షణా చట్టం – 2019 అమల్లోకి తెచ్చింది. ఎవరు కూడా లింగత్వ అల్పసంఖ్యాక వ్యక్తులను వారి కుటుంబం నుండి వేరు చేయకూడదు. ఇల్లు, సముదాయం మరియు గ్రామం నుండి వేరుచేయకూడదు. ఇల్లు, సముదాయం మరియు గ్రామం నుండి వెలుపలికెళ్ళమని వారిని ఒత్తిడి చేయడం శిక్షార్హ నేరంగా ప్రకటించబడింది. భారత ప్రభుత్వం సామాజిక న్యాయం మరియు సబలీకరణ సచివాలయం 'స్మైల్' (SMILE-Support for Marginalized Individuals for Livelihood and Enterprise) పథకంలో 'లింగత్వ అల్పసంఖ్యాత వ్యక్తుల సంక్షేమం కొరకు సమగ్ర పునర్వసతి' అను అనుబంధ (ఉప) పథకం అమలు చేసింది. నేషనల్ కౌన్సిల్ ఫర్ ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ (NCIP) ని నిర్మాణం చేయబడింది నేషనల్ పోర్టల్ ఫర్ ట్రాన్స్ జెండర్స్ పర్సన్స్ ను రూపకల్పన చేయ బడింది 'గరిమాగృహం' అను పేరుతో ఆశ్రయ గృహాలను నిర్మించి ఇవ్వబడుతున్నాయి.

2008లో తమిళనాడు ప్రభుత్వం లింగత్వ అల్పసంఖ్యాకుల సంక్షేమ (క్షేమాభివృద్ధి) మండలిని స్థాపించడాన్ని ఇక్కడ స్మరించుకోవచ్చు. కర్నాటక ప్రభుత్వం లింగత్వ అల్ప సంఖ్యాకుల రాజ్యనీతి 2017ని అమల్లోకి తెచ్చింది. వారికి విద్యపొందెడి ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరెడి మరియు ఎన్నికలలో పోటీచేసే అవకాశాలివ్వడంతోపాటు రాష్ట్రప్రభుత్వ పదవుల ఉద్యోగ నియమకాల్లో 1శాతం రిజర్వేషన్ ఇవ్వడమైనది.

@KTBS NOT TO BE REPUBLISHED

- మంజమ్మ జోగతి – కర్నాటక జానపద అకాడెమీకి అధ్యక్షులై పనిచేసిన మొదటి లింగత్వ అల్పసంఖ్యాక సముదాయపు వ్యక్తి.
- శబ్నమ్ మౌసి శాసన సభ సభ్యులై ఎన్నికైన మొట్టమొదటి లింగత్వ అల్పసంఖ్యాత సముదాయపు వ్యక్తి.

**7. ఆర్థిక అసమానతలు :** తీవ్రంగా కనబడు ఆర్థిక అసమానతలు భారతదేశంలోని మరొక గమనించదగు సమస్య దీనిని సమాజంలో సంపన్నులు – పేదల మధ్యగల అంతరం పెరుగుదలగా గుర్తించాల్సి ఉంది. ఇలాంటి అంతరాన్ని పట్టణ ప్రదేశాలు అలాగే గ్రామీణ ప్రదేశాలలో సూక్ష్మంగా గమనించాల్సి ఉంది. దేశ ఆర్థిక ప్రగతి ఉపయోగాలను నగర వాసులైన సంపన్న వర్గమే బహుపాలు సాధించుకోవడాన్ని గుర్తించాల్సి ఉంది. పేద ప్రజలకు ఇలాంటి జాతీయ ఆర్థిక ప్రగతి ఫలితం దొరకడం చాలా అసాధ్యం అనిపిస్తుంది. ప్రైవేట్ రంగంలో అత్యంత అధిక మొత్తంలో వేతన శ్రేణి, బహుళ జాతి సంస్థల కార్యక్షేత్రం, శ్వేతధారి అర్థాత్ ఉన్నత దర్జీ ఉద్యోతాలు, లాభదాయకత, అవినీతి వీటన్నింటి మొత్తం ఫలితంగా సంపన్నులు మరియు పేదల అంతరం పెరుగుతోంది.

NOT TO BE REPUBLISHED ©KTBS

పేదలు సంపన్న వర్గాల మధ్యగల ఆర్థిక అంతరాన్ని తగ్గించడం ప్రభుత్వ కర్తవ్యం.అభివృద్ధి ప్రణాళికలు ఈ అంతరాన్ని తగ్గించి, సర్వతోముఖాభి వృద్ధికి వైపు సాగడానికి సహాయపడాలి. పేదలు మరియు వెనుకబడిన ప్రజల అభివృద్ధి యొక్క భాగస్వాములు అనిపించాలేగాని దాని కారణంగా మరింత నిరాశ్రయులు మరియు వసతి హీనులు కాకూడదు. కొన్నిసార్లు పేదరైతులు, కూలీలు, భారీ పరిశ్రమలు, నీటిపారుదల ఆనకట్టలు మొదలగువాటి వలన తమ ఇండ్లు, మఠాలను పోగొట్టుకుంటారు. అలాంటి సందర్భంలో వారికి సమర్థవంతమైన పునర్వసతి మరియు ఆదాయ మూలాలను ఒదిగించెది పరిహార కార్యాలు సమర్థవంతంగా జరగాలి.

**కార్యాచరణం:**
భారత ప్రభుత్వం రూపించిన ఉద్యోగ ఖాత్రి, ప్రణాళిక గురించి వివరాలు సేకరించండి. దీనివలన అవుతున్న ప్రయోజనాలను పట్టీ చేయండి.

**ఆర్థిక అసమానతల నివారణ కొరకు ఈ క్రింది చర్యలు అవసరం :**

ఉత్తమ ఆర్థిక సంస్కరణలు, ప్రణాళికాబద్ధమైన ఆర్థిక నిర్వహణ, మంచి పన్నుల విధానం చిన్న మరియు గ్రామస్తాయి కుటీర పరిశ్రమల అభివృద్ధి ఆర్థిక అసమానతలను తొలగించడానికి పూరకమవుతాయి. భారీ పరిశ్రమలు, గుత్తాధిపత్య రంగాలను సరిగ్గా నియంత్రించాలి. తద్వారా, జాతీయాదాయ రంగాలను సరైన నియంత్రణ మొదలగునవి.

**8. జనాభా విస్ఫోటనం :** భారతదేశం ప్రపంచంలోనే చాలా ఎక్కువ జనాభా కల్గిన దేశాలలో ఒకటి ప్రపంచంలోని మొత్తం భూభాగంలో మనం 2.4 శాతం పొందియున్నాం. 1991–2001 దశాబ్దంలో మన దేశ జనాభా 84 కోట్ల నుండి 102.7 కోట్లకు పెరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ సంఖ్య 121 కోట్లు దాటింది. మరియు కిందటి దశాబ్దంలో జనాభా పెరుగుదల రేటు సుమారు 17.7 శాతం జనన ప్రమాణంలో మితి మీరిన పెరుగుదల, మరణ ప్రమాణంలో తగ్గుదల, జీవితకాలం గణనీయమైన పెరుగుదల, శిశు మరణాల నిష్పత్తిలో తగ్గుదల, మొదలగున వి జానాభా పెరుగుదలకు కారణాలు.

**జనాభా విస్ఫోటనం వలన కలిగే సమస్యలు :** జనాభా పెరుగుదల వలన నిరుద్యోగం, నిరక్షరాస్యత, పేదరికం, వసతిసౌకర్యం, ఆరోగ్య సమస్యలు, నీటి సరఫరా మొదలగు చాలారకాల సమస్యలు ఎదురవుతున్నాయి.

**జనాభా విస్ఫోటనం వలన కలిగే సమస్యలకు పరిష్కార మార్గాలు :** అక్షర ప్రసరణ, సాంకేతిక విద్య, వ్యవసాయం అభివృద్ధి, ఎగుమతిపెంపుదల, చిన్న మరియు కుటీర పరిశ్రమ అభివృద్ధి, పట్టణాలు మరియు గ్రామీణ ప్రదేశాలలో అధిక ఉద్యోగావకాశాల సృష్టి ఇవన్నియూ జనాభా విస్ఫోటనం వలన కలిగే సమస్యలను పరిష్కరించెడి మార్గాలు.

**జనాభా లాభాలు (Demographic Dividend) :** భారతదేశం ప్రస్తుత జనాభా లాభాలు కల్గియుంది జనాభా లాభం అనగా దేశంలోని మొత్తం జనాభాలో కార్మికుల సంఖ్య పెరిగిన స్థితి అయింది. భారతదేశ మొత్తం జనాభాలో 62 శాతం కార్మికులు ఉన్నారు. ఈ జనాభా లాభాల ప్రయోజనాన్ని దేశం పొందాలంటే మన దేశ జనాభాను భారంగా పరిగణించకుండా దేశ ప్రజలకు ఉత్తమ నాణ్యతగల ఆరోగ్యం, విద్య, నైపుణ్యం మరియు శిక్షణ సమకూర్చి వారిని జ్ఞానం, నైపుణ్యం మరియు సామర్థ్యాలుగల ఉత్తమ మానవ వనరులుగా మార్చాలి. తద్వారా జనాభాను దేశాభివృద్ధికి అనుబంధ (పూరక) ఆస్తిగా చేయవచ్చు.

**9. పేదరికం:** పేదరికం లేదా దారిద్ర్యం భారతదేశ మరొక భారీ సమస్య. **ప్రజలు సరైన ఆహారం, బట్టలు, వసతి మరియు ప్రాథమిక సౌకర్యాలను పొందకుండా పడే కష్టాన్ని పేదరికం అని అంటారు.** భారతదేశ పట్టణ మరియు గ్రామీణ ప్రదేశాలలో పేదరికం నెలకొంది.

> **కార్యాచరణం:**
> పేదరికం నిర్మూలించడానికి కర్నాటక ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలు పట్టీ చేయండి.

**పేదరికం నిర్మూలనా విధానాలు :** పేదరికాన్ని నిర్మూలించడానికి స్వాతంత్ర్యానంతరం చాలా రకాల ప్రణాళికలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమల్లోకి తెచ్చాయి. జవహర్ రోజ్‌గార్ యోజన, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉద్యోగ హామీచట్టం (MNREGA -Mahatma Gandhi National Rural Employment Guarantee Act) అమలు చేయబడింది. ప్రధానమంత్రి

© KTBS NOT TO BE REPUBLISHED

గ్రామోదయ యోజన (PMGY) జాతీయ గ్రామీణ జీవనోపాధి అభియాన్ అమలు చేయబడింది (NRLM-National Rural Livelihood Mission). జాతీయ నగర జీవనోపాధి అభియాన్ అమలు చేయబడింది. (NULM-National Urban Livelihood Mission) జాతీయ ఆహార భద్రతా చట్టల (NFSA-National Food Security Act) అమలుచేయబడింది. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అను పథకాన్ని (PMGKAY) అమలు చేయబడింది.

మన దేశం అపారమైన నైసర్గిక మరియు జన సంపద కల్గియుంది వాటి సద్వినియోగం మరియు వాటి ఉత్పాదనలో పాల్గొనడం ద్వారా దేశ పేదరికం స్థాయిని తగ్గించినవచ్చు. ఉత్పాదన పెరుగుదల మరియు సమర్థవంతమైన వితరణా వ్యవస్థ ద్వారా జాతీయ సంపద మొక్క సమాన వితరణ సాధ్యపడుతుంది.

**10. లాభదాయకత : సామాన్య ప్రజలు లేదా వినియోగదారుల నుండి అత్యంత ఎక్కువ లాభం పొందెడి ధోరణులను లాభదాయకత అంటారు.** వ్యాపార లావాదేవీలలో అనైతిక మార్గంలో ఎక్కువ సంపాదన హానికరం.

> **కార్యాచరణం:**
> పేదరికం నిర్మూలించడానికి కర్నాటక ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలు పట్టీ చేయండి.

**లాభదాయకతకు కారణాలు :** గుత్తాధిపత్య వ్యవస్థ, బహుళజాతి సంస్థల విస్తరణ, అనారోగ్యకర మార్కెట్ నియమాలు, అక్రమ నిల్వలు, దొంగ వ్యాపారం, ధరల నియంత్రణ లేకపోవడం మొదలగునవి లాభదాయకతకు ప్రముఖ కారణాలు.

**లాభదాయకత వలన ఏర్పడు దుష్పరిణామాలు :** లాభదాయకత వలన ఆర్థిక అసమానతలు పెరుగుతాయి. సమాజంలో నేరాలు పెరుగుతాయి. నల్ల డబ్బు (బ్లాక్ మని) సృష్టికై దారి కల్పిస్తుంది అనైతిక వ్యాపార లావాదేవీలకు ప్రేరణనిస్తుంది. ధరల పెరుగుదలకు దారి కల్పిస్తుంది. దాని వలన డబ్బు వృధా పెరుగుతుంది. పేదరికం మరింత అధికం అనిపిస్తుంది. ప్రజల ఆదాయంలో సంహ భాగం పరిమిత సంపన్న వ్యాపార వర్గాల చేతుల్లోకి చేరుతుంది.

> **చర్చించండి :**
> కొన్ని సందర్భాలలో ఉల్లిధర ఒక కి.గ్రాం. ₹80 ఉంటుంది. మరికొన్ని సందర్భాలలో ₹20 ఉంటుంది. ఎందుకు ?

**లాభదాయకతను నియంత్రించెడి విధానాలు :** కట్టుడిటమైన ప్రభుత్వ నియమాలు, ధరల నియంత్రణ, ధరల సూచ్యాంకాలు కాలానుగుణంగా పరిశీలన, సహకార మార్కెట్ల విస్తరణ, సరైన పన్నుల పద్ధతి, దేశీయ మార్కెట్‌లో సరుకుల కొరతకాకుండా చర్యలు చేపట్టడం మొదలగునవి.

©KTBS NOT TO BE REPUBLISHED

**11. అక్రమ రవాణా : ఎటువంటి దిగుమతి సుంకాన్ని ప్రభుత్వానికి చెల్లించకుండా గుప్తం గా విదేశాలనుండి వస్తువులను తీసుకురావడాన్ని అక్రమ రవాణా అంటారు.** అక్రమ రవాణా జాతీయ హితాసక్తికి ప్రమాదం. అనపేక్షత ఆర్థిక కార్యాచరణాలకు దారి కల్పిస్తుంది. అక్రమ రవాణా దేశ ఆర్థికతకు హాని కల్గిస్తుంది దేశ పారిశ్రామిక మరియు మార్కెట్ ఇలాంటి అక్రమ రవాణా చాలాహాని కలుగుతుంది. అక్రమరవాణాను అరికట్టవలసిన అవసరం ఉంది.

**అక్రమ రవాణాను అరికట్టు విధానాలు :**

దేశంలోపలే పర్యాయ వస్తువుల ఉత్పాదన మరియు సరఫరా దేశ ఆంతరిక మార్కెట్‌లో దరలను నియంత్రించడం అద్భుతమైన దిగుమతి ఎగుమతుల విధానం, ఉత్తమ విదేశీ వ్యాపార విధానం, కట్టుదిట్టమైన కోస్తా (కరావళి) పహారాదళం కార్యాచరణ ఆర్థిక నేరాలకు కఠిణశిక్ష, అంతర్జాతీయ మరియు అంతర్ రాష్ట్రాల పరస్పర వ్యాపార ఒప్పందాలు అక్రయ రవాణాను నియంత్రించెడి ఉత్తమ మార్గాలు. అక్రమ రవాణా ఒక దేశ విరోధ మరియు ఆర్థిక నేరమనే మనోభావాన్ని ప్రజల్లో కల్గించాలి. అక్రమ రవానా వస్తువులను సామాజికంగా బహిష్కరించడం ద్వారా దానిని నియంత్రించవచ్చు.

భారతదేశ ప్రజలైన మనం దేశం ఎదుర్కొంటున్న ఈ సవాల్లను పరిష్కరించడం కేవలం ప్రభుత్వ కర్తవ్యం మరియు బాధ్యత అని భావించకుండా, అందులో మన బాధ్యత కూడా ఉందని తెలుసుకోవాలి. ఈ సవాళ్ళను పరిష్కరించే కార్యంలో మనం ప్రభుత్వంతో చేతులు కలిపినచో మనకందరికీ మంచి జరుగుతుంది.

NOT TO BE REPUBLISHED @KTBS

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. రాష్ట్రంలోపల వివిధ ప్రదేశాలలోగల ప్రాంతీయ వాదాన్ని ________ అంటారు.
2. సమాచార హక్కు చట్టాన్ని అమల్లోకి తెచ్చిన సంవత్సరం ________ .
3. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ అక్షరాస్యతా శాతం ________ .
4. భారతదేశ సర్వోన్నత న్యాయాలయం యొక్కజ మొదటి మహిళా న్యాయమూర్తి ________ .

## II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి జవాబులివ్వండి :

5. మతవాదాన్ని నియంత్రించడానికి చేపట్టుదగు చర్యలు ఏవి?

6. నిరక్షరాస్యతను నిర్మూలించడానికి చేపట్టిన చర్యలేవి?

7. లింగ తారతమ్యాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలేవి?

8. జనాభా విస్ఫోటనం వలన ఏర్పడు సమస్యలను పరిష్కరించెడి మార్గాలు ఏవి?

9. లింగత్వ అల్పసంఖ్యాకులు అనగా ఎవరు? వారికి కలిగే తారతమ్యాలు నిర్మూలించడానికి చేపట్టిన అనుబంధ (ఉప) చర్యలు ఏవి?

10. పేదరికం నివారణ కొరకు అమలు చేయబడిన కార్యక్రమాలను పట్టీ చేయండి.

11. లాభదాయకత వలన అనేక దుష్పరిణామాలు కలుగుతాయి. ఈ వ్యాఖ్యానాన్ని సమర్థించండి.

12. దొంగ రవాణా అనగానేమి? దాని నియంత్రణకు మీ సలహాలేమిటి?

## III. కార్యాచరణాలు :

1. మీ సమీపంలోగల వ్యాపారస్తులను సందర్శించి, కొన్ని వస్తువుల దర కొన్నిసార్లు ఎక్కువ అవుతుంది. కొన్నిసార్లు తగ్గుతుంది. దానికి కారణాలు తెలుసుకోండి.

2. ప్రాంతీయవాదం దేశంలో బిన్నత్వాన్ని సృష్టించడం గురించి చర్చా పోటీ ఏర్పాటు చేయండి.

@KTBS NOT TO BE REPUBLISHED

Q5V2C1

## అధ్యాయం-8

# సామాజిక స్తరీకరణం

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- సామాజిక స్తరీకరణం
- ప్రజలలోగల తేడాలు
- అంటరాని తనం ఒక సామాజిక దురాచారం (పిడుగు)
- అంటరానితనం నిర్మూలనకు చర్యలు

© KTBS NOT TO BE REPUBLISHED

సామాజిక స్తరీకరణం అనగా ప్రజలను ఆదాయం, విద్య, కులం, రంగు, లింగం, ఉద్యోగం బుద్ధిశక్తి (తెలివి) మొదలగు వాటి ఆధారంగా మేలు-కీడు అని విభజించబడింది. స్తరీకరణం సమాజం నుండి నిర్మాణం చేయబడింది. ఉదాహరణకు సంపన్న కుటుంబంలో జన్మించిన పిల్లలకు ఉత్తమ పౌష్టిక ఆహారం, పాఠశాల, ఉద్యోగం లభించేది అవకాశాలు అధికంగా ఉన్నాయి. అయితే, పేద పిల్లలకు పై అవకాశాలు తక్కువ. సంపన్నులు, పేదలు అని సమాజం వర్గీకరణ కావడానికి పిల్లలు కారణం కాదు. అయితే సమాజం చేసిన స్తరీకరణం యొక్క చెడు పరిణామాలను శోషితులు (పీడితులు) అనుభవిస్తున్నారు.

సామాజిక స్తరీకరణం కాలంనుండి కాలానికి మరియు దేశంనుండి దేశానికి భిన్నంగా ఉండవచ్చు. ఉదాహరణకు భారతదేశంలో వేలాది సంవత్సరాల నుండి కుల పద్ధతి ఉనికిలో ఉంది. ఈ పద్ధతి మేలు-కీడు వ్యవస్థ ఉంది. అందువలన కొంతమంది నిమ్న కులాల ప్రజలను శూద్రులు, అంటరాని వారుగా పరిగణించి, వారి ఆహారం, ఉద్యోగం మరియు జీవించే హక్కును లాక్కోబడేది. ఈ అన్యాయాన్ని సరిచేయడానికి ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధంగా ప్రయత్నించాయి.

సామాజిక స్తరీకరణం అన్ని సమాజాలలో కనబడుతున్నది. అమెరికాలో శ్వేతవర్ణ చర్మపు ప్రజలు నలుపు రంగు చర్మపు ప్రజలను బానిసల లాగా కొన సాగించుకొని అమ్మేవారు. అదేవిధంగా అన్ని చోట్ల పేదలు మరియు సంపన్నులు అనుభేదభావం కనబడుతుంది.

**కార్యాచరణం :**
సమాజంలోని భేదభావాల నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న ప్రణాళికల గురించి సమాచారం సేకరించండి.

సామాజిక స్తరీకరణ వ్యవస్థ అసమానతను భిన్నత్వాన్ని కల్గిస్తుంది. కీడు అని వర్గీకరించిన ప్రజలను అవమానిస్తున్నది. ఉదా: నల్లజాతివారు శ్వేతజాతివారి పాఠశాలలకు వెళ్ళడానికి అవకాశంలేదు. భారతదేశంలో అంటరాని వారికి సర్వజన బావి. చెరువు నీటిని వినియోగించడానికి వదులుతుండేవారు కాదు.

**తారతమ్యాల వలన ఏర్పడిన పక్షపాతం :**

మొత్తం మానవజాతి ఒకటే (మానవకుల తానొందే వలం) అని గతంలోనే కన్నడ ఆది కవి పంపడు వ్యక్త పరచాడు. అది మానవులంతా కూడా ఒకటే అనేదానిని సూచిస్తుంది. అదేవిధంగా సమాజంలో మానవులు సృష్టించుకొన్న అనేక నిర్మితులైన కుల తారతమ్యం, లింగతారతమ్యం, ప్రాంతీయ తారతమ్యం, పేదలు-దనికులు మొదలగు రీతిలో తారతమ్యాలు పక్షపాతానికి కారణమయ్యాయి. ఒక వ్యక్తి లేదా ఒక సమూహం వారి గురించి కలిగియుండవలసిన ముందుగానే నిర్వచించ బడిన మనోభావనే పక్షపాతం, ఈ పక్షపాతం ధనాత్మకంగా ఉండవచ్చు లేదా ఋణాత్మకంగానూ ఉండవచ్చు. అయితే, తారతమ్యంతో ఏర్పడినవటువంటి పక్షపాతం అసహనం, తిరస్కారం, అగౌరవం, ద్వేషం మొదలగు భావనలు పెంచుకోవడానికి ఆకాంక్ష చేసి ఇస్తుంది. దానివలన సామాజిక అంతరం పెరిగి సంఘ (సామాజిక) ఘర్షణకు కారణమవుతుంది.

**అంటరాని తనం – సామాజిక దురాచారం :**

భారతదేశంలో స్తరీకరణ వ్యవస్థను కులపద్ధతిలో గుర్తించవచ్చు భారతదేశం లోని ప్రజలు వేలాది కుల సమూహాలలో పంచబడ్డారు. ఈ కులాలలో కొన్ని ఉన్నత కులాలు అనిపించుకున్నాయి. కుల స్తరీకరణలో అంటరాని వారిని సమాజం నిమ్న కులం వారిగా పరిగణించింది.

**కార్యాచరణం :**
**ప్రతికూల పక్షపాతం :** 'మాది' అంతా 'మంచిది' అని భావించే ధోరణి. ఇదీ మనం ఒకరితో ఒకరు అనే ఆరోగ్యకరమైన సామరస్యాన్ని కూడా సృష్టిస్తుంది. ఇది విపరీతంగా ఉంటే, ఇది కూడా హానికరం.

అంటరానితనం మన సమాజంలోని అమానుషమైన ఆచరణ మహాత్మాగాంధి అంటరానితనాన్ని హిందూ సమాజానికి పట్టిన కళంకం అని చెప్పారు. అంటరానితనం ఆచరణ పరిణామంగా దానికి లోలైన నిమ్న కులాలు సామాజిక, సాంస్కృతిక, ధార్మిక, విద్య మరియు రాజకీయ ప్రయోజనం మరియు అవకాశాలు పొందడంలో వంచించ బడ్డాయి. ఆ పరిస్థితి కొన్ని శతాబ్ధాల వరకు కొనసాగింది. అయితే, ప్రస్తుతం పరిస్థితి మారింది ఇప్పుడు అన్ని వర్గాల వారికి అన్ని రకాల సౌకర్యాలు రాజ్యాంగబద్ధంగా లభిస్తున్నాయి. వెనుకబడిన వర్గాల వారికి విశేష సౌకర్యాలు ఇవ్వబడుతున్నాయి. క్రమేణా

NOT TO BE REPUBLISHED @KTBS

పెరుగుతున్న అక్షరాస్యత వలన సామాజిక చైతన్యం కలుగుతుండటం అంటరానితన ఆచరణ తగ్గుతోంది అది సమాజంలో స్వాగతించదగిన అభివృద్ధి అయినందున సామాజిక సామరస్య అభివృద్ధికి సహాయపడింది.

**అంటరానితనం నిర్మూలనకు చర్యలు :**

అంటరానితనం కళంకాన్ని నిర్మూలించడానికి జ్యోతిభా ఫులె, స్వామి వివేకానందుడు, డా. బి. ఆర అంబేడ్కర్ మొదలగువారు తీవ్రంగా ప్రయత్నించారు. ఇంత జరిగినప్పటికీ దానిని పూర్తి ప్రమాణంలో నిర్మూలించడానికి ఇంకా సాధ్యం కాలేదు. దీనిని అరికట్టడానికి చట్టాలు అమలు చేయబడ్డాయి.

**మీకివి తలిసుండనీ :**

- *రాజ్యాంగంలోని 15, 16, 17, 38 మరియు 46వ విధులు భారతీయ ప్రజల మధ్య ఎటువంటి తారతమ్యం చేయకూడదని తెలుపుతున్నాయి.*
- *16(4) 320(4) విధులు ఉద్యోగ రంగంలో షెడ్యూల్డుకులాలు – తెగలకు రిజర్వేషన్‌లు ప్రకటించాయి.*
- *330, 332, 334 వ విధులు రాజకీయ రంగంలో షెడ్యూల్డు కులాలు – తెగలకు రిజర్వేషన్లు ప్రకటించాయి.*
- *30వ విధి ప్రకారం ధార్మిక మరియు అల్పసంఖ్యాత భాషావారు తమదే అయిన విద్యా సంస్థలు స్థాపించెడి హక్కు పొందియున్నారు.*
- *25వ విధి ప్రజలందరికి సర్వజన ధార్మిక కేంద్రాలకు ప్రవేసించెడి. స్వేచ్ఛావకాశం ప్రకటించింది.*

రాజ్యాంగంలోని 17వ విధి అంటరాని తనం ఆచరణను నిషేధించిన భారత ప్రభుత్వం 1955లో ''అంటరానితనం నేర చట్టం'' అమలు చేసింది. ఈ చట్టంలో దోషాలను సవరణ చేసి ''పౌర హక్కుల రక్షణా చట్టం''గా 1976లో మార్పు చేయడమైంది.

ఈ చట్టం ప్రకారం అంటరానితనం ఆచరణ శిక్షార్హం, నేర అవుతుంది. అంతేకాకుండా రాజ్యాంగబద్ధంగా సార్వత్రిక ఎన్నికలు సమానత్వ హక్కును దేశంలోని పౌరులందరికీ కల్పించడమైనది. విశేషంగా షెడ్యూల్డు కులాలతోపాటు వెనుకబడిన కులాలవారికి విద్య, రాజకీయ, ఆర్థిక మరియు ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించడమైనది. 1989 నాటి శాసనం అంటరాని తనం నిర్మూలన గురించిన ప్రత్యేక బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు వహించింది. ఆవిధంగా స్వతంత్ర భారతదేశం అంటరానితనం నిర్మూలకు ప్రత్యేక ఆసక్తి వహించి పౌరులందరికీ సమానావకాశాలు కల్పించడానికి శ్రమిస్తూ వచ్చింది.

NOT TO BE REPUBLISHED ©KTBS

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. మానవ జాతి అంతా ఒకటే అని చెప్పినవారు ________.
2. అంటరాని తనం హిందూ సమాజానికి పట్టిన కళంకం అని చెప్పినవారు ________.
3. అంటరాని తనం ఆచరణ శిక్షార్హం, నేరం అని రాజ్యాంగంలోని ________ విధి ప్రకటించింది.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

4. సామాజిక స్తరీకరణం అనగానేవి ?
5. సామాజిక స్తరీకరణం ఎలా ఏర్పడింది.
6. పక్షపాతం అనగానేమి ?
7. అంటరాని తనం నిర్మూలనకు రాజ్యాంగ బద్ధమైన మరియు శాసనాత్మక విధానాలేవి? వివరించండి.
8. అంటరాని తనం ఆచరణలాంటి సామాజిక దురాచాన్ని నిర్మూలించడానికి మీ సలహాలేమి?

**III. కార్యాచరణం.**

1. అంటరానితనం నిర్మూలించడానికి ప్రయత్నించిన సంఘ సంస్కర్తల జీవిత చరిత్రలు చదవండి.

**IV. కార్యయోజనం.**

1. అంటరాని తనం నిర్మూలించడానికి మీ ప్రణాళికలను రాసి, ఉపాధ్యాయులతో చర్చించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

G6U4I8

అధ్యాయం – 9

# పని మరియు ఆర్థిక జీవనం

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- కార్మికుల విభజన మరియు వర్గాలు
- పనులలో (పనివేళల్లో) వివక్ష
- నిరుద్యోగం, రకాలు, కారణాలు, పరిణామాలు మరియు పరిష్కారాలు
- సంఘటిత మరియు అసంఘటిత కార్మికులు

పని అనునది ఒక ఉద్దేశపు సాధక కొరకు జరిపెడి కార్యం. ఒక వ్యక్తి శక్తి వ్యయం వలన లేదా పట్టుదల వలన అతనికి ఆర్థిక లేదా వస్తురూపంలో ప్రతిఫలం లభించినచో దానిని పని (శ్రమ) అంటారు.

పని మన జీవితంలో ప్రధాన అంశం అయింది. జీవనం భరించడానికి పని చాల అవసరం దానివలన జీవనావసరాలను తీర్చుకోవచ్చు. ఆర్థిక జీవనానికి సంబంధించి పని రూపం, స్వరూపాలు సమాజం నుండి సమాజానికి వేర్వేరుగా ఉంటాయి. అవి కాలంనుండి కాలానికి మారుతుంటాయి.

@KTBS NOT TO BE REPUBLISHED

## కార్మికుల (శ్రమ) విభజన మరియు వర్గాలు

ఒక పనిని ప్రజలు తమ ఆసక్తి అభిరుచి, సామర్థ్యం, వయస్సు విశేష పరిణతి, నైపుణ్యం మరియు లింగ భేదాల ఆధారంగా పంచుకొని చేయడాన్ని శ్రమ (కార్మికుల) విభజన అంటారు.




ఉదాహరణ : మనం ధరించెడి బట్టలు తయారు చేయడానికి రైతులు, నేతకార్మికులు, రంగులు అద్దేవారు, వర్తకులు, దర్జీలు అందరూ వేర్వేరు రూపాలలో పని చేస్తారు.

శ్రమ విభజన 'విశేష పరిణతి'కి కారణం కావడం 'విశేష పరిణతి అన గా, ఏదైనా నిర్దిష్ట రంగంలో తగిన లోతైన పరిణతి, శిక్షణ లేదా నైపుణ్యం పొందడం అని అర్థం. శ్రమ విభజన ప్రస్తుతం ప్రజలు వివిధ రంగాలలో శ్రమించి ఆర్థిక లాభం

పొందడానికి సహాయపడింది. ఆర్థిక హితాసక్తి మరియు శ్రమ విభజనవలన వర్గ వ్యవస్థ సృష్టించబడింది. ఆధునిక కాలలలో వర్గ వ్యవస్థ పారిశ్రామికీకరణ వలన ఏర్పడింది.

నేటి పారిశ్రామిక సమాజంలో విశేష పరిణతికి ప్రాధాన్యత ఉంది. అది విశాల స్వరూపం తలెత్తినందున పారిశ్రామిక సంస్థలు అత్యధికంగా పెరిగి వచ్చాయి. వ్యాపార వాణిజ్య సంస్థలు విస్తరించాయి.

## కూలి సహిత మరియు కూలి రహిత శ్రమ

కూలి, వేతనం లేదా ఇంకేమైనా భౌతిక రూపంలో ప్రతిఫలం ఇచ్చెడి శ్రమ కార్యాచరణ కూలి సహిత పని (శ్రమ) అనిపించుకుంటుంది. ఆర్థిక ప్రతిఫలం కోసం పొలం దున్నడం కర్మాగారంలో పనిచేయడం, పాఠశాలలో ఉపన్యాసరిం చేయడం, భవనాలు కట్టడం, వాహనాల మరమ్మతులు చేయడం మొదలగు వివిధ రకాల శ్రమయొక్క కార్యాచరణాలలో చేరి పోవడం ఇవన్నియు ఇప్పటి సంకీర్ణ సమాజంలో బ్రతకడానికి అనివార్యం అయింది.

మానవుని క్రియలన్నీ కూలిసహిత పని అనిపించుకోదు. పని కొన్నిసార్లు ఆర్థిక లాభం లేదా ప్రతిఫలంలేని క్రియంగా ఉంటుంది. మనః సంతోష దృష్టివలన మానవుడు చేసెడి క్రియలే కూలి సహిత శ్రమ అనిపించుకొంది. ఉదాహరణకు ఒక కళాకారుడు ఆత్మ సంతోషం కొరకు ఒక చిత్రం గీచెడి కార్యంలో పాల్గొనడం మొదలగునవి. అయితే, కులం మరియు వర్ణ భేదపు సమాజంలో నిమ్నజాతి మరియు నల్లజాతి వారినుండి ఒత్తిడి పూర్వకంగా కూలి రహిత పని చేయించుకునేవారు.

## పనిలో భేద–భావం (వివక్ష)

పని మరియు కూలి పంపకంలో కనబడు ఈ అనమానతలను పనియొక్క తారతమ్యం లేదా పనిలో భేద–భావం అనవచ్చు. స్త్రీ–పురుషులిద్దరూ శ్రమలో పని చేస్తున్నప్పటికీ వారి ఉద్యోగాలు ఒకే సమానంగాలేవు. భారతదేశంతో కలిపి ప్రపంచ దేశాలలో పురుషులకు ఉత్తమ స్వరూప ఉద్యోగాలు ఇవ్వబడుతున్నాయి. అదేవిధంగా ఎక్కువ బాధ్యత మరియు వేతనం ఇవ్వబడుతోంది అయితే స్త్రీలకు కింది (తక్కువ) స్థాయి ఉద్యోగం, బాధ్యత మరియు వేతనం ఇవ్వబడుతుంది. ప్రభుత్వరంగాలలో భేదభావం చాలా తక్కువ అసంఘటిత రంగాలలో ఇవి కనబడుతాయి.

స్త్రీ–పురుషుల పనికి సంబంధించి మరొక రకమైన తారతమ్యం ఉంది. ఉద్యోగావకాశాలు పెరుగుతున్న రోజులలో స్త్రీలు చాలా పెద్ద సంఖ్యలో ఉద్యోగాలలో చేరుకుంటున్నారు. అయితే వారికి ఇస్తున్న వేతనంలో మాత్రం తారతమ్యం చేయబడుతోంది. పురుషులతో సమానంగా

@KTBS NOT TO BE REPUBLISHED

పనిచేస్తున్న సందర్భంలో కూడా వారికి తక్కువ వేతనమివ్వడం ఒక రకమైన శోషణ, దానిని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం 'సమాన వేతన చట్టా'న్ని (1976) అమల్లోకి తెచ్చింది. అందువలన పట్టణాల సంఘటిత రంగాలలో వేతనానికి సంబంధించిన ఇలాంటి తారతమ్యాలు తక్కువయ్యాయి.

వ్యవసాయ సమాజం కూడా లింగ, వయస్సు, సామర్థ్యాలాధారంగా పనికార్యలను అసమాన రీతిలో పంచబడుతుంది. కూలి ఇవ్వడంలో ఇక్కడ కూడా భేదభావం ఉంది. అక్షరాస్యతా ప్రమాణం పెరిగేకొద్దీ ఇలాంటి భేదభావాలు తక్కువ అవుతున్నాయి.

## నిరుద్యోగం

నిరుద్యోగం భారతదేశం ఆర్థిక, సామాజిక వ్యవస్థను పీడిస్తున్న సమస్యలలో నిరుద్యోగ సమస్య కూడా ఒకటి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ సమస్య గంభీరంగా ఉంది. నిరుద్యోగం, అనగా పనిచేసే వయస్సు, సామర్థ్యం, ఆసక్తి, అర్హత ఉన్నప్పటికీ ఉద్యోగం లభించని పరిస్థితి అని అర్థం. పని చేయడానికి ఇష్టంఉండి, శ్రమించే వయస్సులోగల స్త్రీ–పురుషులు ఉద్యోగం పొందడం లో వంచితులైనచో వారిని నిరుద్యోగులు అంటారు.

NOT TO BE REPUBLISHED @KTBS

నిరుద్యోగానికి చాలారకాల కారణాలు ఉన్నాయి. వీటిలో జనాభా పెరుగుదల, యాంత్రీకరణం, అతిశ్రమ విభజన, సామాజిక అసమానత పెట్టుబడుల కొరత నిరక్షరాస్యత మొదలగు వాటిని గుర్తించవచ్చు.

నిరుద్యోగం సమాజం మీద చెడు పరిణామం చూపుతుంది. నిరుద్యోగ సమస్య, పేదరికం, అనారోగ్యం, అవినీతి, కుటుంబ విచ్ఛిన్నం, మోసం, వంచన, దొంగతనం, వ్యభిచారం మొదలగు పరిణామాలకు కారణమవుతుంది. అది అత్యంత గంభీరమైన సామాజిక సమస్య అయింది.

## నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాలు

> **చర్చించండి :**
> నిరుద్యోగం సమస్యకాదు. ఉద్యోగం చేయడానికి అవకాశం ఉన్నప్పటికీ ఉద్యోగం చేయకుండా మనం నిరుద్యోగం సృష్టిస్తున్నాం.

నిరుద్యోగసమస్యను నిర్మూలించడానికి ప్రభుత్వం చాలారకాల చాలారకాల చర్యలు చేపట్టింది. అవి ఏవ నగా జనాభా నియంత్రగా చర్యలు, కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం, వ్యవసాయ రంగం అభివృద్ధి, విద్యా సంస్కరణ ప్రణాళికలు, పంచవార్షిక ప్రణాళికలు, వృత్తిపర విద్యకు ప్రోత్సాహం, గ్రామీణాభివృద్ధి ప్రణాళికలు, ఉద్యోగ ఖాతరి యోజన మొదలుగునవి. ఇటీవలి సంవత్సరాలలో భారతదేశ

'సమాచార మరియు సాంకేతిక జ్ఞాన' రంగంలో ఎక్కువ ప్రగతి సాధించి, ఉద్యోగాలివ్వడంలో ఇలాంటి సేవా రంగ పాత్ర అత్యంత మహత్వమైనది.

*గమనించండి :* నేడు గ్రామ ప్రదేశాలలో నిరుద్యోగ సమస్య కంటే ఉద్యోగుల కొరత కనబడుతోంది. కారణం గ్రామీణ యువతి-యువకులు ఉద్యోగాలు వెతుక్కుంటూ పట్టణాల వైపు వెళ్ళుతుండటం వలన గ్రామీణ వ్యవసాయ రంగంలో పనిచేయడానికి కూలీలులేక వ్యవసాయ కార్యాచరణలు తక్కువ కావడాన్ని చూడవచ్చు. అదేవిధంగా పట్టణ ప్రదేశాలలో కూడా నిర్దిష్ట విశేష పరిణతిగల కార్మికుల కొరతను చూడవచ్చు.

## సంఘటిత మరియు అసంఘటిత కార్మికులు

**సంఘటిత కార్మికులు :** చట్టం, చట్టపరమైన నియమాలకు బద్ధమైనటువంటి నిర్దిష్ట కార్యక్షేత్రంలో పనిచేసేవారిని సంఘటిత కార్మికులు అంటారు. సంఘటిత రంగంలో ప్రతి కార్మికుడి కార్యం గురించి ఖచ్చితమైన నియమాలుంటాయి.

NOT TO BE REPUBLISHED










సంఘటిత కార్యక్షేత్రం (స్థలం) లో అధికార నిచ్చేన శ్రేణి వ్యవస్థ ఉంటుంది. సంఘటిత కార్మికులకు విశేష పరిణతి, శిక్షణ, ప్రతిభ, అనుభవం మరియు విద్యార్హతలకు అవకాశాలుంటాయి. వీరి పనియొక్క వ్యవహారాలన్నీ రాత రూపంలో ఉంటాయి. వీరికి నిర్దిష్ట వేతనం, భత్యాలు, విరామవేతనం, నివృత్తి వేతనం (పింఛణి) సౌకర్యాలు ఇవ్వబడుతాయి' అంతే కాకుండా వైద్య సౌకర్యాలు కూడా ఒదిగించబడుతాయి. వీరు రోజుకు నిర్దిష్ట సమయంలో మాత్రమే పనిచేసేవారుగా ఉంటారు.

ప్రైవేట్ కంపెనీలు, కర్మాగారం, పరిశ్రమలు ప్రభుత్వ శాఖలు, పాఠశాలలు – కళాశాలలు, వాణిజ్య బ్యాంకులు, జీవిత భీమా కంపెనీలు, సైన్యం. ఇలాంటి కొన్ని రంగాలలోని కార్మికులను సంఘటిత కార్మికులుగా గుర్తించవచ్చు.

**అసంఘటిత కార్మికులు :** ఏదైనా నిరిష్ట చట్టం – నియమాలు లేదా సంస్థ నియంత్రణకు లోబడకుండా జీవన నిర్వహణకొరకు తమపాటికి వివిధ వృత్తులలో పనిచేస్తూ రోజుకూలి లేదా ఇంకా ఇతర రూపంలో ఆర్థిక ప్రతిఫలం పొందెడి కార్మికులను అసంఘటిత కార్మికులు అంటారు. అసంఘటిత కార్మికుల కార్యక్షేత్రం విశాలమైనది. ఈ రంగం ప్రభుత్వ నియంత్రకు లోబడదు.









ఇంటి పనివారు, గృహ నిర్మాణ కూలీలు, వ్యవసాయ కార్మికులు అంతేకాకుండా తామే స్వతః వీధిలో కూరగాయల అమ్మకం, వస్తువులు అమ్మకం, వాహనాల మరమ్మతు చేయువారు, తోపుడు బండిమీద, తలమీద కూరగాయలు మరియు ఇతర వస్తువులను తీసుకెళ్ళి అమ్మేవారి రంగాలలో అసంఘటిత కార్మికులను గుర్తించవచ్చు.

**అసంఘటిత కార్మికుల సమస్యలు:** అసంఘటిత కార్మికులు చేసే పనికి ఎటువంటి నిర్దిష్ట నియమాలు, చట్టాలు ఉండవు వారి శ్రమకు తక్కువ కూలి ఇవ్వబడటమేగాక వారికి ఎటువంటి ఉచిత వైద్య సౌకర్యాలు ఉండవు. వారి పనికి భద్రత మరియు నిర్దిష వేతనం, విరామ వేతనం, నివృత్తి వేతనం మరియు భత్యాల సౌకర్యాలు ఉండవు. అదేవిధంగా వారు యజమానుల నుండి చాలారకాలుగా శోషణకు లోనయ్యే అవకాశాలుంటాయి.

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. శ్రమ విభజన ____________ కు కారణమవుతుంది.
2. విశేష శిక్షణ పొందని కార్మికులను ____________ కార్మికులు అంటారు.
3. విశేష శిక్షణ, పరిణతి పొందిన కార్మికులను ____________ కార్మికులు అంటారు.

**II. కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబులివ్వండి.**

4. శ్రమ విభజన అనగానేమి?
5. కూలి సహిత పని అనగానేమి?
6. నిరుద్యోగం అనగానేమి?
7. నిరుద్యోగానికి కారణాలేవి?
8. నిరుద్యోగ పరిణామాలేవి?

@KTBS NOT TO BE REPUBLISHED

**III. కింది ప్రశ్నలను గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

9. పనిలోగల తారతమ్యాల స్వరూపాలను వివరించండి.

10. నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాలేవి? వివరించండి.

11. సంఘటిత మరియు అసంఘటిత కార్మికుల మధ్యగల వ్యత్యాసాలేవి

**IV. కార్యాచరణం.**

1. మీరు నివసిస్తున్న పరిసరాలలోగల సంఘటిత మరియు అసంఘటిత కార్మికుల పేర్లు పట్టీ చేయండి.

**V. కార్యయోజనం**

1. మీ ప్రదేశంలోగల అసంఘటిత కార్మికులను కలిసి వారి సమస్యల గురించి నివేదిక తయారు చేయించండి.

@KTBS
NOT TO BE REPUBLISHED

భూగోళ శాస్త్రం

అధ్యాయం – 10

FZH8D7

# భారతదేశం : భౌగోళిక ఉనికి మరియు నైసర్గిక లక్షణాలు

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- మనదేశ గొప్పతనం మరియు వారసత్వాలు.
- భారత్ అను పేరుకు నేపథ్యం మరియు వైవిధ్యత.
- భారతదేశ భౌగోళిక ఉనికి, వైశాల్యం భూ మరియు జల సరిహద్దులు అలాగే ఇరుగు పొరుగు దేశాలు.
- భారతదేశ నైసర్గిక లక్షణాలు.
- భారతదేశ నైసర్గిక విభాగాలు.
- ఎత్తైన పర్వతాలు, కొండలు, మైదానాలు, తీర ప్రాంతాలు.

ప్రాచీన కాలంనుండి మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని చూడవచ్చు. ఈ వైవిధ్యం మన దేశం వేరే ఏ దేశంలో కూడా ఉండని ప్రత్యేకతను ఇచ్చింది. ఇక్కడి వివిధ రకాల భౌగోళిక లక్షణాలు, వాతావరణం, సహజ వృక్షజాలం మరియు ప్రజలలోగల వైవిధ్యతలను గమనించినప్పుడు దీనిని ఒక ఉప ఖండం (Sub Contennt) అని పిలువవచ్చు.

**ప్రపంచంలో భారతదేశ స్థానం:** భారతదేశం ఆసియా ఖండంలోని దక్షిణ భాగంలోగల పర్యాయ ద్వీపం. దీనిని 'ఇండియా' మరియు **'హిందుస్తాన్'** అని పిలుస్తారు. 'ఇండియా' అను పేరు **సింధూ** నదినుండి వినియోగంలోనికి వచ్చిన **'భారత్'** అను పేరు భరతుడు అను పురాతన చక్రవర్తి పేరునుండి వచ్చింది. భారతదేశం భోగోలికంగా ఉత్తరార్ధగోళం మరియు తూర్పార్ధగోళం మధ్య ఉంది. అది ఉత్తరంలో వెడల్పుగావుండి, దక్షిణం వైపు ఇరుకైన త్రికోణాకారంలో హిందూ మహాసముద్రంలో చొచ్చుకొనివుంది.



ప్రపంచంలో భారతదేశ ఉనికి

©KTBS NOT TO BE REPUBLISHED



68°
72°
76°
80°
84°
88°
92°
96°
36°
32°
28°
24°
20°
16°
12°
8°
ఇందిరా కోల్
3214 కి.మీ
లడాఖ్
జమ్ము మరియు కాశ్మీర్
చైనా
పూర్వ లోహిత్ జిల్లా
అరుణాచల ప్రదేశ్
ఉత్తరాఖండ్
ఢిల్లీ
ఉత్తరప్రదేశ్
సిక్కిం
భూటాన్
2933 కి.మీ
రాజస్తాన్
సర్ క్రీక్
తూర్పు
పశ్చిమద వెడల్పు
బీహార్
ప్రయాగ్‌రాజ్
త్రిపుర
గుజరాత్
జార్ఖండ్
23½
మధ్యప్రదేశ్
మిజోరాం
డయ్యూ
దామన్
సిల్వస్స
మహారాష్ట్ర
ఒడిశా
భారతదేశ భౌగోళిక కేంద్రం
తెలంగాణ
కాకినాడ
బంగాళా ఖాతం
ఆంధ్రప్రదేశ్
అరేబియా సముద్రం
అండమాన్ మరియు నికోబార్ దీవులు
లక్షదీవులు
తమిళ నాడు
జలసంధి
N
కన్యాకుమారి
శ్రీలంక
ఇందిరా పాయింట్
(పిగ్మేలియన్ పాయింట్)
100 0 200 400 600 800 km

**పరిమాణం (size):** భారతదేశం మొత్తం 32,87,263 (అనగా 32.57 లక్షలు) చదరపు కిలోమీటర్లంత వైశాల్యంలో ఉంది. భూభాగం పరంగా ఇది ప్రపంచంలోని ఏడవ పెద్ద దేశం. ప్రపంచ భూభాగం 2.4 శాతం కల్గియుంది. దీనిలో మొత్తం 28 రాష్ట్రాలు మరియు 8 కేంద్రపాలిత ప్రదేశాలున్నాయి. 'ఢిల్లీ'ని జాతీయ రాజధాని ప్రదేశం **(NCT-National Capital Territory)** అని అంటారు. భారతదేశం 2011నాటి జనాభా లెక్కల ప్రకారం 17.5 శాతం అంతవుంది. ప్రపంచంలో భారతదేశం చైనా దేశం తరువాత రెండవ చాలాపెద్ద జనాభా కలిగిన దేశం.

**భారతదేశ ఉనికి :** భారతదేశం భౌగోళికంగా ఉత్తరార్థగోళం మరియు తూర్పు గోళార్థపు మధ్యలో వెలసింది. ఇది ఆగ్నేసియా ఆసియాలోని ఒక ప్రముఖ పర్యాయ ద్వీపం. భారతదేశ ప్రధాన భూభాగం $8^{\circ}4^{1}$ నుండి $37^{\circ}6^{1}$ ఉత్తర అక్షాంశం మరియు $68^{\circ}7^{1}$ నుండి $97^{\circ}5^{1}$ తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించింది. ఉత్తరంలోని లడాఖ్ నుండి దక్షిణంలోని కన్యాకుమారి వరకు మొత్తం 3214 కి.మీ. పొడవు ఉంది. పశ్చిమం నుండి తూర్పుకు 2933 కి.మీ.ల పొడవు ఉంది. అండమాన్ మరియు నికోబార్ దీవులు ఇంకా దక్షిణానికి వ్యాపించాయి. నికోబార్ ద్వీపంలోని $6^{\circ}45^{1}$ ఉత్తర అక్షాంశంలోగల ఇందిరా పాయింట్ భారతదేశ అత్యంత దక్షిణ తుది. దీనికి ప్రతిగా లడాఖ్ ఇందిరా కోల్ భారతదేశ చట్ట చివరితుది.

**మీకిది తెలిసుండనీ**
**భారతదేశ ఇరుగు పొరుగు దేశాలు.**

| దేశాలు | భారతదేశంతో సరిహద్దు రేఖా పొడవు కి.మీ. లలో |
|---|---|
| పాకిస్తాన్ | 3310 |
| ఆఫ్ఘనిస్తాన్ | 80 |
| చైనా | 3917 |
| నేపాల్ | 1752 |
| భూటాన్ | 587 |
| మయన్మార్ | 1458 |
| బాంగ్లాదేశ్ | 4096 |
| శ్రీలంక | పరివాహక ప్రాంతం |
| మాల్దీవులు | పరివాహక ప్రాంతం |
| **భారతదేశం** | **15,200** |

భారతదేశ మధ్య భాగంలో కర్కాటక రేఖ ($23^{o}.30^{l}$ఉ) సాగిపోయింది మరియు $82^{o}.30^{l}$ తూర్పు రేఖాంశం (ప్రయాగ/అలహాబార్) దేశం మధ్యలో సాగిపోయింది. అది భారతదేశ మధ్య రేఖాంశమై, భారతీయ ప్రామాణిక సమయం (IST-Indian Stardard Time) ఈ రేఖాంశం మీద ఆధారపడివుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

**భూసరిహద్దులు మరియు ఇరుగు పొరుగుదేశలు:** భారతదేశం ఒక పర్యాయ ద్వీపమైయుండి, ఇది భూ మరియు జల రెండుసరి హద్దులు కల్గియుంది. భారతదేశం 15,200 కి.మీ భూసరిహద్దు మరియు భారతదేశ ప్రధాన భూభాగం సుమారు 6,100 కి.మీ. తీరప్రాంతం అలాగే దీవులతో కూడి సుమారు 7516.60 కి.మీ తీరప్రాంతం కలిగియుంది.

భారతదేశం ఏడు దేశాలతో భూసరిహద్దు రేఖను పంచుకొనియుండి వాయువ్యం లో పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్, ఉత్తరంలో చైనా, నేపాల్ మరియు భూటాన్ తూర్పులో మయన్మార్ (బర్మా) మరియు బాంగ్లా దేశ్‌లతో భూసరిహద్దు కలిగియుంది.

ఇవేగాకుండా దేశ దక్షిణంలోగల శ్రీలంక మరియు నైరుతిలోగల మాల్దీవులు కూడా భారతదేశ ఇరుగు పొరుగు దేశాలు.

**మీకిది తెలిసుండనీ**

- *భారతదేశం మరియు పాకిస్తాన్‌ల మధ్యగల సరిహద్దు రేఖ 'ర్యాడ్‌క్లిఫ్' (Radcliffe line) రేఖ.*
- *భారతదేశం మరియు చైనా మధ్యగల సరిహద్దు రేఖ 'మ్యాక్ మోహన్' (McMohan line) రేఖ.*
- *భారతదేశం మరియు ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్యగల సరిహద్దు రేఖ 'డ్యూరాండ్' (Durand line) రేఖ.*

## నైసర్గిక విభాగాలు

భారతదేశం వివిధ రకాల భూస్వరూపాలను కలిగియుంది. ఈ స్వరూపాలు దేశంలోని వివిధ భాగాలలో కనబడుతాయి. వాటి భూచరిత్ర వివిధ కాలాలలో నిర్మాణమైయుండి, భూ నిర్మాణం మరియు భౌగోళిక లక్షణాలలో వ్యత్యాసాలు కలిగియుంది. వాటి ఆధారంగా దేశాన్ని నాలుగు భూస్వరూపాలుగా విభజించవచ్చు.

**1. ఉత్తర పర్వతాలు:** ఉత్తరంలోగల హిమాలయ పర్వతశ్రేణి ప్రపంచంలోనే చాలా ఎత్తైన శిఖరాలు, లోతైన లోయలు హిమనది మొదలగువాటిని కలిగియుంది. హిమాలయ పర్వత శ్రేణి పామిర్ గ్రంథి (ముడి)నుండి ప్రారంభమై తూర్పున అరుణాచల ప్రదేశ్‌వరకు సుమారు 2500 కి.మీ. పొడవు వ్యాపించింది. ఈ ముడుత పర్వత శ్రేణులు మూడు ప్రధాన శ్రేణులు కల్గియున్నాయి. అవి (అ) శివాలిక్ శ్రేణులు (హిమాలయపు పాద కొండలు) (ఆ) హిమాచల్ (మధ్య హిమాలయం) (ఇ) ప్రధాన హిమాలయం (హిమాద్రి).

**(అ) శివాలిక్ శ్రేణులు:** ఇవి హిమాలయ పర్వతాలలో ఇటీవల నిర్మాణమైనవి. ఇవి అత్యంత దక్షిణంలోగల సరళి మరియు చాలా తక్కువ ఎత్తు కలిగియున్నాయి. వీటిని హిమాలయపు పాద కొండలు అని కూడా పిలుస్తారు. సమతలమైన ఇరుకైన మైదానాలున్నాయి. ఈ మైదానాలను డూన్‌లు అంటారు. ఉదా: డెహరాడూన్, కోటా, పాట్లి మరియు చౌకాంబా, ఉధంపూర్ మరియు కోట్లాలు. ఇవి సముద్ర మట్టానికి 600–1500 మీటర్లంత ఎత్తులోనున్నాయి.

NOT TO BE REPUBLISHED

**(ఆ) హిమాచల్ (మధ్య హిమాలయం):** అవి ప్రధాన హిమాలయం మరియు శివాలిక్ కొండల మధ్య సుమారు 3600 మీటర్లనుండి 4500 మీటర్లంత సరాసరి ఎత్తుకలిగియున్నాయి. అవి 60నుండి 80 కి.మీ వెడల్పు ఉన్నాయి. అందులో అనేక సమాంతర పర్వత శ్రేణులున్నాయి. ఉదాహరణకు పిర్‌పంజల్ మహాభారత శ్రేణి, నాగతిబ్బ, మస్సూరి మొదలగునవి. కంగ్రా, మరియు కులు ఇవి ప్రసిద్ధలోయలు. శిమ్లా, మస్సూరి, నైనిటాల్ రాణిఖేట్, చక్రాట మరియు డార్జిలింగ్ మొదలగు గిరిధామా (hill stations) లున్నాయి.

**(ఇ) ప్రధాన హిమాలయాలు (హిమాద్రి):** అవి హిమాలయ పర్వతాలలో చాలా ఎత్తైన మరియుమొదటనిర్మాణమైనసరళి.అవిపూర్తిగాహిమం(మంచు)తోఆవరించబడియున్నాయి. అందువలన వాటిని హిమాద్రి అని పిలుస్తారు. ఈ శ్రేణులు సముద్రమట్టానికి 6000 మీ నుండి 8000 మీ కంటే ఎత్తుగానున్నాయి. హిమాలయంలో చాలా ఎత్తైన శిఖరాలున్నాయి. ప్రపంచంలోనే అత్యున్నతో శిఖరమైన ఎవరెస్ట్ శిఖరం (8848 మీ). నేపాల్ మరియు టిబెట్ మధ్యలో నుండి. ఈ సరళిలో కాంచనగంగా, ధవళగిరి, నందాదేవి, గౌరిశంకర మొదలగునవి ఇత శిఖరాలు–వాటిలో గంగోత్రి ప్రసిద్ధమైనది. అది గంగానది ఉద్భవ స్థానం. కాశ్మీర్‌లోని బుర్జిల్, జోజిలా హిమాచల ప్రదేశ్‌లోని బరాలాచలా మొదలగు లోయమార్గాలు ఉత్తమ సంచార సౌకర్యాలు ఒదిగించడమేగాక, పర్యాటకులకు ఆకర్షణీయమైన కేంద్రాలయ్యాయి.

ప్రధాన హిమాలయ సరళి, ఉత్తరానగల ముడుత పర్వతాలను 'బాహ్య హిమాలయా'లుగా పిలుస్తారు. వాటిలో కారాకోరమ్ పర్వత శ్రేణి మరియు కైలాస పర్వతాలున్నాయి. గాడ్విన్ ఆస్టిన్ లేదా $k_2$ అనునది భారతదేశంలో చాలా ఎత్తైన (8.611మీ) శిఖరం. 'లడాఖ్' పీఠభూమి కూడా ఇదే ప్రదేశంలో ఉంది.

**హిమాలయాల ప్రాముఖ్యత:** హిమాలయ పర్వత శ్రేణులు భారత దేశ జనజీవనం మీద అపారమైన ప్రభావం చూపుతున్నాయి. అవి భారతదేశానికి రక్షణ నిస్తున్నాయి. ఉత్తర ఆసియా నుండి వీచెడి శీతలగాలులను అడ్డగిస్తున్నాయి. నదుల ఉద్భవ ప్రదేశాలయ్యాయి. జలవిద్యుచ్ఛక్తి ఉత్పాదనకు అనుకూలంగా ఉన్నాయి. అవి విశాలమైన మైదానాలను నిర్మాణం చేశాయి. వైవిధ్యమయ వృక్షజాలం మరియు జంతుజాలానికి ఆశ్రయస్థలాలుగా ఉన్నాయి. పెద్దమొత్తంలో ఖనిజ వనరులు కలిగియున్నాయి. పర్యాటక మరియు ధార్మిక కేంద్రాలకు ప్రాముఖ్యత పొందాయి.

**2. ఉత్తర ప్రధాన మైదానం:** ఉత్తర ప్రధాన మైదానాలను 'సట్లెజ్ – గంగా మైదానా'లు అని కూడా పిలుస్తారు. అవి ఉత్తరంలో హిమాలయ పర్వతాలు మరియు దక్షిణంలో పర్యాయ పీఠభూమికి మధ్య కనబడుతాయి. ఈ మైదానం పశ్చిమాన సింధూనది మైదానం నుండి తూర్పున బ్రహ్మపుత్ర లోయవరకు విస్తరించింది. పశ్చిమం నుండి తూర్పుకు సుమారు 2400 కి.మీ. పొడవుగల ఈ మైదానం 70నుండి 500కి.మీ వెడల్పు ఉంది. ఈ మైదానం చాలామటుకు సమతలంగా ఉంది. ఉత్తర మైదానం, నదులు కొట్టుకుని తెచ్చిన ఒండ్రు మట్టితో నిర్మాణమైన అవక్షేప (సంచయన) మైదానం అయింది.

©KTBS NOT TO BE REPUBLISHED

**మీకిది తెలిసుండనీ :**

ఎ) '**బబర్ :** హిమాలయ పాదంలో నదులు మైదానాలను ప్రవేశించెడి వైపు అవి కొట్టుకొని తెచ్చిన మందపు శిలాముక్కలు పేరుకుపోయాయి. దీనినే **బబర్** అని అంటారు. పురాతన కాలంలో పేరుకుపోయిన ఒండ్రు మట్టి వలయాన్ని **భంగర్** అని అంటారు. **ఖదర్ :** ఇటీవలి కాలంలో పేరుకుపోయి నిర్మితమైన ఒండ్రు మట్టిని **ఖదర్** అని అంటారు.

* ఎవరెస్ట్ శిఖర పర్వత ఎత్తును రాధానాథ్ సిక్దల్ మొట్టమొదట ఖచ్చితంగా గుర్తించారు అతడు భారతదేశంలో జరుగుతున్న ట్రిగొ నామెట్రికల్ సర్వేలో ఉద్యోగి.

**3. ద్వీపకల్ప (పర్యాయ) పీఠభూమి:** ద్వీపకల్ప పీఠభూమి భారతదేశ భూస్వరూప విభాగాలలో చాలా పెద్దది. అంతేకాకుండా భూచరిత్ర ప్రకారం అది చాలా పురాతనమైనది. భూఖండాల ప్రారంభంలోవున్న గోండ్వానా భూభాగం (భూరాశి)లో ఒక భాగమైందని భూ విజ్ఞానులు అభిప్రాయపడ్డారు.



ఈ పీఠభూమి సట్లెజ్ గంగా మైదానానికి దక్షిణంలో హిందుమహా సముద్రం వరకు చాంచుకొంది. దాని మొత్తం వైశాల్యం సుమారు 16 లక్షల చ. కి. మీ అది ఉత్తరంలో ఆరావళి పర్వతం నుండి దక్షిణాన కన్యాకుమారి వరకు వ్యాపించింది. పశ్చిమంలో పశ్చిమ కనుమల నుండి తూర్పున జార్ఖండ్‌కు చెందిన రాజమహల్ కొండల వరకు సుమారు 1400 కి.మీ వెడల్పు ఉంది. ఈ ద్వీపకల్ప పీఠభూమి త్రికోణాకారంలో ఉండి ఉత్తరాన వెడల్పు దక్షిణాన ఇరుకుగా ఉంది. పశ్చిమాన అరేబియా సముద్రం తూర్పున బంగాళా ఖాతం మరియు దక్షిణాన హిందూ మహాసముద్రాలతో కూడియుంది.

ఈ పీఠభూమి ఉత్తరాన ప్రముఖంగా వింధ్య పర్వతాలు సాత్పురా కొండ, ఆరావళి కొండలు, మాళ్వా పీఠభూమి, ఛోటా నాగపూర్ పీఠభూములుండి, వాటి మధ్యలో నర్మదా నది, తపతినది మరియు దామోదర నదులేకాకుండా అనేక చిన్ననదులు ప్రవహిస్తున్నాయి. వాటన్నింటిని కేంద్ర పీఠభూమి అంటారు వాటికి దక్షణాన దక్కన్ పీఠభూమి వుండి, మహాదేవ, మైకల శ్రేణి, అమరకంటక కొండలు, రాజమహల్ కొండలు దాని ఉత్తరంలో ఉన్నాయి. దక్కన్ పీఠభూమికి పశ్చిమాన పశ్చిమ కనుమలు ఉన్నాయి, వాటిని మహారాష్ట్ర మరియు కర్నాటకలో సహ్యాద్రి అని అంటారు. అణ్ణామలై సరళిలోని అనైముడి (2695 మీటర్లు) శిఖరం దక్షిణ భారతదేశంలోనే అత్యున్నత ప్రదేశం. దక్కన్ పీఠభూమికి తూర్పున తూర్పుకనుమలు ఉన్నాయి. అవి పశ్చిమ కన ుమలను నీలగిరి కొండలలో కలుస్తాయి తూర్పు కనుమలు ఎక్కువ ఎత్తుగా లేవు మరియు నిరంతరంగానూ లేవు ఆర్మకొండ మరియు మహేంద్రగిరి ఇక్కడున్న ఎత్తైన శిఖరాలు ఈ కనుమలు అక్కడక్కడ నదీలోయలనుండి వేరుచేయబడ్డాయి.

ఈ ద్వీపకల్ప పీఠభూమి ఆర్థికంగా ఎక్కువ ప్రాముఖ్యత పొందింది. ఎందుకనగా అక్కడ అపారమైన ఖనిజ వనరులు ఉన్నాయి. అక్కడి నదులు జలపాతాలతో కూడియుండుట వలన జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అనుకూలంగా ఉన్నాయి.

**4. తీరప్రాంత మైదానాలు:** భారతదేశం ద్వీపాలను మినహాయించి 6100 కి.మీ. పొడవాటి తీరప్రాంతం కలిగియుంది. అది పశ్చిమాన గుజరాత్‌లోని కఛ్ ప్రదేశము నుండి తూర్పున గంగానది పరివాహక (ముఖజ భూమి) ప్రాంతంవరకు వ్యాపించింది. తీరప్రాంతం పొడవునా కనబడు ఇరుకైక మైదాన్ని తీరప్రాంత మైదానం అని అంటారు. భారతదేశ తీరప్రాంతాన్ని పశ్చిమ తీరప్రాంతం మరియు తూర్పు తీరప్రాంతం అను రెండు భాగాలుగా విభజించడమైంది. పశ్చిమ తీరప్రాంతం అరేబియా సముద్రం మరియు పశ్చిమ కనుమల

NOT TO BE REPUBLISHED @KTBS

మధ్య గుజరాత్ చెందిన కఛ్ నుండి కన్యాకుమారి భూభాగం (భూరాశి) వరకు 1500కి.మీ. పొడవు ఉంది. దానిని కేరళలో మలబార్ తీరం, కర్నాటకలో కర్నాటక లేదా కెనరాతీరం, గోవా మరియు మహారాష్ట్రలో కొంకణ్ తీరం, గుజరాత్‌లో గుజరాత్ తీరంగా విభజించబడింది. ముంబై, మర్మగోవా, కొచ్చిన్, కాండ్లా, కార్వార్ మహాళూరు అక్కడి ముఖ్య ఓడరేవులు. కన్యాకుమారినుండి ఉత్తరంలో గంగానది పరివాహక (ముఖజ) భూమివరకు తూర్పు కనుమలు వ్యాపించాయి. తూర్పు కనుమలు మరియు బంగాళా ఖాతానికి మధ్య తూర్పు తీరప్రాంత మైదానం ఉంది. ఈ తీర ప్రాంత మైదానం ఎక్కువ వెడల్పు మరియు ఒకే విధమైన సమతలంగా ఉంది. అది మహానది, గోదావరి, కృష్ణా మరియు కావేరి నదుల పరివాహక భూములతో కూడియుంది. తూర్పు తీరంలో సముద్రపు నీటితో నిర్మితమైన కొన్ని సరోవరాలు లేదా లగూన్‌లు ఉన్నాయి. వాటిలో ఒడిశాలోని 'చిల్కా,' ఆంధ్రప్రదేశ్‌లోని 'పులికాట్' సరోవరాలు ముఖ్యమైనవి. తూర్పు తీరప్రాంతాన్ని ఉత్కలతీరం మరియు కోరమాండల్ తీరంగా విభజించడమైనది.

**ద్వీపాలు (దీవులు):** భారతదేశానికి చెందిన మొత్తం 247 ద్వీపాలున్నాయి. వాటిలో 204 ద్వీపాలు బంగాళాఖాతంలో మరియు 43 ద్వీపాలు అరేబియా సముద్రంలో ఉన్నాయి. మన్నార్ ఖాతంలో కొన్ని పగడపు దీవులున్నాయి. బంగాళా ఖాతంలోనున్న అండమాన్ మరియు నికోబర్ దీవులు బలమైన జ్వాలాముఖి నిర్మిత శిలలతో కూడియున్నాయి. లక్షదీవులు పగడపు దీవులు భారతదేశ దక్షిణతుది నికోబార్ ద్వీపపు దక్షిణతుదిలో ఉంది. దానిని ఇందిరా పాయింట్ అని పిలుస్తారు.

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. ఇండియా అను పేరు ________ నదివలన వినియోగంలోనికి వచ్చింది.
2. భారతదేశం మొత్తం ________ చ.కి.మీ. అంత విశాలంగా ఉంది.
3. భారతదేశ మధ్యభాగంలో ________ ఉత్తర అక్షాంశం సాగిపోతుంది.
4. భారతదేశ ముఖ్య భూభాగం కలిగియున్న తీరప్రాంతం ________ కి.మీ. అంత ఉంది.

5. భారతదేశ భూస్వరూపాలను ________ ప్రధాన విభాగాలుగా విభజించడమైనది.

6. ప్రధాన హిమాలయాన్ని ________ అనికూడా అంటారు.

7. ప్రపంచంలోనే ________ అత్యున్నత శిఖరం.

8. ఉత్తర భారతదేశ మైదానం ________ మట్టితో నిర్మాణమైంది.

9. కర్నాటకలో పశ్చిమ కనుమలను ________ అని అంటారు.

## II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.

10. భారతదేశం ఆసియా ఖండానికి ఏ భాగంలో ఉంది?

11. భారతదేశం భూమికి ఏ గోళార్థంలో ఉంది?

12. భారతదేశ భూభాగం (భూరాశి) యొక్క దక్షిణ తుది ఏది?

13. భారతదేశ అత్యంత దక్షిణ తుది ఏది?

14. హిమాలయ పాదపుకొండల మరొక పేరు ఏది?

15. భారతదేశ భూస్వరూప విభాగాలలో ఏది ఇటీవలి కాలంలో నిర్మాణమైంది?

16. హిమాలయ పర్వతాల వలన కలిగెడి ప్రయోజనాలు ఏవి?

17. ద్వీపకల్ప పీఠభూమి కలిగియున్న వ్యాప్తిని వివరించండి.

18. శివాలిక్ శ్రేణిని గురించి రాయండి.

19. ఉత్తర మైదానాన్ని సంచయన మైదానం అని అంటారు. ఎందుకు?

20. పశ్చిమ కనుమలు – తూర్పు కనుమలకుగల వ్యత్యాసాలను తెల్పండి.

## III. కార్యాచరణాలు :

1. భారతదేశం భూపటం గీచి, అక్షాంశాలు మరియు రేఖాంశాలు, ఉనికి మరియు మధ్యభాగంలో సాగిపోవు $23^{o}.30^{I}$ అక్షాంశాన్ని గుర్తించండి.

2. భారతదేశ భూపటం గీచి, ప్రముఖ శిఖరాలు మరియు తూర్పు, పశ్చిమ కనుమలను గుర్తించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

3. మంగళూరు ధర్మస్థల ఈ భాగంలో రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు కనుమ ప్రదేశంలో నైసర్గికంగా కనబడు మరియు మీకు కలిగెడి అనుభవాలను ఉపాధ్యాయులతో పంచుకోండి?

**IV. కార్య యోజనాలు :**

1. భారతదేశం భూపటం గీచి, అందులో రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలను మీ ఉపాధ్యాయుల సహాయంతో గుర్తించండి.

2. భారతదేశ భూపటం గీచి, సరిహద్దు దేశాలను గుర్తించండి.

3. కర్నాటకలోని పశ్చిమ కనుమలు మరియు మధ్య కర్నాటకకు చెందిన ప్రదేశాలలోని స్వాభావిక వైవిధ్యతల గురించి సమాచారం సేకరించి, విశ్లేషించండి?

@KTBS
NOT TO BE REPUBLISHED

K7K4Z1

అధ్యాయం-11

# భారతదేశ ఋతువులు

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- *భారతదేశ శీతోష్ణ స్థితి యొక్క ప్రముఖ లక్షణాలు.*
- *భారతదేశ ఋతువుల శీతోష్ణ స్థితి పరిస్థితి.*
- *భారతదేశ ఋతుకాలిక (కాలానుగుణ) వర్ష పాత పంపకం మరియు పరిణామాలు.*

భారతదేశం ఉష్ణమండల మాన్సూన్ మాదరి శీతోష్ణస్థితి కలిగియుంది. ఈ మాదరి శీతోష్ణ స్థితిలో పవనాలు సంవత్సరంలోని వివిధ ఋతువులలో పరస్పరం విరుద్ధ దిక్కులో వీస్తాయి.

ఏడాదిలో సగభాగం నైరుతి దిక్కునుంచి ఈశాన్యం వైపుకు వీచెడి మాన్సూన్ పవనాలు, మిగిలిన కాలంలో ఈశాన్యం నుండి నైరుతి వైపుకు వీస్తాయి. దీనికితోడు భారతదేశం భౌగోళికంగా ఉష్ణమండలం మరియు సమశీతోష్ణ మండలం రెండింటిలోనూ పంచబడింది. అక్షాంశాలు సముద్రమట్టానికి గల ఎత్తు, మహాసముద్రాలకుగల దూరం, పవనాలు దిక్కు, పర్వత సరళులు వ్యాపించిన విధానం, మహాసముద్ర ప్రవాహాలు మొదలగునవి భారతదేశ శీతోష్ణస్థితి మీద ఎక్కువ ప్రభావం చూపుతాయి.

**మీకిది తెలిసుండనీ!**
మాన్సూన్ అనుపదం అరబిక్ భాషలోని 'మౌసమ్' అనుపదం నుండి రూఢిలోనికి వచ్చింది. అది నియతకాలిక లేదా ఋతుకాలిక అర్థంతో కూడియుండి.

భారతదేశంలో కనబడు వార్షిక శీతోష్ణస్థితిని నాలుగు ఋతు కాలాలుగా విభజించబడింది.

1. **వేసవికాలం :** మార్చి నుండి మే వరకు
2. **నైరుతి మాన్సూన్ కాలం లేదా తొలకరి వర్షాకాలం:** జూన్ నుండి సెప్టెంబర్ వరకు
3. **మాన్సూన్ పవనాల నిర్గమన కాలం :** అక్టోబర్ నుండి నవంబర్ వరకు
4. **చలికాలం :** డిశంబర్ నుండి ఫిబ్రవరి వరకు

**వేసవికాలం:** భారతదేశంలో వేసవి కాలం మార్చి నెల మొదటి వారం ప్రారంభమై మే నేల చివరి వరకు కొనసాగుతుంది. ఆ అవధిలో సూర్యుని లంబ కిరణాలు ఉత్తరార్ధగోళం మీద పడటం వలన భారతదేశంలో ఉష్ణోగ్రత అధికంగా ఉంటుంది. సుదీర్ఘ పగలు, సముద్రానికి దూరం గాగల ఉత్తర భారతదేశం అధిక ఉష్ణోగ్రతతో కూడియుంటుంది. రాజస్థాన్‌కు చెందిన గంగా నగరం $52^{o}$ సె. అంత ఉష్ణోగ్రత నమోదై దేశంలోనే చాలా ఎక్కువ ఉష్ణోగ్రతను నమోదుకాబడిన

©KTBS NOT TO BE REPUBLISHED

ప్రదేశం అయింది. దక్షిణ భారతదేశం మూడువైపుల మహా సముద్రాలతో ఆవరించబడియుండి, దాని ఉష్ణోగ్రతలో తగ్గుదల కనిపిస్తుంది. అది కేవలం $32^0$ సె. నుండి $35^0$ సె. కనబడుతుంది. ఈ అవధిలో ఉత్తర భారతదేశంలోని పర్వత ప్రదేశం మరియు పీఠభూములు తగినంత చల్లగా ఉంటాయి. అక్కడక్కడ స్థానిక ఉష్ణోగ్రత మరియు బలమైన గాలువ వలన ఏప్రిల్ మరియు మే నెలల్లో వర్షం కురుస్తుంది. ఈ వర్షాన్ని పశ్చిమ బెంగాల్‌లో 'కాల బైసాకి' ఉత్తర ప్రదేశ్‌లో 'ఆంధీస్' కర్నాటకలో 'కాఫి జల్లులు' మరియు కేరళలో 'మామిడి కోత' అని పిలుస్తారు. వేసవిలో దేశం వార్షిక వర్షపాతం 10 శాతం మాత్రమే పొందుతోంది.

**నైబుతి మాన్సూన్ (వర్షాకాలం) :** భారతదేశంలో మాన్సూన్ అనగా వర్షాకాలం అని అర్థం వీటిని తొలకరి వర్షాకాలపు  పవనాలు అనికూడా పిలుస్తారు. ఇవి తేమతోకూడిన పవనాలై ఉండి. భారతదేశపు ఎక్కువ భాగాలలో కురుస్తుంది. ఇది జూన్ నుండి సెప్టెంబర్ వరకు కనబడుతుంది. భారతదేశ మొత్తం వర్షంలో 75 శాతం ఈ కాలంలోనే కురుస్తుంది. నైబుతి మాన్సూన్ పవనాలు భారతదేశాన్ని రెండు శాఖలుగా ప్రవహిస్తాయి. అవి ఏవనగా అరేబియా సముద్రశాఖ బంగాళా ఖాతం శాఖ అరేబియా సముద్ర శాఖ పశ్చిమ కనుమల నుండి అడ్డగింపబడి కనుమల పశ్చిమ భాగంలో అధిక వర్షం కురుస్తుంది. ఈ పవనాలు తూర్పుకు కొనసాగే కొద్దీ వర్షం తక్కువ అవుతుంది. పశ్చిమ కనుమల పశ్చిమ భాగంలో అధిక వర్షం కురుస్తుంది. ఈ పవనాలు తూర్పుకు కొనసాగేకొద్దీ వర్షం తక్కువ అవుతుంది. పశ్చిమ కనుమల తూర్పు భాగం వర్షపు నీడల ప్రదేశం. బంగాళా ఖాతం శాఖ మయన్మార్ (బర్మా), బాంగ్లాదేశ్, భారతదేశ ఈశాన్య భాగం, హిమాలయ పాదభాగాలు, ఉత్తరమైదానాల వైపు వర్షం తెస్తాయి. ఉత్తర భారతదేశంలో తూర్పునుండి పడమరకు వెళ్ళేకొద్దీ వర్షం తక్కువ అవుతుంది. తమిళనాడు మినహాయించి భారతదేశంలోని ఎక్కువ భాగాలలో నైబుతి మాన్సూన్ పవనాలు వర్షం కురిపిస్తాయి.

@KTBS NOT TO BE REPUBLISHED

**మాన్సూన్ పవనాల నిర్గమన కాలం :** అక్టోబర్ నెల చివరిలోపల భారతదేశ ఉపఖండంలో వర్షం కురిసిన పరిణామంగా ఉష్ణోగ్రత తక్కువ అవుతుంది. అంతేగాక సూర్య కిరణాలు కూడా. ఈ అవధిలో దక్షిణార్ధ గోళంలో లంబంగా పడుతాయి. దీనివలన ఉత్తరార్ధగోళంలో ఉష్ణోగ్రత తక్కువ అవుతుంది. పరిణామంగా ఆ ప్రదేశం అధిక ఒత్తిడి ప్రదేశంగా పరివర్తన అవుతుంది. అందుకోసం నైరుతి మాన్సూన్ పవనాలు అక్టోబర్ నుండి నిర్గమనం ప్రారంభమవుతాయి. నిధానంగా నవం బర్ నెల చివరినాటికి అవి వీచడం నిలుపుతాయి, దానినే 'మాన్యూన్ పవనాల 'నిర్గమన కాలం' లేదా 'ఈశాన్య మాన్సూన్ పవనాల కాలం' అని అంటారు ఆ అవధిలో భారతదేశం 13 శాతం

వర్షం పొందుతుంది, ఈ కాలంలో భూమి మరియు మహాసముద్ర భాగాల మధ్యగల ఉష్ణోగ్రత మరియు పీడనంలోని వ్యత్యాసం వలన ఉష్ణమండల ఆవర్తనా గాలులు (తుఫానులు) బంగాళా ఖాతం మరియు అరేబియా సముద్రాలలో నిర్మాణం చెందుతాయి. ఈ ఆవర్తనాగాలులు అధిక వేగం మరియు వర్షంతో కూడియుంటాయి. అవి ప్రాణం మరియు ఆస్తిపాస్తులకు హానిని కల్గిస్తాయి. అయితే, లోతట్టు ప్రాంతాలకు తగినంత వర్షం తెస్తాయి.

**కార్యచరణం :**
దినపత్రికలలోవచ్చెడి దేశంలోని ప్రముఖ నగరాల్లోని ఉష్ణోగ్రతా వివ రాలను సేకరించండి. ఉష్ణోగ్రతలలో అయ్యెడి వ్యత్యాసాల గురించి ఉపాధ్యాయులతో చర్చించండి.

**చలికాలం :** భారతదేశంలో చలికాలపు అవధి డిశంబర్ నుండిప్రారంభమై ఫిబ్రవరి చివరికొరకు కొన సాగుతుంది. ఈ అవధిలో ఉత్తరాది రాష్ట్రాలైన జమ్ము మరియు కాశ్మీర్, హిమాచల ప్రదేశ్ అలాగే ఉత్తర మైదాన ప్రదేశాలలో చాలా తక్కువ ఉష్ణోగ్రత కనబడుతుంది కొన్ని చోట్ల ఉష్ణోగ్రత నీరు గడ్డ కట్టు బిందువు (స్థానం) కంటే తక్కువ ఉంటుంది. అయితే దక్షిణ భారతదేశంలో ఉష్ణోగ్రత సాధారణంగా ఉండి, వాతావరణం హితకరంగా ఉంటుంది. భారతదేశం తన వార్షిక వర్షం 2 శాతం మాత్రమే ఈ అవధిలో పొందుతుంది. అందువలన చలికాలం భారతదేశంలో తక్కువ వర్షం కురిసెడి అవధి అవుతుంది.




### వర్ష పంపకం (వర్ష పాతం):

భారతదేశంలో సామాన్యంగా నైఋతి మాన్సూన్ పవనాల కాలం లో వర్షం కురుస్తుంది. భారతదేశం ఏడాదిపొడవునా (అన్ని కాలాల్లో) వర్షం పొందుతుంది. దేశ సరాసరి వర్షపాతం 118 సెం.మీ.లు అయితే, వివిధ కాల్లాలో వేర్వేరు ప్రదేశాలలో వర్షం కురుస్తుంది. అంతేగాక

@KTBS NOT TO BE REPUBLISHED

వర్ష పాతం ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వ్యత్యాసం ఉంటుంది. వర్షపాతం ఆధారంగా భారతదేశాన్ని మూడు విభాగాలుగా విభజించవచ్చు.

**1. తక్కువ వర్ష ప్రదేశం :** ఈ ప్రదేశంలో ఏడాదికి సుమారు 50 సెం.మీ. కంటే తక్కువ వర్షం కురుస్తుంది. రాజస్తాన్‌లోని థార్ ఎడారి మరియు దానికి పొందుకొని యున్న పంజాబ్, హరియాణ గుజరాత్‌లోని కచ్ ప్రదేశం, జమ్ము మరియు కాశ్మీర్ మహారాష్ట్రలోని తూర్పుభాగం, కర్నాటకలోని మధ్యభాగం (ఒళనాడు) తక్కువ వర్షం కురిసెడి మండలం. రాజస్థాన్‌కు చెందిన జైసల్మేర్ జిల్లాలోని 'రూయిల్లి' (Ruyli) లో వార్షిక సరాసరి వర్షం 8.3 సెం.మీ అది భారతదేశంలో చాలా తక్కువ వర్షం కురిసెడి ప్రదేశం.

**2. సాధారణ వర్షపాత ప్రదేశం :** అక్కడ ఏడాదికి సుమారు 50 నుండి 250 సెం.మీ. వర్షం కురుస్తుంది. ఈ భాగం చాలా తక్కువ మరియు చాలా ఎక్కువ ప్రదేశాలను వదలి మిగిలిన భారతదేశంలోని అన్ని భాగాలను కూడియుంటుంది.

**3. అధిక వర్ష ప్రదేశం :** ఏడాదికి సుమారు 250 సెం.మీ. కంటే ఎక్కువ వర్షం కురిసెడి భాగాలను అధిక వర్షం కురిసెడి ప్రదేశాలుగా గుర్తిస్తారు. పశ్చిమ కనుమల పశ్చిమ ం భాగం, అస్సాం మరియు ఇతర తూర్పు రాష్ట్రాలు అలాగే పశ్చిమ కనుమల పశ్చిమ భాగం, అస్సాం మరియు ఇతర తూర్పు రాష్ట్రాలు అలాగే పశ్చిమ బెం గాల్ ఈ వలయం (మండలం) లో చేరుతాయి. మేఘాలయలోని మాసిన్ రామ్‌లో దేశంలోనే అత్యధిక వర్షం కురుస్తుంది. అది ప్రపంచంలోనే చాలా ఎక్కువ వర్షం నమోదు కాబడింది. దేశ ఆర్థికాభివృద్ధి మీద శీతోష్ణస్థిత అధిక ప్రభావం చూపుతుంది. భారతదేశ ప్రజల ప్రధాన ఉద్యోగం వ్యవసాయం అయినందువలన నైరుతి మాన్సూన్ పవనాలు ఒకరరంగా దేశ వ్యవసాయాన్ని నియంత్రిస్తాయి. ఈ వర్షం విఫలమైనచో కరువు వస్తుంది. చాలా ఎక్కువ వర్షం కురిసినచో వరదలు ఏర్పడి ప్రాణహాని మరియు ఆస్తిపాస్తులకు హాని కలుగుతుంది. అందువల్లనే భారతదేశ వ్యవసాయాన్ని 'మాన్సూన్ జతలో' ఆడెడి జూదం' అని అంటారు.

**మీకిది తెలిసుండనీ!**
ఈ సంవత్సరం మీ తాలూకాలో వర్షా కాలంలో కురిసిన వర్షపాతాన్ని తెలుసుకోండి.
మీ తాలూకాలో ఈ సంవత్సరం ఉన్నటువంటి శీతోష్ణస్థితి లక్షణాలను మీ స్నేహితులతో చర్చించండి.

NOT TO BE REPUBLISHED ©KTBS

## అభ్యాసాలు

**I. ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. దేశంలోనే చాలా ఎక్కువ ఉష్ణోగ్రత కల్గిన ప్రదేశం ______________ .

2. స్థానిక ఉష్ణోగ్రత మరియు తీవ్ర వరదల నుండి ఏర్పడు వర్షం ____________.

3. భారతదేశంలో చాలా తక్కువ వర్షం కురిసెడి ప్రదేశం ____________.

4. భారతదేశంలోనే చాలా ఎక్కువ వర్షం కురిసెడి ప్రదేశం ____________.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

5. భారతదేశం ఏ రకం శీతోష్ణ స్థితి కలిగియుంది?

6. మాన్సూన్ పవనాలు నిర్గమన కాలంలో భారత దేశంలో ఆవర్తనా గాలులున ఏర్పడటానికి కారణాలేవి ?

7. భారతదేశ శీతోష్ణస్థితి మీద ప్రభావం చూపెడి అంశాలేవి?

8. భారతదేశం వ్యవసాయం 'మాన్సూన్ పవననాలతో ఆడెడి జూదం' అయింది. చర్చించండి.

**III. జతపరచి రాయండి :**

| 'అ' | 'ఆ' |
|---|---|
| i) కాలబైసాకి | ఎ) ఉత్తర ప్రదేశ |
| ii) ఆండీస్ | బి) కర్నాటక |
| iii) కాఫీ తుంపర | సి) కేరళ |
| iv) మామిడి పంట | డి) రాజస్థాన్ |
| | ఇ) పశ్చిమ బెంగాల్ |

@KTBS NOT TO BE REPUBLISHED

**III. కార్యాచరణం :**

1. భారతదేశ భూపటం గీచి, వర్షం పంపకాన్ని గుర్తించండి.

**IV. కార్య యోజనం.**

1. మీరు నివసిస్తున్న ప్రదేశంలో ఋతువులలో కలిగెడి మార్పుల గురించి మీ ఉపాధ్యాయునుండి తెలుసుకుని కార్యయోజనం చేపట్టండి.

W2L6E3

అధ్యాయం-12

# భారత దేశ మట్టి

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- భారతదేశంలోని మట్టి రకాలు మరియు పంపకం
- మట్టికోత మరియు కోతకు కారణాలు
- మట్టి కోత పరిణామాలు
- మట్టి సంరక్షణ మరియు నిర్వహణ

### అర్థం మరియు ప్రాముఖ్యత

మట్టి సహజ వనరులలో ఒకటి అయింది' భారతదేశం వివిధ రకాల మట్టి కల్గియుంది. దానికి ముఖ్య కారణా లేవనగా, అవి ఉత్పత్తియైన మూల శిలలు మరియు శీతోష్ణస్థితుల వ్యత్యాసం అవుతుంది. కొన్ని రకాల మట్టి వివిధ కృత్యాల వలన సాగించబడి పోగుచేయబడింది. మట్టి మొక్కలు మరియు జంతువుల ''క్రుళ్ళిన జైవి కాంశాల''తో కూడియుంది. భారతదేశంలో కనబడు మట్టిని ఆరు ప్రముఖ రకాలుగా విభజించబడింది. అవి: 1. ఒండ్రుమట్టి 2. నల్లరేగడి మట్టి, 3. ఎర్ర మట్టి, 4. ల్యాటరైట్ మట్టి, 5. ఎడారి మట్టి, 6. పర్వత మట్టి.

**1. ఒండ్రుమట్టి :** నదులుపర్వతప్రదేశాలనుండికొట్టుకొనితెచ్చిపోగుచేయబడినమట్టిని ఒండ్రుమట్టి అంటారు. భారతదేశంలో ఈ మట్టి ఇతర అన్ని రకాల మట్టి కంటే అధిక విశాలమైన ప్రదేశంలో వ్యాపించియుంది. ఈ మట్టి సుమారు 7.7 దశలక్షల (మిలియన్). చ.కి.మీ.ల ప్రదేశం లో కనబడుతుంది. అది ఉత్తర ప్రదేశ్, బిహార్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, పంజాబ్, హరియాణ, అస్సాం రాష్ట్రంలోని బ్రహ్మపుత్రాలోయ భాగాన్ని ఆవరించింది' అంతేగాక నర్మదా మరియు తపతి నదుల లోయలు, ద్వీపకల్ప పీఠభూమికి రెండు వైపులగల తీర ప్రాంతాలు కూడా ఒండుమట్టిలో నిర్మాణమయ్యాయి. గోధుమ, వరి, చెరకు, ప్రత్తి మరియు జనుము ఈ ప్రదేశాలలో పండెడి పంటలు.

**2. నల్ల రేగడి మట్టి :** నల్లరేగడి మట్టిని 'రేగూర్' మట్టి అనికూడా పిలుస్తారు. ఈ మట్టి ప్రతి పంటకు అనుకూలంగా ఉండటం వలన 'ప్రత్తి పండెడి మట్టి' అని కూడా పిలుస్తారు. అది సుమారు 5.46 లక్షల చ.కి.మీ. ల ప్రదేశంలో కనబడుతుంది. నల్లరేగడి మట్టి ప్రదేశాన్ని ''డెక్కన్ ట్రాప్'' అని కూడా పిలుస్తారు. ఈ మట్టి అగ్నిశిలల శిథిలీకరణం వలన ఉత్పత్తి అయింది. ఇందులో బంకమట్టి కణాలు ఎక్కువగా కనబడుతాయి. ఈ మట్టి సారవంతంగా ఉండి, తేమను పట్టి ఉంచుకోవడానికి సమర్థవంతంగా ఉంటుంది. అది మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్,

@KTBS NOT TO BE REPUBLISHED

ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమభాగం మరియు ఉత్తర కర్నాటకలో ఎక్కువగా కనబడుతుంది. ఈ మట్టి ఇనుము, సున్నం, మెగ్నీషియమ్ కార్బోనేట్‌లను అధిక మొత్తంలో కల్గియుంది. అది మెట్ట వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుంది. ప్రత్తి, బొన్నలు, గోధుమలు, ఉల్లి, మిరప పొగాకు, నూనెగింజలు, నిమ్మ, ద్రాక్షి ఈ మట్టిలో పండెడి ప్రధాన పంటలు.




**3. ఎర్రమట్టి :** ఎర్రమట్టి ద్వీపకల్ప పీఠభూమిలో ఎక్కువ విస్తారంగా వ్యాపించిన మట్టి రకం. అది సుమారు 5.18 లక్షల చ.కి.మీ. ల భూప్రదేశంలో కనబడుతుంది. అది దక్షిణంలో కన్యాకుమారి నుండి ఉత్తరంలో మధ్యప్రదేశ్‌లోని ఝూన్సి వరకు వ్యాపించింది. పశ్చిమంలో గుజరాత్‌లోని కఛ్ ప్రదేశం నుండి తూర్పున జార్ఖండ్‌లోని రాజమహల్ కొండల వరకు వ్యాపించింది. ఎర్రమట్టిలో పండించబడుతున్న ప్రధాన పంటలేవనగా రాగి, పొగాకు, మరియు నూనె గింజలు అలాగే నీటి పారుదల సౌకర్యంగల ప్రదేశాలలో వరి, చెరకు, ప్రత్తి మొదలగునవి పండిస్తారు.

**4. ల్యాటరైట్ (గరుగు)మట్టి :** ల్యాటరైట్ మట్టి సామాన్యంగా 200 సెం.మీ. కంటే అధిక వర్షం కురిసెడి ప్రదేశాలలో నిర్మాణమైంది. అధిక వర్షం వలన మట్టిలోగల లవణాంశాలు కొట్టుకుపోయి కేవలం ఇనుము (ఐరన్) ఆక్సైడ్ మరియు అల్యూమినియమ్‌లు మాత్రమే పైపొరలో మిగిలి వుంటాయి. దాని వలన ఈ మట్టి ఎరుపు రంగు కలిగియుంటుంది. వర్షపునీరు లవణాలను కరిగించి ద్రావణం రూపంలో భూమికి చాలా లోతువరకు సాగించబడి ఉంటుంది. అందువలన పైపొరలోని మట్టిలో నీటిలో కరగని ఇనుము ఆక్సైడ్ మరియు అల్యూమినియం మాత్రమే కనబడుతాయి. ల్యాటరైట్ మట్టిలో సారవంతమైన చాలా తక్కువ నత్రజని, లవణాల కొరతను ఈ మట్టిలో చూడవచ్చు. పశ్చిమ కనుమలు, వింధ్య, సాత్పుర మరియు రాజమహల్ కొండలు అలాగే పూర్వాంచల్ ప్రదేశాలలో ఈ మట్టి విస్తారంగా వ్యాపించింది. అది కాఫి, టీ మొదలగు తోటల పెంపక పంటలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**5 ఎడారి (ఇసుక) మట్టి :** చాలా తక్కువ వర్షం మరియు అధిక ఉష్ణోగ్రతగల ప్రదేశాలలో ఇసుకమట్టి నిర్మాణమవు తుంది. ఈ మట్టి ఎరుపు, గోధుమ రంగు కలిగి యుంటుంది. కణాల మధ్య అధిక రంధ్రాలు ఉండటం వలన నీరు నిలబడకుండా తీవ్రంగా ఇంకిపోతుంది. త్వరగా ఆర్ద్రత తగ్గుతుంది. భారత దేశంలో ఈ మట్టి సుమారు 1.4 లక్షల చ.కి.మీ. ప్రదేశంలో వ్యాపించి ఉంది. ఈ మట్టిలో సజ్జలు, ఖర్జూరాలు మొదలగునవి పండించవచ్చు. భారతదేశ వాయువ్యభాగం లోని రాజస్తాన్, పంజాబ్ మరియు హరియాణ రాష్ట్రాలలో మరియు పశ్చిమ గుజరాత్‌కు చెందిన కచ్ ప్రదేశం మరియు ఆరావళి పశ్చిమ భాగంలో వ్యాపించ బడింది.

**6. పర్వత మట్టి :** క్రుళ్ళిన జైవికాంశాలను పెద్ద మొత్తంలో ఈ మట్టి కల్గియుంది. పర్వతాలలో నిర్మాణమైన ఈ మట్టి ఏటవాలు నుండి మైదానాలకు దిగజారి వస్తుంది. ఇది నత్రజని, సేంద్రీయ అవశేషాలను ఎక్కువగా కల్గియుంటుంది. కాఫి, తేయాకు (టీ) సాంబారు పదార్థాలు మరియు పండ్లకు అనుకూలంగా ఉంటుంది. హిమాలయ పాద కొండలు, జమ్ము మరియు కాశ్మీర్, హిమాచల ప్రదేశ్, ఉత్తరాఖండ్, బిహార్, పశ్చిమ బెంగాల్ మరియు ఇంకా ఇతర పర్వత ప్రదేశాలలో ఈ మట్టి వ్యాపించియుంది.

**మట్టి కోత :**

భూ ఉపరితలంలో కనబడు వదులైన పొరలు వివిధ నైసర్గిన శక్తులనుండి స్థళాంతరం చెందిన క్రియనే 'మట్టి కోత' లేదా 'భూకోత' అని పిలుస్తారు. ప్రవహించు నీరు, గాలి సముద్ర అలలు మొదలగునవి మట్టి కోతకు ప్రధానకారణాలు.



©KTBS NOT TO BE REPUBLISHED

**మట్టి కోతకు కారణాలు :**

మట్టి కోత దేశ ప్రధాన సమస్యలలో ఒకటి, ఇది ఇటీవలి సంవత్సరాలలో ఎక్కువైంది. దీనికి ముఖ్యకారణ లేవనగా 1) అటవీ నాశనం, 2) అతిగా మేపడం, 3) అవైజ్ఞానిక వ్యవసాయం, 4) అధిక నీటి పారుదల వినియోగం మొదలగునవి. 5) వేగంగా ప్రవహించే నీరు మరియు వరదలు, 6) ఇటుకలు, పెంకులు మరియు కుండల తయారీలో పై మట్టి అతిగా వినియోగించడం.

**మటికోత యొక్క పరిణామాలు :** మట్టికోత అనేక సమస్యలకు కారణమవుతుంది. వాటిలో ముఖ్యమైనవి. ఏవనగా,

1) మట్టి కోత వలన నదులలో పూడిక నిండుకొని వరదలు ఏర్పడతాయి,

2) నదుల ఒడ్డున పూడిక నిండటంవలన నదులు తమ ప్రవాహమార్గాన్ని మార్చుతాయి.

3) జలాశయాలు, చెరువులలో పూడిక నిండు కోవడం వలన వాటి నీటి నిల్వ సామర్థ్యం తక్కువ అవుతుంది.

4) మట్టికోత వలన భూమిలో ఇంకెడి నీటి ప్రమాణం తక్కువ అవుతుంది.

దానివలన స్వాభావిక బుగ్గలు ఎండిపోతాయి. భారతదేశం వ్యవసాయ ప్రధానదేశం. అందువలన మట్టికోత వ్యవసాయ ఉత్పత్తుల మీద ఎక్కువ పరిణామం చూపుతుంది. అందువలన సారవంతం ఉత్పాదనను రక్షించడానికి మట్టి కోతను అరికట్టాల్సిన అవసరం ఉంది.

**మట్టి సంరక్షణ మరియు నిర్వహణ :**

మటి కోతను అరికట్టడం, దాని సారవంతాన్ని కాపాడటమే ''మట్టి సంరక్షణ''. దానితోపాటు సారవంతం తగ్గకుండా సుస్థిర విధానంలో మట్టిని వినియోగించి నిరంతరంగా పంటల ఉత్పాదనను పొందడమే ''మట్టి నిర్వహణ'' దేశ వ్యవసాయ ప్రణాళికలలో దీనికి ప్రాముఖ్యత ఇవ్వబడినది మట్టికోతను అరికట్టెది చాలా విధానాలున్నాయి. వాటిలో ముఖ్యమైన ఏవనగా,

1. ఏటవాలుకు అడ్డంగా దున్నడం,

2. అర్థ వరుసలు నిర్మించడం,

3. దశ దశలుగా వ్యవసాయ క్షేత్రాలు నిర్మాణం.

4. అటవీ నాశనాలను అరికట్టడం, అడవుల పెంపకాలను ప్రోత్సహించడం.

@KTBS NOT TO BE REPUBLISHED

5. అడవుల నాశనాన్ని అరికట్టడం.

6. అతిగా మేయుటను నియంత్రించడం

7. నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించడం,

8. చెక్ డ్యాంల నిర్మాణం మొదలగునవి.

**మీకిది తెలిసుందనీ :**

- మట్టి ఒక సహజ వనరు, అది దేశ ప్రముఖ సంపద, అతి సూక్ష్మ కణాలతో వేదిన మట్టిని బంక(clay) మట్టి అని పిలుస్తారు.
- ఇసక మట్టి చాలా మందపు కణాలతో కూడియుంటుంది.
- మట్టి ఉత్పత్తి కణనిర్మాణం, రసాయన సంయోజనం, వాటి మార్పులు మొదలగువాటి అధ్యయనాన్ని మట్టి శాస్త్రం (Pedology) అని పిలుస్తారు.

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. నదులు, పర్వత ప్రదేశాల నుండి కొట్టుకొని తెచ్చిన మట్టిని ____________ అని అంటారు.

2. నల్ల రేగడి మట్టి ప్రదేశాన్ని ____________ అని కూడా అంటారు.

3. రాజస్తాన్‌లో ____________ మట్టి ఎక్కువగా కనబడుతుంది.

4. భారతదేశంలో చాలా విశాలమైన ప్రదేశంలో వ్యాపించిన మట్టి ____________ .

5. రాగులు మరియు నూనెగింజలు పండించడానికి ____________ మట్టి అనుకూలంగా ఉంటుంది.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

6. భారతదేశంలో కనబడు ముఖ్యమైన మట్టి రకాలేవి?

7. ఉత్తర మైదాన ప్రదేశంలో ఏ మట్టి కనబడుతుంది?

©KTBS NOT TO BE REPUBLISHED

8. మట్టి సంరక్షణ అనగానేమి? దాని విధానాలను పట్టీ చేయండి.

9. మట్టికోత అనగానేమి? దానివలన ఏర్పడు పరిణామాలను సేకరించండి.

10. హిమాలయ పర్వతాలలో ఏ రకం మట్టి కనబడుతుంది?

## IV. కార్యాచరణాలు :

1. మీ తాలూకా వ్యవసాయ సహాయ నిర్దేశకుల కార్యాలయం లేదా రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి, వివిధ రకాల నమూనా మట్టిని పట్టీ చేసి, వాటి ఉపయోగాలు తెల్పండి.

2. పెంపుడు జంతువులను మేపడం వలన మట్టి కోత కావడానికి అవకాశముందా? దాని గురించి మీ ఉపాధ్యాయులతో చర్చించండి.

## V. కార్య యోజనం.

1. మీ ఇంటి చుట్టుప్రక్కల లేదా పొలంలోని కొంత మట్టిని తీసుకొని, ఉపాధ్యాయుల సహాయంతో మట్టి పరీక్షా కేంద్రంలో పరీక్షించండి. ఆ మట్టి ఏ పంటకు అనుకూలమో తెలుసుకోండి.

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 13

# భారతదేశ అరణ్య సంపద

U1W5X6

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- భారతదేశ అడవులు రకాలు, పంపకం.
- అటవీ సంరక్షణ, సంరక్షణా విధానాలు.
- వన్య ప్రాణుల అభయారణ్యాలు, జాతీయ ఉద్యానవనాలు.
- జీవావరణ మండలాలు (జైవిక సంరక్షణా వలయాలు).

ఒక ప్రదేశంలో ప్రకృతివరంగా పెరిగిన వృక్షజాలాలన్నింటిని (సస్య సమూహం) అడవులు లేదా అరణ్యాలు లేదా సహజ వృక్షజాలం అని అంటారు. అవి నైసర్గిక పరిసరంలోని ఇతర అంశాలైన ఉష్ణోగ్రత, వర్షం, భూస్వరూపం, మట్టి మొదలగువాటి నుండి ఎక్కువ ప్రభావితం అవుతాయి. భారతదేశం 2021 నాటి (ISFR-India State of Forest Report) ప్రకారం భారతదేశం 7,13,789 హెక్టార్లంత అటవీ ప్రదేశం కలిగియుంది. అది భారతదేశ భౌగోళిక క్షేత్రంలోని 21.02 శాతం భూభాగం అడవులతో కూడియుంది.

భారతదేశం చాలా విశాలమైన దేశమైయుండి, వివిధ రకాల నైసర్గిక పరిసరాలతో కూడి ఉండటంవలన అది కలిగియున్న సహజ వృక్షజాలంలో అనేక రకాలు చూడవచ్చు. వాటిని ఆరు ప్రధాన రకాలుగా విభజించవచ్చు. అవి ఏవనగా – 1.నిత్యహరిద్వర్ణ అడవులు 2. ఆకురాల్చేడి మాన్సూన్ అడవులు 3. ఉష్ణమండల పచ్చిక బయళ్ళ అడవులు 4. మ్యాంగ్రోవ్ అడవులు, 5. ఎడారి అడవులు మరియు 6. హిమాలయ ఆల్పైన్ అడవులు.

**1. నిత్యహరిద్వర్ణ అడవులు :** భారతదేశంలో నిత్య హరిద్వర్ణ అడవులు 250 సెం.మీ. కంటే ఎక్కువ వర్షం కురిసెడి, 900 మీ. కంటే తక్కువ ఎత్తు కల్గిన ప్రదేశాలలో చూడవచ్చు. ఈ రకం అడవులు పశ్చిమ కనుమలు, ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, మేఘాలయ, త్రిపుర, మణిపూర్, నాగాల్యాండ్ మరియు అండమాన్ నికోబార్ అలాగే లక్షదీవులలో కనబడుతాయి. భారతదేశంలో నిత్యహరిద్వర్ణ అడవులు సుమారు 2.6 లక్షల హెక్టార్ల ప్రదేశంలో వ్యాపించాయి. ఈ ప్రదేశంలో వృక్షజాలం ఏడాది పొడవునా పచ్చగా ఉండటం వలన, వాటిని 'నిత్యహరిద్వర్ణ' లేదా 'సరా పచ్చగా ఉండు' అడవులు అని అంటారు.

**2. ఆకు రాల్చేడి మాన్సూన్ అడవులు :** ఈ రకం అడవులు భారతదేశంలో చాలా ఎక్కువ విస్తారంగా వ్యాపించాయి. అవి 75 నుండి 250 సెం.మీ. వర్షం కురిసెడి ప్రదేశంలో విస్తారంగా వ్యాపించాయి . అవి భారతదేశ 66.50 శాతం మొత్తం అడవిలో వ్యాపించాయి. భారతదేశం మాన్సూన్ శీతోష్ణస్థితి కలిగియుండుట వలన ఈ రకం అడవులు విస్తారంగా వ్యాపించాయి. అవి సంవత్సరంలో నిర్దిష్ట పొడి వాతావరణ ఋతువులో ఆకులు రాల్చడం రూఢీ చేసుకోవడం వలన, వాటిని ఆకురాల్చేడి మాన్సూన్ అడవులు అంటారు.

©KTBS NOT TO BE REPUBLISHED

**3. ఉష్ణమండల పచ్చిక బయళ్ళ అడవులు :** భారతదేశంలో 60 నుండి 75 సెం.మీ. వర్షం కురిసెడి ప్రదేశాలలో పచ్చిక బయళ్ళ వృక్షజాలం ప్రధానంగా కనబడుతుంది. ఈ మండలాలలో ఎత్తైన గడ్డి, అక్కడక్కడ కురుచ (పొట్టి) జాతి వృక్ష జాలం 'కనబడుతుంది' దఖ్ఖన్ పీఠభూమి కేంద్ర భాగం, ఆరావళి పర్వతాల పశ్చిమంలోగల థార్ ఎడారి భూమి అంచు మండలాలు ఈరకం వృక్షజాలం కలిగియున్నాయి, బబూల్, శిషమ్, సభాయ్ గడ్డి మొదలగునవి అక్కడ పెరుగుతాయి.



©KTBS NOT TO BE REPUBLISHED

**4. మ్యాంగ్రోవ్ అడవులు :** తీర ప్రాంతాల తగ్గుమండలాలు సముద్రం ఉబ్బు(పొంగు) కాలంలో నీటితో ఆవరించబడతాయి. ఈ అడవులు ఇలాంటి నదీ పరివాహక (ముఖజ) భూములు, నదీ ప్రవాహం తగ్గు ప్రదేశాలలో కనబడుతాయి. గంగానది, మహానది, గోదావరి, కృష్ణానది పరివాహక భూములలో కనబడుతాయి. గంగానది పరివాహక భూమిలో సుందరి అని సుందరి వృక్షాలు విపరీతంగా ఉండుట వలన ఆ ప్రదేశాన్ని **'సుందర్బన్'** అని అంటారు. ఈ అడవుల క్షేత్రం దేశంలో 4.992 వేల చ.కి.మీ అంత ఉంటుంది.

**5. ఎడారి అడవులు :** ఈ అడవులు సాధారణంగా వార్షిక 50 సెం.మీ కంటే తక్కువ వర్షం కురిసెడి ప్రదేశాలలో కనబడుతాయి. రాజస్తాన్‌లోని థార్ ఎడారి దానికి పొందుకొనియున్న పంజాబ్, హర్యానా, గుజరాత్ రాష్ట్రాల కొన్ని భాగాలలో ఈ అడవులు ఉన్నాయి ఈ వృక్షజాలం లోతైన వేర్లు కలిగియుండి, పొట్టి జాతి వృక్షజాలం, ముళ్ళ కంపలతో కూడియుంటాయి.

**6. హిమాలయ ఆల్పైన్ అడవులు :** హిమాలయ పర్వతాలలో వివిధ రకాల అడవులు కనబడుతాయి ఎందు కనగా ఎత్తు పెరిగే కొద్దీ ఉష్ణ మండలం నుండి ధ్రువ ప్రాంతం వరకు శీతోష్ణస్థితులను ఈ పర్వతాలలో చూడవచ్చు, శీతోష్ణస్థితికి అనుగుణంగా వివిధ రకాల వృక్షజాలం అక్కడ కనబడుతాయి. అక్కడ పెరిగెడి ప్రధాన వృక్షా లేవనగా సాల్, బైరా, టూన్, సిల్వర్, స్ప్రూస్, లారెల్ మొదలగు సూదీమొనలాంటి అడవులు ప్రధానంగా పెరిగియుంటాయి.

**కార్యాచరణం :**
మీ ఊరి చుట్ట ప్రక్కల ఉన్నాటువంటి వృక్షాలతోపు మరియు పరిసరాల గురించి పెద్దలనుండి వివరాలు పొంది ప్రస్తుతం అక్కడ జరిగిన మార్పులను గమనించండి.

**అడవుల పంపకం :**

ఏదైనా ప్రదేశం అనుకూలకరమైన పర్యావరణం కలిగియుండటానికి 33శాతం అరణ్య క్షేత్రం కలిగియుండాలని శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. భారతదేశం కలిగియున్న అడవుల వైశాల్యం దేశ మొత్తం క్షేత్రంతో పోల్చినచో చాలా తక్కువ. రాష్ట్రాల వారిగా అడవుల క్షేత్రాన్ని విశ్లేషించినప్పుడు మధ్యప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో ఉండగా, హరియాణ రాష్ట్రం చివరి స్థానం లో ఉండి, కర్నాటక 6వ స్థానంలో ఉంది.

**అడవుల ప్రాముఖ్యత :** అడవులు చాలా ఉపయోగకరమైన వనరులైయుండి మానవుడు మరియు పర్యావరణానికి చాలావరకు ఉపయోగకరంగా ఉన్నాయి. అడవుల ఉపయోగాలు కింది విధంగా ఉన్నాయి.

1) శుభ్రమైన గాలి, ఆహారం మరియు మేతను సమకూర్చుతాయి.
2) ఉత్తమ వర్షం కురిపించడానికి సహాయపడుతాయి.
3) మట్టికోతను నియంత్రిస్తాయి.
4) జంతువులు, పక్షులకు ఆశ్రయ నిలయాలయ్యాయి.
5) ఔషధ మొక్కలకు మూలాలయ్యాయి.
6) పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి.
7) ఉద్యోగావకాశాలు ఒదిగిస్తున్నాయి.

© KTBS NOT TO BE REPUBLISHED

8) జైవిక పర్యావరణ సమతోలనాన్ని కాపాడుతున్నాయి.

**అడవుల సంరక్షణ :** అడవులను మానవులు, జంతువులు మరియు ప్రకృతి విపత్తుల నుండి కాపాడటాన్నే ''సంరక్షణ'' అని అంటారు. భారత దేశంలో అడవుల క్షేత్రం నిరంతరం గా తగ్గుముఖం పడుతోంది. వ్యవసాయ విస్తరణ, పాడిపరిశ్రమ, రోడ్లు, రైలు మార్గాలు, నీటి పారుదల ప్రణాళికల నిర్మాణం, కార్చిచ్చు (అడవులు కాలిపోవడం), గనులు మొదలగునవి అటవీ నాశనానికి ముఖ్య కారణాలు. అందువలన అడవులను రక్షించడం చాలా ముఖ్యం. దాని కొరకు కొన్ని సంరక్షణా విధానాలు చేయవలసి ఉంది.

**సంరక్షణా విధానాలు:** కార్చిచ్చు (అడవులు కాలిపోవడం) ను కల్గించు ఘర్షణా వృక్షాలను తొలగించడం; అటవీ వృక్షాలకు తగిలెడి రోగాలను నియంత్రించడం, మొక్కలు నాటడం, విత్తనాలు చల్లడం, చట్టవ్యతిరేకంగా వృక్షాలు నరకడాన్ని నియంత్రించడం, అడవులలో పెంపుడు జంతువులు మేపడాన్ని నియంత్రించడం. సర్వజనులను మొక్కలు నాటడాన్ని ప్రోత్సహించడం మరియు వాటి ప్రాముఖ్యత గురించి అవగాహనమిచ్చి రక్షణకు ప్రేరేపించడం, సామాజిక అటవీ ప్రణాళికను త్వరితగతంగా విజయవంతంగా కార్యోన్ముఖం చేయడం.

**వన్యజీవుల అభయారణ్యాలు :** వివిధరకాల జంతువులను వాటి మూల స్థలంలోనే రక్షించడానికి వన్యజీవి అభయారణ్యాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి ఏవనగా ;

- **తమిళనాడు :** మధుమలై, కన్యాకుమారి
- **పశ్చిమ బెంగాల్ :** మహానంద, చప్రమరి
- **రాజస్తాన్ :** బస్సి, సవాయి, మాన్‌సింగ్
- **హరియాణ :** కలేసార్, నహర్
- **పంజాబ్ :** బీర్‌మోతిబాగ్, హరికె
- **ఆంధ్రప్రదేశ్ :** కొల్లేరు, కృష్ణా

**జాతీ ఉద్యానవనాలు :** భారతదేశంలో స్థాపించబడిన మొదటి జాతీయవనం ఏదనగా, ఉత్తరాఖండ్‌లోని జిమ్ కార్బెట్. జాతీయ ఉద్యానవనం.

1. కాజిరంగ జాతీయ ఉద్యానవనం – అస్సాం

2. సుందర్ బన్ జాతీయ ఉద్యానవనం – పశ్చిమ బెంగాల్

3. హజారి భాగ్ జాతీయ ఉద్యానవనం – జార్ఖండ్

@KTBS NOT TO BE REPUBLISHED

4 . గిర్ జాతీయ ఉద్యానవనం – గుజరాత్,

5. కన్హా జాతీయ ఉద్యానవనం – మధ్య ప్రదేశ్

6 . తడోబా జాతీయ ఉద్యానవనం – మహారాష్ట్ర

**జీవావరణ రిజర్వుడు ప్రదేశాలు (Biosphere Reserves) :**

భారతదేశం వృక్ష సమృద్ధితోపాటు జంతు సంపదలో వైవిధ్యత కూడి ఉంది. ఈ జీవావరణ వ్యవస్థలను కాపాడటానికి దేశంలో 18 జీవావరణ రిజర్వుడు ప్రదేశాలు సంరక్షించబడుతున్నాయి. వాటిలో ముఖ్యమైనవి – నీలగిరి, నందాదేవి, నోక్రెక్, గ్రేట్ నికోబార్, మన్నార్ ఖాతం, మానస్, సుందర్ బన్, సిమిలిపాల్, కాంచనగంగా, అమరకంటక, శీతల ఎడారి (హిమాచల ప్రదేశ్), పన్నా మరియు శేషాచలం, భారతదేశంలో మొట్టమొదట స్థాపించబడిన జీవావరణ రిజర్వుడు ప్రదేశం నీలగిరి జీవావరణ రిజర్వురు ప్రదేశం.

**మీకివి తెలిసుండనీ :**

- *భారతదేశంలో సుమారు 567 వన్యజీవుల అభయారణ్యాలు ఉన్నాయి..*
- *106 జాతీయ ఉద్యానవనాలు ఉన్నాయి*
- *122 వృక్షశాస్త్ర ఉద్యానవనాలు ఉన్నాయి.*
- *525 జంతు ప్రదర్శన శాలలు ఉన్నాయి.*

©KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. అస్సాం, మేఘాలయాలలో __________ రకం అడవులు కనబడుతాయి.
2. హిమాలయాల్లో __________ అడవులు కనబడుతాయి.
3. గంగానది పరివాహక భూప్రదేశాన్ని __________ అని అంటారు.
4. జిమ్ కార్బెట్ జాతీయ ఉద్యానవనం __________ రాష్ట్రంలో ఉంది
5. జాతీయ అరణ్య విధానం ప్రకారం అనుకూలకర పరిసరాలను పొందడానికి దేశంలో __________ అడవులు ఉండాలి.

**II. కింది ప్రశ్నలను గుంపులలో చర్చించి, జవాబులివ్వండి**

6. సహజ వృక్షజాలం అనగానేమి?
7. భారతదేశం కలిగియున్న అటవీ ప్రదేశ వైశాల్యం ఎంత?
8. భారతదేశంలొ కన బడు అడవుల రకాలు ఏవి?
9. భారతదేశంలో ఆకురాల్చేడి అడవుల లక్షణాలు మరియు పంపకాన్ని తెల్పండి.
10. అడవుల ప్రాముఖ్యతను తెల్పండి.
11. అడవుల నాశనానికి కారణాలను పట్టీ చేయండి.
12. అడవుల సంరక్షణ అనగానేమి? వాటి ప్రాముఖ్యత మరియు విధానాలు తెల్పండి.
13. దేశంలోని అడవుల సంరక్షణకు మీసలహాలివ్వండి.

**III. కార్యాచరణాలు :**

1. మీరు నివసించు ప్రదేశంలోని సహజ వృక్షజాలాన్ని తెల్పండి. అక్కడగల ముఖ్య వృక్షజాలం మరియు జంతుజాలాన్ని పట్టీ చేయండి.
2. మీరు చూసిన వివిధ వృక్షాల పేర్లు పట్టీ చేయండి.

**IV. కార్య యోజనాలు :**

1. వన్య జీవుల అభయారణ్యాలలో నివసించు జంతువుల చిత్రాలు సేకరించి. ఆల్బం తయారుచేయండి.
2. భారతదేశ భూపటంలో జీవావరణ నిల్వ ప్రదేశాలను గుర్తించండి.

©KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం-14

# భారతదేశ జలవనరులు

Q7Y4Q7

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- నీటి పారుదల ప్రాముఖ్యత
- నీటిపారుదల రకాలు.
- వివిధోద్దేశ నదీలోయ పథకాలు
- వర్షపునీటి నిల్వ (సంరక్షణ)
- భారతదేశ ప్రముఖ జల విద్యుచ్ఛక్తి పథకాలు
- జాతీయ విద్యుత్ గ్రిడ్ (విద్యుత్ జాలం)

నీరు ఒక ప్రముఖ జలవనరు అది మానవ ప్రాథమిక అవసరాలలో ఒకటి. దానిని నీటి పారుదల, జల విద్యుచ్ఛక్తి ఉత్పాదన, పారిశ్రామిక, గృహ వినియోగం, జలరవాణా మత్స్య పరిశ్రమ మరియు వినోద కార్యక్రమ ఉద్దేశాల కొరకు ఉపయోగించబడుతోంది. వరుసగా పెరుగుతున్న జనాభా అవసరాలు, దేశ సహజ సంపద యొక్క న్యాయ సమ్మత వినియోగం నీటి దృష్టివలన జలసంపద యొక్క అభివృద్ధి అవసరం ఉంది.

NOT TO BE REPUBLISHED @KTBS

నదులు, సరోవరాలు భూమి మీదగాల జల మూలాలు భూగర్భజల నీటి మూలాలేవనగా బావులు మరియు బుగ్గలు, వాటిలో నీటి లభ్యత ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ఒక కాలం నుండి మరొక కాలానికి వ్యత్యాసం కలిగియుంటుంది. భారతదేశంలో వర్షం అనిశ్చిత అసమాన మరియు నియతకాలికం అయినందువలన వ్యవసాయం చేయడానికి. కాలువలు, చెరువులు మరియు బావులు నీటి పారుదలను ఆధార పడ్డాయి'

నీటిపారుదల అనగా 'వ్యవసాయ భూమికి కృత్రిమంగా కాలువలు, బావులు, చెరువులను నీటి సరఫరా చేయడం. తక్కువ వర్షం కురిసెడి ప్రదేశాలు మరియు వ్యవసాయం అత్యంత ప్రధానంగాగల వెపులలో నీటి పారుదల చాలా అవసరం. నీటి పారుదల వ్యవసాయ పద్ధతి వ్యవసాయ చరిత్రలోనే ఒక గొప్ప సాధన దేశంలో వినియోగానికి లభించెడి మొత్తం జలసంపద ప్రమాణం గరిష్టంగా 141 దశలక్షల హెక్టార్ ప్రదేశానికి నీటి పారుదలను ఒదిగించవచ్చు. అయితే, అభివృద్ధిపరచిన నికర నీటిపారుదల రంగం 73 దశలక్షల హెక్టార్లు మాత్రమే. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో చాలా ఎక్కువ నీటిపారుదల రంగం కలిగియుంది.

**మీకిది తెలిసుండనీ :**

| | |
|---|---|
| వినియోగానికి యోగ్యమైన ఉపరితల జలవనరులు | **690 BCM** |
| వినియోగానికి యోగ్యమైన భూగర్భ జలవనులు | **433 BCM** |
| వార్షిక వినియోగం కోసం యోగ్యమైన జల వనరుల ప్రమాణం | **1123 BCM** |
| తలసరి నీటి లభ్యత | **1720.29 BCM** |

- BCM : బిలియన్ క్యూబిక్ మీటర్లు
- CUM : క్యూబిక్ మీటర్లు

**మీకిది తెలిసుండనీ**
భారతదేశం ప్రపంచంలో చాలా పెద్ద నీటిపారుదల రంగం కలిగియుంది చైనా రెండవ స్థానంలో ఉంది.

**నీటిపారుదల రకాలు :** భారతదేశం సహజ పర్యావరణ వైవిధ్యాలకు పేరుగాంచినది. దానికితోడు జలసంపద ఏ కాలంలో ఈ వ్యత్యాసాన్ని స్పష్టంగా చూడవచ్చు, అదేకాకుండా వ్యవసాయానికి కావలసిన నీటిపారుదల ప్రమాణం, వర్షపాతం, భౌగోళిక లక్షణాలు, పండే పంటలు, రూఢీలో గల వ్యవసాయ పద్ధతులు మొదలగు వాటిని అనుసరించి, వివిధ ప్రదేశాలలో వివిధరకాల నీటిపారుదల పద్ధతులు దేశమంతటా రూఢీలో ఉన్నాయి. వాటిని నీటిపారుదల మూలాధారంగా బావుల నీటిపారుదల, కాలువల నీటిపారుదల, చెరువుల నీటిపారుదలగా విభజించవచ్చు.

**1) బావుల నీటి పారుదల :** భారతదేశ ప్రముఖ నీటిపారుదల మూలాలలో బావుల నీటి పారుదల చాలా ముఖ్యమైనది. అది దేశంలో చాలా ఎక్కువ వ్యవసాయ రంగాలకు నీటిపారుదల సౌకర్యాలను ఒదిగించు విధానం. బావులను త్రవ్వి, తద్వారా భూగర్భ జలాలను బయటకు తీసి, వ్యవసాయానికి ఉపయోగించడమే బావుల నీటి పారుదల. బావుల నీటి పారుదలను తక్కువ వర్షం కురిసెడి భాగాలలో బావులనీటి పారుదల అవసరం. బావుల నిర్మాణం, నిర్వహణ సులభం చెరువులు, కాలువలు నీటిపారుదల సౌకర్యాలు లేని భాగాలలో బావుల నీటి పారుదల అవసరం. బావులను రెండు విధాలుగా విభజించడమైనది. అవి (1) తెరచిన బావులు (2) గొట్టపు బావులు

**తెరచిన బావులు :** ఇలాంటి బావులను వ్యవసాయ భూమికి సరైన స్థలాలలో త్రవ్వుతారు. వాటినుండి నీటిని మానవ శారీరక బలం, జంతువులు లేదా యంత్రాల సహాయంతో పైకితోడి పొలాలకు ఒదిగిస్తారు. ఇటీవల డీజల్ విద్యుత్ చాలనా యంత్రాలు మొదలగు విధానాలతో నీటిని బయటకు తీయబడుతోంది.

**గొట్టపు బావులు :** భారతదేశ బావుల నీటిపారుదలలో నేడు గొట్టపు బావుల పాత్ర చాలా ప్రధానం. మొత్తం బావుల నీటిపారుదల రంగంలో 59.70 శాతం మరియు దేశ మొత్తం నీటి పారుదల రంగంలో 33.70 శాతం గొట్టపు బావుల నీటిపారుదలకు లోబడియుంది.

**మీకిది తెలిసుందనీ.**
క్యూసెక్కులు (*cusecs*) : *Cubic feet per second* ప్రతి సెకనుకు ప్రవహించు ఘనపు అడుగల నీరు

**2) కాలువల నీటిపారుదల :** భారతదేశంలో రూఢీలోగల నీటి పారుదల పద్ధతులలో కాలువల నీటిపారుదల ముఖ్యమైనది. ప్రపంచంలో కాలువల నీటి పారుదల కలిగిన దేశాలలో భారతదేశం కూడా ప్రధానమైనది. విశాలమైన సాగుబడి భూమికి కాలువల నీటి పారుదలను సమ కూర్చాల్సివుంది. భారతదేశ సుమారు16.50 దల లక్షల హెక్టార్ల కాలువల నీటి పారుదల రంగం కలిగియుంది. అది దేశంలో బావుల తరువాత రెండవ ప్రధాన నీటి పారుదల మూలం. దీనిలో రెండు రకాలున్నాయి.

@KTBS NOT TO BE REPUBLISHED

1. వరదకాలువలు 2. శాశ్వతకాలువలు.

**మీకిది తెలిసుండనీ**
క్యూసెక్స్ : ప్రతి సెకెనుకు ఒక ఘన పుటడుగుకు సమానంగా ప్రవహించెడి నీటి ప్రమాణాన్ని క్యూసెక్స్ అంటారు.

**వరద కాలువలు :** ఎటువంటి ఆనకట్టలు కట్టకుండా నదులనుండి నేరుగా కాలువలు త్రవ్వబడుతాయి. నదులునిండి, ప్రవహించునప్పుడు ఈ కాలువల ద్వారా నీరు ప్రవహిస్తుంది. వాటిని ''వరద కాలువలు'' అంటారు.

**శాశ్వత కాలువలు :** నదులకు అడ్డంగా ఆనకట్టలు కట్టి, జలాశయాలను నిర్మించి, నీటిని నిల్వచేసి, వ్యవసాయ భూములకు నీటిని ఒదిగించడానికి త్రవ్వేడి కాలువలను శాశ్వత కాలువలు అని అంటారు. భారత దేశంలో ఉత్తర ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్తాన్, హర్యానా, బిహార్ రాష్ట్రాలలో ఈ కాలువల జాల(గ్రిడ్) వ్యాపించింది.

**కార్యాచరణం :**
మీకు సమీపంలోగల ప్రధాన చెరువులను పట్టీ చేయండి. చెరువులను సంరక్షించడానికి మీ సలహాలు తల్పిండి.

**3. చెరువుల నీటి పారుదల :** భారతదేశంలో చెరువుల నీటి పారుదల పురాతన కాలం నుండి కూడా రూఢీలో ఉంది. ఝరి, వంకలు, వాగులు ప్రవహించు ఏటవాళ్ళను అడ్డంగా కట్టలు నిర్మించి, నీటిని నిల్వ చేసిన నీటిని తూముల ద్వారా, చిన్న కాలువల ద్వారా వ్యవసాయ భూమికి సరఫరా చేస్తారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, కర్నాటకలలో చెరువుల నీటి పారుదల ఎక్కువగా కనబడుతుంది. ఇవే కాకుండా మధ్యప్రదేశ్, రాజస్తాన్, జార్ఖండ్, ఉత్తర్ ప్రదేశ్‌లలో చెరువు నీటి పారుదలను చూడవచ్చు.

@KTBS NOT TO BE REPUBLISHED

## వివిధోద్దేశ నదీలోయుల పథకాలు

భారతదేశం చాలా నదులు, లోయల పథకాలను నిర్మాణంచేసి కార్యోన్ముఖం చేసింది. నదీలోయలలో వాటి ఉపనదులను కలుపుకుని చాలా ఆనకట్టలు నిర్మింపబడ్డాయి. దానివలన ఆ నదీలోయలలోగల జలసంపద పెద్ద మొత్తంలో ఉపయోగించడానికి సాధ్యమవుతుంది' అంతేగాక నదీలోయల సమగ్ర అభివృద్ధి వనరులు పూర్తి వినియోగానికి నీటిని ఒదిగించడంతోపాటు ఇంకా ఇతర ఉద్దేశాలు కలిగియుంటాయి. వాటిని ''వివిధోద్దేశ నదీలోయల పథకాలు'' అని అంటారు ఈ పథకం ముఖ్య ఉద్దేశం (1) నీటిపారుదల ఒదిగించడం, (2) జల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడం (3) నదుల వరదలను నియంత్రించడం, (4) నౌకాయాన సౌకర్యాలు నిర్మాణం చేయడం, (5) గృహవినియోగం మరియు పరిశ్రమలకు నీటిని ఒదిగించడం (6) మట్టి కోతను నియంత్రించడం, (7) మత్స్య పరిశ్రమ అభివృద్ధి చేయడం, (8) అటవీ సంపదను వృద్ధిచేయడం.

**భారతదేశ కొన్ని ప్రధాన వివిధోద్దేశ నదీలోయల పథకాలు :**

**1. దామోదర నదీలోయ పథకం :** దామోదర పథకం స్వతంత్ర భారతదేశ మొదటి వివిధోద్దేశ నదీలోయ పథకం. అది బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు కలిసి చేపట్టిన పథకం. ఆ నది పశ్చిమ బెంగాల్‌లో వరదల వలన ప్రాణ మరియు ఆస్తికి అపారమైన హాని కల్గించేది. దానిని పశ్చిమ బెంగాల్ ''**కన్నీటి నది**'' అని అంటారు. ఆ నదినుండి కలిగే హానిని (నష్టం) అరికట్టడానికి ఈ పథకం చేపట్టడమైనది.

ఈ పథకం సుమారు 2495 కి.మీ. పొడవాటి కాలువల జాలం కల్గియుండి. సుమారు 4.5 లక్షల హెక్టార్ల భూమికి నీటిపారుదల సౌకర్యం ఒదిగించింది. తిలైయా, మైథాన్ కొనార్ మరియు పంచెట్ కొండలలో దామోదర మరియు దాని ఉపనదులకు ఆనకట్టలు నిర్మించడమైంది. బొకారో, చంద్రాపూర్, దుర్గాపూర్‌లలో థర్మల్ విద్యుత్ కేంద్రాలు నిర్మించడమైనది. ఈ పథకం వలన జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు లబ్ధిపొందాయి.

**2. భాక్రానంగల్ పథకం (ప్రాజెక్ట్) :** అది భారతదేశంలో చాలా ప్రముఖ నదీలోయల వివిధోద్దేశ పథకం. అది పంజాబ్, హర్యానా, రాజస్తాన్ రాష్ట్రాల సంయుక్త పథకం.

హిమాచల్‌ప్రదేశ్‌లోని భాక్రా మరియు నంగల్ అనుచోట సట్లెజ్ నదికి ఆనకట్టలు కట్టబడినవి. అది 3402 కి.మీ. పొడలైన కాలువల జాలం కలిగియుండి 14.6 లక్షల హెక్టార్ల భూమికి నీటి పారుదల సౌకర్యాలు ఒదిగిస్తున్నది. ఈ పథకం వలన ఢిల్లీ, హిమాచల ప్రదేశ్‌లు కూడా నీటి పారుదల, జలవిద్యుచ్ఛక్తి సౌకర్యాలు పొందాయి. దాని జలాశయాన్ని' **గోవింద సాగర్,** అని అంటారు.

**3. కోసి యోజన (పథకం) :** వరదలను నియంత్రించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం' కోసినదిని '**బిహార్ కన్నీటినది**' అని అంటారు. అది భారతదేశం, నేపాల్ దేశాల సంయుక్త పథకం. భారతదేశం మరియు నేపాల్ సరిహద్దులో వచ్చెడి. 'హనుమాన్ నగర్' అనుచోట కోసినదికి ఆనకట్ట నిర్మించడమైనది. ఈ పథకం సుమారు 8.75 లక్షల హెక్టార్ల, భూమికి నీటి పారుదల సౌకర్యం పొందాయి. దానినుండి ఉత్పత్తిచేయు విద్యుచ్ఛక్తిలో 50 శాతం నేపాల్‌కు ఒదిగించబడుతోంది.

**4. హిరాకుడ్ యోజన (పథకం):** ఒరిస్సాలోని సాంబాలపురం జిల్లా నుండి 10 కి.మీ. దూరంలో మహానదికి అడ్డంగా ఈ ఆనకట్ట నిర్మించబడింది. ఈ నదిని 'ఒరిస్సా కన్నీటి నది' అని అంటారు. హిరాకుడ్ 4801 మీ. పొడవు వుండి, భారతదేశంలోనే అత్యంత పొడవైన ఆనకట్ట. అది మొత్తం 2.54 లక్షల హెక్టార్ల భూమికి నీటిపారుదల సౌకర్యం ఒదిగిస్తోంది. దానివలన ఒరిస్సా, బిహార్, ఛత్తీస్ గడ్ రాష్ట్రాలు నీటిపారుదల మరియు జల విద్యుచ్ఛక్తి సౌకర్యాలు పొందాయి.

NOT TO BE REPUBLISHED @KTBS

**5. తుంగభద్రా పథకం :** నీటి పారుదల, జలవిద్యుచ్ఛక్తి ఉత్పాదన ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం. అది కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సంయుక్త పథకం. ఆ ఆనకట్టను విజయనగర జిల్లాలోని హోస్పేట దగ్గర మల్లాపురం అనుచోట తుంగభద్రానదికి అడ్డంగా నిర్మించడమైనది. ఈ జలాశయాన్ని **'పంపసాగరం'** అని కూడా అంటారు. అది ఆంధ్రప్రదేశ్ మరియు కర్నాటకలోని 5.50 లక్షల హెక్టార్ల, భూమికి నీటిపారుదల మరియు విద్యుచ్ఛక్తి ఒదిగిస్తున్నది.



NOT TO BE REPUBLISHED @KTBS

**6. నాగార్జున సాగర్ పథకం (ప్రాజెక్ట్) :** తెలంగాణలోని నందికొండ గ్రామం దగ్గర కృష్ణానదికి ఆ ఆనకట్ట నిర్మించబడింది. నీటి పారుదల, జల విద్యుచ్ఛక్తి ఉత్పాదన ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యం. అది సుమారు 8:30 లక్షల హెక్టార్ల భూమికి నీటి పారుదల సౌకర్యం ఒదిగిస్తున్నది.

**7. ఎగువ కృష్ణా పథకం :** ఈ పథకం(యోజన) కర్నాటకలోనే పెద్ద ప్రాజెక్ట్. అది విజయపురం, బాగలకోట, రాయచూరు, కలబురగి మరియు యాదగిరి గుల్బర్గా జిల్లాలకు నీటి పారుదల సౌకర్యం, త్రాగునీటి యోజన. దానిని విజయపురం జిల్లాలోని ఆలమట్టి దగ్గర కృష్ణానదికి అడ్డంగా ఆనకట్ట నిర్మించబడింది. దానినుండి లాల్ బహదూర్ శాస్త్రి జలాశయం నిర్మించబడింది. అలాగే నారాయపూర్ దగ్గర మరొక ఆనకట్ట నిర్మించబడింది. దాని జలాశయం పేరు బసవసాగర, వీటి నుండి మొత్తం 6.47 లక్షల హెక్టార్ల భూమికి నీటిపారుదల సౌకర్యం ఒదిగించబడింది మరియు ఇటీవల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేస్తున్నారు.

**8. నర్మదాలోయ పథకం :** ఈ ప్రాజెక్ట్ ప్రారంభం నుండి కూడా వివాదాలు ఏర్పడినందున నర్మదానది నీటి వివాదవు మండళిని నియమించి, మధ్యప్రదేశ్ మరియు గుజరాత్ రాష్ట్రాల మధ్య ఆ నదికి అడ్డంగా నిర్మించిన ఆనకట్ట నీటి పంపక వివాదాన్ని తీర్మానించబడింది. మొత్తం 23 ఆన కట్టలు కలిగియున్న నర్మదా పథకాలు ప్రధానమైనవి. ఆ ఆనకట్టల నుండి ఉత్తర గుజరాత్, రాజస్తాన్, మహారాష్ట్రలోని కొన్ని భాగాలు నీటి పారుదల మరియు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు పొందాయి.

**భారతదేశ ప్రముఖ జల విద్యుచ్ఛక్తి పథకాలు (ప్రాజెక్టులు) :**

భారతదేశం ఉత్పత్తి చేస్తున్న విద్యుత్ మూలాలలో జలవిద్యుత్ రెండవ స్థానం పొందింది. అది దేశ 2011 సంవత్సరం ప్రకారం ఉత్పత్తి చేస్తున్న మొత్తం విద్యుత్‌లో 13.9 శాతం కల్గియుంది. భారతదేశం సుమారు 410 బిలియన్ కిలోవ్యాట్స్ జలవిద్యుత్ ఉత్పాదన సామర్థ్యం పొందిందని అందాజు వేయబడింది. అయితే ప్రస్తుత జలవిద్యుచ్ఛక్తి ఉత్పాదన కేవలం 106.68 బిలియన్ కిలోవ్యాట్స్‌లు ఉంది. ఈ కింది రాష్ట్రాలు జల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయు కేంద్రాలు కలిగియున్నాయి.

1. **కర్నాటక :** శివన సముద్రం, తుంగభద్రా, జోగ్, భద్రా, ఆలమట్టి, కాళి, సూపా, కద్రా మరియు కొడసళ్ళి.
2. **ఆంధ్రప్రదేశ్ :** శ్రీశైలం ప్రాజెక్ట్, రామపాదసాగర్, సీలేరు ప్రాజెక్ట్.
3. **తెలంగాణ :** నాగార్జున సాగర్ ప్రాజెక్ట్.
4. **తమిళనాడు :** మెట్టూరు ప్రాజెక్ట్, పైకార విద్యుత్ ప్రాజెక్ట్, పెరియార్ ప్రాజెక్ట్, కుంధా ప్రాజెక్ట్, మోయార్ ప్రాజెక్ట్, కొడయార్ ప్రాజెక్ట్.
5. **మధ్యప్రదేశ్ :** బనసాగర్, గాంధీసాగర్, పంచ ప్రాజెక్ట్, తావా ప్రాజెక్ట్.
6. **మహారాష్ట్ర :** టాటా ప్రాజెక్ట్, బీరా ప్రాజెక్ట్, వైతరణా ప్రాజెక్ట్, కోయ్నా ప్రాజెక్ట్.

© KTBS NOT TO BE REPUBLISHED

**7. ఒడిశా :** హిరాకుడ్ ప్రాజెక్ట్, కోలాబ్ ప్రాజెక్ట్, రంగాలి ప్రాజెక్ట్, నారాజ ప్రాజెక్ట్.

**8. జార్ఖండ్ :** సువర్ణ రేఖా ప్రాజెక్ట్

**9. బిహార్ :** కోసి ప్రాజెక్ట్.

**10. గుజరాత్ :** కక్రపార ప్రాజెక్ట్, కాడన ప్రాజెక్ట్, ఉకై ప్రాజెక్ట్,

పై పథకాలేకాకుండా అనేక నదీలోయ పథకాలలో చాలా జల విద్యుత్ కేంద్రాలు కనబడుతాయి.

## జాతీయ విద్యుత్ అనుసంధాన కేంద్రం (National Power Grid) :

రాష్ట్రాలన్నీ ఏడాదిలోని కాలాలన్నింటిలో తగినంత విద్యుత్ సరఫరా కలిగియుండవు. దానివలన విద్యుత్ కొరతవలన ప్రదేశాలకు సాగించడానికి, విద్యుత్తును సమర్ధవంతంగా ప్రసారం చేయడానికి జాతీయ విద్యుత్ అను సంధాన కేంద్రాలు నిర్మించబడ్డాయి. వాటినుండి దేశంలోని ఏ భాగంలోనైనా అధిక విద్యుత్ ఉత్పత్తిచేసినప్పటికీ, దానిని కొరతగల ప్రదేశాలకు సరఫరా చేయబడుతుంది.

## వర్షపునీటి నిల్వ (సంరక్షణ) (Rain Water Harvesting) :

నీరు చాలా అమూల్యమైనది. భారతదేశం జలసంపదను పెద్ద మొత్తంలో కల్గియున్నప్పటికీ, దాని పంపకాలు ఎక్కువ తారతమ్యాలతో కూడియుంది. అంతేగాక వర్షాకాల అవధి తక్కువైయుండి, ఎక్కువ వర్షం కురిసెడి ప్రదేశాలలో కూడా దీర్ఘమైన వర్ష రహిత ప్రదేశాలుండి, వేసవి కాలంలో నీటి కొరత ఏర్పడుతుంది. దేశంలో ఏర్పడుతున్న నీటి కరువు పరిష్కారానికి గల సరళ మార్గం ''వర్షపునీటి నిల్వ''. వర్షపు నీటిని నిల్వచేసి ఉపయోగించడాన్నే 'వర్షపునీటి నిల్వ(సంరక్షణ)' అని అంటారు.



దీనిలో రెండు రకాలున్నాయి. (1) వర్షం కురిసిన స్థలంలోనే నీటిని నిల్వచేయడం. ఉదాహరణ : ఇంటి పైకప్పునుండి. (2) వర్షం కురిసిన తరువాత ప్రవహించు నీటిని సేకరించడం. ఉదాహరణ : గట్టు కట్టి నీటిని నిల్వచేయడం.

- ఇంటి పైకప్పు మీద పడి ప్రవహించు నీటిని సేకరించి, నిత్యావసరాలకు ఉపయోగించడం . దానివలన సర్వజన నీటి సరఫరా మీద తక్కువగా ఆధార పడటం.

© KTBS NOT TO BE REPUBLISHED

- వ్యవసాయ క్షేత్రాలలో గుంతలు త్రవ్వి నీటిని నిల్వ చేయడం.
- వర్షపు నీరు ప్రవహించి అడ్డగించి, భూమిలో ఇంకునట్లు చేయడం. దానివలన భూగర్భ జల స్థాయి పునర్ పూరణం (Recharging) చెందుతుంది.
- వ్యక్తిగత స్థాయిలో మాత్రమేగాక సముదాయాలు కూడా ప్రవహించెడి నీటికి అడ్డ కట్టలు నిర్మించి చిన్న గుంతలు మరియు చెరువుల రూపంలో నీటిని నిల్వ చేయవచ్చు.

కర్నాటక వర్షపు నీటి నిల్వ(సేకరణ) పురాతన కాలం నుండి కూడా రూఢీలో ఉంది. రాష్ట్రమంతటా కనిపించు చెరువులు, కట్టలు, గుంతలు మొదలగునవి వర్షపు నీటి నిల్వ విధానాలు, వాటిని నిర్లక్ష్యం చేయడం వలన నేడు కరువు తాండవిస్తోంది' నీటిని రక్షించి, సరిగ్గా నిర్వహించి, దేశంలో ఏర్పడిన నీటి సమస్యను పరిష్కరించవచ్చు.

@KTBS
NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. పశ్చిమ బెంగాల్ యొక్క కన్నీటి నది ____________
2. బిహార్ కన్నీటినది ____________ .
3. కర్నాటకలోని పెద్ద వివిధోద్దేశ నదీలోయ ప్రాజెక్టు ____________ .
4. పంపసాగర జలాశయం కర్నాటకలోని ____________ జిల్లాలో ఉంది.
5. హిరాకుడ్ ప్రాజెక్టు ____________ నదికి నిర్మించడమైనది.

**II. కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులివ్వండి.**

6. నీటి పారుదల అనగానేమి ? నీటిపారుదల రకాలేవి ?
7. వివిధోద్దేశ నదీలోయ పథకం అనగానేమి? దాని ఉద్దేశాలేవి?
8. కర్నాటక జలవిద్యుత్ ఉత్పాదనా కేంద్రాలను పేర్కొనండి
9. వర్షపు నీటి నిల్వ (సేకరణ) ప్రస్తుతం తప్పని సరి అయింది. ఎందుకు?
10. జాతీయ విద్యుత్ జాలం (గ్రిడ్) అనగానేమి?

**III. 'అ' పట్టికలోగల నీటిపారుదల ప్రాజెక్టులను 'ఆ' పట్టికలోగల రాష్ట్రాలతో జతపరచి రాయండి.**

| 'అ' | 'ఆ' |
|---|---|
| i) భాక్రానంగల్ ప్రాజెక్ట్ | ఎ) లాల్ బహదూర్ శాస్త్రి సాగర |
| ii) తుంగభద్రా ప్రాజెక్ట్ | బి) బసవసాగర |
| iii) హిరాకుడ్ ప్రాజెక్ట్ | సి) పంపసాగర |
| iv) నారాయణ పూర్ ప్రాజెక్ట్ | డి) గోవిందసాగర |
| | ఇ) నర్మదాసాగర |

**IV. కార్యాచరణాలు :**

1. భారతదేశ ప్రముఖ వివిధోద్దేశ నదీలోయ పథకాల ఉపయోగాలను పట్టీ చేయండి.
2. మీకు సమీపంలోగల ఇంటిలో అమర్చిన వర్షపు నీటి నిల్వ (సంరక్షణ) విధానాన్ని సందర్శించి పరిశీలించి, ఎక్కువ వివరాలు పొందండి.

**V. కార్యయోజనాలు :**

1. మీ చుట్టు ప్రక్కల ప్రదేశాల వివిధ నీటిపారుదల పద్దతులను పట్టీ చేసి, వాటి వినియోగాన్ని తెలుసుకోండి.
2. మీరు చూసిన ఏదైనా ఒక నీటి పారుదల పథకం గురించి నివేదిక తయారు చేయండి.

@KTBS
NOT TO BE REPUBLISHED

అర్థ శాస్త్రం

అధ్యాయం-15

W4P8S9

# ఆర్థిక వ్యవస్థ మరియు ప్రభుత్వం

**ఈ అధ్యాయంలో మీరు కింది అంశాలు తెలుసుకుంటారు.**

- ఆర్థిక వ్యవస్థ మరియు ప్రభుత్వం మధ్యగల సంబంధం.
- భారతదేశంలో ప్రణాళిక.
- భారతదేశంలో పంచ వర్ష ప్రణాళికలు మరియు సాధనలు.
- హరిత విప్లవం.

మానవుని ఆర్థిక కార్యాచరణాలన్నింటిలో ఒక నిర్వహణా వ్యవస్థే ఆర్థిక వ్యవస్థ. ఆర్థిక వ్యవస్థ మూలగురి మానవ సంక్షేమం. ప్రభుత్వం కూడా మానవ సంక్షేమాభ్యుదయ దృష్టితో పనిచేస్తోంది. అలాగయితే మానవుని ఆర్థిక కార్యాచరణాలలో ప్రభుత్వం మధ్య ప్రవేశం ఉండాలా? ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వ పాత్ర ఏమిటి? అను ప్రశ్నలు ఏర్పడుతాయి.

19వ శతాబ్దం చివరివరకు మానవుని ఆర్థిక కార్యాచరణాలలో ప్రభుత్వ మధ్య ప్రవేశం ఉండరాదనేది అప్పటి చాలామంది ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయం - అప్పట్లో ప్రభుత్వాలు కేవలం దేశ రక్షణ, న్యాయ నిర్ణయం, శాంతి - సువ్యవస్థల పాలన మొదలైన ప్రాథమిక కార్యాలను అలాగే నిర్వహించేవి అయితే, 20 వ శతాబ్దంలో సంక్షేమ రాష్ట్రాల పుట్టుకతో ప్రభుత్వాల కార్యక్షేత్రం విస్తరించబడింది. ప్రభుత్వాలు ప్రజలందరికీ ఆహారం, బట్టలు, వసతి, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, రవాణా, సంపర్కం మొదలగు చాలా సౌకర్యాలు సమకూర్చడానికి ముందుకొచ్చాయి. అందువలన ప్రభుత్వం ప్రజల ఆర్థిక కార్యాచరణాల మధ్యలో ప్రవేశించడానికి ముందుకొచ్చింది. ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో ప్రభుత్వ పాత్ర అధిక ప్రాముఖ్యత పొందింది.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో సాధారణంగా నిరుద్యోగం, పేదరికం, వ్యవసాయంలో వెనుకబాటుతనం, ఆదాయం మరియు సంపదలో అసమాన పంపకం మొదలగు సమస్యలు కనబడుతున్నాయి. ప్రాథమిక సౌకర్యాలైన రవాణా, సంపర్కం, విద్యుత్, విద్య, ఆరోగ్యం మొదలగు సమస్యలు ఎదుర్కొంటున్నాయి. అలాంటి సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం మధ్య ప్రవేశం అనివార్యమై కొరతలను (సమస్యలు) నిర్మూలించడానికి శ్రమిస్తున్నాయి.

@KTBS NOT TO BE REPUBLISHED

ఆర్థిక వ్యవస్థలో జాతీయాదాయం, ఉత్పాదన, ఉద్యోగం, పెట్టుబడి, దరలు మొదలగునవి. నిరంతరం హెచ్చు తగ్గులతో కూడియుంటాయి. అలాంటి హెచ్చుతగ్గులకు ''ఆర్థిక హెచ్చు తగ్గులు'' అంటారు. ఆర్థిక వ్యవస్థ అధిక హెచ్చు తగ్గులు లేకుండా ప్రగతివైపు సాగడాన్ని ఆర్థిక స్థిరత్వం అంటారు. అదేవిధంగా దేశంలో ఉత్పత్తియగు ఆదాయం మరియు సంపద, పేద–ధనిక పట్టణం – గ్రామీణ అను ఎటువంటి తారతమ్యం లేని సమాజంలోని ప్రజలందరిలో తగినంత సమానంగా పంపకం జరగాల్సి ఉంటుంది. దానినే '**సామాజిక న్యాయం**' అంటారు. ఆర్థికస్థిరత్వం, సామాజిక న్యాయంలో ఆర్థికాభివృద్ధిని సాధించాల్సివస్తే ప్రభుత్వపాత ప్రధానంగా ఉంటుంది.

20వ శతాబ్దంలో ప్రభుత్వాలు త్వరిత ఆర్థికాభివృద్ధిని సాధించెడి ముఖ్య తంత్రంగా ఆర్థిక ప్రణాళికలను వినియోగంలోనికి తెచ్చాయి. 1929లో సోవియట్ రష్యా మొట్టమొదటి ఆర్థిక ప్రణాళికను అమలు చేయడం ద్వారా త్వరిత ఆర్థికాభివృద్ధి సాధించడంలో విజయవంతమైంది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచంలోని చాలా దేశాల ప్రభుత్వాలు తమ ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడటానికి ఆర్థిక ప్రణాళికల సాధ్యతలోనికి వెళ్ళాయి.

### 1. భారత దేశంలో ప్రణాళిక (Plannig an India) :

ప్రణాళిక అనునది ప్రతి వ్యక్తి జీవితానికి అవసరం వ్యక్తిగత జీవితంలో విజయం సాధించాలం టే వనరులను ప్రణాళికాబద్ధంగా ఉపయోగించుకోవాల్సి ఉంటుంది. కదా? విద్యార్థి తాను ఉత్తమ జ్ఞానం మరియు పరీక్షలో ఉత్తమ మార్కులు పొందడానికి తన రోజుటి సమయాన్ని క్రమబద్ధంగా ఉపయోగించుకోవాల్సి ఉంటుంది. ప్రతిరోజు ఇన్ని గంటలు చదవాలి, ఇన్ని గంటలు ఆట్లాడాలి. నిద్రించాలని పథకం వేసుకొని, దానిని అమల్లోకి తేవాల్సి ఉంటుంది. అదే విధంగా దేశం తనకు లభ్యంగల వనరులను క్రమబద్ధంగా ఉపయోగించుకుని, అవసరమైన రంగాలను ఎన్నుకొని, నిర్దిష్ట సమయంలోవల ప్రగతి సాధించడానికి ప్రణాళిక తయారు చేస్తుంది.

ప్రభుత్వం కొన్ని ధ్యేయోద్దేశాలతో, దేశంలోని వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకొని, ప్రజల సుఖాన్ని గరిష్ట స్థాయికి పెంచడానికి ప్రజ్ఞాపూర్వకంగా, వివేచనయుతంగా అమలు చేయు ప్రక్రియలను ప్రణాళిక అంటారు. ప్రభుత్వం దేశంలోని ప్రజల హిత దృష్టితో, అందుబాటులోగల వనరులను దృష్టితో పెట్టుకుని ఏమేమి ఉత్పత్తి చేయాలి? ఎంత ఉత్పత్తి చేయాలి? ఉత్పత్తి చేసినదానిని ఎలా వితరణ చేయాలి? అను గొప్ప నిర్ణయాలను ప్రాధాన్యతాధారంగా చేయబడతాయి. ఆ విధంగా ఆర్థిక ప్రణాళిక దేశ సమగ్రాభివృద్ధి యొక్క ఒక తంత్రం గా వినియోగపడుతుంది.



సర్.యం. విశ్వేశ్వరయ్యగారు

@KTRS NOT TO BE REPUBLISHED

భారతదేశంలో మొట్టమొదట ఆధునిక ప్రణాళిక గురించి భారత రత్న సర్.యం. విశ్వేశ్వరయ్యగారు ఆలోచించారు. వారు 1934లో **'భారతదేశానికి ప్రణాళికా ఆర్థికవ్యవస్థ'** (Planned Economy for India) అను పుస్తకాన్ని ప్రచురించి. భారతీయ ఆర్థికాభివృద్ధికి ప్రణాళికా అవసరాలను నొక్కి చెప్పారు. అందువలన వారిని ''భారతీయ ఆర్థిక ప్రణాళికా పితామహుడు'' అని పిలువబడుతోంది.

స్వాతంత్ర్యానంతరం భారతప్రభుత్వం 1950లో 'ప్రణాళికా కమిషన్' (Planning Commission) ను నిర్మాణం చేసింది. దానికి ప్రధానమంత్రి అధ్యక్షులుగా ఉండేవారు . దేశం లోగల నైసర్గిక మరియు మానవ వనరులు అలాగే పెట్టుబడులను ఖచ్చితంగా అందాజుచేసి, ఆ వనరుల పరిణామకర వినియోగానికి ప్రణాళిక చేయడం దాని ముఖ్య ఉద్దేశం. భారతదేశంలో ప్రణాళికా అవధి 5 సంవత్సరాలు కావడం వలన పంచవార్షిక ప్రణాళిక అని పేర్కొనడమైనది.

1952లో 'జాతీయ అభివృద్ధి మండళి' (National Development Council) స్థాపించబడింది. దానిలోని రాష్ట్రాలన్నింటి ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉంటారు. అది జాతీయ ప్రణాళికా కమిషన్ తయారుచేసిన పంచవర్ష ప్రణాళిక శుద్ధప్రతికి (ముసాయిదా బిల్లు) ఆమోదం తెలుపుతుంది. అంతేగాక అన్ని రాష్ట్రాలు సమతోలనంగా అభివృద్ధి చెందునట్లు దృష్టి సారిస్తుంది.

| భారతదేశంలో ప్రణాళికలు | | |
|---|---|---|
| ప్రణాళిక | ప్రణాళిక అవధి | సర్వజన రంగాలలో ఖర్చు (కోట్ల రూ.) |
| 1వ ప్రణాళిక | 1951–56 | 1,960 |
| 2వ ప్రణాళిక | 1956–61 | 4,672 |
| 3వ ప్రణాళిక | 1961–66 | 8,577 |
| వార్షిక ప్రణాళిక | 1966–69 | 6,251 |
| 4వ ప్రణాళిక | 1969–74 | 6,160 |
| 5వ ప్రణాళిక | 1974–78 | 42,300 |
| అవర్తనా ప్రణాళిక | 1978–80 | ––– |
| 6వ ప్రణాళిక | 1980–85 | 1,09,953 |
| 7వ ప్రణాళిక | 1985–90 | 2,22,169 |
| వార్షిక ప్రణాళిక | 1990–92 | ––– |
| 8వ ప్రణాళిక | 1992–97 | 4,34,100 |
| 9వ ప్రణాళిక | 1997–02 | 9,41,041 |
| 10 వ ప్రణాళిక | 2002–07 | 15,25,639 |
| 11 వ ప్రణాళిక | 2007–12 | 36,44,718 |
| 12 వ ప్రణాళిక | 2012–17 | 76,69,807 |

## 2. పంచవర్ష ప్రణాళికలు (Five year Plans)

భారతదేశంలో మొట్టమొదటి పంచవర్ష ప్రణాళిక ఏప్రిల్ 1, 1951లో అమల్లోకి వచ్చింది. ఇప్పటి వరకు పన్నెండు పంచవర్ష ప్రణాళికలు అమలయ్యాయి. 2015లో జాతీయ ప్రణాళికా కమిషన్‌కు బదులుగా నీతి ఆయోగ్ స్థాపించబడింది.

ప్రభుత్వం కొన్ని ధ్యేయోద్దేశాలతో పంచ వర్ష ప్రణాళికలను అమలు చేసింది. ఆ ఉద్దేశాలు ప్రణాళికల మార్గసూచికలయ్యాయి పేదరికం భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రాథమిక

@KTBS NOT TO BE REPUBLISHED

సమస్య. దానిని నిర్మూలించడానికి పంచవర్ష ప్రణాళికలను అమల్లోకి తేవడమైంది. అందువలన భారతదేశంలో ఆర్థిక ప్రణాళికల మూల ఉద్దేశం పేదరిక నిర్మూలన మరియు ప్రజల జీవన స్థాయిని సాధ్యమైనంత గరిష్ట స్థాయికి పెంచడం. ఈ మూల (ప్రాథమిక) ఉద్దేశ సాధనకు పూరకంగా కొన్ని ఉద్దేశాలను సాధించాల్సి ఉంది. అని ఏవనగా,

1. ఉత్పాదనను గరిష్ట స్థాయికి పెంచడం.
2. ఉద్యోగావకాశాలు పెంచడం.
3. ఆర్థిక అసమానతలను తగ్గించడం.
4. ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడటం.
5. ఆర్థిక వ్యవస్థను ఆధునీకరించడం మొదలగునవి.

**పంచవార్షిక ప్రణాళికల సాధన :** భారతదేశంలో పంచవర్ష ప్రణాళికలు అమల్లోకి వచ్చి 60 సంవత్సరాలు ముగిశాయి. 12 ప్రణాళికలు ముగిశాయి. ఈ అవధిలో ఏ స్థాయిలో సాధన జరిగింది? దాని వైఫల్యాలేవి? అనునది తెలుసుకుందాం.

మొదట జాతీయ ఆదాయ పెరుగుదలను గమనిద్దాం. ప్రణాళికల ప్రారంభంలో 20 సంవత్సరాల అవధిలో ఏ ఎన జాతీయ ఆదాయల సరాసరి ఏడాదికి 3.5 శాతం రేటులో పెరిగినచో, తరువాత 20 సంవత్సరాల అవధిలో అది 5 శాతం రేటులో పెరిగింది. 1991-2000 అవధిలో సరాసరి వార్షిక రేటులో 5.6 శాతం పెరుగగా, 2001-2010 అవధిలో 7.3 శాతం రేటులో పెరిగింది. అనగా, సంవత్సరాలు గడిచేకొద్దీ జాతీయ ఆదాయం పెరుగుదల వేగం క్రమేణ పెరిగింది. దానికి తగినట్లుగా తలసరి ఆదాయం పెరుగుదల కూడా పెరిగింది. 2001- 2010 అవధిలో తలసరి ఆదాయం ఏడాదికి (వార్షిక) 5.6 శాతం రేటులో పెరిగింది.

**కార్యాచరణం :**




రహాలు

**పై దిమ్మ చిత్రం గమనించి, కింది ప్రశ్నలకు జవాబులివ్వండి.**

1. *1950-51 జాతీయ ఆదాయానికి చాలా ఎక్కువ సేవలు చేసిన రంగం ఏది?*
2. *అదే సంవత్సరంలో చాలా తక్కువ ఆదాయం ఏ రంగం నుండి వచ్చింది?*
3. *2011-12లో చాలా ఎక్కువ ఆదాయం ఏ రంగం నుండి వచ్చింది.*
4. *2011-12లో వ్యవసాయ రంగం సేవ ఎంత?*

©KTRS NOT TO BE REPUBLISHED

జాతీయ ఆదాయం పెరుగుదలలో ఆర్థిక వ్యవస్థ యొక్క మూడు రంగాలైన వ్యవసాయం, పరిశ్రమలు మరియు సేవారంగాల సేవ ఉంటుంది. ప్రణాళికల ప్రారంభంలో జాతీయాదాయానికి వ్యవసాయ రంగం నుండి 50 శాతం కంటే ఎక్కువ ఆదాయం వచ్చేది. అయితే 2022–23లో ఈ రంగం భాగం 18.3 శాతం అయింది. ప్రస్తుతం జాతీయాదానికి సేవారషం నుండి చాలా ఎక్కువ ఆదాయం వస్తోంది.

ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వావలంబన సాధించబడింది. ప్రణాళికా కాలంలో ఆహార ధాన్యాల ఉత్పాదన సుమారు ఐదు రెట్లు పెరిగి, 2021–22లో 315.7 దశలక్షల టన్నులకు చేరింది.

పరిశ్రమలు మరియు సేవా రంగాల విస్తరణవలన ఉద్యోగావకాశాలు పెరిగాయి. పేదరిక నిర్మూలన మరియు ఉద్యోగాలు సృష్టించెడి కార్యక్రమాలను అమల్లోకి తేవడం ద్వారా గ్రామీణ పేద ప్రజలకు ఉద్యోగావకాశాలు సమకూర్చడానికి ప్రయత్నించ బడుతోంది.

విజ్ఞానం మరియు సాంకేతిక జ్ఞాన రంగంలో విస్తారమైన ప్రగతి కనబడింది. వ్యవసాయం, పరిశ్రమలు మరియు సేవారంగాలలో ఆధునిక సాంకేతిక జ్ఞాన వినియోగం పెరుగుతోంది. మన సాంకేతిక నిపుణుల సేవను విదేశాలకు ఎగుమతి చేయబడుతోంది. భారతదేశ ఎగుమతి రంగంలో తయారీ మరియు ఇంజనీరింగ్ సరుకుల ఎగుమతి ప్రమాణం విస్తారంగా పెరిగింది.

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న అసమానతలు తక్కువ చేయడానికి అభివృద్ధి ప్రక్రియలో అన్ని వర్గాల ప్రజలను చేర్చుకోవడానికి అభివృద్ధి ప్రక్రియలో అన్ని వర్గాల ప్రజలను చేర్చుకోవడానికి గాను 11వ పంచవర్ష ప్రణాళికలు ''అందరితో కూడిన పెరుగుదల'కు (Inclusive Growth) ప్రాధాన్యత ఇవ్వబడింది.

అభివృద్ధి ప్రమాణాలను గమనించినప్పుడు చాలామటుకు సంస్కరణ కనబడుతుంది. ప్రజల నిరీక్షించిన జీవితావధి మరియు అక్షరాస్యతా ప్రమాణం పెరుగుతోంది. శిశు మరణాలు మరియు తల్లుల మరణ రేట్లు తక్కువ అవుతున్నాయి. జనన మరణరేట్లు రెండూ తక్కువ అవుతూ జనాభా పెరుగుల రేటు తగ్గుముఖం పడుతోంది.

ఇంతజరిగినూ పంచవర్ష ప్రణాళికలు శ్రమించడానికి సమర్థులుగల ప్రజలందరికీ ఉద్యోగాలు ఒదిగించడంలో విఫలమయ్యాయి. పేదరిక ప్రమాణం తగ్గినప్పటికీ అది పూర్తిగా నిర్మూలించ బడలేదు. పేదలు మరియు సంపన్నూల మధ్య అసమానతలు రోజురోజుకూ పెరుగుతూ, సామాజిక న్యాయం కలగా మిగిలింది. ప్రాథమిక సౌకర్యాల కొరత పెరిగింది.

©KTBS NOT TO BE REPUBLISHED

## 3. హరిత విప్లవం (Green Revolution)

పంచవర్ష ప్రణాళికల చాలా పెద్ద సాధన అనగా 'హరిత విప్లవం'. **విప్లవం** అనగా **'శీఘ్ర మార్పు లేదా ప్రగతి'** అని అర్థం. 1967-70ల అవధిలో భారతదేశ ఆహార ధాన్యాల ఉత్పాదనలో అయినటువంటి శీఘ్ర ప్రగతిని హరిత విప్లవంగా గుర్తించబడింది. 1967లో 74 దశలక్షలటన్నులు. గల ఆహార ధాన్యాల ఉత్పత్తి 1970 నాటికి 108 దశలక్షల టన్నులకు పెరిగింది. కేవలం మూడు సంవత్సరాల ఆవధిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెద్ద మొత్తంలో పెరిగింది. అది పచ్చటి పంటలలో జరిగిన ప్రగతి అందువలన దానిని హరిత విప్లవంగా పేర్కొనడమైనది.

హరిత విప్లవం 'అధిక దిగుబడి విత్తనాల' వినియోగ పరిణామం. 1960 ప్రారంభంలో **డా.నార్మన్ బోర్లాగ్** అను అమెరికన్ వ్యవసాయ శాస్త్రవేత్త మెక్సికో దేశంలో జరిగిన ప్రయోగ ఫలితం గా గోధుమలలో అధిక దిగుబడి విత్తనాల పరిశోధన జరిగింది. ఈ విత్తనాలను వినియోగానికి తెచ్చిన మెక్సికో మరియు తైవాన్ దేశాలు గోధుమల ఉత్పత్తిలో చాలా ఎక్కువ ప్రగతి సాధించాయి.



డా.యం.ఎస్. స్వామినాథన్

1965 - 66ల మధ్య కాలంలో భారతదేశంలో సంభవించిన భయంకర కరువు కారణంగా వ్యవసాయ ఉత్పత్తి చాలా తగ్గింది. ఆహారధాన్యాల కొరత అత్యధికంగా పెరిగింది. ఈ సమస్యకు పరిష్కారంగా భారత ప్రభుత్వం 1966లో గోధుమల అధికదిగుబడి విత్తనాలను పంజాబ్, హర్యానా, ఢిల్లీ, రాజస్తాన్ మరియు ఉత్తర ప్రదేశ్‌లోని తూర్పు ప్రాంతాలలో వినియోగంలోనికి తెచ్చింది. అధిక దిగుబడి విత్తనాల వినియోగం నిర్దిష్ట పోషకాంశాలు, నియమితమైననీరు, రోగాల నుండి రక్షణను అపేక్షిస్తున్నాయి. అందువలన అధిక దిగుబడి విత్తనాల వినియోగంతోపాటు రసాయన ఎరువులు కీటకనాశినులను వినియోగంలోనికి తెచ్చింది. నీటిపారుదల సౌకర్యాలను విస్తరించింది. దీనివలన గోధుమల ఉత్పత్తి అత్యధికంగా పెరిగింది. వ్యవసాయ ఉత్పాదనలో ఉపయోగించిన ఈ సంస్కరణ సాంకేతిక జ్ఞానాన్ని పంటకోత పూర్వ సాం కేతిక జ్ఞానం(Pre-harvest Technology) అంటారు. భారతదేశం వ్యవసాయంలో సంస్కరణా సాంకేతిక జ్ఞానాన్ని వినియోగంలోకి తేవడంలో వ్యవసాయ శాస్త్రవేత్త డా.యం.ఎస్. స్వామినాథన్ గారి పాత్ర ముఖ్యమైనది. అందువలన వారు **''భారతదేశ హరిత విప్లవ పితామహుడు''** అని పించుకున్నాడు. వీరు 28 సెప్టెంబర్ 2023న స్వర్గస్తులైనారు వ్యసాయ రంగానికి వారి సేవ సదా స్మరణీయమైనది. 1987లో స్వామినాథన్‌గారికి మొదటి ''ప్రపంచ ఆహార ప్రశస్తి'' ఇచ్చి గౌరవిం చడమైనది. హరిత విప్లవానికి ఎం.ఎస్. స్వామినాథన్‌గారి సేవలను పరిగణించిన భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పేరుల గౌరవమైన '**భారతరత్న**' ప్రశస్తిని మరణానంతరం 2024లో ఇచ్చింది.

హరిత విప్లవం ప్రారంభదశలో సంస్కరణా సాంకేతిక జ్ఞానాన్ని గోధుమ పంటలో మాత్రమే ఉపయోగించబడింది. దాని విజయంతో ప్రేరేపించబడిన ప్రభుత్వం వరి, జొన్నలు, రాగులు, చెరకు మొదలగు పంటలలో కూడా అధిక దిగుబడి విత్తనాలు ఉపయోగించడానికి ప్రేరణనిచ్చింది.

©KTRS NOT TO BE REPUBLISHED

సంస్కరణ సాంకేతిక జ్ఞానాన్ని పంటలన్నింటిలో ఉపయోగించడానికి ప్రయత్నించబడింది. దానికితోడు దానిని దేశమంతటా విస్తరింప జేయడానికి చర్యచేపట్టడమైంది. దానివలన ఉత్పత్తిలో అత్యధిక ప్రగతి సాధ్యమైంది. 80వ దశకం నాటికి భారతదేశం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వావలం బనను సాధించింది.

హరిత విప్లవ లాభం కేవలం పెద్ద మరియు ధనిక రైతులకు మాత్రమే చేరింది. పేద రైతులకు దాని లాభం చేరలేదనే కూత అన్నిచోట్ల వినబడటం ప్రారంభమైంది. ఎందుకనగా సంస్కరించిన విత్తనాలు రసాయన ఎరువులు, కీటకనాశినులు మొదలగునవి కొనే శక్తి పేద రైతులకు ఉండేది కాదు. తారతమ్యాలను నిర్మూలించాల్సిన అవసరం వచ్చింది. అప్పుడు ప్రభుత్వం సన్నకారు మరియు పేద రైతులకు సంస్కరణా సాంకేతికజ్ఞాన లాభం లభించునట్లు చేయడానికి 'ధన సహాయంతో పాటు విత్తనాలు', ఎరువులు, కీటకనాశినలు, యంత్రోపకరణాలు మొదలగువాటిని అత్యంత తక్కువ రేటుకు (దర) వితరణ చేయడానికి ముందు తెచ్చింది. అంతేకాకుండా రైతులకు బ్యాంకులు మరియు సహకారసంఘాల ద్వారా తక్కువ వడ్డీతో అప్పులు సమకూర్చడానికి ముందుకొచ్చింది. దానివలన సంస్కరించిన వ్యవసాయ విధానాలను అన్ని వర్గాల రైతులు ఉపయోగించడానికి సాధ్యమైంది. వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయి.

**కార్యాచరణం :**
వ్యవసాయ ఉత్పత్తులను మద్ధతుగా ఇస్తున్న రేటు గురించి ఉపాధ్యాయులతో చర్చించండి మరియు రైతులతో చర్చాగోష్టి జరపండి.

**మీకిది తెలిసుండనీ:**

**ఇంద్ర ధనుస్సు విప్లవం:** రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, కోళ్ళ పెంపకం, మత్స్య పరిశ్రమ, పట్టు పరిశ్రమ మొదలగు వ్యవసాయ సంబంధ కార్యాచరణాలు చేబడుతున్నారు. వ్యవసాయం మరియు వ్యవసాయ కార్యాచరణ ఉత్పాదనలో అయినటువంటి అత్యధిక పెరుగుదలను ఇంద్రధనుస్సు విప్లవం అని అంటారు. ఇంద్రధనుస్సు విప్లవం చాలా విప్లవాలతో కూడిఉంది. అవి దేని ప్రగతికి సంబంధించిన తెలుసుకోండి.

1. హరిత విప్లవం – ఆహార ధాన్యాల ఉత్పత్తి
2. నీలి విప్లవం – చేపల ఉత్పత్తి
3. పసుపు విప్లవం – నూనె గింజల ఉత్పత్తి.
4. శ్వేత విప్లవం – పాల ఉత్పత్తి
5. వెండి విప్లవం –గ్రుడ్ల ఉత్పత్తి
6. స్వర్ణ విప్లవం – పండ్లు/పూల ఉత్పత్తి
7. ఎరుపు విప్లవం – మాంసపు ఉత్పత్తి

వ్యవసాయ ఉత్పత్తుల పెరుగుదలవలన వాటి దరలు తగ్గి, రైతులకు నష్టమగు ఆందోళన సృష్టించబడింది. రైతుల ఉత్పత్తులకు మద్దతు దర లభించేవట్లు చేయవలసిన అనివార్యత ఏర్పడింది. రైతుల ఉత్పత్తులకు ఉత్తమ దరలు లభింప జేయడానికి వ్యవసాయ మార్కెట్లను సంస్కరించాల్సి వచ్చింది. అధిక ఉత్పత్తులను సంస్కరించి వాటినుండి వివిధ రకాల ఉత్పత్తులు తయారు చేయడానికి చర్యలు చేపట్టవలసి వచ్చింది. అధిక ఉత్పత్తులను చెడిపోకుండా నిల్వ చేయడానికి గోదాములు శీథలీకరణాలను

NOT TO BE REPUBLISHED ©KTBS

నిర్మించాల్సిన అవసరం ఏర్పడింది. ఆవిధంగా వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, సంస్కరణ మరియు అమ్మకాలలో వినియోగంలోనికి తెచ్చిన సంస్కరణా సాంకేతిక జ్ఞానాన్ని ''పంటకోత తరువాతి సాంకేతిక జ్ఞానం'' (Post - harvest Technology) అని అంటారు. హరిత విప్లవానికి పంటకోత మీద (పూర్వ) మరియు పంటకోత తరువాతి సాంకేతిక జ్ఞానాలు రెండూ ప్రేరక అంశాలయ్యాయి.

వ్యవసాయం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గంగా ప్రభుత్వం రైతులను సేంద్రీయ వ్యవసాయ విధానాన్ని ఉపయోగించునట్లు ప్రోత్సహిస్తోంది. రసాయన ఎరువులకు బదులుగా జైవిక ఎరువులు, రసాయన కీటక నాశినులకు బదులుగా జైవిక కీటక నాశినుల వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. ఆ విధంగా వ్యవసాయంలో అన్ని రకాల పర్యావరణ స్నేహ తంత్రాలను ఉపయోగించడం ద్వారా, వ్యవసాయ ఉత్పత్తులను రెట్టింపు చేయడానికి ప్రయత్నించబడుతోంది. దానిని రెండవ హరిత విప్లవం లేదా 'సదా హరిత విప్లవం' గా గుర్తించ బడుతోంది. కొంతమంది ఉత్సాహవంతులైన రైతులు సేంద్రీయ వ్యవసాయం, శూన్య పెట్టుబడి వ్యవసాయం మొదలగు పర్యావరణ స్నేహ మరియు సుస్థిర వ్యవసాయ విధానాలను అలవరచుకొని ప్రయోజనం పొందుతున్నారు.

## నీతి ఆయోగ్

భారతదేశ మార్పు కొరకు జాతీయ సంస్థను భారతదేశ ప్రణాళికా సంఘంకు బదులు జనవరి 1, 2015లో నీతి ఆయోగ్ స్థాపించబడింది.

నీతి ఆయోగ్ దిగువ స్థాయి మార్గాన్ని ఉపయోగిస్తున్నది. దాని ధ్యేయాలు 15 సంవత్సరాల మార్గ నక్షం. 7 సంవత్సరాల దూరదృష్టి ప్రణాళిక మరియు కార్యయోజనాన్ని కూడియుండునది దేశ ప్రధానమంత్రి దీనికి నేతృత్వం వహిస్తారు. దాని రోజువారి పాలనను ఉపాధ్యక్షులు నెరవేరుస్తారు.

**ధ్యేయోద్దేశాలు :**

1) భారత ప్రభుత్వం అత్యున్నత సర్వజన నీతి ఆలోచనాపరుల పైకప్పుగా పనిచేయడం మరియు ఆర్థికాభివృద్ధిని వేగంచేసిది కార్యాన్ని నోడల్ ఏజెన్సీగా పనిచేయడం.

2) దిగుస్థాయినుండి వనరులను ఉపయోగించుకొని ఆర్థిక విధానం నిర్మాణప్రక్రియలో భారతదేశ రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ద్వారా సమాఖ్యవాదాన్ని ఉత్తేజ పరుస్తున్నది.

@KTBS NOT TO BE REPUBLISHED

**లక్షణాలు :**

నీతి ఆయోగ్ వేగంగా పనిచేయడానికి పరిశోధన మరియు ఆవిష్కరణలు ఉత్తేజపరచడానికి ప్రభుత్వానికి వ్యూహాత్మక నీతి (విధానం) దృష్టికోనాన్ని సమకూర్చడానికి. మరియు అనియంత్రిత సమస్యలను భరించడానికి అవకాశం కల్పించెడి అవసరం జ్ఞానం మరియు నైపుణ్యాల తోపాటు కళల వనరుల కేంద్రంగా తనను తాను అభివృద్ధి చేస్తుంది. అటల్ ఆవిష్కరణ మిషన్ మరియు అభివృద్ధి పర్యవేక్షణ మరియు మూల్యాంకనా సంస్థ. మరియు స్వయం ప్రతిపత్తి సంస్థ, కార్మిక ఆర్థికశాస్త్ర పరిశోధన మరియు అభివృద్ధియొక్క జాతీయ సంస్థ అనురెండు జోడించబడిన కార్యాలయాలు దానిని ప్రోత్సహిస్తున్నాయి.

నీతి ఆయోగ్ యొక్క కార్యాచరణాలన్నియు కింది విధంగా నాలుగు విభాగాలలో చూడవచ్చు.

1. నీతి పద్ధతి (విధానం) మరియు కార్యక్రమ పరిధి
2. సహకార సంఘాల వ్యవస్థ
3. పర్యవేక్షణ మరియు మూల్యాంకనం
4. ఆలోచనాపరుల కూటమి, జ్ఞానం మరియు ఆవిష్కరణలు సమూహం.

NOT TO BE REPUBLISHED @KTBS

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. 20వ శతాబ్దంలో ప్రభుత్వాలు ఆర్థికాభివృద్ధి తంత్రంగా __________ను అమల్లోకి తెచ్చాయి.
2. భారతదేశంలో పంచవర్ష ప్రణాళికలను ఏర్పాటు చేసెడి సంస్థ __________ .
3. పదకొండవ పంచవర్ష ప్రణాళికలో __________ కు ప్రాధాన్యత ఇవ్వబడింది.
4. భారతదేశ హరిత విప్లవ పితామహుడు
5. పర్యావరణ స్నేహ మరియు సుస్థిర వ్యవసాయం కొరకు ప్రభుత్వం రైతులకు __________విధానాన్ని ఉపయోగించునట్లు ప్రోత్సహిస్తోంది.
6. నీతి ఆయోగ్ __________ న స్థాపించబడింది.

**II కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబులివ్వండి.**

7. ఆర్థిక ప్రణాళిక యొక్క అర్థం తెల్పండి.
8. భారతీయ 'ఆర్థిక ప్రణాళికా పితామహుడు ఎవరు?
9. పంచవర్ష ప్రణాళికలను ఏ సంస్థ ఆమోదం తెలుపుతుంది?
10. హరిత విప్లవం అనగానేమి ?
11. పంటకోత తరువాతి సాంకేతిక జ్ఞానం అనగానేమి?
12. ప్రస్తుత నీతి ఆయోగ్ అధ్యక్షులు ఎవరు?

**III కింది ప్రశ్నలకు ఐదారు వాక్యాలలో జవాబులివ్వండి.**

13. సంక్షేమ రాష్ట్రాలలో ప్రభుత్వాల కార్యవైఖరి ఎలా విస్తరించ బడింది.
14. పంచవర్ష ప్రకాళికల ఉద్దేశాలను రాయండి.
15. పంచవర్ష ప్రణాళికల సాధనలు పట్టీ చేయండి .
16. హరిత విప్లవానికి ప్రేరణనిచ్చిన అంశాలేవి?
17. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలేవి?
18. నీతి ఆయోగ్ ధ్యేయాలేవి?

**IV కార్యాచరణాలు :**

1. మీ చుట్టు ప్రక్కల వినియోగిస్తున్న విదేశీ సరుకులను గుర్తించి. పట్టీ చేయండి.
2. అంతర్జాలం సహాయంతో పన్నెండవ పంచవర్ష ప్రణాళిక యొక్క లక్ష్యాలు మరియు ఉద్దేశాలను పట్టీ చేయండి.
3. నీతి ఆయోగ్ కార్యాల గురించి వివరాలు సేకరించి చర్చించండి.

**V కార్య యోజనం**

1. మీ చుట్టుప్రక్కలగల ఆదర్శ రైతులుగా గుర్తించబడిన ఒక రైతుపొలం, తోటలను సందర్శించి, వారు అనుసరిస్తున్న వ్యవసాయ విధానం. వారు వినియోగించుకున్న పంటకోతను ముందు (పూర్వ) మరియు పంటకోత తరువాతి సాంకేతిక జ్ఞానాల గురించి ఒక నివేదిక తయారు చేయండి.

NOT TO BE REPUBLISHED @KTBS

అధ్యయం – 16

# బ్యాంకు లావాదేవీలు

**ఈ అధ్యాయంలో కింది అంశాలు తెలుసుకుంటారు.**

- బ్యాంకు యొక్క అర్థం.
- ఆర్థిక లావాదేవీలలో బ్యాంకులు మరియు తపాలా కార్యాలయాలు.
- బ్యాంకుల లక్షణాలు
- బ్యాంకులలో తెరువదగు వివిధ ఖాతాలు
- బ్యాంకులలో ఖాతాల తెరిచే విధానం
- బ్యాంకులలో ఖాతాల వలన ప్రయోజనాలు

©KTBS NOT TO BE REPUBLISHED

బ్యాంకులు సుమారు రెండు వందల సంవత్సరాలకు ముందే అభివృద్ధి చెందాయి. బ్యాంకుల స్వరూపం కాలానికనుగుణంగా మార్పులు చెందుతూ వచ్చాయి. బ్యాంక్ అనుపదం ఆర్థిక లావాదేవీలకు సంబంధించినది. అవి ఆర్థిక సంస్థలైవుండి, వినియోగదారుల భద్రతా దృష్టితో బ్యాంకులలో తమ డబ్బును పెట్టి, తమకు కావలసినప్పుడు వాపసు పొందడానికి సాధ్యమవుతుంది. బ్యాంకులు వినియోగదారులకు అప్పులిచ్చి, వాటికి వడ్డీ వసూలు చేస్తాయి. వివిధ దేశాల వివిధ డబ్బును వినిమయం చేయు కార్యాలు చేస్తాయి. ఏదైనా దేశాభివృద్ధి ఆదేశ ముఖ్య ఆర్థిక సంస్థయైన బ్యాంకింగ్ వ్యవస్థ మీద ఆధారపడి ఉంటుంది. బ్యాంకులు సమాజాభివృద్ధిలో ముఖ్య భాగాలైన వ్యవసాయం, పరిశ్రమలు, వ్యాపారం మొదలగు వాటికి అవసరం వచ్చినప్పుడు డబ్బును అప్పుల రూపంలో ఇస్తాయి. అలాగే ఆర్థిక ప్రగతిని త్వరిత గతిలో పెంచుతాయి.

## బ్యాంక్ అనగానేమి?

బ్యాంక్ అనుపదం ఇటాలియన్‌కు చెందిన ''బ్యాంకో'' (Banco) లేదా ఫ్రెంచ్‌కు చెందిన 'బ్యాంక్' (Banque) అను శబ్దాలనుండి వచ్చింది. వాటి అర్థం. బెంచి లేదా డబ్బును వినిమయం చేసుకొనెడి టేబుల్.

బ్యాంకింగ్ కంపెనీయొక్క ఆర్థిక లావాదేవీలు అనగా డబ్బును తమలో భద్రంగా ఉంచుకొనెడి, అప్పులిచ్చు సంస్థగా వ్యాఖ్యానించవచ్చు, బ్యాంకు ఆర్థిక సంస్థంగా వుండి డిపాజిట్ (నిల్వ)లు స్వీకరించి, ఆడిపాజిట్‌లను అప్పుల రూపంలో వేర్వేరు సేవలకు ఇస్తుంది. ఇవి

ఎవరు డబ్బును పొదుపు చేయాలని ఇష్టపడుతారో, వారినుండి స్వీకరించి, ఎవరికి అవసర మున్నదో వారికి అప్పుల రూపంలో ఇస్తాయి. బ్యాంకులోని సేవలను ఉపయోగించుకొనెడి ఆ లావాదేవీలను బ్యాంకింగ్ అంటారు. బ్యాంకుల సర్వజన జమలు (డిపాజిట్‌లు) వారికి అవసరమైనప్పుడు చెక్కులు, డ్రాఫ్టులు ఇంకా ఇతర రూపాలలో వాపసు చెల్లిస్తాయి.

**బ్యాంకుల లక్షణాలు :**

- **డబ్బు లావా దేవి :** బ్యాంకులు, ఆర్థిక సంస్థలుగా వుండి. సర్వజన డబ్బు లావాదేవీలు చేస్తాయి.
- **వ్యక్తి /సంస్థ/ కంపెని :** బ్యాంకు ఒక వ్యక్తిగా ఉండవచ్చు. సంస్థ లేదా కంపెని అయివుం డవచ్చు, బ్యాంకింగ్ కంపెని అనగా ఆర్థిక లావాదేవీలు చేయు సంస్థ.
- **జమలు (డిపాజిట్‌లు) అంగీకరిస్తాయి :** బ్యాంకులు సర్వజనుల నుండి జమలు అంగీకరిస్తాయి. ఆ జమలను జమ చేయువారికి అవసర మొచ్చినప్పుడు లేదా ఒక నిర్దిష్ట అవధి ముగిసిన తరువాత పాపసు చేయాల్సి వస్తుంది. ఆ జమలకు బ్యాంకు భద్రత ఒదిగిస్తుంది. బ్యాంకు వినియోగదామల జమలకు పర్యవేక్షకునిగా పనిచేస్తుంది.
- **అప్పులు ఇవ్వడం** : బ్యాంకులు పారిశ్రామిక రంగం, వ్యవసాయ రంగం, విద్యారంగం, గృహనిర్మాణం మొదలను ఉద్దేశాల కొరకు డబ్బు అప్పుల రూపంలో ఇస్తాయి.
- **చెల్లింపులు మరియు వాపసు పొందడం :** బ్యాంకులు సులభ పద్ధతిలో జమచేయువారికి చెక్కులు లేదా డిమ్యాండ్ డ్రాఫ్ట్ (డి.డి)ల ద్వారా డబ్బు చెల్లిస్తుంది. అలాగే జమలను వాపసు పొందడానికి అవకాశం కల్పిస్తుంది.
- **ఏజెంట్ లేదా ఉపయోగకరమైన సేవలు :** బ్యాంకు తన వినియోగదారులకు ఏజెన్సీలులాగా అనేక ఉపయోగకర సేవలను ఒదిగిస్తుంది.
- **లాభాలు మరియు సేవాభావం (సేవాధోరణి):** బ్యాంకు సేవా మనోభావం కల్గియుండి, లాభం పొందెడి సంస్థగా ఉంటుంది.
- **నిరంతరం విస్తరిస్తూ వెళ్ళెడి కార్యాలు :** బ్యాంకులు తమ కార్యాలను నిరంతరం వేర్వేరు దిక్కులవైపు సేవలు, కార్యచరణాలు విస్తరించుకొని సాగుతాయి.
- **సంబంధం కల్పిచెడి కొండి (లింక్) :** బ్యాంకులో జమచేయువారు మరియు అప్పులు పొందేవారి మధ్య సంపర్కర కల్పించెడి ఒక కొండీలాగా తమ కార్యాలు చేస్తుంది. వినియోగదారుల మిగులు డబ్బును జమల ద్వారా సేకరించి, దానిని ఎవరికి అవసరమున్నదో, వారికి అప్పుల రూపంలో ఇస్తుంది.

© KTBS NOT TO BE REPUBLISHED

- **బ్యాంకింగ్ లావాదేవీ :** బ్యాంకు ముఖ్య కార్యచరణం ఆర్థిక (ద్రవ్య) కార్యాలతోకూడిన లావాదేవీ (బ్యాంకింగ్) గా ఉండి, ఇతర లావాదేవీలకు ఆధీనంగా ఉండదు.
- **పేరు గుర్తింపు :** బ్యాంకు ఎల్లప్పుడూ తన పేరు మీద బ్యాంకు అను పదాన్ని కలిపి యుండాలి. ఉదా :– స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకు, యూనియన్ బ్యాంకు మొదలగునవి. దానివలన వినియోగదారులు ఏ బ్యాంకు జతలో లావాదేవీ పెట్టుకున్నాడో తెలుస్తుంది.

**బ్యాంకు కార్యాలు :**

1. సర్వజనులు లేదా ఇతరులనుండి జమలు ఆంగీకరించడం.
2. సర్వజనులు మరియు సంఘ సంస్థలకు అప్పులివ్వడం
3. డబ్బును ఒకచోట నుండి మరోచోటికి బదిలీచేయడం.
4. చెక్కులు మరియు డి.డి. ల మీద డబ్బు వసూలు చేయడం.
5. డి.డి. లను బదిలీ చేయడం.
6. భద్రతా అల్మరాలను (లాకర్లు) అద్దెకు ఇవ్వడం.
7. విదేశీ వినిమయ లావాదేవీలు నిర్వహించడం.
8. విలువైన వస్తువులను తమ ఆధీనంలో భద్రంగా పెట్టుకోవడం.
9. అప్పుల పత్రాలు మరియు గ్యారంటీ పత్రాలివ్వడం.
10. ప్రభుత్వ (కేంద్రం మరియు రాష్ట్రం) ఆర్థిక లావాదేవీలను నిర్వహించడం.

**బ్యాంకర్లకు వినియోగదారులకు గల సంబంధం:**

బ్యాంకర్లకు వాటి వినియోగదారులకు గల సంబంధాలను రెండు విధాలుగా విభజించవచ్చు.

1. సాధారణ సంబంధాలు  2. విశేష సంబంధాలు

**1. సాధారణ సంబంధాలు :** ఇవి మూడు ముఖ్యరకాలతో కూడియున్నాయి.

- ప్రాథమిక సంబంధం (అప్పుఇచ్చేవాడు, అప్పు తీసుకునేవాడి సంబంధం)
- సహాయ లేదా ఉపకార సంబంధం (ధర్మకర్త మరియు ప్రయోజనకారుల మధ్యగల సంబంధం)
- కార్యబార లేదా నియోగి మరియు ముఖ్యస్తుని సంబంధం

© KTBS NOT TO BE REPUBLISHED

**2. విశేష సంబంధాలు :**

- చెక్కులను స్వీకరించడం
- వినియోగదారుల లెక్కలను
- గోప్యంగా కాపాడటం.

**కార్యాచరణం:**
మీకు దగ్గరలోగల బ్యాంకును సందర్శించి ఉన్నత విద్య కొరకు అప్పు ఇచ్చెడి విధానం గురించి వివరాలు సేకరించండి.

**బ్యాంకులు చేయు సేవలు:**

1. పంపతి కార్డులు (credit cards) ఇవ్వడం
2. ప్రైవేట్ అప్పులు
3. ఇండ్లు కట్టుకోవడానికి లేదా వాహనాలు కొనుక్కోవడానికి అప్పులివ్వడం.
4. పరస్పర నిధులను నిర్వహించడం.
5. వ్యాపారానికి కావలసిన అప్పులు
6. భద్రత మరియు రక్షగా అల్మరా (లాకర్లు) లివ్వడం.
7. డెబిట్ కార్డ్
8. భరోసా (నమ్మకమైన) సేవలు
9. సంతకాలకు జవాబ్దారి వేయడం.

NOT TO BE REPUBLISHED @KTBS

## బ్యాంకింగ్ లావాదేవీలు

### బ్యాంకులు మరియు తపాలా కార్యాలయాలు

ఏదైనా ఒక ఆర్థిక లావాదేవీకి సంబంధించిన లెక్కలను బ్యాంకు లావాదేవీలు అంటారు. బ్యాంకులు ఆర్థిక సంబంధ లావాదేవీలు నిర్వహించెడి సంస్థలు, బ్యాంకులు వినియోగదారుల డబ్బును జమలుగా (డిపాజిట్‌లు) పెట్టుకుంటాయి. ఈ జమలతో నిల్వచేసిన డబ్బును గిరాకీలను అప్పులుగా ఇస్తాయి. ఈ అప్పులను బ్యాంక్ అప్పులు అంటారు. బ్యాంకులు తమ గిరాకీల జమలను అవసరమున్న వినియోగదారులకు అప్పుల రూపంలో ఇచ్చి, దీనికి వడ్డీ వసూలు చేస్తాయి. ఆ వడ్డీతో వచ్చిన కొంత డబ్బును తన జమదారులకు వడ్డీ రూపంలో ఇస్తాయి. ఆ వడ్డీ జమ (నిల్వ) చేసిన వారి ఆదాయం అవుతుంది. బ్యాంకులు తమ గిరాకీల డబ్బును స్థానిక, విదేశీ వ్యాపారాలలో పెట్టి డబ్బును అభివృద్ధి చేసుకుంటాయి.

భారతదేశంలో బ్యాంకుల కార్యాచరణాలు రిజర్వ్ బ్యాంకు ఆధీనంలో ఉంటాయి. రిజర్వ్ బ్యాంకుల బ్యాంకు లేదా బ్యాంకుల తల్లి అని కూడా పిలువవచ్చు. రిజర్వ్ బ్యాంకు

దేశంయొక్క కేంద్ర బ్యాంకు అవుతుంది. అది ఆర్థిక కార్యసూత్రాలను తయారు చేస్తుంది. ఈ కార్య సూత్రాలను (పద్ధతులు) అన్ని బ్యాంకులు పాటించాల్సి ఉంటుంది. ప్రస్తుతం స్టేట్ బ్యాంకు అవుతుంది. అది ఆర్థిక కార్యాసూత్రాలను తయారు చేస్తుంది. ప్రస్తుతం స్టేట్ బ్యాంకు సమూహాలు, పన్నెండు జాతీయ బ్యాంకులు మరియు ఇరవై ఒకటి ప్రైవేట్ బ్యాంకులు ఉన్నాయి, నలభై ఆరు విదేశీ బ్యాంకులు ఉండి, దాని జాలం సుమారు 1,62,904 ఉపశాఖలతో పని చేస్తున్నాయి. గ్రామీణ బ్యాంకులేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ మరియు ప్రైవేట్ సహకార బ్యాంకులు ఉన్నాయి.

**కార్యాచరణం :**
తపాలా కార్యాలయాన్ని సందర్శించి, అక్కడి బ్యాంకు లావాదేవీల నిర్వహణ జరుగు విధానం గురించి వివరాలు పొందండి .

బ్యాంకుల పరిశ్రమలో ఇటీవలి అభివృద్ధి అనగా తపాలా కార్యాలయాలను బ్యాంకు లావాదేవీల ఆధీనంలోనికి తేవడం, భారతీయ తపాలా శాఖ భారతీయ తపాలా శాఖ 'భారతీయ తపాలా జమ బ్యాంక్' జాలాన్ని సుమారుగా 1.55లక్షల తపాలా కార్యాలయాలతో దేశమంతటా ప్రారంభించడానికి ప్రణాళిక తయారు చేసింది. వాటిలో 90 శాతం గ్రామీణ మరియు చిన్నచిన్న పట్టణాలలో ప్రారంభించాలని నిర్ణయించింది తపాలా శాఖ ఇదివరకే జాతీయ పొదుపు పత్రాలు, తపాలా పొదుపు ఖాతాలు, కిసాన్ వికాస్ పత్రాలు, నెలవారి నిల్వ (జమ)లు, తపాలా భీమా నివృత్తివేతనం, డబ్బును మార్పిడి చేయడం మొదలైన అనేక ఆర్థిక లావాదేవీలు చేపట్టింది. తపాలా శాఖ వేయి కోట్ల రూపాయల పెట్టుబడులు బ్యాంకు లావాదేవీలు నిర్వహించడానికి ప్రణాళిక చేసుకుంది. అది తపాలా శాఖ సహాయ రంగం అవుతుంది.

**బ్యాంకుల రకాలు :**

బ్యాంకులలో చాలా రకాలున్నాయి. వివిధ రకాల బ్యాంకులు తమ ఒక నిర్దిష్ట రకపు లావాదేవీలలో పరిణితి పొందియుంటాయి.

**కొన్ని ప్రధాన బ్యాంకుల రకాలు :**

1. కేంద్రీయ (కేంద్ర) బ్యాంకు లేదా భారతీయ రిజర్వ్ బ్యాంకు
2. వాణిజ్య బ్యాంకులు
3. పారిశ్రామికాభివృద్ధి బ్యాంకులు
4. భూ – అభివృద్ధి లేదా వ్యవసాయ బ్యాంకులు
5. స్థానిక బ్యాంకులు (లావాదేవీకారులు లేదా సావుకార్లు)

© KTBS NOT TO BE REPUBLISHED

6. సహకార బ్యాంకులు

(ఈ వివిధ రకాల బ్యాంకుల వివరాల గురించి కింది తరగతిలోని ఆర్థిక శాస్త్ర విభాగంలో తెలుసుకున్నారు.)

**బ్యాంకులలో తెరువదగు వివిధ ఖాతాలు (Types of Bank Accounts)**

బ్యాంకులలో సాధారణంగా కింది నాలుగు రకాల ఖాతాలు తెరువవచ్చు,

1) పొదుపు ఖాతా (Savings Account)
2) ప్రస్తుత (చాల్తి) ఖాతా (Current Account)
3) ఆవర్తనా నిల్వ ఖాతా (Recurring Deposit Account)
4) నిశ్చిత నిల్వ ఖాతా (Fixed Deposit Account)

**1) పొదుపు ఖాతా (Current Account) :**

సాధారణంగా వేతనం పొందేవారు లేదా ఒక నిర్దిష్ట ఆదాయంగల ప్రజలనుండి పొదుపు ఖాతా తెరువ బడుతుంది. ఈ సౌకర్యాలను విద్యార్థులు, వయోవృద్ధులు, పించణిదారులు కూడా ఖాతా తెరవడానికి అవకాశం ఉంది. ఈ ఖాతా ప్రజలు డబ్బు పొదుపు చేయడానికి సహాయపడుతుంది. పొదుపు ఖాతా గరిష్ట మొత్తానికి పరిమితి ఉండదు. అదేవిధంగా బ్యాంకునుండి డబ్బు వాపసు పొందడానికి చెక్కు పుస్తకాలు లేదా డబ్బు వాపసు పొందు చీటీ ద్వారా అవకాశం ఉంటుంది.

**కార్యాచరణం :**
ప్రస్తుతం కింది బ్యాంక్ ఖాతాలకు బ్యాంకులు ఇచ్చేడి వడ్డీరేటు తెలుసుకోండి.
*1. పొదుపు ఖాతా*
*2. ప్రస్తుత (చాల్తి) ఖాతా*
*3. ఆవర్తనా నిల్వ ఖాతా*

©KTBS NOT TO BE REPUBLISHED

**2) కరెంట్ (ప్రస్తుత) ఖాతా (Current Account) :**

ఈ ఖాతాను సాధారణంగా అధికంగా బ్యాంకు లావాదేవీలు జరుపు వ్యాపారస్తులు, వాణిజ్య మరియు పారిశ్రామిక సంస్థల వారు తెరుస్తారు. ఇందులో జమల చెల్లింపులు మరియు అవసరాల జములు లేదా ఉపసర్గం (Contra) లావాదేవీల ద్వారా డబ్బు వాపసు పొందడానికి సాధ్యపడుతుంది డబ్బును రోజుకు ఎన్నిసార్లైనా కట్టవచ్చు. ఎన్నిసార్లైనా వాపసు తీసుకోవచ్చు. ఈ ఖాతా జమలకు బ్యాంకుల వడ్డీ ఇవ్వవు. అయితే, తమ సేవకు సేవాశుల్కం వసూలు చేస్తాయి.

**3) ఆవర్తనా జమ ఖాతా (Recurring Deposit Account) :**

ఆవర్తనా జమ ఖాతాలను సాధారణంగా భవిష్యత్ కాలంలో ఏదైనా ఒక నిర్దిష్టమైన రోజు వాపసు పొందడానికి తెరువబడుతుంది. భవిష్యత్ అవసరాలకు నెలనెల క్రమబద్ధంగా జమలను

ఒక అవధికి జమ చేస్తారు, (భవిష్యత్ అవసరాలైన పిల్లల వివాహం, విలువైన వస్తువుల ఖరీదు, భూమి, కారు మొదలగునవి కొనడానికి) అవధి ముగిసిన తరువాత జమచేసిన డబ్బుతోపాటు వడ్డీ కలిపి బ్యాంకు డబ్బును వాపసు చేస్తుంది.

**4) నిశ్చిత జమ ఖాతాం (Term Deposit Account) :**

ఈ ఖాతాలో జమను ఒక నిర్దిష్ట అవధికి పెట్టబడుతుంది. జమ చేసిన డబ్బును నిశ్చిత అవధి ముగిసిన తరువాత జమ చేసిన వారికి చెల్లించ బడుతుంది. నిశ్చిత అవధి నెల కావచ్చు, ఆరు నెలలు కావచ్చు, ఒక సంవత్సరం కావచ్చు. ఐదు సంవత్సరాలు కావచ్చు లేదా పది సంవత్సరాలు కావచ్చు, జమచేసిన డబ్బును నిర్దిష్ట అవధికి ముందుగా వాపసు పొందడానికి సాధ్యంకాదు. వడ్డీ రేటు అవధికనుగుణంగా ఎక్కువగా ఉంటుంది.

> **కార్యాచరణం :**
> ₹ 50000 /– నిశ్చిత జమకు ఏడాదికి 8 శాతం చొప్పున నెలకు చెల్లించ వలసిన వడ్డీ మొత్తాన్ని కనుగొనండి.

**బ్యాంకు ఖాతా తెరిచే విధానం (Opening of Bank Account)**

ఈ రోజులలో బ్యాంకులు ప్రధాన ఆర్థిక సంస్థలయ్యాయి. బ్యాంకులు సురక్షిత పద్ధతుల ద్వారా డబ్బు లావాదేవీలు నిర్వహించడానికి సహాయ పడుతాయి. బ్యాంకుల సేవలు పొందడానికి వ్యక్తులకు లేదా సంస్థలకు బ్యాంకులలో ఖాతాలు తెరవలసిన అవసరం ఉంది. బ్యాంకులలో ఖాతాలు తెరవడం అంత కష్టకరమైన పనికాదు, బ్యాంకులలో ఖాతాలు తెరవడానికి ఏడు దశలు ఉన్నాయి. అవి:

> **కార్యాచరణం:**
> మీకు సమీపంలోగల ఏదైనా బ్యాంకును సందర్శించి, అక్కడి లావాదేవీల నిర్వహణను తెలుసుకోండి.

1. **ఏ విధమైన బ్యాంకు ఖాతా తెరవాలో నిర్ణయించుకోవడం :** బ్యాంకులలో అనేక రకాల ఖాతాలున్నాయి. పొదుపు ఖాతా, కరెంట్ (ప్రస్తుత) ఖాతా, ఆవర్తనా ఖాతా మరియు నిశ్చిత అవధి జమఖాతా బ్యాంకులో ఖాతా తెరవడానికి ముందుగా ఏ విధమైన ఖాతా తెరిస్తే మంచిదో నిర్ణయించుకోవాలి.

> **మీకిది తెలిసుండనీ :**
> **సంయుక్త ఖాతా :** ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది ఒకే బ్యాంకు ఖాతా తెరచి లావాదేవీలు జరపడాన్ని సంయుక్త (జంట) ఖాతా అంటారు.

2. **మీకు అనుకూలమైన (ఇష్టమైన) బ్యాంకు అధికారిని సంపర్కించడం :** ఏ విధమైన ఖాతా తెరవాలో నిర్ణయించు కున్న తరువాత మీకు మంచిది అనిపించిన బ్యాంకుకు వెళ్ళి, అక్కడి అధికారిని కలిసి మీ ఇష్టాన్ని తెల్పండి.

© KTBS NOT TO BE REPUBLISHED

3. **ప్రస్తావనా అర్జీ – ఖాతా తెరచెడి లెక్క నమూనాను నింపండి :** ఈ ప్రస్తావన అర్జీని పూర్తిగా నింపి, దానిలో మీ పేరు, చిరునామా, ఉద్యోగం, వయస్సు మొదలగు వివరాలుంటాయి, ఆ నమూనాను పూర్తిగా నింపండి. అర్జీతోపాటు మీ సంతకాలు మీరు చేసేటప్పుడు మాదరి సంతకాలకార్డులో చేయాలి. ఆసంతకాలు మీరు చేసేటప్పుడు ఎప్పుడు బ్యాంకులో లావాదేవీ చేస్తారో అప్పుడు అక్కడ మార్చకుండా చేయాల్సి ఉంటుంది. ఇటీవలి రెండు లేదా మూడు మీ ఛాయా చిత్రాలు జతపరచాల్సి ఉంటుంది. ఇద్దరు లేదా ముగ్గురు కలిసి ఒకటిగా ఖాతాను (Joint Account) తెరవాలంటే అందరి సంతకాలు, ఛాయాచిత్రాలు వివరాలు కావాల్సి ఉంటుంది.

4. **పరిచితుల ప్రస్తావనలు (ఉల్లేఖనం) ఇవ్వడం :** బ్యాంకు ఖాతా తెరవడానికి ఆ బ్యాంకులో ఇదివరకే ఖాతా కలిగిన లేదా గౌరవ వ్యక్తుల పరిచయం అర్జీ నమూనాలో నమోదు చేసి వారి సంతకాలు చేయించాల్సి ఉంటుంది. ఆ పరిచయం బ్యాంకు రక్షణా దృష్టి వలన అవసరం ఉంటుంది.

5. **బ్యాంకు ఖాతాను తెరచెడి నమూనాను బ్యాంకుకు ఒప్పించడం:–** బ్యాంకు ఖాతా తెరిచెడి నమూనాను అన్ని విధాల్లో భర్తీ (నింపిన) చేసిన తరువాతదానికి సంబంధించిన పత్రాలైన గుర్తింపు కార్డు, పాన్ కార్డు, ఆధార్ కార్డు, ఎపిక్‌కార్డు, రేషన్ కార్డు మొదలగువాటిని జతపరచి, బ్యాంకుకు సమర్పించాలి.

6. **అధికారి ఆమోదం (సమ్మతం) :** మనం సమర్పించిన వివరాలు బ్యాంకు అధికారికి అన్ని విధాలా సమంజంగా ఉన్నాయనిపిస్తే, ఖాతా తెరవడానికి అనుమతినిస్తారు.

7. **ప్రారంభ జమ (డిపాజిట్):** ప్రస్తావన అర్జీని అన్ని విధాలా పరిశీలించిన తరువాత అధికారి ప్రారంభ జమను బ్యాంకులో చెల్లించమని చెప్పుతారు, ఈ డబ్బు చెల్లించడానికి ఒక నమూనా ఉంటుంది. దానిని చలానా అని అంటారు. నిశ్చిమ జమ ఖాతా అయినచో మరొక అర్జీ భర్తీ చేయవలసి ఉంటుంది ఆవర్తనా ఖాతాకు పాస్ పుస్తకం ఇవ్వబడుతుండి పొదుపు ఖాతా లేదా కరెంట్ (ప్రస్తుతం) ఖాతా అయినచో, డబ్బు వాపసు పొంద డానికి అనుకూలమగునట్లు చెక్ పుస్తకం ఇవ్వబడుతుంది.

NOT TO BE REPUBLISHED ©KTBS

**బ్యాంకు ఖాతా తెరవడం వలన కలిగే ప్రయోజనాలు:**

- బ్యాంకు ఖాతా డబ్బును భద్రంగా కాపాడుతుంది.
- బ్యాంకు ఖాతా డబ్బు చెల్లింపులు చేయడానికి సహాయపడుతుంది.
- బ్యాంకు ఖాతా డబ్బును వసూలు చేయడానికి సహాయపనతుంది.
- బ్యాంకు ఖాతా కల్గినవారు అప్పులుపొందడానికి సహాయపడుతుంది.
- బ్యాంకు ఖాతా లావాదేవీలను సులభంగా జరపడానికి అవకాశం కల్పిస్తుంది.
- బ్యాంకు ఖాతాదారులు భద్రతా అల్మరాలను (లాకర్లు) పొందవచ్చు.

**బ్యాంకు లావాదేవీలు :**

బ్యాంకు కింది ముఖ్య లావాదేవీలు నిర్వహిస్తుంది.

- పొదుపు ఖాతాలను తెరవడం ద్వారా వినియోగదారులలో పొదుపుకు మద్దతునిస్తుంది.
- బ్యాంకు పొదుపులను ఒకటిగా కలిపి అప్పులిస్తుంది.
- బ్యాంకులో డబ్బు జమ చేయడానికి ఎటువంటి పరిమితి ఉండదు. పది రూపాల కంటే తక్కువ మొత్తంలో జమలను బ్యాంకులు స్వీకరించవు.
- బ్యాంకు ఖాతా కలిగిన వారితో పేరుతో క్రాస్ చేసిన చెక్కులు, డి.డి లను వారి ఖాతాలో మాత్రమే జమ చేస్తుంది. వారి పేరులోని చెక్కు లేదా డి.డిలను వేరే బ్యాంకుల నుండి కూడా వసూలు చేస్తుంది.
- డబ్బును చెక్కు ద్వారా కాని లేదా బ్యాంకులో నిర్దిష్ట నమూనాలో లభించు డబ్బు వాపసుపొందు చలానా ద్వారాకాని వాపసు పొందవచ్చు. డబ్బు వాపస్సు పొందు చలానా ద్వారా పొందాలంటే జమచేయు వారు ఖచ్చితంగా బ్యాంకుకు వెళ్ళి ప్రాసుపుస్తకం చూపించి. డబ్బు వాపసు పొందవచ్చు, డబ్బు వాపస్సు పొందడానికి ఇటీవల ATM (Automatic Teller Machine) యొక్క డెబిట్ మరియు క్రెడిట్ కార్డులు రూఢీలోనికి వచ్చాయి.
- ఖాతాదారుడు బ్యాంకు యొక్క ఒక స్థిర ఆదేశం ద్వారా నిర్దిష్టకాల చెల్లింపులకు చేయడానికి ఆదేశించవచ్చు, ఉదా : భీమా కంతు చెల్లింపు, ఆదాయ పన్ను, విద్యుచ్ఛక్తి బిల్లు, దూరవాణి బిల్లు మొదలగునవి ఈ చెల్లింపులు ఖాతాదారుని ఖాతాలో ఖర్చవుతాయి.

©KTBS NOT TO BE REPUBLISHED

- ఖాతాదారునికి తెలియజేసిన రేట్లలో రోజువారి, నెలవారి, త్రైమాసిక, అర్ధవార్షిక మరియు వార్షిక వడ్డీ వారి ఖాతాలో జమ చేయబడుతుంది. సాధారణంగా అర్ధ సంవర్సరాని కొకసారి ఏప్రిల్ మరియు అక్టోబర్ నెలల్లో లేదా ఫిబ్రవరి మరియు జులై నెలలో ఈ వడ్డీ జమ చేయబడుతుంది.

- బ్యాంకు ఖాతాలను అదే బ్యాంకు యొక్క ఇతర శాఖల ఖాతాదారుల ఆదేశం మేరకు శాఖలను మార్చుకొను అవకాశం కల్పిస్తుంది.

- బ్యాంకులో ఖాతాలను మూసివేతకు అవకాశం ఉంటుంది. దానికి కారణం సహితంగా విన్నవించుకోవాల్సి ఉంటుంది. ఆవిధంగా మూసివేతకు పాస్ పుస్తకం, మిగిలిన చెక్కు కాగితాలు, ATM డెబిట్ మరియు క్రెడిట్ కార్డు మొదలగు వాటిని వాపసు చేయాల్సి ఉంటుంది. డెబిట్ మరియు క్రెడిట్ కార్డులను రెండు ముక్కలుగా కత్తరించబడుతుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన జవాబులతో పూరించండి.**

1. బ్యాంక్ అను పదం ఫ్రెంచ్‌కు చెందిన ________ శబ్దం నుండి వచ్చింది.
2. బ్యాంకులకు బ్యాంకు ________ .
3. జాతీయ బ్యాంకుకు ఉదాహరణ ________ .
4. జాతీయ పొదుపు పత్రాలను ________ శాఖ ఇస్తుంది.
5. బ్యాంకులో రోజుకు ఎన్ని సార్లైనా లావాదేవీలు జరుపబడు ఖాతా ________ .
6. జమలను నిర్దిష్ట అవధికి ________ ఖాతాలో పెట్టుకోవచ్చు,

**II. కింది ప్రశ్నలకు గుంపులతో చర్చించి, జవాబులివ్వండి.**

7. బ్యాంకు అనగానేమి ?
8. బ్యాంకు లావాదేవీలకు సంబంధించి, గమనించదగు లక్షణాలను పట్టీ చేయండి.

9. బ్యాంకు నిర్వహించు కార్యాలేవి?

10. బ్యాంకు మరియు వినియోగదారుల సంబంధాలను తెల్పండి.

11. బ్యాంకు ఖాతాలలో పొదుపు ఖాతా తెరిచేవారి సంఖ్య విస్తారంగా ఉంటుంది. కారణాలివ్వండి.

12. బ్యాంకు ఖాతా తెరవడం వలన కలిగే ప్రయోజనాలేవి?

## III. కార్యాచరణలు:

1. మీకు తెలిసిన బ్యాంకుల పేర్లు పట్టీ చేయండి.

2. బ్యాంకును సందర్శించి, నిశ్చిత జమ ఖాతాలో జమచేయు విధానం, వడ్డీరేటు, వాపసుపొందు విధానం గురించి వివరాలు సేకరించండి.

## IV. కార్యయోజనం:

1. బ్యాంకులో ఖాతా తెరవడం గురించి బ్యాంకు మేనేజర్‌ను కలిసి, విధానాలు తెలుసుకుని, నివేదిక తయారు చేయండి.

@KTBS
NOT TO BE REPUBLISHED